ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

సోమవారం, మార్చి 21, 2016

MONDAY, 21st MARCH, 2016

14వ శాసన సభ 7 వ సమావేశం, వాల్యూం– 12 నంబరు– 5

14TH L.A. 7 – SESSION, VOL—12 NO.-5

శక సంవత్సరం–1937, ఫాల్గుణ–13

13–Phalguna**, 1937 – S.E.**

శాసన సభ సచివాలయం
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు– 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS, NAMPALLY
HYDERABAD - 500 004.

ఆంధ్రప్రదేశ్ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	ః	డా. కోడెల శివప్రసాదరావు
ఉప సభాపతి	ః	శ్రీ మండలి బుద్ధప్రసాద్
కార్యదర్శి (ఇంచార్జ్)	ః	శ్రీ కె.సత్యనారాయణ రావు
ఉప కారదర్శులు	ః	శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు
		శ్రీ ఎం. విజయరాజు
సహాయ కార్యదర్శులు	ః	శ్రీ పి.వి.సుబ్బారెడ్డి
		శ్రీ కె.రాజకుమార్
		శ్రీమతి ఆర్.వనితారాణి
		శ్రీ పి.నరసింహ
		శ్రీ బి.కమలాకర్
		శ్రీమతి డా. వై.కామేశ్వరి
		శ్రీ ఇ. సంజీవరావు
		శ్రీ కె.వెంకటేశ్వరరావు
		శ్రీ డి.జగన్‌మోహన్‌రావు
		శ్రీ బి.ప్రభాకర్‌రావు
చీఫ్ రిపోర్టర్	ః	శ్రీ శ్రీనివాస్ అల్లాడి

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(14వ శాసన సభ)
(ఏడవ సమావేశము ः పదవ రోజు)

సోమవారం, మార్చి 21, 2016
సభ ఉ.గం.9.00 ని. లకు ప్రారంభమైనది
(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

విషయ సూచిక

			పుట సంఖ్య
1.	సభ సమావేశం (ఉ.గం.9.00 ని.)	.....	5
2.	వాగ్రూప ప్రశ్నలు – సమాధానాలు	.....	5–51
3.	శూన్య గంట (జీరో అవర్)	....	51–56
4.	రూల్–258 క్రింద ప్రివిలేజెస్ కమిటీకి సంబంధించిన రెండు నివేదికలు ప్రవేశం మరియు సభ ఆమోదం	....	56
5.	ప్రభుత్వానికి సంబంధించిన బిల్లులు	....	56–82
6.	Short Discussion on the Resolution of the House dated 18th December, 2015	....	82–146
7.	సభ వాయిదా (సా.గం. 5.46 ని.)	.....	146

అనుబంధం:

I) కోత ప్రతిపాదనలు సభకు సమర్పణ(38-86)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

14వ శాసనసభ, 7వ సమావేశం

సోమవారం 21వ తేది, మార్చి 2016

* * *

(సభ ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు. ప్రతిపక్షసభ్యులు సభకు హాజరు కానందున వారి వైపు బెంచీలు ఖాళీగా కనిపించాయి.)

* * *

మిస్టర్ స్పీకర్ః క్వశ్చన్ అవర్. క్వశ్చన్ నెం.2357 (92) డెప్యూటీ చీఫ్ మినిస్టర్, రెవిన్యూ.....

ప్రశ్న నెం.2357

శ్రీ బోడె ప్రసాద్,
ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన ఉపముఖ్యమంత్రి (రెవెన్యూ) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) రాష్ట్రంలో, మీ ఇంటికి మీ భూమి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల సంఖ్య ఎంత, పరిష్కరించిన దరఖాస్తుల సంఖ్య ఎంత ;

బి) రెవెన్యూ శాఖను పటిష్టపరచి, సదరు శాఖ ప్రజలకు మరింతగా సహాయపడే విధంగా చేయడానికి ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలు ఏమిటి ?

శ్రీ కె. ఈ. కృష్ణమూర్తి (ఉప ముఖ్యమంత్రి - రెవిన్యూ)

సమాధానం

ఎ) అందిన మొత్తం విజ్ఞాపనలు 13,71,416
అంగీకరించిన విజ్ఞాపనలు 12,41,616
తిరస్కరించిన విజ్ఞాపనలు 1,29,800

బి) ప్రజలకు మరింత సహాయం అందించడానికి శాఖ ఈ క్రింది సేవలను పటిష్టపరుస్తున్నది.

ఎ) మీ-భూమి
బి) ఇ-పంట
సి) రుణ మార్పిడి ఏర్పాటు
డి) మీ-సేవ ద్వారా రెవెన్యూ సర్వీసులు
ఇ) ధృవపత్రాల బట్వాడా
ఎఫ్) ఇ-పాస్ పుస్తకాలు

ఇవన్నీ జిల్లాల వారీగా వివరాలు ఇవ్వమన్నా ఇస్తాను అధ్యక్షా. ఇప్పుడు మీ ఇంటికి మీ భూమి కార్యక్రమానికి సంబంధించిన సారాంశం గురించికూడా చెబుతాను. మీ ఇంటికి మీ భూమి కార్యక్రమాన్ని భూమి రికార్డులను ప్యూరిఫై చేయడం కోసం ప్రారంభించడం జరిగింది. మొదటి విడత15 ఆగస్టు, 2015 నుంచి 31 ఆగస్టు, 2015 వరకు నిర్వహించాం.

దీనిలో మొత్తం 10లక్షల 76వేల 980 అభ్యర్థనలు వస్తే అందులో 9లక్షల 73వేల 033 అభ్యర్థనలను పరిష్కరించాం. మీ ఇంటికి మీ భూమి మొదటి విడతలోస్వీకరించిన అభ్యర్థనలపై తీసుకున్న చర్యలను ప్రజలకు తెలియజేయడంతో పాటు మొదటివిడత అప్లై చేసుకోనటువంటి పట్టాదార్లకు అవకాశం కల్పించడానికై రెండవ విడత మీ ఇంటికి మీ భూమి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. దీనిని 1, నవంబర్,2015 నుండి 15, నవంబర్,2015 వరకు నిర్వహించడం జరిగింది. అందులో మొత్తం 2,94,436 అభ్యర్థనలు వస్తే వాటిలో 2,68,583 అభ్యర్థనలు పరిష్కరించాము. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 75లక్షల మంది పట్టాదారులున్నారు. మొదటివిడత కార్యక్రమం ముగిసేసరికి 72,30,000మంది పట్టాదారుల వివరాలు సక్రమంగా ఉన్నాయని నిర్ధారించారు. ఇది 96.48 శాతం. ఈ కార్యక్రమం రెండు విడతల ద్వారా మొత్తం13,71,416 ఫిర్యాదులు రాగా వాటిలో 12,41, 600 ఫిర్యాదులు పరిష్కరించడం జరిగింది. మీ భూమి వెబ్‌సైట్, ఇ పంట లోన్ ఛార్జ్ క్రియేషన్ మాడ్యూల్, మీ సేవ ధృవపత్రాల జారీ సరళీకృతం, ఇ పాస్ పుస్తకాలు, మీ ఇంటికి మీ భూమి సర్వేశాఖ ఆధునీకరణ, గ్రామకంఠాలను క్రమబద్ధీకరణ చేయడం, పట్టణ ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు ఆక్రమించుకొని ఇళ్లు నిర్మించుకుని ఉన్న బీపీఎల్ కుటుంబాలకు ఉచితంగా వంద చదరపు గజాలలోపుగా వున్న వాటిని క్రమబద్ధీకరించడం జరిగింది. మీ భూమి గురించి అడిగారు. ప్రజలు మరియు పట్టాదారులు తమ భూముల వివరాలు నేరుగా తెలుసుకునేందుకు వీలుగా మా ప్రభుత్వం మీ భూమి వెబ్‌సైట్‌ను తెలుగులో రూపొందించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చింది. దీని ద్వారా ప్రజలు తమ ఇంటి నుంచే తమ భూమికి సంబంధించిన వివరాలు తెలుసుకోవచ్చు. ఇందుకోసం ముందుగా తమ జిల్లా, మండలం, గ్రామం, సర్వే నెంబర్ ఫీడ్ చేసిన వెంటనే వారికి కావలసిన అడంగల్, వన్‌బి పాలం కొలతల పుస్తకం కూడా అందజేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. గ్రామ పటం మొదలైన వివరాల సమాచారాన్ని చూసుకోవడమే కాకుండా వాటి ప్రింట్స్ కూడా తీసుకోవచ్చు. వారి భూములకు సంబంధించిన వివరాల్లో ఏవైనా తప్పులుంటే ఫిర్యాదు చేసుకోవడానికి కూడా వెబ్‌సైట్‌లో అవకాశం కల్పించడం జరిగింది. ముఖ్యమంత్రి గారు మీ భూమి వెబ్‌సైట్‌ను 12.06.2015వ తేదీన ప్రారంభించడం జరిగింది. ఈ రోజు వరకు ఒక కోటి 95 లక్షల రెవిన్యూ భూముల రికార్డులను ఆ సైట్‌ద్వారా చూడడం జరిగింది.

ఇ-పంటః రాష్ట్రంలో సాగుతున్న పంటల సమాచారాన్ని ఒక చోట చేర్చేందుకు ఇ-పంట విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఇది ఒక ఆండ్రాయిడ్ అప్లికేషన్. పంటల వివరాలను ఫోటోగ్రాఫ్ తీసి సెంట్రల్ సర్వర్‌కు అనుసంధానం చేస్తారు. దీని కోసం ప్రభుత్వం వీఆర్వోలకు, RIలకు 12 వేల ట్యాబులను

అందజేసింది. ఇ-పంట కార్యక్రమాన్ని ప్రయోగాత్మకంగా కుప్పం నియోజకవర్గంలో గత ఏడాది ప్రారంభించిన అనంతరం రాష్ట్రమంతటా అమలుచేయడం జరిగింది. విపత్తుల సమయంలో ఎంత పంట నష్టం జరిగిందనేది ఈ క్రాప్ బుకింగ్ కింద నమోదైన సమాచారం నుండి తెలుసుకోవచ్చు. ఖరీఫ్ సీజన్‌లో ఈరోజు వరకు మొత్తం మూడు కోట్ల పంట రికార్డులకు గాను రెండు కోట్ల 45 లక్షల రికార్డులను అప్‌లోడ్ చేయడం జరిగింది. ప్రస్తుత రబీ సీజన్‌లో కూడా మొత్తం రెండు కోట్ల 63 లక్షల పంటరికార్డులకు గాను ఒక కోటి 18లక్షల రికార్డులను అప్‌లోడ్ చేయడం జరిగింది. లోన్ ఛార్జ్ క్రియేషన్ మాడ్యూల్ కింద రైతులకు రుణాల మంజూరుకు సంబంధించి నిజమైన రైతులకు మేలు చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం లోన్ ఛార్జ్ క్రియేషన్ మాడ్యూల్‌ను బ్యాంకులకు అందుబాటులోకి తెచ్చింది. దీని ద్వారా భూమి పత్రాలకు సంబంధించిన అడంగల్, వన్‌బి సమాచారాన్ని బ్యాంకులకు అనుసంధానం చేశాం. బ్యాంకులు రైతులకు రుణం మంజూరు చేసేముందు నిజమైన పట్టాదారా కాదా అన్న విషయాన్ని తెలుసుకుని లోన్ మంజూరు చేయడం జరుగుతుంది. బ్యాంకులిచ్చే లోన్ సమాచారాన్ని లోన్ క్రియేషన్ మాడ్యూల్ ద్వారా వెబ్‌ల్యాండ్‌కు చేరవేయబడుతుంది. దీనిద్వారా ఒక సర్వే నెంబర్‌పై ఒకటికన్నా ఎక్కువ రుణాలు తీసుకోకుండా అరికట్టవచ్చు. ఈరోజు వరకు మొత్తం 20 లక్షల 63 వేల 412 మంది రైతుల రుణాల వివరాలు నమోదయ్యాయి.

ఉ.9.10 (2)

మీ సేవ ద్వారా రెవెన్యూ సేవలుః

ప్రస్తుతం మీ సేవ ద్వారా రెవెన్యూ శాఖకు సంబంధించిన 65 సేవలు ప్రజలకు అందిస్తున్నాం. మీసేవ ద్వారా రెవెన్యూ శాఖ అందిస్తున్న సేవలు 70.45శాతంగా ఉన్నాయి. ప్రస్తుతం మీ సేవ ద్వరా ఇప్పటివరకు వచ్చిన మొత్తం అభ్యర్థనలు 4,86,04,448.

సర్టిఫికెట్లు, ధ్రువపత్రాల జారీఃు

ప్రభుత్వ పథకాల కోసం ప్రజలకు నిత్యం అవసరమయ్యే ఆదాయ, నివాస, కుటుంబ సభ్యుల సర్టిఫికెట్ల జారీని సరళతరం చేయడం జరిగింది. ప్రభుత్వ పథకాలకు నివాస ధ్రువీకరణ పత్రం అవసరం లేకుండా ఆ స్థానంలో ఆధార్ కార్డు కానీ, రేషను కార్డు గానీ నకలు ఇస్తే సరిపోయేలా చర్యలు తీసుకున్నాం. అలాగే విద్యార్థులకు అవసరమయ్యే ఆదాయ ధ్రువీకరణ పత్రాల కాలపరిమితిని నాలుగు సంవత్సరాలకు పెంచాం. రైతులు వ్యవసాయ రుణాల కోసం బ్యాంకులలో ఆదాయ ధ్రువీకరణ పత్రం అవసరం లేకుండా వెసులుబాటు కల్పించాం. అలాగే కుటుంబ సభ్యుల సర్టిఫికెట్ జారీ విధానాన్ని కూడా సరళతరం చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను.

ఈ–పాస్ పుస్తకాలుః

రైతులకు ఇచ్చే సాధారణ పాసు పుస్తకాల స్థానంలో ప్రభుత్వం ఈ పాసు పుస్తకాలను 13 సెక్యూరిటీ ఫీచర్స్‌తో రూపొందించి ప్రవేశపెట్టింది. ఈ పాసు పుస్తకాలు పొందడంలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఈ–పాసు పుస్తకాల జారీ గడువును 45 రోజుల నుంచి 30 రోజులకు తగ్గించడం జరిగింది. ప్రభుత్వం తీసుకొన్న ఈ నిర్ణయం వలన నకిలీ పట్టాదారు పుస్తకాలను అరికట్టాం. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 7,32,000 ఈ పాసు పుస్తకాలు జారీ చేశాం.

గ్రామ కంఠాలుః

1908 రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22ఏ నిషేధిత జాబితా నుంచి గ్రామ కంఠాల భూములను తొలగించి రిజిస్ట్రేషన్ చేసుకొనే అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం తీసుకొన్న ఈ నిర్ణయం వల్ల ప్రస్తుతం గ్రామకంఠాలు అనుభవిస్తున్న ఎంతో మంది పేద, మధ్య తరగతి ప్రజలకు మేలు చేకూరుతుంది. జిల్లాలవారీగా గ్రామకంఠాల భూముల వివరాలను సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో అందజేసి గ్రామకంఠాలు రిజిస్ట్రేషన్ చేసుకొనే అవకాశం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించాం. మునిసిపాలిటీలు, మునిసిపల్ కార్పోరేషన్‌లలో ఉన్న గ్రామ కంఠాల భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. రిజిస్ట్రేషన్ చట్టం సవరణలో భాగంగా సెక్షన్ 22లో కొత్త విభాగం కూడా పొందుపరచి మోసపూరిత రిజిస్ట్రేషన్ మరియు డబుల్ రిజిస్ట్రేషన్ నిరోధించడానికి ప్రయత్నిస్తున్నాం. దీనివలన ఎవరైనా డబుల్ రిజిస్ట్రేషన్ చేస్తున్నారని ముందుగా గ్రహిస్తే ఆ దస్తావేజును రిజిస్ట్రేషన్ చేయకుండా నిలుపుదల చేస్తున్నాం.

సర్వే శాఖ ఆధునీకరణఃు

నిర్ధిష్టంగా భూమి కొలతలు నిర్ణయించడంలో సర్వే శాఖ కీలకపాత్ర పోషిస్తుంది. భూమి కొలతలను సర్వే శాఖ నిర్ణయిస్తుంది. ఆధునికీకరణలో భాగంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ప్రభుత్వం ఈటీఎస్ మెషిన్లను సమకూర్చింది. మొదటి విడతలో 273 ఈటీఎస్ మెషిన్లను అందుబాటులోకి తెచ్చింది. మరొక 397మెషిన్లను సమకూర్చేందుకు 14.79కోట్లను ప్రభుత్వ మంజూరు చేసిందని కూడా తెలియజేస్తున్నాను. ఈ శాఖను బలోపేతం చేసేందుకు రాష్ట్రంలో ఉన్న 814 మందికి ఈటీఎస్ మెషిన్లను ఉపయోగించడంలో ప్రభుత్వం శిక్షణ ఇచ్చింది. ప్రస్తుతం రాష్ట్రంలో 472 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లు ఉన్నారు. వారే కాకుండా మొత్తం 5వేల మంది లైసైన్స్‌డ్ సర్వేయర్లకు, ఆసక్తిగలిగి ఏరియా వీఆర్వోలకు శిక్షణ ఇవ్వాలని నిర్ణయించాం. ఇది కాక డిజిపిఎస్ మెషిన్‌ను త్వరలో సమకూరుస్తాం. దానివలన తక్కువ

సమయంలో ఎక్కువ విస్తీర్ణాన్ని వేగంగా, కచ్చితంగా సర్వే చేయడానికి వీలవుతుంది ఇది మీ ఇంటికి మీ భూమిలో ఇప్పటివరకు చేపట్టిన కార్యకలాపాలని మీద్వారా సభకు తెలియజేస్తున్నాను.

శ్రీ కె.ఎస్.జవహర్ (కొప్పూరు) : అధ్యక్షా, ధన్యవాదాలు. వాస్తవంగా ఇనాం భూములకు సంబంధించి గానీ, గ్రామ కంఠాలకు సంబంధించి కానీ దాదాపు 20 సంవత్సరాల నుంచి వివాదాలున్న మాట వాస్తవం. కానీ ఆ వివాదాల విషయంలో స్థానిక కోర్టులలో ప్రభుత్వం తరపున హాజరవుతున్న లాయర్లు సరిగా స్పందించకపోవడం, వ్యవహరించకపోవడంవల్ల కోర్టు తీర్పులు స్టేలో కొనసాగుతున్నాయన్న మాటవాస్తవం. మీద్వారా నా నియోజకవర్గానికి సంబంధించిన దశమాపురం గ్రామంలో దాదాపు 22 ఎకరాల భూమిపై కోర్టులో వివాదం ఉంది. దానిమీద చర్యలు తీసుకోవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కూన రవికుమార్ (ఆముదాలవలస) : అధ్యక్షా, ఇపుడు గౌరవసభ్యులు చెప్పినట్లుగా ఇనాం భూములు చాలా గ్రామాలలో ఉన్నాయి. గత 55 సంవత్సరాల నుంచి అపరిష్కృతంగా ఆ భూములున్నాయి. మీద్వారా ప్రభుత్వానికి నా సూచన ఏమంటే, రాష్ట్రంలో ఎక్కడెక్కడ ఇనాం భూములున్నాయో వాటన్నింటి మీద ఎంజాయ్‌మెంట్‌లో ఉన్న రైత్వారీ ఇనాందారుడికి ఆ భూమిని సెపరేషన్ చేస్తూ ప్రొసీడింగ్స్ కంప్లీట్ చేస్తే తప్ప చాలా వరకు ఇనాం భూములు అలాగే వివాదాలలో కొనసాగుతున్నాయి. దానివలన ఇనాం రైతులకు బ్యాంకులలో రుణాలు పొందేందుకు, అలాగే వారికి ప్రభుత్వం పంట నష్టం జరిగినపుడు కానీ, ఇన్‌పుట్ సబ్సిడీ వారికి అందకపోవడం జరుగుతున్నది. మా ఆముదాలవలస నియోజకవర్గంలో 15గ్రామాలలో ఇనాం భూములు అపరిష్కృతంగా ఉన్నాయి. వాటిని పరిష్కారం చేసేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని సూచిస్తున్నాను. అదేవిధంగా కొన్ని గ్రామాలలో రైతులు పొలం మార్పిడి సబ్‌డివిజన్ మార్చుకుంటూ ఒక పొలానికి బదులుగా మరొక పొలాన్ని మార్పిడి చేసుకున్నారు. కాబట్టి పొలం మార్పిడి చేసుకున్నవారికి తాము సాగుచేసుకుంటున్న పొలాన్ని వారి పేరుపై మార్పిడి చేసేందుకు సబ్ డివిజన్ చేయవలసిందిగా కోరుతున్నాను. ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందో, లేదో తెలియదు. ఆ పొలాలన్నింటినీ కలిపి ఒక ప్లాట్‌గా గుర్తించడం జరిగింది. అయితే రీసబ్‌డివిజన్ చేయాల్సిన అవసరముంది. దానిపైన కూడా చాలా మంది మీ ఇంటికి మీ భూమిలో దరఖాస్తులు చేశారు. ఇప్పటికీ అపరిష్కృతంగా ఉన్నాయి. వాటిని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకొని ఎవరైతే రైతులు రీసబ్‌డివిజన్‌ను దరఖాస్తు చేసుకున్నారో వారి భూములను రీసర్వే చేసి రీ–సబ్‌డివిజన్ చేసే ఆలోచన ఏమైనా ప్రభుత్వానికి ఉంటే పరిశీలించమని కోరుతున్నాను.

శ్రీ కె.ఇ.కృష్ణమూర్తి (పత్తికొండ) : అధ్యక్షా, గౌరవసభ్యులు రవికుమార్‌గారు అడిగినట్లు ఇనాం భూములపై కొన్ని కేసులు జిల్లా స్థాయిలో పెండింగ్‌లో ఉన్నాయి. వాటిపై స్పెసిఫిక్‌గా సమాచారం ఇస్తే వెంటనే చర్య తీసుకోవడం జరుగుతుంది. దానిని సవరించడం జరుగుతుంది. కొన్ని కేసులు కోర్టులలో

పెండింగ్ ఉండడంవలన ఆలస్యం జరుగుతున్నది. వాటిని కూడా పరిశీలించి ఆయా కేసులలో కౌంటర్లు వేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. We will instruct the district officials to expedite the loan module. రుణాలిచ్చే వ్యవహారంలో ఆలస్యం చేయకుండా తొందరగా చేయమని కూడా వారికి ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది. గ్రామ కంఠాల గురించి ఒక సభ్యుడు అడిగారు. ఇప్పటికే గ్రామ కంఠాల విషయంలో చాలా ఆలస్యం జరిగింది. ఇపుడు 100 గజాలలోపు గ్రామ కంఠం భూమిని అనుభవిస్తున్నవారికి ఉచితంగానే ఇవ్వమని ఆదేశాలు ఇవ్వడం ఇప్పటికే జరిగింది. గ్రామ ప్రాంతాలలో ఇంకా అటువంటివి ఏమైనా ఉంటే తగిన చర్యలు తీసుకోమని జిల్లాకలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. స్పెసిఫెక్‌గా ఏమైనా ఉంటే మాకు పంపిస్తే వెంటనే వాటికి కూడా ప్రయారిటీ ఇస్తామని మీద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ గన్ని వీరాంజనేయులు (ఉంగుటూరు)ః అధ్యక్షా, తమరిద్వారా నేను అడిగే విషయం ఏమిటంటే, ఇటీవల మీ ఇంటికి మీ భూమి కార్యక్రమంలో90 శాతం రైతుల సమస్యలు పరిష్కరించగలిగాం. అయితే రైతులు ఎక్కువ మంది ఈ పాసు పుస్తకాలకు దరఖాస్తు చేసుకోవడంలో సబ్ డివిజన్ కాక అక్కడ కావలసిన సర్వే చేయడంలో సర్వేశాఖలో సరైన సంఖ్యలో సర్వేయర్లు లేక ఈ సమస్య ఇంకా పరిష్కారం కాని సందర్భంలో గౌరవ మంత్రిగారికి మీద్వారా కోరేదేమంటే, కావలసిన సంఖ్యలో సర్వేయర్లను వెంటనే నియమించుకొని సబ్ డివిజన్ చేసుకుంటే అర్హులైన ప్రతి ఒక్కరి దరఖాస్తును పరిష్కరించి ఈ-పాసు పుస్తకాలు ఇచ్చే ఏర్పాటు చేయవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బగ్గ రమణమూర్తి (నరసన్నపేట) ః అధ్యక్షా, ప్రభుత్వం తీసుకున్న మీ ఇంటికి మీ భూమి కార్యక్రమం చాలా సాహసోపేతమైనది. అందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి, గౌరవ ఉపముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు. కారణమేమంటే, ఎప్పటినుంచో పరిష్కారం కాని సమస్యలు మీ ఇంటికి మీ భూమి కార్యక్రమం ద్వారా పరిష్కారమయ్యాయి. అయితే 96శాతం సమస్యలు పరిష్కారమైనప్పటికీ కేవలం నాలుగు శాతం మాత్రమే పరిష్కారం కాలేదు. పూర్వం నుంచి ఆయా భూములను ఎవరెవరు అనుభవిస్తున్నారో వారి పేర్లు రికార్డులలో లేకపోవడంవలన ఆ భూములు పరిష్కారం జరగలేదు. అటువంటివి సర్వే చేసి లోకలైజేషన్ చేసి వారికి కూడా న్యాయం చేసినపుడు దీని ఫలితం పూర్తిస్థాయిలో ప్రజలు అందుకోవడంతోబాటు ప్రభుత్వానికి మంచి పేరు రావడానికి అవకాశం ఉంది. 96శాతం సమస్యలు మన ప్రభుత్వం పరిష్కరించినప్పటికీ మిగిలిన నాలుగు శాతంపై కూడా ప్రత్యేకమైన దృష్టితో లోకలైజేషన్ గురించి పక్కనున్న రైతులకు గానీ, ఆ గ్రామాలలోని రైతులను అడిగి ఆ భూమి ఎవరి ఆధీనంలో ఉందో పూర్తిగా తెలుసుకొని వారి పేరునే ఆ భూములపై ఈ-పాసు పుస్తకాలు జారీచేసినచో వారికి న్యాయం జరుగుతుందని కోరుకుంటున్నాను. ఇనాం భూముల గురించి ఇప్పటికీ సభ్యులు మాట్లాడారు. మా ప్రాంతంలో చాలా ఇనాం భూములు తాతల తండ్రులు, ముత్తాతల కాలం నుంచి కొన్ని వందల సంవత్సరాల నుంచి అనుభవిస్తున్నప్పటికీ ఆయా భూములపై పంటరుణాలు కూడా

తీసుకోవడానికి అవకాశం కూడా కలగడంలేదు. అదే విధంగా పండిన పంటను అమ్ముకోవాలంటే కూడా అవకాశం లేని పరిస్థితి ఉంది. కాబట్టి ఇనాం భూములపై ప్రత్యేక దృష్టి పెట్టి ఈ సమస్యలను పరిష్కరిస్తారని మీద్వారా గౌరవ రెవెన్యూ మంత్రిగారిని కోరుకుంటున్నాను.

9.20 am (3)

శ్రీ బి.సి.జనార్ధన్ రెడ్డి (బనగానపల్లె) : ధన్యవాదాలు అధ్యక్ష. బనగానపల్లి నియోజకవర్గంలోని బనగానపల్లి పట్టణానికి సంబంధించిన అంశమిది. ఆ పట్టణంలో ఎప్పుడో నవాబుల కాలంలో సర్వే నెం.161 & 161/3 అని ఎప్పుడో గ్రామకంఠం క్రింద లిస్టు చేశారు. గత అసెంబ్లీలో నేను తమరి ద్వారా మంత్రి గారికి తెలియచేశాను. ఎన్నో అప్లికేషన్లు కూడా పెట్టాను. ఈ 22-A చట్టం వచ్చిన తరువాత గ్రామ కంఠాలు తీసేశామని అంటున్నారు గానీ ఇప్పటికీ సిసిఎల్ఏ నుంచి మాకు ఎలాంటి ఆదేశాలు లేవని అధికారులు అంటున్నారు. ఇంట్లో ఏ చిన్న శుభకార్యం చేసుకోవాలన్నా, ఏ అవసరమేర్పడినా అందు నిమిత్తం ఇండ్ల పట్టాలకు సంబంధించిన లావాదేవీలు ఏమి చేయాలనుకున్నా ప్రత్యేకంగా కలెక్టర్ గారి దగ్గరకు వెళ్లాలి. లేకపోతే మరలా కోర్టుకు పోయి తీసుకు రావలసి వస్తుంది. కాబట్టి తమరి ద్వారా మంత్రి గారిని అడిగేదేమంటే దయచేసి స్పష్టమైన ఆదేశాలివ్వాలి, 22-A గ్రామ కంఠాల గురించి చాలా చోట్ల నాకు తెలిసినంత వరకూ ఇవే ఇబ్బందులున్నాయి. ఇక్కడి నుంచి ఆదేశాలు వచ్చాయని చెబుతున్నారు. కానీ అక్కడ మా అధికారులు సరియైన జీ.ఒ.లు మాకు రాలేదు, జీ.ఒ.లో క్లారిటీ లేదని చెబుతున్నారు. కాబట్టి దయచేసి మంత్రి గారిని సర్వే నెంబర్ల మీద, గ్రామ కంఠాల మీద ఆదేశాలివ్వవలసిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

SRI K.E.KRISHNA MURTHY: Sir, we are going to strengthen Survey Department. ఇంతకు ముందే చెప్పాను. దాదాపు 5000 మంది లైసెన్స్ కలిగిన సర్వేయర్లకు మరియు ఆసక్తికర, అర్హులైన వి.ఆర్.ఒ.లకు కూడా ఇందులో శిక్షణ ఇవ్వాలని నిర్ణయించాం. దీనికోసం దాదాపు ఈటిఎస్ మెషీన్లు కూడా చాలా వరకు సరఫరా చేయడం జరిగింది. వారడిగిన ప్రశ్నకు ఇది సమాధానం. 22ఎ నిషేధిత జాబితా నుంచి తీసేసిన దానిలోనే రిజిస్ట్రేషన్ యాక్షన్ కింద వారికి అప్పజెప్పడం జరిగింది. ఇవన్నీ నిషేధిత జాబితాలో జరిగినవి, రిజిస్ట్రేషన్లు చేయవద్దని మనం క్లియర్‌గా వారికి చెప్పడం జరిగింది. ఇదే కాకుండా గ్రామ కంఠాల గురించి ముఖ్యమంత్రి గారు కూడా స్టేట్‌మెంటు ఇచ్చారు. గ్రామ కంఠాలకు క్లియర్‌గా స్వేచ్ఛనిస్తామన్నాం. కాబట్టి వారికి దాని గురించి వేరే ఆలోచన పెట్టుకోవద్దని ఆయన చెప్పారు. జనార్ధన్ రెడ్డి గారు అడిగిన విషయంలో స్పెసిఫిక్‌గా ఏదైనా సర్వే నెంబరు ఉంటే నాకు లెటర్ రాస్తే దానిపైన చర్య తీసుకుంటాను.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు (విశాఖపట్నం ఉత్తరం) : అధ్యక్షా, చాలా ప్రభుత్వాల భూములు కబ్జాల్లో ఉన్నాయి. వాళ్లు ఏదో చిన్న లూప్‌హోల్‌ని ఆధారం చేసుకుని మా భూమి అని చెప్పి ప్రభుత్వ భూములను

కూడా ప్రైవేటు వ్యక్తులు ఆక్యుపై చేసుకున్న భూములు చాలా ఉన్నాయి. ఆ విషయంలో ప్రభుత్వం ఎన్ని ఎకరాల భూముల్లో, ఏయే ప్రదేశాల్లో ఇప్పటి వరకూ ఆ కేసులు కింద ఉండిపోయాయో పరిశీలించవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. కారణమేమిటంటే గవర్నమెంటు ప్లీడరు వ్యవస్థను చాలా ప్రక్షాళన చేయవలసిన అవసరముంది. గవర్నమెంటు ప్లీడర్ల నియామకంలో ప్రభుత్వ యంత్రాంగం, ఎంఎల్ఏలు ఇచ్చిన లెటర్లను బట్టి కూడా కొంత రికమెండేషన్లను కన్సిడర్ చేస్తున్నారు. దాని మూలాన అసమర్ధమైన లాయర్లు గవర్నమెంటు ప్లీడర్లుగా ఉంటున్నారు. అందువలన కేసు ఎక్కడా కదలడం లేదు. ఎంఆర్ఒ గారిని అడిగితే గవర్నమెంటు ప్లీడరు దగ్గరకి వెళ్లాలంటారు. గవర్నమెంటు ప్లీడరుకి పేపర్లు ఇస్తారు. ఆయనకు పైయింట్ రాయడమనేది అంతా చాలా సమస్యగా ఉంది. నేను అన్నీ వాస్తవాలే చెబుతాను. తమరికి కూడా తెలిసిన విషయమే. దాని మూలాన అత్యంత విలువైన ప్రభుత్వ భూములు అపరిష్కారంగా అలాగే ఉండిపోతున్నాయి. దయచేసి గవర్నమెంటు ప్లీడర్లను ఎంత జాగ్రత్తగా నియమించాల్సిన అవసరముందంటే మనం డాక్టర్లను ఎంతైతే ప్రొఫెషనల్ డాక్టర్ల కింద నియమిస్తామో అదే విధంగా వారిని కూడా ట్రీట్ చేసి గవర్నమెంటు ప్లీడర్లను నియమించేటప్పుడు చాలా జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలి. అవసరమైతే గవర్నమెంటు ప్లీడర్లను నియమించేటప్పుడు దయచేసి మెరిట్ పరీక్ష పెట్టి మెరిట్ ద్వారా తీసుకోండి. ఒకళ్లను సంతృప్తి పరచేందుకు గాను ప్రభుత్వం కొన్ని కోట్ల విలువైన ప్రభుత్వ భూములు వేరే ప్రైవేటు వ్యక్తుల ద్వారా చేయడమనేది కరెక్టు కాదు. దయచేసి ఈ విషయాన్ని పరిశీలించమని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ తెనాలి శ్రావణ్ కుమార్ (తాడికొండ) : ధన్యవాదాలు అధ్యక్ష. గౌరవ మంత్రివర్యులు లెసెన్సు కలిగిన సర్వేయర్లను గుర్తించామని చెప్పారు. మా నియోజక వర్గంలో రాజధాని రావడం వలన పెద్ద సమస్య ఏమిటంటే మిగిలిన మండలాల్లో భూముల విలువ పెరిగిపోయి, ప్రతీ సెంటు భూమి విలువ పెరగడంతో అందరూ సర్వేయరుకి అప్లై చేస్తున్నారు. తాడికొండ మండలంలోనే 850 అప్లికేషన్లు సర్వే కొరకు పెండింగ్ ఉన్నాయి. అంతేకాదు, మేడికొండూరు మండలంలో 170 ఎకరాలు ఒకే పేరు మీద ఉంది. ఆ వ్యక్తి ఎవరో గుర్తించలేదు. "మీ ఇంటికి మీభూమి" కార్యక్రమంలో వెరిఫికేషన్ చేసినప్పుడు ఒకే వ్యక్తి పేరు మీద ఉంది. ఆ వ్యక్తి not traceable. ఎవరైనా అధికారి ఉన్నాడా, లేక ఎవరున్నారో తెలియడం లేదు. అలాంటి భూముల వివరాలన్నీ తెలుసుకుని ప్రకటిస్తే మంచిది. అంతేకాకుండా గౌరవ మంత్రివర్యులు తమ సమాధానంలో గ్రామ కంఠాల గురించి చెప్పారు. అది చాలా ముఖ్యమైన సమస్య. ఏమవుతోందంటే గ్రామ కంఠాలు వారి యొక్క వారసులకు వచ్చినప్పుడు రిజిస్ట్రేషన్ సమస్య వస్తోంది. అయితే ప్రభుత్వం నుంచి స్పష్టంగా ఆదేశాలున్నాయి. కానీ ఎవరు సర్టిఫికేట్ ఇవ్వాలనే దానిమీద.... అంటే వి.ఆర్.ఒ. ఇవ్వాలా, పంచాయతీ సెక్రటరీ ఇవ్వాలా, రిజిస్ట్రేషన్‌కు వెళ్లినప్పుడు... ఉదాహరణకు ఇద్దరు అన్నదమ్ములు పంపిణీ చేసుకునేటప్పుడు వాళ్లు కొత్తగా ప్రభుత్వ గృహనిర్మాణ శాఖ ద్వారా ఇళ్లు కట్టుకోవాలనుకునేటప్పుడు ఆ ఇళ్లు కట్టుకోవాలనుకుంటే రిజిస్ట్రేషన్ చేయించుకోవలసిన అవసరం వస్తుంది. అప్పుడు రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ ఎవరివ్వాలి? ఇంతకు ముంది కొన్ని రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్స్ ఇచ్చామంటున్నారు. కానీ పంచాయతీ

రాజ్ శాఖ వాళ్లు ఒక మెమో ఇచ్చారు. ఆ మెమోరాండంలో పంచాయతీ సెక్రటరీకి ఈ సర్టిఫికేట్‌ను ఇవ్వడానికి అధికారం లేదని చెబుతున్నారు. వి.ఆర్.ఒ.కి ఇస్తారా, పంచాయతీ అధికారి ఇస్తారా అనేది ప్రభుత్వం క్లారిటీ ఇస్తే ప్రజలకు గ్రామ కంఠం భూముల రిజిస్ట్రేషన్ విషయంలో సమస్య ఉండదని తమరి ద్వారా మంత్రి గారికి తెలియచేస్తున్నాను.

శ్రీ కలిదిండి నాగ సన్యాసి రాజు (చోడవరం)ః అధ్యక్షా, తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమంటే గతంలో 1935 లోనే ఒకసారి సర్వే జరిగింది. తరువాత 1956 లో సర్వే జరిగింది. తరువాత మరలా సర్వే జరగలేదు. ప్రభుత్వానికి నా సూచన ఏమిటంటే మరలా మొత్తం రీసర్వే చేస్తే ఉన్నటువంటి లోపాలన్నీ సరిచేయడానికి అవకాశం ఉంటుంది. తెలంగాణ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం నుంచి వేల కోట్ల రూపాయల గ్రాంట్ తీసుకువచ్చి మరలా రీసర్వే చేసి మొత్తం ప్యూరిఫికేషన్ ఆఫ్ రెవెన్యూ రికార్డుల కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. మనకు కేంద్రప్రభుత్వం నిధులివ్వకపోయినా, మన ప్రభుత్వ నిధులతో కాకపోయినా ఇవాళ రాష్ట్రంలో రైతాంగం అంతా మాకు ఆస్తులుండీ రికార్డులు సరిగాలేవని బాధపడుతున్న వాళ్లున్నారు. ఎకరానికి ఇంత అని నిర్ణయించి, ఒక జిల్లాను ఒక ప్రైవేటు సంస్థకు అప్పజెప్పి వాళ్లు అన్నీ రీసర్వే చేసి ప్యూరిఫికేషన్ ఆఫ్ రికార్డులు తయారు చేసి, సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుని, తహశీల్దారు ఆఫీసుని అనుసంధానం చేస్తే రిజిస్ట్రేషన్ ఆఫీసులో రిజిస్ట్రేషన్ అయిన వెంటనే తహశీల్దారు ఆఫీసులో రికార్డు మారేలా ఈ విధమైన కార్యక్రమాన్ని చేయడానికి కొన్ని సలహాలు, సూచనలతో కూడిన ఒక నివేదికను నాకున్న అనుభవంతో తయారు చేయడం జరిగింది. ముఖ్యమంత్రి గారు గానీ, రెవెన్యూ మంత్రి గారు గానీ, సిసిఎల్ అధికారులు గానీ అవకాశం ఇస్తే దానిని వారు ముందు ప్రజెంట్ చేసి రాష్ట్ర వ్యాప్తంగా ఈ విధానాన్ని అమలు చేసినట్లైతే తప్పకుండా రైతు రుణమాఫీ ద్వారా ప్రభుత్వానికి ఎంత మంచి పేరు వచ్చిందో, సంస్కరణలు, పరిపాలన దక్షత కలిగిన ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గారికి ఉన్న మంచి పేరుకి దర్పణం పట్టే విధంగా రెండు సంవత్సరాల టైము బౌండ్ పెట్టుకుని ఈ కార్యక్రమాన్ని చేపడితే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న భూసమస్యలన్నీ పరిష్కారమవుతాయనేది నా సూచనగా తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియచేసుకుంటున్నాను.

శ్రీ కె.ఇ.కృష్ణమూర్తిః అధ్యక్షా, శ్రావణ్ కుమార్ గారు మాట్లాడిన దానికి సమాధానంగా Grama kantham issues brought to the notice of the Joint Collector. ప్రస్తుతం మా దగ్గర జరుగుతున్నది ఇది. ఏదైతే జీ.ఓ.ని మేము ఇస్యూ చేశామో ఆ జీ.ఓ.ని తప్పనిసరిగా అమలు చేయాలని జాయింట్ కలెక్టర్లకు స్ట్రిక్ట్‌గా ఆదేశాలిచ్చాం. తరువాత గవర్నమెంటు ప్లీడర్ల గురించి రాజు గారు అడిగారు. ఈ విషయంలో లా సెక్రటరీ, ఏ.జి. గారితో మాట్లాడి సరైన ప్లీడర్లను నియమించడానికి చర్యలు తీసుకుంటాం. ఎందుకంటే ఎన్ని సంవత్సరాల నుంచో ఇక్కడ ఉన్న వాళ్లను చూసి వాళ్లతో ఏ విధంగా పనులు జరుగుతున్నాయో ఒకసారి పరిశీలించి అటువంటి లేజీగా ఉన్న ప్లీడర్లను తీసేసి మంచి వాళ్లను అపాయింట్ చేయడానికి చర్యలు తీసుకుంటామని చెబుతున్నాను.

9.30 AM (4)

SRI K.E.KRISHNA MURTHY (contd.): Removal of encroachments on a Government land is a continuous process. In some cases, there are court litigations. కోర్టు లిటిగేషన్స్ వలన ఇది డిలే జరుగుతోంది. ఇప్పుడు గౌరవ సభ్యులు మాట్లాడుతూ సర్వే పరంగా డిలే జరగుతోందన్నారు. సర్వే డిపార్ట్‌మెంటు వారు కొంత నిధానంగా సర్వే చేస్తున్నారు కాబట్టి ప్రస్తుతం ఇటిఎస్ మిషన్లను అందజేసి జాప్యం కాకుండా త్వరగా సర్వే చేయించే కార్యక్రమాలను చేపడుతున్నాము.

ప్రశ్న నెం.2356 (91) సర్వశ్రీ చింతల రామచంద్రారెడ్డి, డా.పెద్దిరెడ్డి గారి రామచంద్రారెడ్డి, ఎం.ఎల్.ఏలు

గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) తిరుమలలో భారీ ఎత్తున ప్రైవేటు అతిధి గృహాలకు అనుమతి ఇచ్చినందువల్ల తిరుమలలో పర్యావరణం కలుషితమవుతున్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తేవడమైందా?

ఆ) తిరుమలలో పర్యావరణం దెబ్బతినకుండా చూడడానికిగాను ప్రైవేటు అతిధి గృహాల నిర్మాణాన్ని నిలిపివేయాలని టిటిడి ఉద్దేశించిందా?

ఇ) కాంక్రీటు నిర్మాణాల వల్ల తిరుమల పవిత్రత దెబ్బతింటున్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తేవడమైందా?

ఈ) తిరుమల మరొక కాంక్రీట్ జంగిల్‌గా మారకుండా చూడడానికిగాను ప్రభుత్వం తీసుకోదలచిన చర్యలేమిటి?

**దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ పైడికొండల మాణిక్యాల రావు)ఃఃః

ప్రశ్న నెం.2453(93) సర్వశ్రీ పోచిమరెడ్డి రవీంధ్రనాథ్‌రెడ్డి, చిర్ల జగ్గిరెడ్డి, ఎం.ఎల్.ఏలు.

గౌరవనీయులైన రవాణా, రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలోని కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసులను ఎప్పటిలోగా క్రమబద్ధీకరించడమవుతుంది?
ఆ) ఆర్‌టిసిలో అవుట్ సోర్సింగ్ విధానాన్ని నిలిపివేసి, రెగ్యులర్ ప్రాతిపదికపై ఖాళీలను భర్తీ చేసేందుకు ఏదైనా ప్రతిపాదన ఉన్నదా?
ఇ) అయితే, ఆ వివరాలేమిటి?

రవాణా, రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి (శ్రీ శిద్ధా రాఘవ రావు)ః

అ) 2005 సంవత్సరం నుండి ఏపీఎస్ఆర్‌టీసీలో కాంట్రాక్టు ఉద్యోగుల నియామకాలను ప్రారంభించడమైంది. వారిని క్రమబద్ధీకరించడానికి వారి మొదటి నియామకపు తేదీ నుండి కనీసం 3 సంవత్సరాలు పడుతుంది.
ఆ) లేదండీ.
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ప్రశ్న నెం.2383(94) శ్రీ పోలంరెడ్డి శ్రీనివాసులరెడ్డి, శ్రీమతి విశ్వాసరాయి కళావతి, శ్రీ కంబాల జోగులు, ఎం.ఎల్.ఏలు.

అ) రైతులకు కొత్త గోదాముల నిర్మాణం కోసం కోవూరు వ్యవసాయ మార్కెటు కమిటీ ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించిన విషయం వాస్తవమేనా?
ఆ) పూర్తిగా డెల్టా ప్రాంతమైన కోవూరు నియోజకవర్గంలో కొత్త గోదాముల అవసరం ఉందన్న విషయం ప్రభుత్వానికి తెలుసా?
ఇ) ధాన్యాన్ని ఎండబెట్టుకోవడానికి ఒక వేదికను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?
ఈ) అనుమతినిచ్చి, పనులు పూర్తి చేయడానికి ఎంత సమయం పడుతుంది?

వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ ప్రతిపాటి పుల్లారావు)ః

అ) అవునండీ.

ఆ) అవునండీ. కోవూరు నియోజకవర్గంలోని నార్త్ రాజుపాలెం మార్కెట్ యార్డులో 2000 మెట్రిక్ టన్నుల సామర్థ్యంగల ఒక గోదాము నిర్మాణం పురోగతిలో ఉన్నది.

ఇ) లేదండీ.

ఈ) నార్త్ రాజుపాలెంలోని మార్కెట్ యార్డులో ఒక గోదాము నిర్మాణం 2016, జూన్ నాటికి పూర్తి చేయడమవుతుంది.

శ్రీ పోలంరెడ్డి శ్రీనివాసులరెడ్డి (కోవూరు) : అధ్యక్షా కోవూరు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ అంటే ఈ రాష్ట్రంలో ఉన్న మార్కెట్ కమిటీల్లో ఎంతో ప్రాముఖ్యత కలిగిన మార్కెట్ కమిటీ. పూర్తి డెల్టా ప్రాంతమైన కోవూరు నియోజకవర్గంలోని కోవూరు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ పరిధిలో దాదాపు రెండు లక్షల ఎకరాల్లో ప్యాడీ పండిస్తారు. నాకు తెలిసి ఇంత పెద్దఎత్తున ప్యాడీ పండించే నియోజకవర్గం రాష్ట్రంలో మరొకటి ఉండకపోవచ్చు. ఈ మార్కెట్ యార్డు కమిటీకి సంబంధించి నేను గోడౌన్స్ గురించి అడిగినప్పుడు, ఒక గోడౌన్‌ని రెండు వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నిర్మిస్తున్నామని గౌరవ మంత్రిగారు తెలియజేయడం జరిగింది, అందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలను తెలియజేస్తూను.

అదే విధంగా పూర్తి డెల్టా ప్రాంతమైన కోవూరు నియోజకవర్గంలో కొత్తగా ఏదైనా గోడౌన్స్‌ని నిర్మించే ఆలోచన ప్రభుత్వానికి ఉందా అని అడిగితే లేదని సమాధానం చెప్పారు. అది దురదృష్టకరమైన విషయమని తమరి ద్వారా గౌరవ మంత్రి గారికి తెలియజేస్తున్నాను. మాది పూర్తిగా డెల్టా ప్రాంతం. ఒక్కసారే రైతులకు సంబంధించిన వరి కోతలన్నీ కోస్తారు. రైతుల గురించి రైతు సమస్యల గురించి మీకు తెలియని విషయం కాదు. పూర్తి డెల్టా ప్రాంతమైన మా కోవూరు అగ్రికల్చర్ మార్కెట్ యార్డు కమిటీ పరిధిలో తప్పనిసరిగా 5000మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోడౌన్స్‌ను కనీసం నాలుగైదు నిర్మించాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే జిల్లా కలెక్టర్ గారి ద్వారా బుచ్చిరెడ్డి పాలెం మరియు విడవలూరు మండలాలకు సంబంధించిన ప్రతిపాదనలను అక్కడి ఆర్‌డిఓ ద్వారా తహసిల్దారుకు ప్రత్యేకంగా ప్రభుత్వం తరపున, మార్కెట్ యార్డు కమిటీ తరపున సిఫార్స్ చేసి పంపించడం జరిగింది. అక్కడ భూములను గుర్తించమని, భూములను గుర్తిస్తే గోడౌన్స్‌ని నిర్మిస్తామని ప్రతిపాదనలను మార్కెట్ కమిటీ ద్వారా పంపించడం జరిగింది. ఈ సందర్భంలో తమరి ద్వారా నేను గౌరవ మంత్రి గారికి మనవి చేసేదేమంటే, నార్త్ రాజుపాలెంలో గానీ అల్లూరులో గానీ 5000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గౌడౌన్స్ నిర్మాణం జరగాలి, గోడౌన్స్‌ని నిర్మించడంతోబాటు వడ్లను ఆరబోసుకోవడానికి కల్లాలను కూడా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ఆల్‌రెడీ అక్కడ రెండు మూడు కల్లాలు ఉన్నాయి, అవి సరిపోవడం లేదు. ఈరోజు పంటలన్నీ పండి ఒకేసారి చేతికొస్తున్నాయి. పంట చేతికొచ్చే సమయంలో మనకు ప్రస్తుతమున్న దళారీ వ్యవస్థ కారణంగా దళారుల చేతిలో రైతులు మోసపోతున్నారు. ఎందుకంటే కల్లాల్లో వడ్లను నిల్వ చేసుకునే పరిస్థితి లేదు. ఎప్పుడైనా సడెన్‌గా వర్షం కురిసినట్లయితే ఆ వడ్లన్నీ తడిసిపోయే పరిస్థితి. అందువల్ల టెన్షన్ టెన్షన్‌గా రైతుల పరిస్థితి ఉన్న నేపథ్యంలో ఈ అగ్రికల్చర్ గోడౌన్స్ గనుక అందుబాటులో

ఉన్నట్లయితే, అక్కడ ధాన్యాన్ని నిల్వ చేసుకోవడం జరుగుతుంది. రైతు బంధు పథకాన్ని పెద్దఎత్తున అమలు చేసే వెసులుబాటు రాష్ట్ర ప్రభుత్వానికి ఉందనే విషయాన్ని తమరి ద్వారా గౌరవ మంత్రి గారికి మనవి చేస్తున్నాను. డ్రైయ్యర్స్‌ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి, కల్లాలను ఏర్పాటు చేసి, మార్కెటింగ్ గోడౌన్లను నార్త్ రాజుపాలెంతోబాటు అల్లూరులో కూడా నిర్మాణం చేసి, కొత్త ప్రతిపాదనలను మార్కెటింగ్ శాఖ ద్వారా ఇప్పటికే జిల్లా కలెక్టర్ గారి ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారు. కలెక్టర్ గారి ద్వారా, బుచ్చిరెడ్డిపాలెం మండలంలో, విడవలూరు మండలంలో కనీసం అయిదు వేల నుంచి పది వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోడౌన్స్‌ను నిర్మించినట్లయితే మా డెల్టా ప్రాంతంలో ఉన్న రైతులు దళారి వ్యవస్థ నుంచి, కనీస మద్ధతు ధర విషయంలో, రైతులు ఆరు కాలాల పాటు కష్టపడి ఎన్నో ఇబ్బందులకు గురై, వ్యవసాయానికి సంబంధించిన పంటలను పండించినా, పూర్తిగా రేట్లు పడిపోయిన పరిస్థితి. కాబట్టి ఇంత కష్టపడి రైతులు పండించే పంటలో, అధ్యక్ష తమరి ద్వారా ప్రత్యేకంగా ఈ సందర్భంలో ఒక విషయాన్ని మనవి చేస్తున్నాను, దాదాపు అయిదారు సంవత్సరాల నుంచి నెల్లూరు జిల్లాకు సంబంధించి, మా డెల్టా ప్రాంతంలో రెండో పంటకు అవకాశం రాలేదు. ముఖ్యమంత్రిగా శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత నవంబర్‌లో పెద్దఎత్తున మా జిల్లాలో వర్షాలు పడటం, సమగ్ర సోమశిలకు నీళ్లు రావడం, ఈరోజు ప్రత్యేకంగా మళ్లా మా రెండు లక్షల ఎకరాల్లో కూడా రెండో పంటకు నీరు ఇచ్చే అవకాశం ఈరోజు తెలుగుదేశం ప్రభుత్వానికి రావడం వలన మా రైతాంగమంతా చాలా సంతోషంగా ఉన్నారు. కాబట్టి తమరి ద్వారా నేను గౌరవ మంత్రి గారికి మనవి చేసేదేమంటే, మా మార్కెట్ కమిటీలో డబ్బులు ఉన్నాయి, మీరు కూడా కొంత సహాయం చేసి, మరి రైతు కుటుంబం నుంచి వచ్చిన మంత్రి గారికి తెలియని విషయం కాదు. వారు కూడా రైతు కుటుంబంలో పుట్టిన వ్యక్తి. రైతుల కష్టసుఖాలు బాగా తెలిసిన వ్యక్తి, కాబట్టి మీకు అన్ని విషయాలు తెలుసు. కాబట్టి తమరి ద్వారా గౌరవ మంత్రి గారికి మనవి చేస్తున్నాను. తప్పనిసరిగా పెద్దఎత్తున ఈ యొక్క గిడ్డంగులను ఏర్పాటు చేసి రైతులు పండించిన పంటలను నిల్వ చేసుకునే వెసులుబాటును కల్పించి డ్రైయ్యర్లు ఫ్లాట్‌ఫారాలను కూడా పెద్దఎత్తున ఏర్పాటు చేసి రైతాంగాన్ని ఆదుకోవాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారికి ఈ సందర్భంలో మనవి చేస్తున్నాను.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి గ్రామీణం)ః అధ్యక్షా రాష్ట్రంలో మార్కెట్ యార్డుల పరిస్థితి సవ్యంగా లేదన్న విషయం తమరి దృష్టిలో ఉందా? ఏదైతే రైతాంగానికి న్యాయం చేయడం కోసం ఏర్పాటు చేసిన ఈ మార్కెట్ యార్డులు ఎక్కడో కొన్ని చోట్ల తప్ప, దుగ్గిరాల పసుపు యార్డు, గుంటూరు మిర్చి యార్డు లేక అనకాపల్లి బెల్లం మార్కెట్ తప్ప, రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో ఉన్న ఈ మార్కెట్ యార్డులు సవ్యంగా పని చేయడం లేదని తెలుస్తున్నది. వాటిని పని చేయించడానికి/ పటిష్టం చేయడానికి ఎలాంటి చర్యలను మీరు తీసుకుంటారు? ఎందుకంటే రైతాంగం పండించిన పంటలన్నీ మార్కెట్ యార్డులకు తెచ్చి అక్కడ అమ్ముకునే పరిస్థితి ఉండాలి. ఆ విధంగా లేదన్న విషయం తమరి దృష్టికి వచ్చిందా? అదేవిధంగా సరైన గోదాములు లేక ఈ మధ్య కాలంలో కేంద్ర ప్రభుత్వం సేకరణ ఆపిన తర్వాత, రాష్ట్ర ప్రభుత్వం సేకరిస్తున్న ధాన్యాన్ని నిల్వ చేసే పరిస్థితి లేక అయినకాడికి అమ్ముకునే పరిస్థితుల్లో రైతాంగం ఉన్న

విషయం తమరి దృష్టికి వచ్చిందా? అలాగే అనేక పంటలకు అవసరమైన కోల్డ్ స్టోరేజ్‌లు, ఒక్క గుంటూరు నగరంలో తప్ప, రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో కోల్డ్ స్టోరేజీలు లేని విషయం తమరి దృష్టిలో ఉందా? ఏ విధంగా రాష్ట్ర నలుమూలలా ఇటు హార్టీకల్చర్ పంటలుగానీ, పూల లాంటి ఉత్పత్తులను గానీ, వాటిని సవ్యంగా నిల్వచేసి ఎక్స్‌పోర్టు చేసుకునే సౌకర్యాలను కల్పించే దాని కోసం, ఎలాంటి చర్యలను తీసుకుంటారు? కోల్డ్ స్టోరేజీలను మార్కెట్ యార్డుల్లో ఏర్పాటు చేయడానికి అదనపు గోదాములను నిర్మించడానికి ఎలాంటి చర్యలను తీసుకుంటున్నారో తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను.

ఉ.9.40 (5)

MR.SPEAKER: Srinivasa Reddy garu you want to say anything more?

శ్రీ పాలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి: అధ్యక్షా, అదేవిధంగా మంత్రి గారికి మీ ద్వారా మనవి చేసేది కోవూరు నియోజకవర్గ పరిధిలోని రామచంద్రాపురం మరియు రామతీర్థం ప్రాంతాల్లో వేరుశనగ పంటను సముద్రతీర ప్రాంతం రైతులు ఎక్కువగా పండిస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో వేరుశనగ పంటను పండించుకునే రైతులు చిన్న, చిన్న రైతులు. అర్ధ ఎకరం, ఒకటి మరియు రెండు ఎకరాల భూమి కల్గిన రైతులు ఎక్కువగా సముద్రతీర ప్రాంతంలో వేరుశనగ పంటను పండించుకుంటున్నారు. ఒక లోడుకు సరిపడ వేరుశనగ పంటను తయారుచేసుకుని కోల్డ్ స్టోరేజ్ గోడౌన్లలో దాచుకోవాలంటే, రామచంద్రాపురం మరియు రామతీర్థం ప్రాంతాలలోని రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కోవూరు మార్కెటింగ్ కమిటీ ద్వారా గోడౌన్లను ఏర్పాటు చేసినట్లైతే, చిన్న, సన్నకారు రైతులకు ముఖ్యంగా వేరుశనగ పంటను పండించుకునే రైతులకు ప్రయోజనకరంగా ఉంటుంది. కోవూరు నియోజకవర్గ పరిధిలో పూర్తిగా వరి పంటతో పాటు రొయ్యల సాగు కూడా ఎక్కువగా జరిగే పరిస్థితి ఉంది. కాబట్టి ఒక కోల్డ్ స్టోరేజ్ గోడౌన్‌ను కూడా అందునిమిత్తం కోవూరు నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేసేటటువంటి పరిస్థితిని గమనించమని, అవసరముంది కాబట్టి తప్పనిసరిగా కోవూరు నియోజకవర్గ పరిధిలో ఒక కోల్డ్ స్టోరేజ్ గోడౌను ఏర్పాటు చేయవల్సిందిగా మీ ద్వారా గౌరవ మంత్రి గారిని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి (గుంటూరు వెస్ట్): అధ్యక్షా, గుంటూరు మార్కెట్ యార్డ్ పరిధిలో గుంటూరు మార్కెట్ యార్డ్‌కు సంబంధించిన స్థలాన్ని ప్రైవేట్ కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యానికి పూర్తిగా లీజ్‌కు ఇవ్వడం జరిగింది. అది పూర్తిగా మన యొక్క మార్కెట్ నిబంధనలకు వ్యతిరేకం. ఇప్పుడు ఆ లీజ్ పిరియడ్ ఎన్నాళ్లు ఉంది? ఆ రకంగా ఈనాడు మార్కెట్ యార్డ్ స్థలాన్ని ప్రైవేట్ కోల్డ్ స్టోరేజ్ సంస్థలకు ఇచ్చుకుంటూ పోతుంటే చాలా కష్టం. అందులోని ఆంతర్యమేమిటి? ఇప్పటికైనా సరే ఆ విధంగా ప్రభుత్వ స్థలంలో ఉన్న ప్రైవేట్ కోల్డ్ స్టోరేజ్‌ను ప్రభుత్వం ఖాళీ చేయిస్తుందా? ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఆగ్రా తరువాత గుంటూరు పట్టణానికి సంబంధించి ఎక్కువగా ఉన్న కోల్డ్ స్టోరేజ్‌లు నా నియోజకవర్గ పరిధిలో ఉన్నాయి. కోల్డ్ స్టోరేజ్‌ల నిర్మాణం జరిగేటప్పుడు వాటి యొక్క నాణ్యతపరంగా ఎలక్ట్రికల్ కేబుల్స్

ఏమి వాడుతున్నారు? శీతోష్ణస్థితిని మెయింటెనెన్స్ చేసేటటువంటి పరికరాలను ఏమి వాడుతున్నారు? కోల్డ్ స్టోరేజ్‌లోని శీతోష్ణస్థితిని గురించి రైతులకు తెలియపర్చే గ్రాఫ్ పరికరాలను ఏమైనా బయటపెడుతున్నారా? ఎందుకంటే, కోల్డ్ స్టోరేజ్ నిర్మాణానికి గాను ప్రైవేట్ సెక్టార్‌కు ప్రభుత్వం పర్మిషన్స్ అయితే ఇస్తోంది కానీ, ఎవరైతే వాటి నిర్మాణ సమయంలో 20-21 డిగ్రీల శీతోష్ణస్థితి ఉండాల్సిన చోట, ఎక్కువగా 25-26 డిగ్రీల శీతోష్ణస్థితికి తగ్గట్టుగా పరికరాలను ఏర్పాటు చేయడం వల్ల కోల్డ్ స్టోరేజ్‌లో ఉంచిన మిరపకాయ పాడైపోయే ప్రమాదం ఉంటుంది. ఆ మిరపకాయను కోల్డ్ స్టోరేజ్ నుండి బయటకు తీసుకువచ్చిన తరువాత రైతులు అమ్ముకునే పరిస్థితి ఉండటం లేదు. మిరప పంట పాడైపోతోంది. గోడౌన్ల నిర్మాణం అయితే జరుగుతోంది గానీ, వాటిపైన ప్రభుత్వానికి అజమాయిషీ ఏమైనా ఉందా? గవర్నమెంట్‌కు ఏమైనా వాటిపైన మానిటరింగ్ ఉందా? మీ ద్వారా గౌరవ మంత్రి గారిని క్లియర్‌గా అడుగుతున్నదేమిటంటే, గుంటూరు మార్కెట్ యార్డ్ స్థలంలోని ప్రభుత్వ స్థలంలో ఉండే ఆ ప్రైవేట్ కోల్డ్ స్టోరేజ్‌ను ప్రభుత్వం ఖాళీ చేయిస్తుందా, లేదా? కొత్తగా నిర్మించే కోల్డ్ స్టోరేజ్ నిర్మాణాల్లో నియమ నిబంధనలు ఏమైనా పెడతారా, లేదా? గౌరవ మంత్రి గారిని స్పష్టంగా అన్ని విషయాలను సభకు తెలియజేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు (చిలకలూరిపేట): అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీనివాసులు రెడ్డి గారు కోవూరు నియోజకవర్గ మార్కెట్ యార్డ్ పరిధిలోని గోడౌన్లు, కోల్డ్ స్టోరేజ్‌లు అదే విధంగా ప్లాట్‌ఫార్మ్స్, రైతుల పండించిన ధాన్యం ఆరబెట్టుకునేందుకు ప్లాట్‌ఫార్మ్స్ కావాలని కోరడం జరిగింది. అలాగే, కోవూరు మార్కెట్ కమిటీ పరిధిలో అల్లూరు మార్కెట్ యార్డ్‌లో రూ.90 లక్షల వ్యయంతో 15 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కల్గినటువంటి గోడౌన్లను నిర్మించాలని ప్రభుత్వం ప్రతిపాదించడం జరిగింది. 04.03.2016 వ తేదీన సంబంధిత అధికారులకు ఆదేశాలివ్వడం కూడా జరిగింది. అలాగే, రామతీర్థం, రామచంద్రాపురం నందు గోడౌన్లు మరియు కోల్డ్ స్టోరేజ్‌ల నిర్మాణం గురించి కూడా గౌరవ సభ్యులు అడిగారు. ప్రభుత్వపరంగా పెద్దయెత్తున కోల్డ్ స్టోరేజ్‌ల నిర్మాణం కూడా చేపట్టడం జరుగుతోంది. ఎందుకంటే, ఈనాడు రాష్ట్రంలో existing గోడౌన్లు ప్రభుత్వపరంగా 1,034 ఉండగా, 8,01,760 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కల్గి ఉన్నాయి. కొత్తగా మరో 55 గోడౌన్ల నిర్మాణానికి గాను మంజూరు కూడా ప్రభుత్వం చేయడం జరిగింది. ఆ 55 గోడౌన్ల వల్ల 1,15,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కల్గినటువంటి గోడౌన్లను ప్రభుత్వపరంగా శాంక్షన్ చేయగా, అవి ప్రస్తుతం ప్రొగ్రెస్‌లో ఉన్నాయి. అదే విధంగా ఆనియన్ గోడౌన్స్ కోసం 7 ventilated గోడౌన్స్‌ను కూడా ప్రభుత్వపరంగా నిర్మించడం జరుగుతోంది. తద్వారా 1300 మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం కల్గేట్టుగా వాటి నిర్మాణం జరుగుతోంది.

అదేవిధంగా గౌరవ సభ్యులు శ్రీ పాలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి గారు మరియు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి గారు కొత్తగా నిర్మించే కోల్డ్ స్టోరేజ్‌ల విషయమై ప్రస్తావించిన అంశంలో, రాష్ట్రవ్యాప్తంగా

6 కోల్డ్ స్టోరేజ్‌లను 17 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో వాటి నిర్మాణం జరుగుతోంది. అదే విధంగా 23 Ripening chambers ను సుమారు 400 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నిర్మాణం చేపట్టబోతున్నాం.

అదేవిధంగా ఈరోజు గౌరవ సభ్యులు శ్రీ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి గారు ప్రస్తావించిన అంశంలో ప్రైవేట్ సంస్థలకు గత ప్రభుత్వం పర్మీషన్స్ ఇవ్వడం జరిగింది. గుంటూరు మరియు చిలకలూరిపేట నందు గత ప్రభుత్వం కోల్డ్ స్టోరేజ్‌ల నిర్మాణానికి గాను ప్రైవేట్ సంస్థలకు పర్మిషన్స్ ఇవ్వడం జరిగింది. గుంటూరు పట్టణంలో జయలక్ష్మి కోల్డ్ స్టోరేజ్ ప్రైవేట్ యాజమాన్యానికి ప్రభుత్వం స్థలం ఇవ్వడం జరిగింది. లీజ్ పిరియడ్ పూర్తికాగానే ఆ కోల్డ్‌స్టోరేజ్‌ను ఖాళీ చేయించడానికి కూడా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఆ విధంగా ప్రైవేట్‌పరంగా ఉన్న వాటిల్లో కొన్ని కోల్డ్ స్టోరేజ్‌ల నందు నాణ్యత లేకుండా ఉన్న స్టాక్స్ డ్యామేజ్ అవుతోన్న విషయాన్ని గౌరవ సభ్యులు వేణుగోపాల్ రెడ్డి గారు ప్రస్తావించడం జరిగింది. అటువంటి వాటి విషయంలో కూడా ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకోవాలో, క్వాలిటీ డ్యామేజ్ కాకుండా ఏ విధంగా precautions తీసుకోవాలనే విషయంలో కూడా ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

గౌరవ సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి గారు రాజమండ్రి రూరల్ పరిధిలో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు గురించి కూడా అడుగుతున్నారు. అదేవిధంగా కోల్డ్ స్టోరేజ్, గోడౌన్లు మరియు రైపనింగ్ చాంబర్స్ రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ అవసరమున్నా కూడా సత్వరమే శాంక్షన్స్ కూడా ప్రభుత్వం ఇస్తోంది. ఎక్కడైతే వాటి అవసరముందో, ఎక్కడైతే వాటికి డిమండ్ ఉందో, ఎక్కడైతే గోడౌన్స్‌కు సంబంధించిన short fall ఉందో, ఆయా ప్రాంతాలను గుర్తించి వాటి ఏర్పాటుకు గాను శాంక్షన్స్‌ను కూడా ప్రభుత్వం ఇస్తోంది.

అదే విధంగా వేర్ హౌసింగ్ గోడౌన్ల విషయంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 6 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కల్గిన గౌడన్లను నిర్మించాలని ప్రతిపాదించడం జరిగింది. అందు నిమిత్తం నాబార్డ్ బ్యాంక్ రూ.360.00 కోట్లు శాంక్షన్ చేయడం జరిగింది. 5% State Warehousing Corporation margin money తో సుమారు 6 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కల్గిన గోడౌన్లను కూడా నిర్మించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈరోజుకైతే 6,01,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం State Warehousing Corporation కల్గి ఉంది. ఇప్పుడు అద్దెకు తీసుకునేవి కూడా మరో 5లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కల్గినవి ఉన్నాయి. ఈ 6లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కల్గిన గోడౌన్ల నిర్మాణం చేపట్టినట్లైతే, అద్దెకు గాను ప్రైవేట్ గోడౌన్లను తీసుకునే అవసరం లేకుండా, రాష్ట్రవ్యాప్తంగా sufficient గా గోడౌన్లు సరిపోయే విధంగా ఉంది.

శ్రీ కలమట వెంకట రమణ మూర్తి (పాతపట్నం): ధన్యవాదాలు అధ్యక్షా, గౌరవ మంత్రి గారు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వపరంగా గోడౌన్ల నిర్మాణాన్ని చేపడుతున్నట్టుగా చెప్పడం జరిగింది. అయితే, ముఖ్యంగా

బాగా వెనుకబడినటువంటి మా శ్రీకాకుళం జిల్లాలో వంశధార ప్రాజెక్టు పరివాహక ప్రాంతంలో రైతులకు పంటలైతే బాగా పండుతున్నాయి. సుమారు 6 లక్షల మెట్రిక్ టన్నుల మేరకు శ్రీకాకుళం జిల్లాలో పంట పండుతోంది. అయితే, అందుకు సరిపడా గోడౌన్లు లేవు. గోడౌన్లు చాలా తక్కువగా ఉన్నాయి. అందు నిమిత్తం గతంలో కూడా ఎన్నోసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడం జరిగింది. శ్రీకాకుళం జిల్లాలో గోడౌన్ల ఆవశ్యకత చాలా ఎక్కువగా ఉంది. అలాగే, especially, రిమోట్ ఏరియాలైన కొత్తూరు మరియు బాలంగి మండలాల్లో కూడా రైస్ మిల్లులు ఎక్కువగా ఉన్నాయి. కానీ, రైస్‌ను నిల్వ ఉంచుకోవడానికి అవసరమైన గోడౌన్లు లేక రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. నాలుగైదు రోజులు రైల్ మిల్లర్లేమో లారీలను గోడౌన్లు లేని కారణంగా బయట ఉంచుకుని ఇబ్బందులు పడుతున్నారు. మీ ద్వారా ప్రభుత్వాన్ని నేను కోరేదేమిటంటే, కొత్తూరు మండలంలో ప్రభుత్వ స్థలం కూడా ఉంది కాబట్టి ప్రభుత్వపరంగా తక్షణమే అక్కడ గోడౌను నిర్మించే ఏర్పాటు చేయాలని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. అలాగే, జిల్లాలో ఏవైతే గిరిజన మండలాలున్నాయో, ఆయా మండలాల్లో గిరిజన రైతులు పండించుకునే పంటను నిల్వ ఉంచుకునే అవకాశం లేనందున చాలా ఇబ్బందులను గిరిజన రైతులు పడుతున్నారు. గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఒక కోల్డ్ స్టోరేజ్‌ను ప్రభుత్వపరంగా నిర్మించే ఏర్పాటు చేయాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ (పిఠాపురం): ధన్యవాదాలు అధ్యక్షా, మార్కెట్ యార్డ్స్‌లో రైతులు పంటను పండించుకున్న వెంటనే నిల్వ ఉంచుకునే నిమిత్తం బ్యాంకుల నుంచి key loan facility పొందేట్టుగా అవకాశం ఉంది. రైతులు పంటను స్టోరేజ్ చేసుకుని అప్పటికప్పుడు వాళ్లు బయట తీసుకున్న రుణం తాలూకు వడ్డీల నుంచి బయటపడే విధంగా key loan facilities ను ఏర్పాటు చేసి మళ్లీ రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర వచ్చిన తరువాత అమ్ముకునే విధంగా చర్యలు తీసుకునే నిమిత్తం గౌరవమంత్రిగారిని ఆలోచించవల్సిందిగా మీ ద్వారా కోరుతున్నాను. అంతేగాకుండా రైతులకు ఆ సిస్టమ్‌లో అవగాహన కూడా కల్పించాలని కోరడం జరుగుతోంది. ముఖ్యంగా లింక్ రోడ్స్ సమస్యగా ఉంది. మా మార్కెట్ యార్డ్‌కు వచ్చేసరికి సుమారుగా రూ.5.50 కోట్ల వరకు నిధులు నిల్వలో ఉన్నాయి. చాలా మంది రైతులు గ్రామాల నుంచి ఒక బస్తా ధాన్యం రోడ్డు మీదకు మోసుకురావడానికి గానూ పదహేను, ఇరవై రూపాయలు ఒక బస్తా ధాన్యం మోసినందుకు గాను దగ్గర, దగ్గర కూలీకి ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి వస్తోంది. అది కూడా గౌరవ మంత్రి వర్యులు ఆలోచించి అందు నిమిత్తం చర్యలు చేపటవల్సిందిగా మీ ద్వారా కోరుతున్నాను. మా పిఠాపురం నియోజకవర్గ పరిధిలో ఎక్కువగా ఫిషర్‌మెన్ కుటుంబాలున్నాయి. ఆ కుటుంబాలకు కూడా కోల్డ్ స్టోరేజ్ ఫెసిలిటీని లింకప్ చేస్తే మార్కెట్ యార్డ్ ద్వారా వాళ్లకు రేటు ఉన్నప్పుడు సరుకు అమ్ముకోవడానికి అవకాశమున్న పరిస్థితి ఉంటుంది.

9.50AM, (6)

మా పిఠాపురం నియోజకవర్గంలో అధికంగా మత్స్యకార కుటుంబాలుంటాయి. ఆ మత్స్యకారులకు కూడా శీతలగిడ్డంగులను మార్కెట్ యార్డుల ద్వారా అనుసంధానం చేయగలిగితే రేటు ఉన్న సమయాల్లో చేపలు విక్రయించుకునేందుకు అవకాశం కలుగుతుంది. చేపలు నిల్వ ఉంటే పాడైపోతాయనే ఉద్దేశంతో రూపాయి విలువ గలిగిన చేపను పదిపైసలకు దళారులుకు అమ్ముకోవాల్సి వస్తుంది. ఈవిధంగా మత్స్యకారులు ఇబ్బందులు పడుతున్నందున దీనిపై గౌరవ మంత్రిగారు దృష్టి సారించాలని తమరి ద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః శ్రీనివాసులు రెడ్డి గారూ..

శ్రీ పి. శ్రీనివాసులు రెడ్డి ః అధ్యక్షా నార్త్ రాజుపాలెంలో అయిదువేల మెట్రిక్ టన్నులు సామర్థ్యం కలిగిన గోడౌన్స్ మంజూరు చేయాల్సిందిగా కోరుతున్నాను. దానితోపాటు విడవలూరు బుచ్చిరెడ్డిపాలెం ప్రాంతాలలో కూడా ఐదువేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం చొప్పున గోడౌన్స్ మంజూరును అభ్యర్థిస్తూ మా డెల్టా ప్రాంతం రైతులు ఎదురుచూస్తున్నారు. ఈ విషయాన్ని గతంలో మంత్రిగారికి విన్నవించడం జరిగింది. అందుకు కావల్సిన నిధులు స్థానిక మార్కెటింగ్ కమిటీల్లో కూడా ఉన్నాయి. నార్త్ రాజుపాలెంలో గోడౌన్స్ నిర్మాణంతోపాటుగా Dryer platforms నిర్మాణం కూడా అవసరం ఉంది. విడవలూరు బుచ్చిరెడ్డిపాలెంలో కూడా Dryers నిర్మించాలని కోరుతున్నాను. కోవూరు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ కార్యాలయం లేదు, స్థల కేటాయింపుకై జిల్లా కలెక్టర్ గారిని కోరడం జరిగింది, 15సెంట్లు స్థలం కేటాయించేందుకు కలెక్టర్ గారు ఆమోదం తెలిపారు కాబట్టి స్వంత కార్యాలయ భవన నిర్మాణ సదుపాయం కల్పించాల్సిందిగా కోరుతున్నాను, ఈ విషయాలపై స్పష్టమైన హామీ ఇవ్వాల్సిందిగా తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ ః రాధాకృష్ణ గారూ..

శ్రీ ఎ. రాధాకృష్ణ (తణుకు)ః ధన్యవాదాలు అధ్యక్షా, తణుకు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ పరిధిలో, గోడౌన్స్ లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. 1972వ సంవత్సరంలో ఏర్పాటైన తణుకు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ 1997వ సంవత్సరం నాటికి అత్తిలి, పెనుగొండ, తణుకు మూడు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీలుగా విడిపోయింది. ఆ సందర్భంలో అత్తిలి, పెనుగొండలకు మాత్రం పూర్తి స్థాయి వ్యవసాయ గిడ్డంగులు ఏర్పాటు చేయగా తణుకుకు ఎటువంటి గిడ్డంగుల నిర్మాణం చేయబడని కారణంగా రైతులు ఇబ్బంది పడుతున్నారు. తణుకు వ్యవసాయ మార్కెటింగ్ గౌడౌన్స్‌లో రూ.0.50 చెల్లింపు ఉండగా, బయట ఇతర గిడ్డంగుల్లో ధాన్యం నిల్వ ఉంచుకునేందుకు దాదాపు రూ.5.00/–ల వరకు చెల్లించాల్సిన పరిస్థితి వచ్చింది. అంతేకాకుండా రైతులు నిల్వ ఉంచుకున్న ధాన్యం విలువపై 75శాతం మేర రుణం తెచ్చుకునే సదుపాయాన్ని తణుకు పరిసర ప్రాంతాల్లో రైతులు కోల్పోతున్నారు,

చాలా ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు పలుమార్లు గౌరవ మంత్రిగారికి కూడా ఇవ్వడం జరిగింది. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలి. ఆ వ్యవసాయ మార్కెటింగ్ కమిటీకి సంవత్సరానికి దాదాపు రూ.5.00కోట్లు ఆదాయం వస్తుంది, కానీ ఆ కమిటీకి సంబంధించిన సుమారు రూ.17కోట్లు విలువ కలిగిన ధాన్యం బోర్డు దగ్గర నిలువలు ఉంటున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో వెంటనే తణుకు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ గోడౌన్స్ నిర్మించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని తమద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేసుకుంటున్నాను. ధన్యవాదాలు.

మిస్టర్ స్పీకర్ ః శ్రీనివాసులు గారూ..

శ్రీ కాలవ శ్రీనివాసులు (రాయదుర్గం) ః అధ్యక్షా, గోదాముల నిర్మాణం అనేది అత్యంత కీలకమైనది. పంటలకు సకాలంలో గిట్టుబాటు ధర రాని సమయాల్లో " రైతుబంధు " అనే అద్భుతమైన స్కీమ్ ఉంది దానిద్వారా అవసరానికి డబ్బులు తీసుకొని, ధాన్యానికి గిట్టుబాటు ధర వచ్చినప్పుడు అమ్ముకునేందుకు సులభతరంగా ఉంటుంది. రాయదుర్గం నియోజకవర్గంలోని బొమ్మనహాల్, కనేకల్లులో కూడా పెద్దఎత్తున రైతులు వరి, ప్రొద్దుతిరుగుడు, జొన్న వంటి ఇతర పంటల్ని కూడా పండిస్తారు. సబ్ మార్కెట్ యార్డుల్లో గోదాములు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించడం జరిగింది. అన్ని మండల కేంద్రాల్లోనూ గోదాములు నిర్మాణానికి నిర్దిష్టమైన కార్యాచరణ ప్రణాళికతో గోదాములు నిర్మించినట్లైతే రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది.

రాయదుర్గం, కనేకల్లులోనూ గోదాములు నిర్మించేందుకు సత్వరమే అనుమతులు మంజూరు చేయాల్సిందిగా కోరుతూ తమద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ ః మినిస్టర్ గారూ..

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు ః అధ్యక్షా గౌరవ సభ్యులు రమణ గారు అడిగారు, ఇప్పటికే శ్రీకాకుళం జిల్లా పలాసలో 2000మెట్రిక్ టన్నులతో, పలాసాలోనే మరో 2000మెట్రిక్ టన్నులు సామర్థ్యంతోనూ, ఆముదాలవలస 2000మెట్రిక్ టన్నుల గోదాములు నిర్మాణాలు చేపడుతున్నాం. అదేకాకుండా ఇప్పుడు ప్రపోజల్ అండర్ రూరల్ డెవలప్ (ఆర్డిఎఫ్) కింద శ్రీకాకుళంలోనే శ్రీకాకుళం హంపోల్‌లో 3000మెట్రిక్ టన్నులు, ఆముదాలవలసలో 3000మెట్రిక్ టన్నులు, రాజాంలో 3000మెట్రిక్ టన్నులు, నివగాంలో 2000మెట్రిక్ టన్నులు, కోటబొమ్మాళిలో 3000మెట్రిక్ టన్నులు, ఇచ్ఛాపురం, గొర్లపాడులలో 1000మెట్రిక్ టన్నులు సామర్థ్యంతో గోదాములు నిర్మాణంలో ఉన్నాయి. శ్రీకాకుళం హంపోల్‌లో 2000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన కోల్డ్ స్టోరేజ్ కూడా మంజూరు చేయడం జరిగింది.

అదేవిధంగా గౌరవ సభ్యులు శ్రీ పి. శ్రీనివాసులు రెడ్డి గారు ముఖ్యంగా ప్లాట్‌ఫాం కావాలని అడుగుతున్నారు. ప్లాట్‌ఫామ్స్ నిర్మించేందుకు తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను. చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వంలో ముఖ్యంగా మార్కెటింగ్ యార్డు నిధులు రైతుల ప్రయోజనాల కోసం ఏది అవసరం ఉన్నా దానిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అందులో భాగంగానే కోవూరు నియోకవర్గంలో ఎక్కడైతే మార్కెటింగ్ యార్డు స్థలాలున్నాయో ఆ స్థలాల్లో ధాన్యం మరియు ఇతర వ్యవసాయ ఉత్పత్తులు ఆరబెట్టుకునేందుకు ప్లాట్‌ఫామ్స్ తప్పకుండా నిర్మిస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అంతేకాకుండా గౌరవ సభ్యులు విడవలూరు, బుచ్చిరెడ్డిపాలెంలలో గోడౌన్స్ నిర్మించాల్సిందిగా కోరారు, అక్కడ స్థలం ఉండి, గోడౌన్స్ అవసరం అనుకుంటే తప్పకుండా నిర్మిస్తామని తమద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు వర్మగారు, రాధాకృష్ణ గారు గోడౌన్స్ నిర్మాణం గురించి అడగడం జరిగింది. తణుకులో గోడౌన్స్ నిర్మాణానికి స్థలం లేదు. స్థలం ఇచ్చినట్లైతే మార్కెటింగ్ శాఖ నుండి వెనువెంటనే నిధులు విడుదల చేయడం జరుగుతుందని తమద్వారా తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు కాలవ శ్రీనివాసులు గారు కోరిన విధంగా రాయదుర్గం, బొమ్మనహాలు, కానేకల్‌కు ప్రతిపాదనలు వచ్చాయి, అక్కడ స్థలం ఉంది కాబట్టి గోడౌన్స్ నిర్మించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తమరిద్వారా తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు వర్మ గారు అడిగిన ప్రశ్నకు సమాధానం స్థలం ఉన్నచోట గోడౌన్స్ నిర్మించేందుకు నిధుల కొరత లేదు. గౌరవ ముఖ్యమంత్రి గారు రైతు ప్రయోజనాలను కాపాడటానికి గోడౌన్స్ నిర్మాణం, కోల్డ్ స్టోరేజెస్, రైతులకు వసతి గదుల నిర్మాణాలు చేపట్టేందుకు స్థలం ఉండి, అవసరం ఉన్నచోట గోడౌన్స్ నిర్మించేందుకు నిధుల కొరత లేదు, ప్రభుత్వం తరఫునుండి ఎటువంటి ఇబ్బంది లేదు. వచ్చిన ప్రతిపాదనలను పరిశీలించి మంజూరు చేయడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్ ః ప్రశ్న నెం.2486 (95) మినిస్టర్ ఫర్ సివిల్ సప్లైస్..

ప్రశ్న నం. 2486

శ్రీ పెన్మెత్స విష్ణుకుమార్ రాజు ఎంఎల్ఎ

గౌరవనీయులైన ధరల పర్యవేక్షణ, వినియోగదారు వ్యవహారాలు, ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ) రాష్ట్రంలో కొత్తగా జారీ చేసిన రేషన్ కార్డులలో కుటుంబ సభ్యుల పేర్లు, వారి ఫోటోలు కనిపించకుండా పోయినందున ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకురావడమయిందా?

ఆ) అయితే, సదరు రేషన్ కార్డులను సరిదిద్దడానికి ప్రభుత్వం తీసుకోనున్న చర్యలేమి?

ఇ) ఒక ప్రాంత ప్రజల రేషన్ కార్డులను సుధూరంగా మరో ప్రాంతాలలోఉన్న రేషన్ డిపోలకు కేటాయించారన్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకురావడమయిందా?

ఈ) రేషన్ డిపోలు సమయపాలనను పాటించడం లేదన్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకురావడమయిందా?

ఉ) ప్రతి నెల 1 నుండి 15వ తేది వరకు రేషన్‌ను జారీ చేయడానికి ప్రభుత్వం వద్ద ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

**ధరల పర్యవేక్షణ, వినియోగదారు వ్యవహారాలు, ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీమతి పరిటాల సునీతమ్మ (రాప్తాడు) ఃఃః

ఊ) అవునండీ, రాబోయే నెల 1వ తారీఖు నుండి పంపిణీ చేయడం కోసం లభ్యంగా ఉంచడానికి ముందస్తుగా ప్రస్తుత నెల 20వ తేది నుండి చౌక ధరల దుకాణాలలో రాబోయే నెల నిత్యావసర సరుకులను లభ్యంగా ఉంచడాన్ని అమలు చేయడమవుతున్నది.

10.00 am (7)

మిస్టర్ స్పీకర్: విష్ణుకుమార్ రాజు గారు.

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, రాష్ట్రంలో సుమారు కోటీ, నలభై లక్షల కంటే ఎక్కువ రేషన్ కార్డులున్నాయి. దాని మూలంగా నాలుగు కోట్ల, మూడు లక్షల యూనిట్స్‌కి మన రాష్ట్ర ప్రభుత్వం రేషన్ సప్లై చేయడం జరుగుతోంది. ఇది చాలా ప్రతిష్టాత్మకమైన విషయం. కొత్త రేషన్ కార్డులు ఇచ్చినప్పుడు మిస్టేక్స్ వచ్చాయని దీంట్లో ఇప్పుడే గౌరవ మంత్రివర్యులు చెప్పడం జరిగింది. వాటిని సరిచేస్తే ప్రజలకు చాలా ఉపయోగంగా ఉంటుంది.

అధ్యక్షా, ముఖ్యంగా ఏంటంటే రేషన్ కార్డులలో ladies గాని, కొంచెం old age ఉన్న వాళ్లకి age తక్కువగా పడుతుంది. అది ఎప్పట్నుంచో అలా జరుగుతూ వచ్చేది. అయితే కొత్తగా ఇచ్చిన రేషన్‌కార్డులలో అలా ఉండదు. పాతరేషన్ కార్డులలో వాళ్ల physical age 65 years ఉన్నప్పటికీ వాళ్ల రేషన్ కార్డులలో 50 years అని తక్కువ వేయడం జరిగింది. దానికి reason ఏమంటే, వాళ్లదగ్గర Date of Birth Certificates లేని మూలాన ఇది వరకు అట్లా చేయడం జరిగింది. అందుకు ఈ రేషన్ కార్డులలో age కూడా corrections చేసే సదుపాయం e-seva లో ఉందీ అని చెప్పినప్పటికీ కూడా practical గా అది జరగడం లేదు. గౌరవ మంత్రివర్యులని దానిమీద instructions ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.

అధ్యక్షా, తర్వాత మీ సేవా సెంటర్స్‌లో గాని, లేక తహసిల్దార్ ఆఫీస్‌లలో గాని, వార్డ్ ఆఫీసెస్‌లో, పంచాయతీ ఆఫీసెస్ నుంచి కూడా ఇంకా అప్లికేషన్స్ వచ్చి ఉన్నప్పుడు, కొన్ని రేషన్ కార్డులు ఇంకా ఇవ్వకపోతే అవి కూడా ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే, ఇన్ని కోట్ల మందికి ఇచ్చి, ఎవరికో ఒక చోట పదిమందికో, పదిహేను మందికో ఇవ్వని మూలాన వాళ్లు బాధపడే situation ఉంది.

తర్వాత, ఈ రేషన్ డిపోలలో అన్ని సరుకులూ at a time ఉండటం లేదు. ఎప్పుడైతే స్పెషల్‌గా పండుగలకు " చంద్రన్న కానుక ", " చంద్రన్న తోఫా" అని అటువంటివి ఇచ్చినప్పుడు మాత్రం అన్ని items at a time ఇవ్వడం జరుగుతుంది. కానీ, ఇప్పుడు రేషన్ కార్డు పట్టుకొని రేషన్ డిపోకు వెళ్తే, కొన్ని ఐటమ్స్ ఇవ్వడం జరుగుతోంది. తర్వాత మళ్లీ రమ్మంటున్నారు. ఒకసారి డిపోకు వెళ్లినప్పుడు అన్ని ఐటమ్స్ at a time ఇచ్చేటట్లు మన ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. ఎందుకంటే ఈ

రేషన్ తీసుకునే వాళ్లు కనీసం ఒక రోజు వాళ్లు సెలవు పెట్టుకుని, లేకపోతే పనికి వెళ్లకుండా ఉన్న పరిస్థితి ఏర్పడుతుంది. అందుకు దయచేసి అన్ని ఐటమ్స్ కూడా at a time ఇచ్చేటట్లుగా చర్య తీసుకోవలసిన అవసరం ఉంది. అన్ని ఐటమ్స్ at a time వచ్చిన తర్వాత, అప్పటినుంచి 15 రోజులో, 20 రోజులో ప్రభుత్వం సమయం కేటాయించవలసిన అవసరముంది.

అధ్యక్షా, ఇంకొక విషయం ఏంటంటే, ఈ రేషన్ డిపోల దగ్గరకు వెళ్లినప్పుడు కొంతమంది రేషన్ డీలర్స్, వాళ్లు ఏదో సొంతంగా రేషన్ ఇచ్చినట్టు, కొంచెం అమర్యాదగా మాట్లాడటమో, గసురుకోవటమో, విసుక్కోవటమో ఇటువంటివి జరుగుతున్నాయి. ఇవి లేకుండా కొంత మానవతా దృక్పథంతో చూడవలసిన అవసరం ఉంది. అట్లాగే ASOs, DSOs కూడా ఎన్నిసార్లు రేషన్ డిపోలను చెకింగ్ చేస్తున్నారు? ఎన్నిసార్లు చెకింగ్‌కు వెళ్లారో, అవి కూడా ఒక రిజిస్టర్ పెట్టి చూడవలసిన అవసరముంది. కనీసం వారానికి ఒక్కసారి DSO స్థాయి అధికారి ఒక జిల్లాలో గాని, లేక ఒక మండలంలో గాని inspection చేసి inspection reports కూడా ఇవ్వాలి. లేకపోతే ఏమౌతుందంటే, ఎప్పుడైనా గౌరవ మంత్రివర్యులు ఎవరైనా వెళ్లినప్పుడే ఆ DSO లు వెళ్లి inspection చేయడం జరుగుతోంది. అది కూడా ఉన్న సూచనలు మాకు అయితే ఏమీ లేదు. దీనిమీద కొంచెం జాగ్రత్తగా స్పందించవలసిన అవసరం ఉంది.

మిస్టర్ స్పీకర్: రామకృష్ణ బాబుగారు.

శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబు (విశాఖపట్నం తూర్పు) : అధ్యక్షా, మొన్న జన్మభూమిలో కొత్తగా రేషన్‌కార్డులు ఇవ్వడం జరిగింది. Already verification చేసిన తర్వాతనే ఆ కార్డులన్నీ ఇవ్వడం జరిగింది. అయినా గానీ, National Food Security Act 2013 ప్రకారం మొన్న తేదిః07.09.2015న మళ్లీ verify చేయమని circular జారీ చేయడం జరిగింది. దాంట్లో లేనిది, software లో two wheeler ఉన్న వారికి కూడా కార్డు ఇవ్వవద్దు అని రావడం జరిగింది. వెంటనే గౌరవ మంత్రిగారి దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. మొన్న గురువారం నాడే ఆ సమస్య కూడా పరిష్కారం చేసి, ముందు verification అయిపోయింది కాబట్టి, కార్డులన్నీ జారీ చేయమని చెప్పడం జరిగింది. మంత్రిగారికి ధన్యవాదాలు.

అదేవిధంగా రేషన్ షాపుల్లో మాత్రం 1వ తేదీనుండి 15వ తేదీ వరకు తప్పనిసరిగా రేషన్ ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే రూరల్‌లో 450 కార్డులకు ఒక రేషన్ షాపు, సిటీలో అయితే 650 కార్డులకు ఒక రేషన్ షాపు ఉండాలి. కానీ ఒక్కో రేషన్ షాపుకు 1000 నుంచి 2,000 కార్డులు ఉన్నాయి. అందువలన 1వ తేదీనుండి 15వ తేదీ వరకు తప్పనిసరిగా రేషన్ ఇవ్వాల్సిందిగా మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుకుంటూ, కొత్త రేషన్ షాపులను కూడా మంజూరు చేయాలని, అదేరకంగా మహిళా

బృందాలకు కూడా కొత్త రేషన్ షాపులు ఇవ్వాలని మీద్వారా మంత్రిగారిని కోరుకుంటూ మరొక్కసారి మంత్రిగారికి ధన్యవాదాలను తెలియజేసుకొంటున్నాను.

మిస్టర్ స్పీకర్: బి.జయనాగేశ్వర రెడ్డి గారు.

డా.బి.జయనాగేశ్వర రెడ్డి (ఎమ్మిగనూరు): ధన్యవాదాలు అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు చెప్పిన విషయమే నేను కూడా చెప్పాల్సిన పరిస్థితి. గత ప్రభుత్వాల దోపిడీలో ఈ రేషన్ డిపోల్లో కూడా విపరీతమైన అవినీతి జరిగినప్పుడు, గౌరవ ముఖ్యమంత్రిగారు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుని, ఈరోజు నిత్యవసర వస్తువులు పేదలకు అందాలని చెప్పి ఒక గొప్ప సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. కానీ, మంత్రిగారిని తమరి ద్వారా కోరేదేమంటే, 1వ తేదీనుండి 15వ తేదీ వరకు అని సమయం పెట్టారని చెప్పారు. నిర్దిష్టమైన ఆదేశాలు జిల్లా కలెక్టర్లకు కూడా ఇస్తే, మా జిల్లాలో, అంటే మా నియోజకవర్గమైన ఎమ్మిగనూరులో, వేసవికాలంలో దాదాపు ప్రతీ డీలర్‌షాపు ముందు కూడా మధ్యాహ్నం వరకూ నిలబెట్టి, ఇంకా మారని డీలర్లు, న్యాయ వ్యవస్థను అడ్డు పెట్టుకుని ఈరోజుకి కూడా రాజ్యం ఏలుతున్నారు. వాళ్లు అనవసరమైన మాటలు మాట్లాడటం, సభ్యులు శ్రీ పి. విష్ణుకుమార్ రాజు గారు చెప్పినట్టు, ప్రభుత్వం మీద ఏదో చెడ్డ పేరు వచ్చే విధంగా, మూడు రోజులైనా కూడా డీలర్లు షాపుల దగ్గర దాదాపు మూడు నుంచి నాలుగు గంటలు నిలబెడుతున్నారు. వృద్ధులు, మహిళలు చాలా ఇబ్బంది పడుతున్నారు. వారు " చంద్రన్న కానుక" కు గాని, గౌరవ ముఖ్యమంత్రిగారు ఆశించిన క్షేత్ర స్థాయిలో వారి సంకల్పానికి మాత్రం వీళ్లు తూట్లు పొడిచేవిధంగా డీలర్లు ప్రవర్తిస్తున్నారు. తమరి ద్వారా ఏమంటే, మా ఎమ్మిగనూరులో నాకు తెలిసిన విషయం కూడా ఏదో మూడు రోజుల్లో ఏదో టార్గెట్ పెట్టుకున్నారట, కమీషన్ కోసం, కేవలం రెండు, మూడు రోజుల్లోనే ఈ డీలర్లు నిత్యవసర వస్తువులు పంచాలని చెప్పి వాళ్లు ఇబ్బంది పెడుతున్నారు. తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాం. నిర్దిష్టంగా 1వ తేదీనుండి 15వ తేదీ వరకు అనే విషయాన్ని మీరు ఆదేశిలివ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: గణేశ్ కుమార్.

శ్రీ వాసుపల్లి గణేశ్ కుమార్ (విశాఖపట్నం దక్షిణం): అధ్యక్షా, ధన్యవాదాలు. మూడు పాయింట్లను చెప్పదలిచాను. (1) అంత్యోదయ కార్డులకు ఈరోజు సుమారు35 కేజీల చొప్పున బియ్యం ఇస్తున్నాము. ఇప్పుడు all of sudden ఆ కార్డులను cancel చేసి, white ration cards కింద convert చేశారు. With what clause they have done it ఒకసారి clarification ఇవ్వాలి. (2) ఈ Ration Cards E-pass ద్వారా మనం ఎక్కడినుంచైనా రేషన్ collection చేసుకునే benefit ఉంది. కానీ ఈ డీలర్స్ అందరూ కూడా ఒక లాబీగా తయారై, ఇప్పటివరకూ ఎవరికీ కూడా ఆ particular గా ఆ dealer దగ్గరికి వెళ్తే కాని ఇవ్వడం లేదు.(3) పాయింట్, మనం చూస్తున్నాము, చాలా డీలర్ల దగ్గరకు వెళ్లేటప్పుడు

70 నుంచి 75 సంవత్సరాలు పైన గల వయసు వాళ్లు collections కు వెళ్తున్నారు. ఒక ruling pass చేయాలి. ఒక కార్డులో నలుగురైదుగురు ఉన్నప్పుడు ఆ 70 సంవత్సరాల వాళ్లని పంపించవలసిన అవసరం ఏమొచ్చింది? ఆ family members లో humanity కూడా ఉండాలి కదా? ఒక కార్డులో minimum 50 years below వాళ్లు ఉన్నప్పుడు ఎవరైనా వెళితే ఆ రేషన్ ఇచ్చేటట్టుగా చేస్తే బాగుంటుంది. ఎందుకంటే, 70 నుంచి 75 సంవత్సరాల వయసు గలవారు ఆ ఎండలో వెళ్లేటప్పుడు ఆ finger prints పడక, రేషన్ అందక అనేక ఇబ్బందులకు గురౌవుతున్నారు. అదేమో they are dubbing wrong name on the Government. తప్పకుండా 50 సంవత్సరాల లోపు వారు వెళ్లినా రేషన్ ఇచ్చేవిధంగా చేస్తే బాగుంటుందని ప్రభుత్వం వారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ఃమినిష్టరుగారు.

శ్రీమతి పరిటాల సునీతఃఅధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ పి. విష్ణుకుమార్ రాజుగారు చెప్పినట్లు "మీ సేవ" లో వయసుకు సంబంధించిన తప్పులను సరిదిద్దుకోవచ్చు. అర్హులైన వారందరికీ BPL Cards కూడా ఇస్తాము. ఇంకా ఎవరైనా కార్డులు లేని వాళ్లు ఉంటే, కొంతమంది కార్డుల కోసం అప్లై చేసుకున్నారు. వాళ్లందరికీ కూడా ఇస్తామని తెలియజేస్తున్నాను. గత నెల నుంచి కిరోసిన్ అంటే తేదిఃనుంచి 15వ తేదీ వరకు ఇవ్వడం జరుగుతుంది. గత సంవత్సరంలో, కిరోసిన్ లేటుగా వస్తుంది కాబట్టి, గతంలో కూడా ఎక్కువసార్లు షాపుచుట్టూ తిప్పుకునేవారు. అందువల్ల పరిస్థితి ఆవిధంగా ఉండేది. ఫిబ్రవరి నెల నుంచి కొన్ని షాపుల్లో మేము కూడా ప్రయత్నం చేశాము. తేదిఃనుంచి 15వ తేదీ వరకు కూడా కిరోసిన్ గాని, రేషన్ గాని, గోధుమ పిండి గాని, చక్కెర గాని అన్నీకూడా 1వ తేదీ నుంచి 15వ తేదీ లోపే ఇవ్వాలని మేము కూడా ప్రయత్నం చేస్తున్నాము. తప్పకుండా ఈ చర్యలు కూడా తీసుకొంటాం. ఎవరైనా సరే, రేషన్ కార్డు వాళ్లని రెండు, మూడు సార్లు తిప్పుకోకుండా, తప్పకుండా వాళ్లు వచ్చిన వెంటనే రేషన్ ఇచ్చేవిధంగా ప్రయత్నాలు చేస్తామని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, "మీ సేవ" ద్వారా కొత్తగా సభ్యుల పేర్లు, పుట్టబోయే పిల్లలతో సహా నమోదు కూడా చేసుకోవచ్చు. అదేవిధంగా సిసి అనుమతితో ఈ పేర్లను కూడా నమోదుకు అంగీకరిస్తున్నాము. ఈ అధికారాన్ని కూడా జాయింట్ కలెక్టర్లకు ఇచ్చే ప్రతిపాదన కూడా ఉంది.

10.10am (8)

డి.ఎస్.ఓ.లు, రెవెన్యూ అధికారులు కూడా తనిఖీ చేస్తున్నారు. నేను తనిఖీకి వెళ్ళినప్పుడే కాకుండా, గౌరవ శాసనసభ్యులు కూడా వాళ్ళ నియోజకవర్గంలో ఎక్కడైనా ఎఫ్.పి. షాపులకు వెళ్ళి, వాళ్ళు కూడా చెక్ చేయాలని గౌరవ సభ్యులందరినీ ప్రత్యేకంగా కోరుకుంటున్నాను. డి.ఎస్.ఓ.లు, రెవెన్యూ అధికారులూ, ఎమ్మార్వోలు కూడా షాపుల దగ్గరకు వెళ్ళి పరిశీలిస్తున్నారు. ఎక్కడైనా, ఎవరైనా రేషన్‌ను సరిగ్గా, సక్రమంగా

ఇవ్వకపోతే వాళ్ళ మీద వెంటనే చర్యలు తీసుకుంటున్నాము. ఇంకా ఎక్కడైనా సమస్యలుంటే మా దృష్టికి తీసుకురావాలని కోరుతున్నాను.

అలాగే, గౌరవ సభ్యులు రామకృష్ణ అన్న గారు చెప్పినట్లు నాలుగు చక్రాల వాహనాలను స్వంతంగా వాడుకునే వారికి రేషన్ కార్డులు ఇవ్వము. ఎందుకంటే, నాలుగు చక్రాల వాహనాలు వాడుకుంటున్నారంటే, వారు 'ఉన్న వాళ్ళు' కాబట్టి, వాళ్ళకు రేషన్ కార్డులు లేవు. అదే రెండు చక్రాల వాహనాల విషయానికొస్తే కూలీకి పోయే వారు కూడా బైకులు తీసుకుంటున్నారు కాబట్టి, అలాంటి వాళ్ళకి సమస్య లేకుండా కార్డులు ఇస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఎవరైనా డీలర్లు అమర్యాద పూర్వకంగా ప్రవర్తిస్తే, వాళ్ళ మీద కఠిన చర్యలు తీసుకుంటున్నాము. మహిళలు, జెంట్స్ గానీ రేషన్ కొరకు వెళ్ళినప్పుడు వారితో అసభ్యంగా మాట్లాడితే తగిన చర్యలు తీసుకుంటాము. మీ దృష్టికి వచ్చిన వాటిని కూడా జిల్లా అధికారుల దృషికి తీసుకువెళ్ళి తగిన చర్యలు తీసుకుంటాము. ప్రతినెల ఒకటి నుండి 15వ తారీఖు వరకు రేషన్ ఇస్తాము. రేషన్ ఇవ్వని డీలర్ల మీద చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

మన రాష్ట్రంలో 9,21,338 ఎ.ఎ.వై. కార్డులున్నాయి. అర్హులైన వారందరికీ ఇవ్వడం జరుగుతుంది. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి ఆదేశాల మేరకు ఈ-పాస్ మిషన్లను కూడా పెట్టాము. గత పది సంవత్సరాల నుండి చాలా మంది డీలర్లు, దళారులు ప్రజలకు ఇవ్వాల్సిన బియ్యాన్ని ఇవ్వకుండా, వాటిని అమ్ముకున్నారు. దానివల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారు. పేదవాళ్ళెవ్వరికీ బియ్యం కూడా అందించిన పాపాన పోలేదు.

తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, ఈ-పాస్ మిషన్లు పెట్టిన తరువాత, ఎవరికైతే రేషన్ కార్డు ఉందో, అలాంటి ప్రతి ఒక్కరూ అక్కడికి వచ్చి రేషన్ తీసుకునే సిస్టమ్ పెట్టాం. చాలా సక్సెస్ అయ్యింది. గతంలో సర్వర్ పనిచేయక చాలా మంది ఇబ్బంది పడిన మాట వాస్తవం. కానీ, మూడు నెలల నుంచి ఆ ఇబ్బందులు లేవు. ఇప్పటికి, దాదాపు 85 శాతం వరకు ఈ-పాస్ మిషన్స్ ద్వారానే రేషన్ ఇస్తున్నాం. ఇంతకు ముందు గౌరవ సభ్యులు మాట్లాడుతూ, ఎవరైనా అక్కడికి పోయి, వారి వేలి ముద్రలు పనిచేయకపోతే అలాంటి వారు అర్హులు కారా? అని అడిగారు. అలాగ వేలి ముద్రలు పడనటువంటి వారికి వీ.ఆర్.ఓ. గారు స్వయంగా, ఆయన వేలి ముద్ర వేసి రేషన్ ఇప్పించాల్సిందిగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

MR.SPEAKER : Q.No.2069 (96), Minister for H.R.D.

ప్రశ్న నెం. 2069 శ్రీ గోనుగుంట్ల సూర్యనారాయణ,
ఎం.ఎల్.ఏ.,

**గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా ఃఃః

బాలలను రేపటి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన అధ్యాపకుల నియామకాలను ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ, ఇష్టానుసారంగా జరుగుతున్నాయి. ముఖ్యంగా రాష్ట్రాభివృద్ధికి మన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఎంతో కృషి చేస్తున్నారు. విద్య కోసం ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. కానీ, గత ప్రభుత్వ హయాములో టీచర్లు, సిబ్బంది నియామకాలు కొందరి ఇష్టానుసారంగా, పూర్తి అవినీతిమయంగా జరిగాయి. దీనివల్ల విద్యా వ్యవస్థకే చెడ్డ పేరు వస్తోంది. దీన్ని పూర్తిగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం మన ప్రభుత్వంపైన ఉంది. ప్రత్యేకించి విశ్వవిద్యాలయాల్లో టీచింగ్, నాన్‌టీచింగ్ స్టాఫ్ నియామకాలు ఇష్టానుసారంగా జరుగుతున్నాయి. కనీస అర్హత లేనివారు టీచింగ్ స్టాఫ్‌లో కొనసాగుతున్నారు. దీనికి గత ప్రభుత్వ తప్పిదాలే ప్రధాన కారణం.

ముఖ్యంగా, అనంతపురం జిల్లాలోని శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయంలో చేపట్టిన నియామకాల్లో గత ప్రభుత్వ హయాములో ఇష్టానుసారంగా నియామకాలు జరిగాయి. 1995-96 సంవత్సరంలో మన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు పూర్తిస్థాయి నియామకాలు చేపట్టారు. అప్పట్లో టీచింగ్ స్టాఫ్ కొరత లేకుండా చూశారు. దాని తరువాత నుండి ఇప్పటి వరకు వాళ్ళ ఇష్టానుసారంగా నియామకాలు చేపట్టారు.

2009వ సంవత్సరంలో, కాంగ్రెస్ ప్రభుత్వ హయాములో, ఎస్.కె.యూనివర్శిటీ (శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం) వైస్ ఛాన్సలర్‌గా శ్రీమతి కుసుమ కుమారి గారు ఉన్నప్పుడు, దాదాపు 29 టీచింగ్ పోస్టులకు నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. దాదాపు 21 మందిని భర్తీ చేశారు. కానీ, నియమించిన 21మందిలో పూర్తిగా అవకతవకలు జరిగాయని పలు సంఘాలూ, చాలా మంది పెద్ద ఎత్తున ధర్నాలు చేశారు. ఆందోళన చేశారు. ఆరోజు రిటైర్డ్ జడ్జ్ హనుమంతప్ప గారి కమిటీ వేయడం జరిగింది. ఆ కమిటీ నివేదిక ఆధారంగా, ఆ 21 మందిని పూర్తిగా డబ్బులు తీసుకొని నియమించారని, ఆమెను వీసీ పదవి నుండి తొలగించడం జరిగింది. అదేవిధంగా 10వ ప్రణాళికలో 8 మంది టీచింగ్ స్టాఫ్‌ని భర్తీ చేశారు. ఇది కూడా రిజర్వేషన్లు, రోస్టర్ పద్ధతిలో చేయలేదు. వి.సి. కుసుమ కుమారిని తొలగించిన తరువాత, వీ.సి. గా రామకృష్ణారెడ్డిని నియమించడం జరిగింది. ఈయన హయాములో కూడా ఇంజనీరింగ్, ఫార్మసీ మొదలైన విభాగాల్లో 53 మంది స్టాఫ్‌ను నియమించారు. ఈయన కూడా పూర్తిగా అవినీతిమయం చేయడం జరిగింది. ఈ నియామకాల్లో కూడా రోస్టర్ పద్ధతిని పాటించలేదు.

ముఖ్యంగా, ఇటీవలే వీసీగా నియమితులైన శ్రీ రాజగోపాల్ గారి హయాములో కూడా దాదాపు 20 మంది టీచింగ్ స్టాఫ్‌ని నియమించడం జరిగింది. ఈయన కూడా పూర్తి పారదర్శకంగా కాకుండా, మభ్యపెట్టే విధంగా చేయడం జరిగింది. ఈయన నాన్‌టీచింగ్ స్టాఫ్ కింద దాదాపు 40 మంది సెక్యూరిటీ స్టాఫ్‌ను రెండు నెలల క్రితం తీసుకున్నారు. వారం కిందట మరో ముప్పై మందిని తీసుకోవడం జరిగింది. వీరెవరినీ కూడా డైరెక్టుగా అపాయింట్ చేయలేదు. వెంగమాంబ అనే సొసైటీ ద్వారా తీసుకోవడం

జరిగింది. ఆరు మంది కారు డ్రైవర్లను కూడా తీసుకున్నారు. ఈయన ఇంటిలో పనిచేసేందుకు కూడా నలుగురిని యూనివర్శిటీ నిధులతోనే తీసుకోవడం జరిగింది.

MR. SPEAKER : Please...

శ్రీ గోనుగుంట్ల సూర్యనారాయణ : అదేవిధంగా జె.ఎన్.టి.యు.లో కూడా పూర్తిగా అవకతవకలు జరిగాయి. పూర్తిగా అవినీతిమయంగా జరిగింది. కాబట్టి, ఎస్.కె.యూనివర్శిటీలో గానీ, జె.ఎన్.టి.యు.లో గానీ పూర్తి అర్హత కలిగిన ఎం.ఫిల్., పి.హెచ్.డి. చదివిన పిల్లలకు పూర్తిగా అన్యాయం జరుగుతోంది. కాబట్టి, తప్పకుండా వీరిపైన దృష్టి సారించాల్సిన అవసరముంది. రాజగోపాల్ గారి పైన కావచ్చు లేదా జె.ఎన్.టీ.యు. వీ.సి. గారి పైన కావచ్చు, రిటైర్డ్ జడ్జ్‌తో నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలి. ఈ నియామకాల్లో టీచింగ్ స్టాఫ్‌కు దాదాపు రూ.10 లక్షల రూపాయలూ, నాన్‌టీచింగ్ స్టాఫ్‌కు 3 లక్షల రూపాయల నుండి 5 లక్షల రూపాయల వరకు వసూలు చేసే పరిస్థితి వచ్చింది. అర్హత కలిగిన వారెవ్వరినీ కూడా నియమించే పరిస్థితి అక్కడ లేదు. అనర్హత కలిగిన, విద్యార్థులకు చదువు చెప్పలేని అధ్యాపకులను నియమించే పరిస్థితి మనకు వచ్చిందంటే, దానికి ఎంతగా తప్పుదోవ పట్టిస్తున్నారో ఒకసారి ఆలోచించాలి.

MR. SPEAKER : O.K. Please...

శ్రీ గోనుగుంట్ల సూర్యనారాయణ : ఇప్పుడున్న రాజగోపాల్ గారు కాంగ్రెస్ ప్రభుత్వ హయాములో జె.ఎన్.టి.యు. వీ.సి. గా ఉన్నారు. అక్కడ కూడా చాలా అవకతవకలు జరిగాయి. ఆయన పైన గత ప్రభుత్వంలో ఎంక్వైరీ కూడా జరిగింది. ఆయన పూర్తిగా అవినీతిమయం అయిపోయారు. కానీ, ఈరోజు శ్రీకృష్ణ దేవరాయ యూనివర్శిటీకి ఆయన్ను తీసుకురావడమన్నది ఏవిధంగా ఉంటుందో ఒకసారి ఆలోచించాలి. కాబట్టి, తప్పకుండా ఒక రిటైర్డ్ జడ్జ్‌తో ఎంక్వైరీ వేసి, అన్యాయంగా నియమింపబడిన 20 మందిపై చర్య తీసుకుని, అలాగా నాన్ టీచింగ్ స్టాఫ్ కింద నియమింపబడిన 100మందిలో అర్హులైన వారిని మాత్రమే ఉంచి మిగిలిన వారందరినీ తీసేసి, నిజాయితీగా, నిస్పక్షపాతంగా చేయాలని తెలియజేస్తున్నాను. థ్యాంక్యూ.

మిస్టర్ స్పీకర్ : ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గారు.

శ్రీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ (తెనాలి) : ధన్యవాదాలు అధ్యక్షా. నేటి విశ్వవిద్యాలయాలే రేపటి ప్రగతికి సోపానాలు. ప్రభుత్వం ఆ దిశగా పయనిస్తున్నందుకూ, దానికి నాంది పలుకుతున్న మంత్రిగారికీ, ప్రభుత్వానికీ మీద్వారా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. మంత్రిగారు ఒక్క ఆంధ్ర యూనివర్శిటీలోనే అవకతవకలు జరిగాయి. వాటిమీద ఎంక్వైరీ వేయడం జరిగిందని చెప్పారు. అదేవిధంగా, ఇప్పుడు సభలో శాసనసభ్యులు మాట్లాడుతూ వేరే చోట కూడా అవకతవకలు జరిగాయని చెప్పడం జరిగింది. అధ్యక్షా,

నేను ఒకే ఒక అంశాన్ని అడుగుతున్నాను. బోధనా సిబ్బందికి, బోధనేతర సిబ్బందికీ మధ్య నిష్పత్తి యూనివర్శిటీల్లో ఏ రకంగా ఉందని అడుగుతున్నాను. అదే కాకుండా, విద్యార్థి–విద్యార్థినులు–బోధనా సిబ్బంది రేషియో కూడా ఏ రకంగా ఉందనేది తెలుపమని అడుగుతున్నాను. గతంలో గానీ, ఇప్పుడు కానీ ఏ రకమైన నిబంధనలను అనుసరించి నియామకాలు జరుగుతున్నాయని అడుగుతున్నాను.

10.20 AM (9)

నాలుగవది, ఈ నిబంధనలు, నియమావళి అనుసరించడానికి ఏదైనా కమిటీని కాన్స్టిట్యూట్ చేశారా, లేకపోతే Autonomous Body అని వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ నియామకాలు జరుగుతున్నాయా అని మీ ద్వారా అడుగుతున్నాను. ఎందుకంటే, Statutory Provisions ని అడ్డంపెట్టుకొని, ఇందులో ఎవరు కూడా interference ఉండరాదని ఆరకంగా నియమ, నిబంధనలకు తిలోదకాలు ఇచ్చేసి వ్యవహరిస్తున్నారు.

మరీ ముఖ్యంగా మా ప్రాంతంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉంది. చాలా ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయం. ఈవాళ ఉన్న Modernization, Computerization, Globalization concept లో బోధన సిబ్బందిని గానీ, బోధనేతర సిబ్బందిని తగ్గించుకొనేదానికి కంప్యూటరైజేషన్‌ను ఉపయోగించుకొని, గతంలో ఉన్న దామాషా ప్రకారం నియామకాలు జరుగుతున్నాయా లేకపోతే ఈరోజున్న Modernization, Globalization conceptను ఉపయోగించుకుని నాన్–టీచింగ్ స్టాఫ్‌ను ఈ కంప్యూటరైజేషన్‌ను ఉపయోగించుకొని తగ్గించుకొనే దామాషా ఎదైనా ఉంటే ఆరకంగా మనం మిగుల్చుకున్న వనరులను, ఆర్థిక వనరులను, వేరేరకంగా R&D కి ఖర్చుపెట్టే ఆలోచన విశ్వవిద్యాలయాలు చేస్తున్నాయా అని అడుగుతున్నాను.

మరీ ముఖ్యంగా మా ప్రాంతంలో గత ప్రభుత్వంలో దాదాపు 400 ఖాళీలు ఉంటే 1400 పోస్టులను నియమించుకున్నట్లుగా మాకు తెలుస్తోంది. ఆ వివరాలు మంత్రి గారి దగ్గర ఏమైనా ఉన్నాయా అని ఈ సందర్భంగా అడుగుతున్నాను. అదేవిధంగా ఒక crucial aspect ను మీ ద్వారా మంత్రి గారి ముందుంచుతున్నాను. ఈ విషయం వారి దృష్టిలో ఉందో లేదో నాకు తెలియదు గానీ పదవ తరగతి అర్హత ఉన్న వ్యక్తిని డెప్యూటీ రిజిస్ట్రారుగా నియమించారంటే what is the fate of that University? విశ్వవిద్యాలయాలంటే ఏరకంగా ఉండాలంటే ఒక Research & Development, Modernization, new concept కి ఒక innovative గా ఉండేవిధంగా విశ్వవిద్యాలయాలు ఉండాల్సిన విధానంలో మనం ప్రతి వ్యక్తి యొక్క నియామకం విశ్వవిద్యాలయానికి పరువు, ప్రతిష్ట, గౌరవం, ఖ్యాతి తెచ్చేవిధంగా ఉండాల్సిన నియామకాలలో ఈరోజున చెప్పుకుంటే మనమంతా సిగ్గు పడాల్సిన, తలవంచుకొని, ఈరోజు విద్యావిధానానికి నష్టం జరిగేలాగా ఈరోజు నియామకాలు జరుగుతున్నాయి. దానిని మార్చాల్సిన అవసరం, మార్పు తీసుకొని రావల్సిన అవసరం, సంస్కరించుకోవాల్సిన అవసరం ఉంది. విద్యాలయాలంటే

నిజమైన రేపటికి సోపానాలుగా ఉండేలాగా ఈవాళ విద్యాలయాలు ఉండాలని నా కోరిక. ఎందుకంటే from grade level nursery to PG వరకు కూడా ఎక్కడైతే ఆర్ అండ్ డి జరగడం లేదనే భావం ఉంది. ఈవాళ భారతదేశం విద్యావిధానంలో ఎక్కడుందని మనం చూసుకుంటే ప్రపంచపటంలో 400వ స్థానంలో కూడా లేము, even in the reputed Universities also we are not having a chance to enter into 400 stage which is very pitiable position. విశ్వవిదాలయాలంటే కేవలం పరీక్షలు రాసిన తరువాత పరీక్షాపత్రాలు, Convocation Certificates, Marks List ఇచ్చే కేంద్రాలుగా ఉన్నాయి తప్పితే, విద్యాలయాలుగా గానీ, విద్యా కేంద్రాలుగా గానీ, దేవాలయాలుగా పరిగణించే పరిస్థితులలో లేవు అధక్షా.

కాబట్టి మీ ద్వారా మంత్రి గారికి, ప్రభుత్వానికి నా సవినయమైన మనవి ఏమంటే వీటిపై ప్రక్షాళన జరగాలని ఈ సందర్భంగా కోరుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబు (విశాఖపట్నం తూర్పు) : అధ్యక్షా, ఎంతో ప్రతిష్టాత్మకమైన ఆంధ్ర విశ్వవిద్యాలయంలో టీచింగ్, నాన్–టీచింగ్ విషయంలో గానీ అనేక అవకతవకలు జరిగిన విషయం మనందరికీ తెలుసు. మంత్రి గారు కమిటీని వేశారు కనుక కమిటీ రిపోర్టు వచ్చిన తరువాత ఎంతటి వారిపైన కూడా తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

గత 20, 25 సంవత్సరాల నుంచి కూడా నెలలో 28 రోజులు అంటే daily wage క్రింద దాదాపు 350 మంది అక్కడ పనిచేస్తున్నారు. వారిని కాదని రూల్స్‌కు వ్యతిరేకంగా కొత్త వారిని రిక్రూట్ చేయడం జరిగింది. ఆ 28 రోజుల 350 వర్కర్స్‌ను రెగ్యులరైజ్ చేయవలిసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుకుంటున్నాను.

శ్రీ గంటా శ్రీనివాస రావు (భీమిలి) : అధ్యక్షా, సోదరులు శ్రీ గోనుగుంట్ల సూర్యనారాయణ గారు, శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారు, శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబు గారు విద్యపట్ల వారి concerns, వేరే ఇష్యూలు చెప్పారు. వారు చెప్పిన విషయాలలో చాలా వాస్తవాలున్నాయి. గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ రాష్ట్రాన్ని Knowledge State, Education Hub గా చేయాలనే ప్రయత్నంలో భాగంగా ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత స్థాయి విద్యా వ్యవస్థలో మొత్తం కూడా సమూలంగా మార్పులు చేయాలని quality education అందించాలని విద్యార్థులను మంచి responsible citizens గా తయారుచేసే ఉద్దేశంతో అనేక రిఫామ్స్‌కు శ్రీకారం చుట్టడం జరిగింది.

వారు చెప్పినట్లుగా గత పది సంవత్సరాల కాలంలో విద్యా వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్న విషయం అందరికీ తెలిసిందే. ఆ పది సంవత్సరాల కాలంలో విద్యా వ్యవస్థ ఎలా అయ్యిందంటే ఒక కదులుతున్న చెక్క గుర్రంలా అయ్యింది. మూవ్‌మెంట్ ఉంటుంది కాని ముందుకు కదలకుండా ఉంటుంది. గతంలో

విశ్వవిద్యాలయాలు జిల్లాకు ఒకటి స్థాపించాలని అత్యుత్సాహంతో స్థాపిస్తే చోటు లేక చివరకు క్లబ్బుల్లో కూడా విశ్వవిద్యాలయాలు పెట్టిన సందర్భాలు మనకు ఉన్నాయి. వాటన్నింటి నుంచి ఈరోజు రాష్ట్రానికి మంచి పేరు వచ్చే విధంగా ఈ విశ్వవిద్యాలయాలను తయారుచేయాలనే ఉద్దేశంతో, కేబినెట్‌లో టీచింగ్ పోస్టులకు సంబంధించిన రిక్రూట్‌మెంట్ విషయంలో కొన్ని ఇబ్బందులున్నాయని మనం చేయలేమని ఆర్థిక శాఖ చెప్పినా కూడా, ముఖ్యమంత్రి గారు విశ్వవిద్యాలయాలను కచ్చితంగా strengthen చేయాలని, accreditation కు వెళ్లాలని మంచి రేటింగ్ తెచ్చుకోవాలని, ఇవన్నీ చేయాలంటే వారికి మంచి ఫ్యాకల్టీని ఇవ్వాలని, ఇన్‌ఫ్రాస్టక్చర్ ఇవ్వాలని ప్రత్యేకంగా ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకొని కేబినెట్‌లో Rs.353 Crores Infrastructure Grant కు ఇవ్వడం, అలాగే 1085 పోస్టులు రిక్రూట్‌మెంట్‌కు కూడా పర్మిషన్ ఇవ్వడం జరిగింది.

దానితోపాటు శ్రీ గోనుగుంట్ల సూర్యనారాయణ గారు చెప్పిన ఇష్యూలు గతంలో వీసీల సంఘటనలు, శ్రీమతి కుసుమ కుమారి వీసీగా ఉన్నప్పుడు జరిగిన సంఘటనలు, ప్రస్తుతం Universities Vice Chancellor సంఘటనలు చాలా చెప్పారు. అలాగే శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారు సీనియర్ సభ్యులు, వారు మంత్రిగా కూడా చేసిన అనుభవం ఉంది. ఆయన చెప్పిన సలహాలు, సూచనలు ఉన్నాయి. అలాగే శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబు గారు చెప్పిన 28రోజుల వర్కర్లకు సంబంధించి ఇష్యూ కూడా ఉంది.

విశ్వవిద్యాలయాలలో ఫ్యాకల్టీలకు సంబంధించిన రిక్రూట్‌మెంట్‌కు ఒక సిస్టం ఉంది. అక్కడ 8 Members Committee ఉంటుంది. వైస్‌చాన్సలర్ అధ్యక్షతన, 3 Eminent Persons, Dean on the Concerned Faculty, Head or the Chairperson of the Department, One Academician nominated by the Vice Chancellor, One Academician, SC, ST, BC Minority, Women ఇలా various సెక్టార్ల నుంచి మొత్తం కలిపి ఎనిమిది మంది సభ్యులతో ఒక కమిటీ ఉంటుంది. ఆ కమిటీ ప్రకారం సాధారణంగా రిక్రూట్ చేసుకుంటారు. అయితే ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా Common Universities Act ఒకటి తేబోతున్నాం. ఎందుకంటే Universities Act ఏదైతే ఉందో దానిని ఎన్నో ఏళ్ల క్రితం చేశారు. ఇప్పడున్న పరిస్థితులకు అనుగుణంగా అందులో చాలా మార్పులు తేవాలనే ఉద్దేశంతో ఆ యాక్ట్‌ను అమెండ్ చేస్తూ ఒక Common University Act తెస్తున్నాం. అది దేశంలోనే Model University Act క్రింద తయారుచేయాలనే ఉద్దేశంతో మొత్తం ఆరుగురు సభ్యులతో Prof.C.Visweswar Rao, Former VC, Vikrama Simhapuri University, Sri. PSN Reddy, Sri. Rangaiah, Sri.Sudarshan Rao, Sri. Thrimurthy, Sri. Subramanyam మొత్తం ఆరుగురితో Common University Act Committee వేసి, వారితో ఒక రిపోర్ట్‌ను తీసుకుంటున్నాం. వారు మొన్న రిపోర్ట్‌ను సబ్మిట్ చేశారు. అందులో ఇంకా వివరంగా చేస్తే బాగుంటుందని కొన్ని సూచనలు ఇచ్చి రిపోర్ట్ ఇవ్వమని చెప్పాం. త్వరలోనే ఆ రిపోర్ట్ ఇస్తారు. రిపోర్ట్ ఇచ్చిన తరువాత రిక్రూట్‌మెంట్ గానీ, అన్ని విషయాలను ట్రాన్స్‌పరెంట్‌గా, ఎక్కడా ఎటువంటి ఆరోపణలు గానీ మిగతావాటికి ఆస్కారం లేకుండా చేయాలనే ఉద్దేశంతో ముందుకు వెళుతున్నాం. అలాగే రేపు Vice Chancellors, Registrars meeting

హైదరాబాదులో పెట్టుకున్నాం. రాష్ట్రంలో అన్ని విశ్వవిద్యాలయాలకు సంబంధించిన Vice Chancellors, Registrars రేపు మీటింగ్‌కు హాజరవుతారు. అందులో ఈ రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి, ఇప్పుడున్న Existing System ను ఫాలో కావడమా, లేకపోతే Public Service Commission కు ఇచ్చి చేయడమా, లేకపోతే separate CET లాంటిది నిర్వహించి ఎక్స్‌పర్ట్స్‌తో ఈ రిక్రూట్‌మెంట్ పూర్తి చేయడమా, ఇవన్నీ కూడా సభ్యులు ఆందోళన వ్యక్తపరచినట్లుగా భవిష్యత్తులో ఈ రిక్రూట్‌మెంట్ సంబంధించి ఎక్కడా ఎటువంటి ఆరోపణలకు తావు లేకుండా ట్రాన్స్‌పరెంట్‌గా ఎవరైతే Deserved Candidates ఉంటారో Merit Candidates ఉంటారో వారిని మాత్రమే తీసుకొనేటట్లుగా ఒక పాలసీని డిసైడ్ చేయబోతున్నాం. త్వరలో డిసైడ్ చేస్తాం.

శ్రీ గోనుగుంట్ల సూర్యనారాయణ గారు పాత వీసీల గురించి కొన్ని విషయాలు చెప్పారు. ఇక్కడ ఒక విషయం స్పష్టంగా చెప్పాల్సిన అవసరం ఉంది. గతంలో వీసీల నియామకం ఎలా అయ్యిందంటే మనం చెప్పలేము గానీ ప్రస్తుతం చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో Vice Chancellors నియామకాలకు సంబంధించి ఎక్కడ ఎటువంటి ఆరోపణలకు గానీ, మిగతా విషయాలకు గానీ స్కోప్ లేకుండా ఎవరైతే best available persons ఉన్నారో వారిని మాత్రమే ఎంపిక చేయాలనే ఉద్దేశంతో చాలా సైంటిఫిక్‌గా ఎక్సర్‌సైజ్ చేసి మొత్తం అన్ని విశ్వవిద్యాలయాలలో కూడా Vice Chancellors ను ఫిల్ చేయడం జరిగింది. రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి తాను చెప్పిన కొన్ని స్పెసిఫిక్ ఆరోపణలు ఉన్నాయో ఇప్పుడు యాక్చువల్‌గా రిక్రూట్‌మెంటు లేదు. కానీ కొన్ని తీసుకున్నారని గతంలో జిల్లా మంత్రులు కూడా చెప్పారు. దానిపై నేను విచారిస్తాను. Work adjustment కోసం కేవలం అవుట్‌సోర్సింగ్‌లో కొంతమందిని తీసుకుంటున్నామని చెప్పడం జరిగింది. రూల్స్‌కు వ్యతిరేకంగా ఉంటే, వారిపై తప్పకుండా విచారించి చర్యలు తీసుకుంటాం. అలాగే 28 workers, daily wages సంబంధించి నిన్న కూడా ఇన్‌చార్జ్ వైస్‌ఛాన్సలర్ తో మాట్లాడం జరిగింది.

10.30AM (10)

దానిని పాజిటివ్‌గా కన్సిడర్ చెయ్యడం కోసం అన్నిరకాల ప్రయత్నాలు చేస్తున్నాం. రాజేంద్ర ప్రసాద్ గారు చెప్పిన అన్ని విషయాలనుకూడా ప్రభుత్వం తప్పకుండా ఆలోచించి యూనివర్శిటీలకు ఒక మంచి ఇమేజ్ వచ్చేవిధంగా, వాటిని తయారు చెయ్యడం కోసం అన్ని ప్రయత్నాలు చేస్తాం.

మిస్టర్ స్పీకర్: సూర్యనాయణ గారూ..

శ్రీ గోనుగుంట్ల సూర్యనారాయణ: అధ్యక్షా, మా అనంతపురం జిల్లా ఈ రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన జిల్లా, దేశంలోనే రెండవ అత్యల్ప వర్షపాతం జిల్లా. మా జిల్లాలో ఎక్కువగా చదువుకే ప్రాధాన్యతనిస్తున్నారు. ప్రతీ కుటుంబం కూడా, ప్రతీ ఒక్కరిని, పిల్లల్ని చదివించుకోవడానికి ప్రాధాన్యతనిస్తున్నారు. దాంట్లో భాగంగా ఈరోజు శ్రీ కృష్ణదేవరాయ యూనివర్శిటీలో స్టాఫ్ చాలా తక్కువగా ఉన్నారు. దాదాపు 144మందిని రిక్రూట్ చేసుకోవలసిన అవసరం ఉంది. కానీ ఆ స్థానాలలో తక్కువ cadre ఉన్నవాళ్లని, కింద అసిస్టెంట్ స్టాఫ్‌ను ఉపయోగిస్తున్నారు. కాబట్టి సదరు మంత్రివర్యులకు నా రిక్వస్ట్ ఏమిటంటే జెఎన్‌టియూ కానీ, ఎస్‌కెయూ కానీ as early as possible, వీళ్లందరినీ చేర్చుకుని, పిల్లలకు మంచి విద్యను చేకూర్చాలని మా రిక్వస్ట్.

(శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడానికి అవకాశం ఇవ్వాల్సిందిగా కోరారు)

MR.SPEAKER: Yes, please be brief.

శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్: మంత్రిగారిని నేను ఒకటే అడుగుతున్నాను. గతంలో 1400పోస్టులు నియామకం జరిగింది. ఆ నియామకాల గురించి, ఒక్కసారి మంత్రిగారు దానిమీద దృష్టి పెట్టి ఏరకంగా జరిగింది? ఎలా జరిగింది? ఎన్ని లోపాలతో జరిగింది అనే విషయాలపై వివరణ అడుగుతున్నాను. రెండవది ఏమిటంటే మినిమమ్ క్వాలిఫికేషన్ లేని వ్యక్తిని అక్కడ డిప్యూటీ రిజిస్ట్రార్‌గా కొనసాగుతున్నారు. అది కూడా ఒక్కసారి పరిశీలనలోకి తీసుకుని అది నిజమా, కాదా వాస్తవమైతే వారిని తొలగించిమని చెప్పి ఈ సందర్భంగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ గంటా శ్రీనివాసరావు: అధ్యక్షా, మన సోదరులు సూర్యనారాయణగారు చెప్పినట్లుగా ఆ ఒక్క యూనివర్శిటీయే కాదు, మొత్తం రాష్ట్రంలోని అన్ని యూనివర్శిటీలకు సంబంధించి కూడా మొత్తం 1104పోస్టులకు సంబంధించి ఇప్పుడు వెంటనే మొదటి ఫేజ్‌లో చెయ్యాలని కూడా రికమండ్ చేశారు. రేషనలైజ్ చేసి వాటికి సంబంధించి క్యాబినెట్ అప్రూవ్ తీసుకున్నాం. మొత్తం అన్నిటినీ కూడా ఈ రిక్రూట్‌మెంట్ ప్రాసెస్‌పై రేపు కూడా మీటింగు పెట్టుకున్నాం. ఎలా చెయ్యాలి Existing systemలో

చెయ్యాలా వద్దా అని నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. అది కంప్లీట్ చేసుకుని త్వరలోనే మొత్తం అన్ని యూనివర్శిటీలకి అనంతపురంలో ఉన్న యూనివర్శిటీలకే కాదు మొత్తం అన్ని యూనివర్శిటీలకి కూడా రిక్రూట్‌మెంట్ కంప్లీట్ చేస్తాం. అలాగే రాజేంద్రప్రసాద్‌గారు చెప్పినట్లుగా గతంలో యూనివర్శిటీకి వెళ్లినపుడు నా దృష్టికి కూడా వచ్చింది. దానిమీద విచారించి ఎవరైతే రూల్స్‌కి వ్యతిరేకంగా నియమించబడ్డారో, వాళ్లమీద తప్పకుండా యాక్షన్ తీసుకుంటాం. దానిమీద విచారించి తగు చర్యలు తీసుకుంటాం.

MR.SPEAKER: Question No. 2416 (97), Minister for Civils Supplies.

ప్రశ్న నెం.2416

సర్వశ్రీ
డా.పెద్దిరెడ్డిగారి రామచంద్రారెడ్డి,
చింతల రామచంద్రారెడ్డి
ఎం.ఎల్.ఏ.లు.

గౌరవనీయులైన ధరల పర్యవేక్షణ, వినియోగదారు వ్యవహారాల, ఆహార & పౌర సరఫరాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాः

అ) రేషన్ డీలర్లను తొలగించడం ద్వారా, చౌక ధరల దుకాణాలను, ఐ.కె.పి.మహిళ బృందాలు, ప్రాథమిక సహకార సంఘాలకు అప్పగించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా ;

ఆ) చౌక ధరల దుకాణాల డీలర్ల కమీషన్‌ను పెంచడానికి ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

ఇ) ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత మెరుగుపరచడానికి ప్రభుత్వం తీసుకోనున్న చర్యలు ఏవిటి;

ఈ) రాష్ట్రంలో మరికొన్ని నూతన చౌక ధరల దుకాణాలను ప్రారంభించడానికి ప్రభుత్వం తీసుకోనున్న చర్యలు ఏమిటి;

ధరల పర్యవేక్షణ, వినియోగదారు వ్యవహారాల, ఆహార & పౌర సరఫరాల శాఖ మంత్రి(శ్రీమతి పరిటాల సునీతమ్మ):

అ) లేదండీ.

ఆ)చౌక ధరల దుకాణం డీలర్ల సంఘాలు విజ్ఞాపనలను పరిశీలించడానికి ఒక మంత్రిమండలి ఉపసంఘాన్ని ఏర్పాటు చేస్తున్నాము.

ఇ)పి.డి.ఎస్ క్రింద కేటాయించిన నిర్ధారిత సరుకులను, ఏ స్థాయిలోనూ దుర్వినియోగం కాకుండా లేదా దారి మళ్లకుండా లబ్దిదారులకు చేరే విధంగా చేయడానికి ఈ క్రింద తెలిపిన విధంగా ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థలో ఇ-మాడ్యుల్స్‌ను ప్రవేశపెట్టింది.

i) ఇ-పి.డి.ఎస్. క్రింద రేషన్ కార్డులను డిజిటల్ చేసి చౌక ధరల దుకాణాలకు అనుబంధించడమయింది.
ii) నిర్ధారిత సరుకు ఆన్‌లైన్ కేటాయింపులను ప్రతి నెల వెల్లడించడం జరుగుతున్నది.
iii) నిర్ధారిత సరుకులను ఇ-పాస్ కమ్ ఎలక్ట్రానిక్ తూకం ద్వారా చౌక ధరల దుకాణం డీలర్లచే లబ్దిదారులకు పంపిణీ చేయడం.
iv) సరఫరా యంత్రాంగం నిర్వహణ ద్వారా, వాహనాల ఆచూకీ తెలుసుకొనే వ్యవస్థతో నిత్యావసర సరుకులను మండల స్థాయి నిల్వ కేంద్రం నుండి, చౌక ధరల దుకాణాల ముంగిటకు రవాణా చేయడం.
v) కేటాయింపులతో సహా రేషన్ కార్డులపై సమాచారాన్ని ప్రజాధికార పరిధిలో ఉంచడమయింది.
vi) ఆయన/ఆమె వీలును బట్టి ఏ చౌక ధరల దుకాణం నుండైనా, తమకు రావలసిన సరుకులను పొందడానికి లబ్దిదారులకు పోర్టబులిటిని కల్పించడమయింది.

ఈ) ప్రస్తుతం, ఒక్కో చౌక ధరల దుకాణానికి, సగటున 480 బి.పి.ఎల్. రేషన్ కార్డులను అనుబంధించడమయింది. చౌక ధరల దుకాణాల హేతుబద్దీకరణ కోసం మార్గదర్శకాలలో పేర్కొన్న ప్రమాణాలను ఇవి చాలా దగ్గరగా ఉన్నాయి. అంతేకాక, ఆయన/ఆమె వీలును బట్టి, ఏదైనా ఇ-పాస్ ఆధారిత చౌకధరల దుకాణం వద్ద తమ సరుకులను పొందడానికి కార్డుదారులకు పోర్టబులిటిని కలిపించడమయింది.

అయితే, కార్డుదారుల సౌకర్యం మరియు ప్రస్తుతం ఉన్న చౌకధరల దుకాణాల మనుగడను దృష్టిలో ఉంచుకుంటూ సంబంధిత కలెక్టర్లు అవసరమైన చోట నూతన చౌక ధరల దుకాణాలను ఏర్పాటు చేయడమవుతుంది.

MR.SPEAKER: Question No. 2237 (98), Minister for Health.

ప్రశ్న నెం.2237

శ్రీ శ్రీరాం రాజగోపాల్, (జగ్గయ్యపేట)
ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) రాష్ట్రంలోని పేదరోగులకు ప్రభుత్వ ఆసుపత్రులలో కల్పించిన రోగ నిర్ధారణ సేవల వివరాలు ఏమిటి ;

ఆ) ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

ఆరోగ్య, వైద్య విద్యా శాఖ మంత్రి(డా.కామినేని శ్రీనివాస్ (కైకలూరు)ిః

అ) బయో కెమికల్, పాథాలజీ మరియు మైక్రోబయోలాజికల్ పరిశోధనలు మరియు రేడియోలాజికల్ పరిశోధనల వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

గౌరవ శాసనసభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ గారు ఇచ్చిన నోటీసు నెం. 2237 లోని 'ఎ' ఖండానికి సమాధానం.

రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో ఈ క్రింది రోగ నిర్ధారణ సేవలను కల్పించడమవుతున్నది.

హెమటాలజీ

హెచ్‌బి	సిబిసి
హెచ్‌బి అంచనా	పెరిఫెరల్ రక్తపు చుక్క
టిఎల్‌సి	టిఆర్‌బిసి
డిఎల్‌సి	ప్యాక్‌డ్ సెల్ వాల్యూమ్
ఎంపి - స్లైడ్ పద్ధతి	సెల్ కౌంటర్ ద్వారా ప్లేట్‌లెట్ కౌంట్
ఇఎస్ఆర్	ప్రోత్రోంబిన్ సమయ పరీక్ష మరియు ఐఎన్ఆర్
పిఎఫ్‌బి	మొత్తం ఇసోఫిల్ కౌంట్
బ్లడ్ గ్రూప్	కూంబ్స్ పరీక్ష - ప్రత్యక్ష
ఎబిఓ - ఆర్‌హెచ్	కూంబ్స్ పరీక్ష - పరోక్ష

బయో కెమిస్ట్రీ మరియు ఇమ్యునోస్సే

బ్లడ్ షుగర్	ఎస్.టి.ప్రోటీన్
బ్లడ్ యూరియా	ఎస్. ఆల్బామిన్
సీరమ్ క్రియేటినైన్	ఎస్.టి. కొలస్ట్రాల్
సీరమ్ బిలిరూబిన్ (టి)	ఎస్. ట్రిగ్లీ సెరైడ్లు
సీరమ్ బిలిరూబిన్ (డి)	ఎస్.విఎల్‌డిఎల్
ఎస్‌జిఓటి	ఎస్.హెచ్‌డిఎల్
ఎస్‌జిపిటి	ఎస్. అమిలేజ్
ఎస్. ఆల్కలిన్ ఫోస్ఫటైజ్	ఆర్‌పిఆర్ ర్యాపిడ్ పరీక్ష
ఎస్. కాల్షియం / పోటాషియం / సోడియం	డెంగ్యూ ర్యాపిడ్ పరీక్ష
ట్రోపోనిన్ - ఐ / ట్రోపోనిన్ - టి	ఎస్ఎల్‌డి హెచ్
టిఎస్‌హెచ్	హెచ్‌బిఎ1సి

సెరాలజీ

హెచ్ఐవి ర్యాపిడ్ పరీక్ష	ఆర్‌పిఆర్ ర్యాపిడ్ పరీక్ష
మలేరియా ర్యాపిడ్ పరీక్ష	హెచ్‌బిఎస్ఎజి (ర్యాపిడ్ పరీక్ష)

డెంగ్యూ ర్యాపిడ్ పరీక్ష	రుమటాయిడ్ ఫ్యాక్టర్
యాంటీ స్ట్రెప్టో లైసిన్	ఎస్. సిఆర్‌పి
యూరిన్ ఎనాలసిన్	
యూరిన్ షుగర్ మరియు అల్బూమిన్	
యూరిన్ మైక్రోస్కోపి	
స్ట్రిప్ మెథడ్ ద్వారా యూరిన్ కంప్లీట్	
క్లీనికల్ పాథాలజీ	
యూరిన్ ప్రెగ్నెన్సీ టెస్ట్	ఫ్లూయిడ్ (సిఎస్ఎఫ్, అసిటిక్, ప్లూరల్)
	సెల్ కౌంట్ & బయో కెమిస్ట్రీ
స్టూల్ ఫర్ ఓవా & సిస్ట్	సెమెన్ అనాలసిస్ స్పెర్మ్ కౌంట్
మైక్రో బయాలజీ	
స్పుటమ్ ఫర్ ఏఎఫ్‌బి	బ్లడ్ కల్చర్
యూరిన్ కల్చర్	
కార్డియాలజీ	
ఇసిజి	
రేడియాలజీ	
యుఎస్‌జి (కొన్ని సదుపాయాలు)	కాంట్రాస్ట్‌తో ఎక్స్‌రే
కాంట్రాస్ట్ లేకుండా ఎక్స్-రే	కాంట్రాస్ట్ లేకుండా ఎక్స్‌రే రిపోర్ట్
పాథాలజీ	
హిస్టోపాథాలజీ	
సైటాలజీ	
బోన్ మారో యాస్పిరేషన్	

కామినేని శ్రీనివాస్,
ఆరోగ్య, వైద్య విద్యా శాఖ మంత్రి.

మిస్టర్ స్పీకర్: శ్రీరాం రాజగోపాల్ గారూ..

శ్రీ శ్రీరాం రాజగోపాల్: ధన్యవాదాలు అధ్యక్షా, ప్రభుత్వ ఆసుపత్రులలో తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత ఉచిత రోగ నిర్ధారణ పరీక్షలు చెయ్యడం సంతోషం. తెలుగుదేశం ప్రభుత్వం, ప్రత్యేకంగా

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు ప్రభుత్వ ఆసుపత్రులను strengthen చెయ్యాలని పేదవాళ్లను ఆదుకోవాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఉచిత రోగ నిర్ధారణ పరీక్షలు కాని రక్తపరీక్షలు బహుళ ప్రజాదరణ పొందుతున్నాయి. గత కాంగ్రెస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో పూర్తిగా నిర్లక్ష్యం వహించినటువంటి ఈ ప్రభుత్వ హాస్పిటల్స్‌ని ఈరోజు చక్కగా ఎక్కువమంది పేషంట్‌లకి మెడిసిన్స్‌కి అయ్యే ఖర్చు కన్నా రోగనిర్ధారణకు అయ్యే ఖర్చులు ఎక్కువ ఉంటాయి కాబట్టి పేదరోగులను ఆదుకోవడం కోసం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చాలా సంతోషదాయకం. అదేవిధంగా గర్భిణీ స్త్రీలకు కూడా సంబంధించినటువంటి రక్తపరీక్షలు కానీ, వివిధ వైద్య పరీక్షలు కూడా ఉచితంగా చెయ్యాలని ప్రభుత్వం నిర్ణయించుకోవడం సంతోషం. అదేవిధంగా ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరేది ప్రత్యేకంగా ప్రతీ ప్రభుత్వం మాతా శిశుమరణాలను నివారించాలని ప్రభుత్వం యొక్క ఉద్దేశం కానీ ఇంకా కొన్ని ప్రభుత్వ హాస్పిటల్స్‌లో గైనిక్ డిపార్ట్‌మెంట్ లేకపోవడం వలన ఇంకా వాటిని నివారించడం చాలా కష్టతరమవుతోంది. ప్రభుత్వాన్ని నేను కోరేది ఏదైతే ప్రభుత్వ హాస్పటల్‌లో గైనకాలజిస్ట్ లేనప్పుడు, బయటి నుంచి ఏర్పాటు చేసుకున్నప్పుడు ప్రైవేటు అరేంజ్‌మెంట్స్‌కి కేంద్రప్రభుత్వం రూ.1000లు, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.1000లు ఇస్తున్నారు. అయినా సరే ప్రభుత్వ హాస్పిటల్‌కి ప్రైవేటు డాక్టర్లు రావడం లేదు. మేము ప్రభుత్వాన్ని కోరేది అవసరమైతే ప్రైవేటు డాక్టర్లకు ఇంకా అదనపు అమౌంట్ ఇచ్చైనా సరే గవర్నమెంటు హాస్పిటల్స్‌లో కాన్పులు చెయ్యడానికి డాక్టర్స్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కూడా మీ ద్వారా కోరుతున్నాం.

అదేవిధంగా ప్రత్యేకంగా మా జగ్గయ్యపేట ప్రభుత్వ హాస్పిటల్‌లో 30 పడకల ఆసుపత్రిని 50పడకల ఆసుపత్రిగా ప్రత్యేకంగా వైద్య విధాన పరిషత్ ద్వారా మంత్రిగారు ఏర్పాటు చేశారు. దానిని ఏర్పాటు చేసినందుకు సంతోషం. అదేవిధంగా మా హాస్పిటల్‌లో స్టాఫ్ చాలా తక్కువమంది ఉన్నారు. అదేవిధంగా ఎమర్జెన్సీ మెడిసన్ ఏర్పాటు చెయ్యడానికి కూడా సరైనటువంటి నిధులు లేక ఇబ్బంది పడుతున్నాం. మా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో షాపింగ్‌కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తే వాటి అద్దెల ద్వారా వచ్చే ఆదాయంతో ఎమర్జెన్సీ మెడిసన్ కానీ స్టాఫ్ షార్టేజ్‌ని మేము ఏర్పాటు చేసే అవకాశం ఉంటుంది కాబట్టి ఈ విషయాన్ని కూడా మంత్రివర్యుల దృష్టికి తీసుకువచ్చాం. షాపింగ్‌కాంప్లెక్స్ ఏర్పాటు చెయ్యడానికి ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వమని కూడా మీ ద్వారా కోరుతున్నాం.

అదేవిధంగా మనం చాలా నిధులు ఖర్చుపెడుతున్నాం. ప్రత్యేకంగా ఎన్టీఆర్ ఆరోగ్య సేవ ద్వారా గతంలో కన్నా ఎక్కువ జబ్బులు దానిలో కవర్ అయ్యే విధంగా చూడాలి. గతంలో రూ.2లక్షల నుండి రూ.2లక్షల 50వేలు ఇవ్వడం చేస్తున్నాం. అయినా సరే ప్రభుత్వహాస్పిటల్స్‌ని బలోపేతం చెయ్యడం కోసం కృషి చెయ్యాలి. ప్రభుత్వ ఆసుపత్రులలో పి.టి. డాక్టర్లు చాలా తక్కువ మంది ఉన్నారు. ప్రభుత్వం వాళ్లకు కూడా అమెండ్‌మెంట్ వేసి అధిక శాలరీస్ ఇస్తే, ప్రభుత్వ ఆసుపత్రులు కూడా పి.టి. డాక్టర్స్ వస్తారు. ఆవిధంగా ప్రభుత్వ ఆసుపత్రులలో పి.టి.డాక్టర్ పోస్టింగ్ ఫిలప్ చెయ్యాలని కూడా మీ ద్వారా

కోరుతున్నాను. ప్రత్యేకంగా మంత్రిగారు ప్రభుత్వ ఆసుపత్రుల మీద ఒక విశ్వాసం ఏర్పడే విధంగా, మోకాలు చిప్ప రీప్లేస్‌మెంట్ విషయంలో, ప్రభుత్వ ఆసుపత్రులలో చేయించుకోవచ్చు అనడం సంతోషం. ఎందుకంటే ప్రభుత్వ ఆసుపత్రులపట్ల విశ్వాసం పెరుగుతుంది. ఇంకా జిల్లా ఆసుపత్రులలో ఈ విధంగా knee replacement ఇంకా ఎక్కువశాతం, ఎందుకంటే చాలాచోట్ల మోకాళ్లు అరిగిపోవడం వలన వైద్యం లేక తిరుపతిలో స్విమ్స్ ఆసుపత్రిలో మాత్రమే చేస్తున్నారు. అదేవిధంగా ప్రతీ జిల్లా హెడ్‌క్వార్టర్లో కూడా అటువంటి సదుపాయాలు ఏర్పాటు చెయ్యాలని కూడా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదేవిధంగా చాలామంది పెద్దవయస్సు వచ్చిన తరువాత blood pressure, diabetic, paralysis కి సంబంధించినటువంటి మందులు చాలా ఆసుపత్రులలో ఎక్కువ ఖర్చు అవుతుంది కాబట్టి ఆవిధంగా బి.పికి కానీ, డయాబెటిస్‌కికానీ పెరాలిసిస్‌కి సంబంధించిన మందులు కూడా ప్రభుత్వ ఆసుపత్రులలో ఉండే విధంగా చెయ్యాలని కోరుతున్నాం. ఇంకా ప్రభుత్వ ఆసుపత్రులలో ఈ–వైద్య విధానాలు కూడా ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ప్రత్యేకంగా మంత్రిగారు మా యొక్క ఆసుపత్రికి టెలీ మెడిసిన్ ఏర్పాటు చేశారు. అదేవిధంగా hospital upgradation చేశారు సంతోషం. అదేవిధంగా ఇంకా ప్రభుత్వ ఆసుపత్రులు బలోపేతం చేసి పేదవాళ్లను ఆదుకోవాలని చెప్పి మీ ద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ఃరామానాయుడు గారూ..

డా. నిమ్మల రామనాయుడు (పాలకొల్లు) ఃధన్యవాదాలు అధ్యక్షా, గత ప్రభుత్వం ఏదైతే ఉందో కార్పోరేట్ హాస్పిటల్స్‌కు ప్రాధాన్యతను ఇచ్చి ప్రభుత్వ ఆసుపత్రులను నిర్వీర్యం చేసినటువంటి పరిస్థితి గత ప్రభుత్వంలో చూశాం. అటువంటి పరిస్థితుల్లో ఈరోజు అధికారంలోకి వచ్చినటువంటి గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు ఏదైతే పేదవారు ఉన్నారో వారికి ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా రూ.2లక్షల 50వేల వరకు ఉచితంగా కార్పోరేట్ వైద్యం ఒక ప్రక్కన అందిస్తూ, రెండవప్రక్క ఏదైతే పేదవారికి అత్యంత అవసరమైనటువంటి ఈ ప్రభుత్వ ఆసుపత్రిలో కూడా వసతులు పెంచుతున్నటువంటి విషయం చాలా సంతోషం.

10.40am (11)

ఇందులో భాగంగా ఈరోజు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఏవైతే ప్రవేశ పెట్టారో, ఇవి పేద రోగులకు అత్యంత ఉపయోగకరంగా ఉన్నాయి. ఏదైతే ఇవాళ రక్త పరిక్షలకు సంబంధించి గానీ, ఎక్స్‌రేలు గానీ, స్కానింగ్‌లకు గానీ వందల రూపాయల నుంచి వేల రూపాయల వరకు ఇవాళ ప్రైవేటు పరంకాకుండా లేదా ప్రైవేటుకు సంబంధించి బ్లడ్ కాంప్‌లకు పోకుండా ఈవాళ ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఇటువంటి వైద్య సేవలు అందించడం పేద ప్రజలకు చాలా సహాయకారికంగా ఉంటుంది. అయితే ఇదే సందర్భంలో, ఇటువంటి అత్యున్నతమైన సేవలు అందించే విధానంలో ఏదైతే మా పాలకొల్లు నియోజకవర్గానికి సంబంధించి ప్రభుత్వ ఆసుపత్రి ఉందో గత ప్రభుత్వ కాలంలో ఈ ప్రభుత్వ ఆసుపత్రి

పూర్తిగా నిర్లక్ష్యం చేయబడింది. మా పశ్చిమ గోదావరి జిల్లాలో 14ఎకరాలు సువిశాలమైనటువంటి స్థలం ఉన్న ఏకైక ఆసుపత్రి పాలకొల్లులో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి. ఇటువంటి ప్రభుత్వ ఆసుపత్రి ఈరోజు రెండు హైవేల్లో ఉంది. 214 మరియు 214ఏ రెండు హైవేలను క్రాస్ చేస్తున్నటువంటి ఆసుపత్రి. మరి ఇటువంటి ఆసుపత్రికి అత్యవసరమైన చికిత్సల కోసం పేషంట్లు వస్తుంటే, వారికి వైద్యం అందించాలంటే అటు గుంటూరు గానీ, ఇటు కాకినాడ గానీ రిఫర్ చేస్తున్నారు. ఎటు పోవాలన్నా మూడు నుంచి ఐదు గంటలు ప్రయాణం పట్టే పరిస్థితుల్లో ప్రాణాలు గాలిలో కలిసిపోయేటటువంటి పరిస్థితి. ప్రైవేటు ఆసుపత్రికి పోతే లక్షల రూపాయలు వదిలించుకునే పరిస్థితి ఈరోజు మాప్రాంతంలో ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకొని గతంలో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు 2014వ సంవత్సరంలో మొట్టమొదటిజన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా మా పాలకొల్లు నియోజకవర్గానికి విచ్చేసినప్పుడు స్పష్టంగా ఆయన హామీ ఇచ్చారు. ఏదైతే ప్రభుత్వ పాలకొల్లు ఆసుపత్రి ఉందో దానిని సూపర్ స్పెషాల్టి ఆసుపత్రిగా మార్చి ఈ ప్రాంతంలో మెరుగైనటువంటి వైద్య సేవలు పేదలకు అందిస్తానని స్పష్టమైన హామీ ఇచ్చారు. దురదృష్టవశాత్తు ఆహామీ ఈరోజుకు కూడా నేరవేరకపోవడంతో ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. తప్పనిసరిగా ఈ ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేస్తే ఇటు పాలకొల్లు, అటు నర్సాపురం, అటు రాజోలు, ఇటు వీరవస్రం, ఇటు అచంట దగ్గర దగ్గర ఐదు నియోజకవర్గాలకు సంబంధించి 15లక్షల మంది ప్రజలకు సేవలు అందించే మంచి ఆసుపత్రి అవుతుంది. దానికి అవసరమైన స్థలం కూడా ఉంది. అంచేత, తప్పనిసరిగా ఈ ప్రభుత్వాసుపత్రిని త్వరితగతిన అభివృద్ధి చేయాలని మీ ద్వారా మంత్రిగారిని 15కు 15సీట్లు వచ్చిన జిల్లా ముఖ్యమంత్రిగారికి అత్యంత అభిమానమైన జిల్లా. పేరుకే గోదావరి జిల్లాలను అభివృద్ధి చెందిన జిల్లాలని చెప్పుకుంటున్నాము గానీ వాస్తవంగా చూస్తే వసతుల విషయంలో చాలా చాలా దూరంగా ఉంటున్నాం. అంచేత, ఈవిషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలని గౌరవ మంత్రివర్యుల వారికి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః సౌమ్య గారూ.

శ్రీమతి తంగిరాల సౌమ్యఃధన్యవాదాలు అధ్యక్షా, మా నందిగామ ఏరియా ఆసుపత్రిలో దాదాపు 50 బెడ్స్ ఉన్నాయి. దీనికి దాదాపు చుట్టుపక్కల 50గ్రామాల నుంచి ప్రజలు వస్తారు. అయితే ఇక్కడ pharmacist post పదేళ్లుగా ఖాళీగా ఉంది. ఆఖాళీని పూరించమని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అలాగే ఈ ఆసుపత్రి హైవే సమీపంలో ఉంటుంది. పలు యాక్సిడెంట్ కేసులు ఈ ఆసుపత్రికే వస్తాయి. దీని దృష్టా మా ఆర్థోపెడిక్ కూడా చాలా అవసరంగా ఉంది. అలాగే చందర్లపాడు మండలం చందర్లపాడు గ్రామంలో పిహెచ్‌సీ సెంటర్ దాదాపు కూలిపోయే స్టేజ్‌లో ఉంది. ఇప్పటికే పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగింది. అది రేపు కూలిపోయి ప్రాణనష్టం జరగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బెందాళం అశోక్ (ఇచ్ఛాపురం) : ధన్యవాదాలు అధ్యక్షా, వైద్య ఆరోగ్య శాఖ గత పదిసంవత్సరాలుగా ఐసియూలో ఉన్నటువంటి పరిస్థితి నుంచి ఈరోజు మంత్రిగారు, గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా విశేషమైనటువంటి మార్పులు ఈరోజు వైద్య రంగంలో తీసుకువచ్చారు. ముఖ్యంగా ఈరోజు ఏవైతే డయాగ్నస్టిక్ సర్వీసులు ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా ఇస్తున్నారో నిజంగా చాలా అద్భుతమైనటువంటి కార్యక్రమం. అయితే ఈరోజు రిమోట్ ఏరియాల్లో చాలాచోట్ల ప్రైవేటు డయాగ్నస్టిక్ సెంటర్లు ఉంటున్నాయి. ఆ ప్రైవేటు డయాగ్నస్టిక్ సెంటర్స్‌లో చాలా unqualified people ఈ శాంపిల్ కలెక్టు చేయడం wrong diagnosis చేస్తున్న పరిస్థితులు కూడా ఉన్నాయి. ముఖ్యంగా మలేరియాకు టైఫాయిడ్ అని ఇవ్వడం, టైఫాయిడ్‌కు మలేరియా అని ఇవ్వడం wrong statement కూడా జరుగుతుంది. దీని వలన చాలా మంది ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉంది. కాబట్టి గౌరవ మంత్రివర్యులకు మీ ద్వారా తెలియజేసేది ఏమంటే, క్వాలిఫైడ్ పీపుల్ ఎవరైతే మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ చేసిన వాళ్లు ఎవరైతే ఉంటారో ఆ ప్రైవేటు వాళ్లు క్వాలిఫైడ్ పీపుల్స్‌ను తీసుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటే మెరుగైన సేవలు అందించడానికి అవకాశం ఉంటుంది.

అలాగే ఇంకొక విషయం ఏమిటంటే మీ అందరకూ తెలుసు. ఈరోజు ప్రపంచంలోనే నాల్గవ స్థానంలో ఈ కిడ్ని వ్యాధులకు సంబంధించి ఉద్దానం ప్రాంతం ఉన్న నియోజకవర్గం. ముఖ్యంగా ఈ ఏరియాలో బ్లడ్ బ్యాంక్ అనేది నెలకొల్పాల్సిన అవసరం ఉంది. దాని గురించి తగిన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: సత్య ప్రసాద్ గారూ.

శ్రీ అనగాని సత్యప్రసాద్ (రేపల్లె) : థ్యాంక్యూ సార్. మన ప్రభుత్వం వచ్చిన 25నెలల్లో మన గౌరవమంత్రిగారు ఒక pro active mode లో వైద్య ఆరోగ్య శాఖను ముందుకు తీసుకువెళుతున్నారు. వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను. అయితే మన గౌరవ మంత్రిగారు అర్బన్ ప్రాంతంపై ఎలా శ్రద్ధ చూపిస్తున్నారో, అలాగే రూరల్ ప్రాంతంలో కూడా శ్రద్ధ చూపించాలని మీ ద్వారా కోరుతున్నాను. ఎందుకంటే, మాది రెపల్లే నియోజకవర్గం. ఇది చాలా తీరప్రాంతం. వెనుకబడిన ప్రాంతం. మా నియోజకవర్గం నుంచి జిల్లా హెడ్‌క్వార్టర్‌కు పోవాలంటే రెండు గంటల సమయం పడుతుంది. మా రెపల్లే ప్రాంతంలో ఉన్నటువంటి ఏ సిహెచ్‌సీలో కూడా ఎలాంటి వ్యాధి నిర్ధారణ పరికరాలు లేని పరిస్థితి. అలాగే సిబ్బంది కొరత కూడా చాలా ఉంది. తీరప్రాంతమని మూలంగా ఎన్నో ఎన్నో వింత వింత జబ్బులు వస్తాయి. ఆ వ్యాధులను నిర్ధారణ చేసే సమయంలోనే వాళ్లు కోమాలోకి గానీ లేదా ప్రాణం కొల్పోయే పరిస్థితి గానీ ఏర్పడుతోంది. అలాగే జనవరి నెలలో గుడిలంక అనే గ్రామంలో ఒక వ్యక్తి పాము కాటుకు గుర్తై, అతనుని రెపల్లే సిఎస్‌కి తీసుకువెళితే అక్కడ anti venom dose లేని పరిస్థితి కనబడుతోంది. ఇలాంటి ఎమర్జెన్సీ మందులు కూడా ఈ ప్రభుత్వ ఆసుపత్రిలో లేకపోవడం నిజంగా చాలా బాధకరమైనది.

మనం ప్రజాప్రతినిధులుగా ఉండి, ప్రభుత్వం వైఫల్యం మూలంగా రాస్తారొకోలు, ధర్నాలు చేస్తే చాలా బాధాకరం అనిపిస్తాయి. రెపల్లె ఆసుపత్రికి మంత్రిగారు వచ్చినప్పుడు రెపల్లె ఆసుపత్రిని enhance చేస్తామని, equipment కూడా ఇస్తామని,అలాగే ధూళిపూడి ఆసుపత్రిని 24గంటల ఆసుపత్రిగా చేస్తామని హామీ ఇచ్చారు. ఆ రెపల్లె ఆసుపత్రి enhance చేసి, equipment సదుపాయం కూడా కల్పించి, ధూళిపూడి ఆసుపత్రిని 24గంటల ఆసుపత్రిగా చెయ్యడానికి సత్వర చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాను. అలాగే అర్బన్ ప్రాంతంపై ఎలా శ్రద్ధ చూపిస్తున్నారో, అలాగే రూరల్ ప్రాంతంలో కూడా శ్రద్ధ చూపించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం.మణి గాంధి (కోడుమూరు) ः అధ్యక్షా, మా కోడుమూరు నియోజకవర్గంలో ఆసుపత్రి ఉంది. ఆ ఆసుపత్రి చుట్టు పందుల బాధ ఎక్కువగా ఉంది. ఆ ఆసుపత్రిలో కాన్పు అయిన ఐదవ రోజే ఒక పిల్ల వాడిని తీసుకువెళ్లి పందులు తీనేశాయి. ఎందుకంటే, దానికి గ్రిల్ లేదు, మంచాలు లేవు, బెడ్‌లు లేవు. మంత్రి గారికి ఇంతకుముందే చెప్పాం. దయచేసి మంత్రిగారిని కోరేది ఏమిటంటే, మంచాలు, బెడ్‌లు, ఒక లేడీ డాక్టర్ కూడా కావాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ः మినిస్టర్ గారూ.

డా.కామినేని శ్రీనివాస్ ः అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు హెల్త్ మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టి, ఉన్న ల్యాబ్స్‌ను strengthen చేస్తూనే బయట నుంచి ల్యాబ్స్ ఇవ్వాలని నేషనల్ హెల్త్ మిషన్ గైడ్‌లైన్ ప్రకారం పిపిపి మోడ్‌లో most transparent గా నేషనల్ హె ల్త్ e-tenders పిలిచి మనం free diagnostic తీసుకువచ్చాం. దాని పేరు ఎన్టీఆర్ వైద్య పరీక్షలు. పిహెచ్‌సిలో 19టెస్ట్‌లు, సిహెచ్‌సిలో 40 టెస్ట్‌లు, ఏరియా ఆసుపత్రిలో 62 టెస్ట్‌లు, మెడికల్ కాలేజీలో ఎప్పటినుంచో కూడా 72 టెస్ట్‌లు ఫ్రీగా చేస్తున్నారు. ఇందులో చాలా costly test లున్నాయి. బయట lipid profile, liver function test, renal function tests, serum electrolytes, Thyroid profile even dengu కు కూడా పి పీహెచ్‌సీల్లో చేసే అవకాశం ఇప్పుడు వచ్చింది. ఒకసారి మేము ఒక ప్రైవేటు ఏజెన్సీ ద్వారా ఈ పరీక్షలకు out of pocket కి ఎంత ఖర్చు అవుతుందని minimum 38% to 52% వాళ్లకు అయ్యే ఖర్చుల్లో ఈ Radiology అయితే ఇంకా ఎక్కువ అవుతున్నాయి. అవి తగ్గించాలనే ఉద్దేశంతో, ఈ initiation మొదలు పెట్టిన తరువాత ఈ రాష్ట్రంలో ఇప్పటికీ 400మంది ఈ ఉచిత డయాగ్నస్టిక్స్‌ను ఉపయోగించుకున్నారు. ఇది మన State is the only State. National Health Machine క్రింద వాళ్లు పెట్టిన ప్రొగ్రామ్స్ అన్ని కూడా ఇంప్లిమెంట్ చేసిన only State మొదటిది మనం. అలాగే 100% ఫండ్స్ యుటిలైజ్ చేసి comparatively country లో lowest price కు చేసినందుకు మన డిపార్ట్‌మెంట్ నుంచి ఇతర రాష్ట్రాలందరిని మినిస్టర్స్‌ను, principle secretariesని పిలిచినప్పుడు ఇది ఎట్లా చేశారో చెప్పారు. గౌరవ సభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్

(తాతయ్య) అడిగినట్టు ఫ్రీ డయాగ్నస్టిక్స్ గురించి చెప్పాం.JSSK కింద గర్భిణీ స్త్రీలకు అన్ని టెస్ట్‌లు ఉచితంగా చేస్తున్నాం.

ఉ.10.50 (12)

నిజంగా ఇవ్వాళ IMR, MMR గురించి గత పదేళ్ల నాటి పరిస్థితులు చెప్పాలంటే చాలా బాధగా కూడా ఉంటుంది. సిగ్గుపడే విధంగా కూడా ఉంటుంది. తల్లులు పిల్లలకు జన్మనిస్తూ చనిపోతున్న పరిస్థితి, వందేళ్లు బతకాల్సిన పిల్లలు వారాల్లో చనిపోతున్న పరిస్థితి ఉండేది. కారణాలేమంటే.... నేను వాళ్లను క్రిటిసైజ్ చేయడానికి చెప్పట్లేదు. 2004 నుంచి మూడేళ్లు హెల్త్ శాఖకు అసలు మినిస్టర్ కూడా లేరు. సిఎమ్ గారి దగ్గరే ఆ శాఖ ఉండేది. తరువాత ఒకేసారి ముగ్గురు మినిస్టర్లను వేశారు. ఆ తరువాత ఈ ప్రభుత్వమొచ్చాక ఆరునెలలకో సంవత్సరానికో కేబినెట్ మీటింగులు జరిగే పరిస్థితులున్నాయి. దానితో టోటల్‌గా IMR, MMR పెరిగిన పరిస్థితి వచ్చింది. ఈ ప్రభుత్వమొచ్చాక గౌరవ ముఖ్యమంత్రి గారు కేంద్రంతో మాట్లాడి వారి సహకారంతో 41 వేలకు 41 మరణాలుండగా వాటిని ప్రస్తుతం 28కి తీసుకురావడం జరిగింది. అట్లాగే 110 ఉన్న MMR ను 88కి తీసుకురాగలిగాం. ఇంకా తగ్గించడానికి మనవంతు ప్రయత్నం చేస్తున్నాం. ఈ ప్రభుత్వమొచ్చాక 1400 మంది డాక్టర్లను రిక్రూట్ చేసి ఇప్పటికే 500 మందిని వివిధ మెడికల్ కాలేజీల్లోనూ, సీహెచ్‌సీల్లోనూ, పీహెచ్‌సీల్లోనూ నియమించుకున్నాం. అలాగే గౌరవ ముఖ్యమంత్రి గారు మొన్న ఉమెన్స్ డే సందర్భంగా స్పెషలిస్ట్ గైనకాలజిస్ట్‌లను 200మందిని అలాగే 50మంది పీడియాట్రిస్ట్‌ను, 50 మంది అనస్తీషియనిస్ట్‌ను మరో వెయ్యి మంది నర్సులను నియమించడం కోసం పర్మిషన్ ఇవ్వడం జరిగింది. ఇవన్నీ రిక్రూట్‌మెంట్ జరిగితే సమస్యేమీ ఉండదు. నేను శ్రీరాం తాతయ్య గారికి చెబుతున్నదేమంటే ఒకసారి షాపులను కడితే ఆసుపత్రులలో ఆ అట్మాస్ఫియర్ పాడవుతుంది. నేను కావలిలో చూశాను. రూయా ఆసుపత్రిలో కూడా చూశాను. వారు చెప్పింది ఒకసారి ముఖ్యమంత్రి గారితో ఆలోచన చేయడం జరుగుతుంది. ఎందుకంటే మనకున్న ఆసుపత్రులన్నీ ఊరిమధ్యలో ఉన్నాయి కాబట్టి వాటిలో మెడికల్ షాపులను పెడితే అవి యూజ్ అయితే ఫరవా లేదు. మిస్‌యూజ్ అయితే సమస్యలొస్తాయి. కాబట్టి ఒకసారి ముఖ్యమంత్రిగారి సమక్షంలో కూర్చొని మాట్లాడుకుందాం. అలాగే పెద్దలు నీ(మోకాలు) రీప్లేస్‌మెంట్ గురించి చెప్పారు. నీ (మోకాలు) రీప్లేస్‌మెంట్ వల్ల కొన్ని సమస్యలున్నాయి. నీ రీప్లేస్‌మెంట్ ప్రస్తుతం మన రాష్ట్రంలోని బర్డ్స్‌లోనూ, వైజాగ్‌లోనూ బాగా చేస్తున్నారు. కర్నూలులోనూ గుంటూరులోనూ మొదలుపెడతాం. దీంట్లో ప్రాబ్లమేమంటే ఎన్టీఆర్ వైద్యసేవలు దీనిని కవర్ చేయడం లేదు. దీని బేసిక్ వాల్యూ రూ.66వేలు. చాలా మందికి ఊళ్లల్లో అవసరముంది. కాని నీ(మోకాలు) రీప్లేస్ చేసినా వాళ్లకు కమోడ్ లేకపోతే చేసినా లాభం లేదు. ఊళ్లల్లో బీపీఎల్ ఫ్యామిలీస్‌కు ఆ సౌకర్యముండదు కాబట్టి దానిని ఏవిధంగా చేయాలన్నది మనం ఒకసారి ఆలోచించుకోవలసిన అవసరముంది. పెద్దలు రామానాయుడు గారు ఫ్రీ డయాగ్నస్టిక్స్ గురించి చెప్పారు. తప్పకుండా ఆలోచిస్తాం.

అలాగే అశోక్ గారు డయాగ్నస్టిక్ ల్యాబ్స్‌లో అనెథికల్‌గా జరుగుతున్నాయన్నారు. మేం ఫ్రీ డయాగ్నస్టిక్స్ విధానాన్ని అనంతపురం జిల్లాలోని హిందూపూర్‌లో ప్రయోగాత్మకంగా పెట్టి చూసిన తరువాత అక్కడ జరిగిన ఫలితమేమిటంటే ఒక సంవత్సరం తరువాత అక్కడున్న డయాగ్నస్టిక్ సెంటర్లన్నీ మూసివేశారు. అంతకుముందు డాక్టర్లకు డయాగ్నస్టిక్ సెంటర్లకు అనెథికల్ రిలేషన్స్ ఉంటాయన్నది అందరికీ తెలిసిందే. మేం అక్కడ మెడాల్ వాళ్లు చేసిన దాని కారణంగా మేం అక్కడ ప్రయోగాత్మకంగా కట్ చేసిన ఫలితంగా అక్కడి సెంటర్లన్నీ మూసివేయబడ్డాయి. పాలకొల్లులో సిఎమ్ గారి అస్యూరెన్స్ విషయంలో సిఎమ్‌గారు చెప్పిన విధంగా చేస్తాం. స్వచ్ఛభారత్‌ను రామానాయుడి గారి ఆధ్వర్యంలో చాలా బాగా చేశారు. సౌమ్య గారు అడిగిన విధంగా నందిగామలో ఫార్మసిస్టులను అపాయింట్ చేస్తాం. నేను మొన్న దిల్లీ వెళ్లినప్పుడు మన రాష్ట్రంలో కొత్తగా వచ్చిన 84 పీహెచ్‌సీలకు గతంలో మాదిరిగా రు.88 లక్షలు కాకుండా రూ. ఒక కోటి 24 లక్షలతో నాలుగువేల ఎస్ఫ్‌టీతో చేయడానికి గాను రూ.101 కోట్లు ఇవ్వడం జరిగింది. మొన్న 14వ తేదీన అనుమతించారు. అందులో చందర్లపాడు పీహెచ్‌సీ కూడా ఉందని తెలియజేస్తున్నాను. అట్లాగే అశోక్ గారు ఉద్దానం గురించి ప్రస్తావించారు నిజంగా ప్రపంచంలోనే అత్యధికంగా కిడ్నీ డిసీజ్‌లున్న పరిస్థితి అక్కడుంది. దానికి జెనెటిక్స్ కారణం కాదని తెలిసింది. వేరే చోట పెళ్లిళ్లు చేసుకున్న వారికి రావటం లేదు. అందుకు కారణం వాటర్ కాని లేకపోతే వాడిన పెస్టిసైడ్స్ కాని కావచ్చని ప్రిలిమినరీ రిపోర్ట్ ఉంది. అందువల్ల అక్కడ క్యూర్ కన్నా ప్రొటెక్టెడ్ వాటర్ మీద దృష్టి పెట్టాలి. అట్లాగే డయాలసిస్ సెంటర్లు కూడా పెట్టాలి. సత్యప్రసాద్ గారు అర్బన్ కాకుండా రూరల్ అన్నారు. కొత్త పీహెచ్‌సీలు కడుతున్నాం. డయాగ్నస్టిక్స్ ఫ్రీగా చేస్తున్నాం. డ్రగ్స్ ఉండేట్లు చూస్తున్నాం. కొత్తగా ఎక్విప్‌మెంట్ మెయిన్‌టెనెన్స్ పాలసీ తీసుకొచ్చాం కాబట్టి ఏ హాస్పిటల్‌లోనూ ఎక్విప్‌మెంట్ పనిచేయడం లేదని చెప్పడానికి వీలు లేదు. 56 ఎక్విప్‌మెంట్స్ ఉన్నాయి. సమస్యలొస్తే వారం రోజుల్లో బాగుచేయాలి. ఆ మోడ్‌లోకి వెళ్లిపోయాం కాబట్టి చేస్తారు. మిగిలిన డాక్టర్లను కూడా అపాయింట్ చేయడం జరుగుతుందని తెలియజేస్తూ మీ దగ్గరి సెలవు తీసుకుంటున్నాను.

ప్రశ్ననెం.2334 (100)

సర్వశ్రీ
డా. అప్పలనాయుడు కొండపల్లి,
బోడె ప్రసాద్,
వాసుపల్లి గణేష్ కుమార్,
ఎం.ఎల్.ఏ.లు.,

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

ఎ) రాష్ట్రంలో పూల మొక్కల పెంపకాన్ని చేపట్టేందుకు అనువైన ప్రాంతాలేమిటి ;

బి) పూల మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి ?

శ్రీ పత్తిపాటి పుల్లారావు (వ్యవసాయ శాఖ మంత్రి)

సమాధానం

ఎ) రాష్ట్రంలోని అన్ని జిల్లాలు పూల మొక్కల పెంపకాన్ని చేపట్టేందుకు అనువైనవి.

బి) 2015-16 సంవత్సరంలో పాలీ హౌస్‌లలో అధిక విలువ గల పువ్వుల ఉత్పత్తిని ప్రోత్సహించడానికి రక్షిత సేద్యం క్రింద రూ.1742.93 లక్షల మొత్తాన్ని, విడి పువ్వుల సాగును ప్రోత్సహించడం కోసం రూ.251.12 లక్షల మొత్తాన్ని ప్రభుత్వం కేటాయించింది. అదేవిధంగా ఈ సంవత్సరం (2016-17) లో, పాలీ హౌసెస్ క్రింద అధిక విలువ గల పువ్వుల సాగుకు, బహిరంగ వాతావరణ పరిస్థితులలో విడి పువ్వుల సాగుకు రూ.1248.14 లక్షల మొత్తాన్ని కేటాయించడమయింది. శిక్షణా కార్యక్రమాలను, విజయవంతమైన ప్రాంతాలకు అవగాహన సందర్శనలను నిర్వహించడమవుతున్నది.

మిస్టర్ స్పీకర్ః క్వశ్చన్ నెంబర్ 2207 (99) ఈజ్ పోస్ట్‌పోన్డ్ అట్ ది రిక్వెస్ట్ ఆఫ్ ది మెంబర్...క్వశ్చన్ నెంబర్ 2334 (100) మినిస్టర్ ఫర్ అగ్రికల్చర్.....

శ్రీ కె.అప్పలనాయుడు (గజపతినగరం)ః ధన్యవాదాలు అధ్యక్షా, మన ప్రభుత్వం ఉద్యమ స్థాయిలో పూలసాగును చేపట్టాలని నిర్ణయించటం జరిగినందుకు ముఖ్యమంత్రి గారికి వ్యవసాయ శాఖా మంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. పూల సాగు అన్నది రైతులందరికీ చాలా లాభసాటిగా ఉంటుంది. ఈరోజున ఫ్లోరీ కల్చర్ పరిశ్రమ దేశంలోనే చాలా త్వరగా అభివృద్ధి చెందుతున్నది. 1993లో చూసినట్లయితే ఫ్లోరీ కల్చర్ ఎగుమతులు రూ.466కోట్ల మేరకు జరిగాయి. దక్షిణ భారతదేశంలో బెంగళూరు నుండి ఎక్కువ ఎగుమతులు చేస్తున్నారు. మహారాష్ట్రలోని నాగపూర్‌లో ఆరంజెస్ ఫ్లోరికల్చర్

టేకప్ చేసి అభివృద్ధి చేయడం జరుగుతోంది. కర్నాటకలో సఫల పేరుతో ఫ్లోరి కల్చర్ చేస్తూ రైతులు లాభదాయకంగా ఉన్నారు. ఈ రోజు మన ప్రభుత్వం చాలా కార్యక్రమాలు చేస్తున్నది. అందులో నీరు–చెట్టు, పంట సంజీవిని, బిందు సేద్యం వీటన్నింటి ద్వారా గ్రౌండ్ వాటర్ లెవెల్ పెరిగి ఫ్లోరి కల్చర్‌కు అనుకూలంగా ఉంటుంది. అలాగే మంత్రివరులు చెప్పినట్లుగా మనరాష్ట్రంలోని అన్ని జిల్లాలలోనూ ఫ్లోరి కల్చర్‌కు అవకాశముంది. అనంతపురం జిల్లాలో మెరీ గోల్డ్, కడపలో చేమంతి, కృష్ణా, గుంటూరులలో లిల్లీపూల సాగు జరుగుతున్నది. అట్లాగే విశాఖపట్నం జిల్లాలోని అరకులో కూడా ఫ్లోరి కల్చర్‌కు ఎక్కువ అవకాశాలున్నాయి. మీ ద్వారా ప్రభుత్వానికి విన్నవించేదేమంటే ఎక్కడైతే ఫ్లోరికల్చర్ చేపడతారో అక్కడి రైతులకు శిక్షణనిచ్చి తగిన మెలకువలు నేర్పించాలి. ఆ రైతాంగానికి ఫ్లోరీ కల్చర్ ద్వారా వచ్చే ఆదాయం గురించి కూడా తెలియజెప్పాల్సిన అవసరముంది. ముఖ్యంగా మా గజపతినగరం నియోజకవర్గంలో ఒకవైపు గోస్తనీ నది, రెండోవైపు చంపావతి నది ఉన్నాయి. నా నియోజకవర్గంలోని చాలా ప్రాంతాలలో ఫ్లోరి కల్చర్‌కు అవకాశముంది కాబట్టి మీ ద్వారా మంత్రి గారికి విన్నవించేదేమంటే నా నియోజకవర్గంలో ఫ్లోరి కల్చర్ అభివృద్ధి సెంటర్లు కాని జోన్స్ కాని పెడితే ఫ్లోరి కల్చర్ ద్వారా రైతాంగానికి మనం చేయూతనిచ్చినవాళ్లమవుతామని తెలియజేసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ఃమినిస్టర్ గారూ...

11.00 AM (13)

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు (చిలకలూరిపేట) ఃఅధ్యక్షా, గౌరవసభ్యులు అప్పలనాయుడు గారు అడిగినట్లు పూలసాగును ప్రోత్సహించడానికి హెక్టారుకు రూ.16వేల చొప్పున ఒక్కో రైతు కుటుంబానికి నాలుగు హెక్టార్లవరకు రాయితీ అందిస్తున్నాం. పాలీహౌస్ విధానంలో సంకరజాతి గులాబీ, జర్బేరా, కార్నేషన్, అంతూరియం మరియు ఆర్కిడ్ లాంటి విలువ కలిగిన పూలసాగును కూడా ప్రోత్సహించడానికి 50శాతం రాయితీతో చ.మీ.కు రూ.213 నుంచి రూ.305వరకు కూడా పూల రకాన్ని బట్టి రైతులకు ఆర్థికసహాయం అందజేస్తున్నాం. రాష్ట్ర ప్రణాళిక ద్వారా విడి పూల సాగును ప్రోత్సహించాలనే ఉద్దేశంతో 1065 హెక్టార్ల విస్తీర్ణం కోసం రూ.1.70 కోట్లు మంజూరు చేశాం. అదే విధంగా రక్షిత సేద్యం ద్వారా అధిక విలువ కలిగిన పూలసాగుకు రూ.6.69 కోట్లతో 1,50,000 చ.మీ. అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ముందుకు వెళుతున్నాం. ఇప్పటివరకు రూ.25 లక్షలతో 8,120 చ.మీ.లో పాలీహౌస్‌ను నిర్మించడం జరిగింది. విశాఖపట్నం జిల్లాలో చైనా, వాడియోలస్, లిల్లీ, గులాబీ, బంతి, మల్లె మరియు కనకాంబరం పూల సాగును 189 హెక్టార్లలో రాష్ట్ర ప్రణాళిక ద్వారా అమలు చేయడం జరుగుతుంది. రక్షిత సేద్యం ద్వారా వెయ్యి చ.మీలలో పూలసాగుకు అయ్యే ఖర్చు, రాబడి, నికర లాభాల గురించి అడిగారు. ఆ విధంగా జర్బేరా సాగుకు రూ.3.82 లక్షలు హెక్టారుకు ఖర్చు అవుతుంటే రాబడి రూ.14.40 లక్షలు వస్తుంది. నికరంగా రూ.1.58 లక్షల మిగులుతుంది. గులాబీ సాగుకు హెక్టారుకు రూ.4.02లక్షలు ఖర్చు

అవుతుంటే రూ.14.40లక్షలు నికర రాబడి వస్తుంటే, నికర ఆదాయం రూ.1.38లక్షలు హెక్టారుకు వస్తుంది. కార్నేషన్ సాగుకు హెక్టారుకు రూ.5.13లక్షలు ఖర్చు అవుతుంటే రూ.15.75లక్షలు రాబడి వస్తుంది, రూ.10.62లక్షల నికర లాభం వస్తుంది. చేమంతికి హెక్టారుకు రూ.3.32 లక్షలు ఖర్చు అవుతుంటే రూ.12.48లక్షలు రాబడి వస్తుంటే నికర ఆదాయం రూ.9.16లక్షలు వస్తుంది. రాష్ట్రంలో 21వేల హెక్టార్లలో ఈ పూలసాగు అవుతుండగా 1.59లక్షల మెట్రిక్‌టన్నుల పూల దిగుబడి వస్తుంది. తద్వారా రూ.2వేల కోట్లు జి.వి.ఏ వస్తుంది. అదే విధంగా కట్ ఫ్లవర్స్ 30లక్షల మెట్రిక్ టన్నుల దాకా వస్తున్నాయి. దేశంలో లూజ్ ఫ్లవర్స్‌లో మన రాష్ట్ర వాటా 8 శాతం ఉంది. కట్ ఫ్లవర్స్‌లో మన రాష్ట్ర వాటా ఆరు శాతం ఉంది. ఈ విధంగా మన రాష్ట్రంలో పూలసాగును ప్రోత్సహిస్తున్నాం.

అదే విధంగా లూజ్ ఫ్లవర్స్‌లో గౌరవసభ్యులు చెప్పినట్లుగా తూర్పు గోదావరి, కృష్ణా, గుంటూరు, చిత్తూరు, కడప, అనంతపురం జిల్లాలో చేమంతి, మల్లె, లిల్లీ, కొసెండ్రా ఉన్నాయి. కట్ ఫ్లవర్స్‌లో పాలీహౌస్‌లో సాగుచేయబడుతున్నాయి. చిత్తూరు, తూర్పు గోదావరి, విశాఖపట్నం, అనంతపురం జిల్లాలలో సాగు చేయడం జరుగుతుంది.

MR.SPEAKER: Question Hour is over. Now, Zero Hour. B.Chiranjeevulu Garu.

జీరో అవర్

శ్రీ బి.చిరంజీవులు (పార్వతీపురం) : అధ్యక్షా, ధన్యవాదాలు. గతంలో కూడా మీద్వారా ఈ సభలో ప్రస్తుతం అంశాన్ని ప్రస్తావించాను. మా నియోజకవర్గంలోని సీతానగరంలో చక్కెర కర్మాగారం ఉంది. ఆ చక్కెర కర్మాగారానికి 2013-14, 2014-15 సంవత్సరాలలో క్రషింగ్‌లో భాగంగా రూ.25కోట్లు కర్మాగారం రైతులకు బకాయి పడింది. రాష్ట్ర ప్రభుత్వ చర్యల కారణంగా సుమారు రూ.16, 17 కోట్లు ప్రభుత్వం విడుదల చేయడంలో చొరవ చూపించి రైతులు చెరకు తరలించినందుకు బకాయి పడినందున రైతులకు అందజేయమని కోరారు. ఆ చక్కెర కర్మాగారానికి బొబ్బిలి నియోజకవర్గం నుంచి తెర్లాం, బాడంగి, రామభద్రాపురం, సాలూరు నియోజకవర్గం నుంచి మక్కువ మండలంతోబాటు కురుపాం నియోజకవర్గం నుంచి కూడా చెరకు ఎక్కువగా వస్తుంది. దయచేసి ఈ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను.

శ్రీ జి.శంకర్ (తంబళ్లపల్లె) : అధ్యక్షా, ధన్యవాదాలు. మా తంబళ్లపల్లె నియోజకవర్గంలోని రెండు సమస్యలను ఈ సభ దృష్టికి తీసుకొస్తున్నందున దయచేసి అవకాశం ఇవ్వాలి. ప్రత్యేకంగా 2014లో

నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో గౌరవ ముఖ్యమంత్రిగారు మా నియోజకవర్గంలోని బి.కొత్తకోటలో డిగ్రీ కళాశాలను మంజూరు చేశారు. ఇప్పటికి సంవత్సరం అయింది గానీ ఇంతవరకు చర్యలు తీసుకోలేదు. ఈ విషయమై మానవవనరుల శాఖ మంత్రిగారిని కలవగా వారు కూడా అధికారులకు చెప్పారు. ముఖ్యమంత్రిగారు కళాశాల ప్రారంభిస్తున్నామని చెప్పగానే గత విద్యా సంవత్సరంలోనే కళాశాల ప్రారంభవుతుందని విద్యార్థులు చాలా ఆశలు పెట్టుకున్నారు. విద్యాసంవత్సరం ప్రస్తుతం ముగుస్తున్నది కాబట్టి వచ్చే విద్యా సంవత్సరమైనా డిగ్రీ కళాశాల ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. ఇప్పటికే ప్రాసెస్ అంతా పూర్తయింది కాబట్టి ఎంత త్వరగా పూర్తి చేయగలిగతే అంత త్వరగా డిగ్రీ కళాశాల ప్రారంభించవలసిందిగా కోరుతున్నాను.

మా నియోజకవర్గంలో చాలా తండాలున్నాయి. గత 30 సంవత్సరాలుగా అక్కడి గిరిజనులు నాటుసారా తయారీనే వృత్తిగా చేసుకొని జీవనం సాగిస్తున్నారు. రుపీకేశ్ అనే సి.ఐ.గారు వచ్చిన తరవాత గిరిజనులకు అవగాహన కల్పించి గిరిజనులు నాటుసారా తయారు చేయకుండా చర్యలు తీసుకున్నారు. గిరిజనులు కూడా తమ వృత్తిని మానుకొని ప్రస్తుతం సాఫీగా జీవనం సాగిస్తున్నారు. వారికి కావలసిన మౌలికసౌకర్యాలు ముఖ్యంగా రోడ్లు, తాగునీటి సౌకర్యం, ఇళ్లు, రేషను కార్డులు, పించన్లు వారికి మంజూరు చేయాలి. వారు జీవనం సాగించడానికి కుటుంబానికి ఒకటి లేదా రెండెకరాలు భూమి కేటాయిస్తే బాగుంటుందని మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ గంటా శ్రీనివాసరావుః అధ్యక్షా, గౌరవసభ్యులు శంకర్‌గారు చెప్పిన విషయం ఇప్పటికే నా దృష్టిలో ఉంది. శాసనసభ సమావేశాలు ముగిసిన తరవాత అక్కడ డిగ్రీ కళాశాల ప్రారంభించడానికి ప్రాధాన్యతగా తీసుకుంటామని తెలియజేస్తున్నాను. తండాలలో సౌకర్యాల గురించి కూడా కచ్చితంగా చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః పెందుర్తి రమేశ్ గారూ.

(శ్రీ పెందుర్తి రమేశ్ ఆ సమయంలో సభలో లేరు)

శ్రీ బి.కె. పార్థసారథి గారూ.

శ్రీ బి.కె. పార్థసారథి (పెనుకొండ) ः అధ్యక్షా, అనంతపురం జిల్లా పెనుకొండ నియోజకవర్గంలోని సోమందేపల్లి మండలంలో పోలేపల్లి గ్రామంలో సుమారు 100 కుటుంబాలున్నాయి. వారు యలవ కులస్తులు. వారు చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారు. వారు బి.సి. కులానికి చెందినవారు కానీ వారికి తహశీల్దారు కానీ, రెవెన్యూ డివిజనల్ అధికారి కానీ కులధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం లేదు. ఎందుకంటే

వారు యలవ కులానికి చెందినవారు. మన రాష్ట్రంలో వెలమ, కొప్పులవెలమ కులాలున్నాయి. వెలమ అగ్రకులం కాగా, కొప్పుల వెలమ బి.సి. కానీ అక్కడ నివసిస్తున్నవారు యలవ కులానికి చెందినవారు. వారికి బి.సి. సర్టిఫికెట్ గానీ, ఓ.సి. సర్టిఫికెట్‌గానీ ఇవ్వడంలేదు. కర్ణాటక రాష్ట్రంలో యలవ కమ్యూనిటీని బి.సి.గా గుర్తించి కుల ధ్రువీకరణ పత్రాలు ఇస్తున్నారు. కాబట్టి ఈ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి యలవ కులానికి చెందినవారికి బి.సి. సర్టిఫికెట్లు ఇవ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కొల్లు రవీంద్ర (మచిలీపట్నం)ః అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. తప్పకుండా తగిన చర్యలు తీసుకొంటాం.

11.10 am (14)

శ్రీ అయితాబత్తుల ఆనందరావు (అమలాపురం)ః అధ్యక్షా, అమలాపురం నియోజకవర్గంలోని అమలాపురం పట్టణంలో సుమారుగా డిగ్రీ కాలేజీలు 6, ఇంటర్మీడియట్ కాలేజీలు 10 ఉన్నాయి. అన్ని కళాశాలల్లో చదువుతున్న ఎస్సీ విద్యార్థులకు సంబంధించి ప్రభుత్వ వసతి గృహం ఒకటి ఉంది. ప్రస్తుతం ఒక మురికివాడ ప్రాంతంలోని ఒక ప్రైవేటు బిల్డింగులోని ఇరుకు గదుల్లో ఆ వసతి గృహం ఉన్నది. కానీ దానికి సంబంధించి అమలాపురం పట్టణంలోని మరో ప్రాంతంలో సుమారు రూ.2కోట్లతో సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంటు వారు ఒక కొత్త హాస్టల్‌ను నిర్మించారు. కానీ ఆ హాస్టల్‌కు చుట్టూ ప్రహరీ నిర్మించకపోవడం వలన ఆ గృహంలోకి విద్యార్థులను తీసుకువెళ్లడానికి ఇబ్బంది అని ఆగారు. ఎందుకంటే డిగ్రీ, ఇంటర్మీడియట్ చదువుతున్న ఆడపిల్లలు కాబట్టి రక్షణగా వారికి ప్రహరీ గోడ లేకపోవడం వలన ఆ వసతి గృహాన్ని కొత్త భవనంలోకి మార్చలేకపోతున్నారు. కాబట్టి తక్షణం ప్రభుత్వం ఆ ప్రహరీ గోడను మంజూరు చేసి, ప్రస్తుతం మురికివాడల్లో, దోమల మధ్యన, ఇరుకు గదుల్లో ఇబ్బంది పడుతున్న విద్యార్థులను అక్కడకు తీసుకువెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ గంటా శ్రీనివాసరావుఃఅధ్యక్షా, గౌరవ సభ్యులు ఆనందరావు గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. దానిని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీమతి డి.ఎ.సత్యప్రభ (చిత్తూరు)ః ధన్యవాదాలు అధ్యక్ష. చిత్తూరు పట్టణం జిల్లా హెడ్ క్వార్టర్ కనుక అటు కర్ణాటకకు, ఇటు తమిళనాడుకు ఫ్లైఓవర్‌లాగా ప్రతీ ఒక్కరూ వచ్చి పోతుంటారు. తీర్థ యాత్రాస్థలంగా ప్రభుత్వం వారు దానిని గుర్తించడం జరిగింది. కాణిపాకానికి రావడానికి, తిరుపతి వెళ్లడానికి, కంచికి వెళ్లడానికి, తమిళనాడులోని తిరుత్తణికి వెళ్లడానికి, ఈ మధ్యనే ఆరంభించిన గోల్డెన్ టెంపుల్, వేలూరుకు వెళ్లడానికి కూడా చిత్తూరు మీదనే రోజుకి సుమారు 50,000 నుంచి 60,000 మంది భక్తులు సంచరిస్తుంటారు. అదేకాకుండా మాకు పలమనేరు దగ్గర యాక్సిడెంట్ జోన్ ఉన్నది. ఇటు

తిరుత్తణి వైపు కూడా ఉన్నది. అందులోనూ తిరుపతి దర్శనానికి వెళ్లే కర్ణాటక భక్తులకు డ్రైవింగ్ అలవాటు లేకుండానే, సెల్ఫ్ డ్రైవింగ్‌తో వెళ్లి యాక్సిడెంట్ బారినపడుతున్నారు. నాలుగు పక్కల నుంచి వచ్చే వాళ్లందరూ మా చిత్తూరుకే చేరుకుంటారు కాబట్టి చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోజుకి 1200 నుంచి 1500 వరకు అవుట్ పేషంట్లు ఉంటారు. ఆ ఆసుపత్రి మార్కెట్‌కు వంద అడుగుల దూరంలోనే ఉన్నది. అంబులెన్స్‌లో పేషెంట్లను తెచ్చినా ఆసుపత్రిలోకి అంబులెన్స్ వెళ్లడానికి అడ్డంకి ఏర్పడుతోంది. 80 కి.మీ. ఉన్న తిరుపతికి వెళ్లాలంటే మార్గం మధ్యలో మూడు రైల్వే ఫ్లైఓవర్లు వస్తాయి. సి.ఎం.సీ.కి వెళ్లాలంటే మాకు 30 కి.మీ. దూరం ఉంది. ప్రయాణీకుల దగ్గర డబ్బు ఉండదు. కానీ సి.ఎం.సీ.కి వెళ్లాలంటే డబ్బు ఉండాలి. ప్రయాణీకులంతా బర్డ్స్, సిమ్స్, రుయా ఆసుపత్రులకు వెళ్లడానికి ఇష్టపడతారు. అక్కడకు వెళ్లాలంటే ఈ మూడు రైల్వే ట్రాకుల్లో 20 నిమిషాలు, 15 నిమిషాలు ఆపేస్తారు. ఒక గంట వారికి ఆలస్యం అవుతుంది. అత్యవసర రోగులను తీసుకు వెళ్లేటప్పుడు వాళ్లు ఆసుపత్రికి చేరుకునే సమయానికే ప్రాణాలతో ఉండరు. అదేకాకుండా చిత్తూరు ఆసుపత్రికి తీసుకు వస్తే, చిత్తూరు ఆసుపత్రిలో మాకు వెంటిలేటర్ గానీ, డయాలసిస్ సౌకర్యం గానీ ఉండదు. అదేకాకుండా ఫ్లోరైడ్ కెపాసిటీ కూడా చిత్తూరులో ఎక్కువగా ఉన్నది. అందువలన కిడ్నీ వ్యాధిగ్రస్తులు డయాలసిస్ చేయించుకునే వాళ్లు చాలా మంది ఉన్నారు. వాళ్లు తెల్లవారుజామున లేచి తిరుపతికి వెళ్లి డయాలసిస్ చేయించుకుని ఇంటికి రావాలంటే చాలా కష్టపడుతున్నారు. అది చూడటానికి కూడా బాధాకరంగా ఉన్నది. ఆ ఫ్లోరైడ్ వాటర్ 1200అడుగులకు వెళ్లడం వలన చాలా మంది బాధపడుతున్నారు. ఇది నేను మీకు రెండోసారి మీదృష్టికి తీసుకువస్తున్నాను. అదేకాకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో మాకు 1500 మంది రోగులే కాకుండా, ట్రావెలర్స్ కూడా ఉన్నారు. మాకు ఇన్సినేటర్ లేదు. ఇన్సినేటర్‌ను నెలకు ఒకరోజు తిరుపతికి వచ్చి తీసుకు వెళతారు. కనీసం మాకు డయాలసిస్, వెంటిలేటర్ కావాలని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ బొజ్జల గోపాలకృష్ణా రెడ్డి (శ్రీకాళహస్తి)ః అధ్యక్షా, సత్యప్రభ గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకువెళతాను.

శ్రీ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి (గుంటూరు పశ్చిమం)ః అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన అంశం. శూన్య గంటలో నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. మీకు తెలుసు. రాష్ట్రంలో ఉన్న 40 లక్షల మంది వడ్డెర కులస్తులు ఈరోజున రోడ్డున పడ్డారు. మీకందరికీ తెలుసు. ఆరు దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న వారి సమస్య, వడ్డెర కులస్తులను ఎస్టీల్లో చేర్చమని డిమాండ్ చేస్తున్నారు. బ్రిటీష్ వాళ్లు ఉన్న సమయంలో ఉన్న 1871, Aborginal Tribes Act మీద 1950 లో ఎంక్వైరీ కమిటీ వేసినప్పుడు చాలా క్లియర్‌గా డీనోటిఫైడ్ ట్రైబ్స్‌గా మార్చిన సంఘటన మనకందరకీ తెలుసు. ఈ డీనోటిఫైడ్ ట్రైబ్స్‌లో ఉన్న వడ్డెర, ఎరుకల, యానాది, లంబాడీ కులస్తులతో పాటు దొమ్మర, కైకడి తదితర ఆరు కులాలుంటే ఆరు కులాలను రెండు దఫాలుగా ఒకటి 1963 లో, రెండవది 1976 లో ఎస్టీలుగా మార్చారు. కానీ ఈ వడ్డెర కులస్తులు మాత్రం బి.సి.ఎ గా ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నారు. ఈరోజు ఈ 40 లక్షల

ప్రజానీకాన్ని ఎస్సీలు/ఎస్టీలుగా చేర్చకపోతే రాబోయే రోజుల్లో ఈ కులాలు వాళ్ల వాణిని చట్ట సభలో వినిపించేందుకు కరువైపోతారనే భావనతో మాజీ పార్లమెంటు సభ్యుడిగా, ప్రస్తుత గుంటూరు పశ్చిమ నియోజక వర్గ శాసనసభ్యుడిగా మీదృష్టికి తీసుకు వస్తున్నాను.

ముఖ్యంగా మా మెయిన్ డిమాండ్ ఏమిటంటే ఎస్టీలు 40 లక్షల మంది ఉన్న కర్ణాటక రాష్ట్రంలో కూడా వీళ్లు ఎస్టీలుగా ఉన్నారు. అనేక రాష్ట్రాల్లో వేరు వేరు పేర్లతో ఎస్సీలుగా ఉన్నారు. వాళ్లను ఎస్టీలుగా మార్చాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉంది కాబట్టి దానితోపాటు గుంటూరు పట్టణంలో కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన వడ్డెర భవనానికి ఎకరం స్థలం కేటాయించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటూ వడ్డెర కులస్తులకు న్యాయం చేయవలసిన బాధ్యత ముఖ్యంగా సభ మీద ఉందని గుర్తు చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కొల్లు రవీంద్రః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తప్పకుండా పరిశీలన చేస్తాం.

శ్రీ తలారి ఆదిత్య (సత్యవేడు) ః ధన్యవాదాలు అధ్యక్ష. సత్యవేడు నియోజక వర్గం తమిళనాడు బోర్డర్‌లో ఉన్నందున మా దగ్గర నాగలాపురం మండలం నుంచి సత్యవేడు మండలానికి రావాలంటే తమిళనాడు చెక్‌పోస్టు దాటుకుని మరలా ఆంధ్రప్రదేశ్‌లోకి రావలసిన ఇబ్బంది కలుగుతోంది. దాని వలన మన దారిలో వెళ్లవలసిన చాలా మంది చెక్‌పోస్టు దాటుతూ అక్కడ కొంత డబ్బులు చెల్లించాల్సి వచ్చి చాలా ఇబ్బంది పడుతున్నారు. అందువలన దాస్‌కుప్పం దగ్గర ఉన్న బైపాస్ రోడ్డుని దాదాపుగా 1999వ సంవత్సరంలో శంఖుస్థాపన చేసినప్పటికీ అక్కడ రోడ్డు రావడం మాత్రం జరగలేదు. మన ముఖ్యమంత్రి గారు శ్రీసిటీని సందర్శించినప్పుడు శ్రీసిటీని పరిశీలించి శ్రీకాళహస్తి – తడకు నాలుగు లైన్ల రహదారిగా కన్వర్ట్ చేయాలని సూచనలిచ్చారు. కొలతలు తీసుకున్నారే గానీ అప్పటి నుంచి ఇప్పటి దాకా ఏమి చర్య తీసుకున్నారో తెలియడం లేదు. దయచేసి మంత్రి గారిని ఆ విషయంలో వెంటనే చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ శిద్ధా రాఘవరావు (దర్శి) ః గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తప్పకుండా పరిశీలించి చర్యలు తీసుకుంటాను.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజుః అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన అంశం. ఇద్దరు మంత్రివర్యులకు సంబంధించిన అంశం. స్కూల్ ఎడ్యుకేషన్ మంత్రి గారు కూడా ఇక్కడే ఉన్నారు. అట్లాగే సంక్షేమ శాఖా మంత్రి గారు పీతల సుజాత గారు కూడా ఉన్నారు.

అంగన్‌వాడీ సెంటర్లలో చూస్తే కనీస సౌకర్యాలు గానీ, టాయిలెట్స్ గానీ, కనీసం కూర్చుకోవడానికి సరియైన నేల కూడా లేదు. నా ఉద్దేశం ఏమిటంటే ఏమైనా అవకాశం ఉంటే ఎక్కడైతే ఎలిమెంటరీ స్కూళ్లున్నాయో ఆ స్కూళ్లలో ఒక క్లాసు రూమును అంగన్‌వాడీ సెంటర్ల కొరకు ఇస్తే , ఆ స్కూలులో అంగన్‌వాడీ సెంటరు నడిపేందుకు అవకాశం ఉంటుంది. కారణం ఏమిటంటే అక్కడంతా చిన్న పిల్లలున్నారు. కానీ ఒక్క ఫ్యాను ఉన్న అంగన్‌వాడీ సెంటరు కూడా నేను చూడలేదు. 10, 15 సంవత్సరాల నుంచి కూడా అదే సెంటర్లుంటున్నాయి. ఫ్యాన్లు ఉండటం లేదు. చీకటి గదుల్లో వాళ్లు మగ్గిపోయి ఉండవలసిన పరిస్థితి ఉంది. అందువలన ఇద్దరు మంత్రివర్యులున్నారు కాబట్టి వారు చిన్న పిల్లలకు న్యాయం చేయవలసిందిగా మీద్వారా కోరుతున్నాను.

శ్రీమతి పీతల సుజాత(చింతలపూడి)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తప్పనిసరిగా పరిశీలిస్తాం.

శ్రీమతి మీసాల గీత(విజయనగరం)ః ధన్యవాదాలు అధ్యక్ష. గతంలో బలహీన వర్గాల వారికి కేటాయించిన ఇళ్లలో ఇప్పటికీ చూస్తే రాష్ట్రం మొత్తం మీద చాలా ఇళ్లల్లో ఇల్లు ఒకరి కేటాయిస్తే అందులో నివాసం వేరే వాళ్లు ఉంటున్నారనే విషయం తెలుస్తున్నది. అయితే మన ప్రభుత్వం పారదర్శకంగా బలహీన వర్గాల వారికి ఇళ్లు కేటాయించడంలో జియోట్యాగింగ్ పద్ధతి పెట్టి ఒకరికి ఒక ఇల్లు అనే నినాదంతో అందరికీ ఇళ్లు కేటాయించాలన్న ఉద్దేశంతో ముందుకు వెళుతున్న నేపథ్యంలో, గతంలో ఇచ్చిన ఇళ్లల్లో ఇతరులు నివాసం ఉంటున్నారు కాబట్టి వాళ్లు కూడా నష్టపోకుండా ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుని లబ్ధిదారులెవరైతే ఉన్నారో వారిపేరు మీదనే ఇల్లు ఉండే విధంగా చర్యలు తీసుకుంటే బాగుంటుంది. తద్వారా కొత్తగా ఇళ్లు ఇచ్చేటప్పుడు వాళ్లెవరూ పోటీకి రాకుండా ఉంటారు. ఆ విధంగా తిరిగి వాళ్ల ఇల్లు వాళ్లకే కేటాయించబడుతుందని తమరి ద్వారా మంత్రి గారికి తెలియచేస్తూ సత్వరమే అందుకు సంబంధించిన చర్యలు తీసుకోవాలని మరీ మరీ కోరుతున్నాను.

శ్రీమతి కిమిడి మృణాళిని (చీపురుపల్లి)ః అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పిన విషయం నోట్ చేసుకోవడం జరిగింది. తగు చర్యలు తీసుకుంటాం.

11.20 AM (15)

MR.SPEAKER : Zero Hour is over. Now, Committee Reports by Sri Gollapalli Surya Rao garu.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు(రాజోలు)ః అధ్యక్షా మన శాసనసభ నియమావళిలోని రూల్-258 క్రింద ప్రివిలేజెస్ కమిటీకి సంబంధించిన రెండు నివేదికలను సభ ఆమోదం కోసం ప్రవేశపెడుతున్నాను. ఈ రెండు నివేదికలను ఆమోదించాల్సిందిగా సభను కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః ఈ నివేదికలను ఆమోదించే ముందు దీని పైన షార్ట్ డిస్కషన్ ఉంది ఎజెండాలో, దాంతో కలిపి ఇది తీసుకున్నప్పుడు చర్చ జరుగుతుంది.

GOVERNMENT BILLS

1. THE ANDHRA PRADESH INTERMEDIATE EDUCATION (AMENDMENT) BILL, 2016.

SRI GANTA SRINIVASA RAO, (Minister for Human Resource Development): Sir I beg to move:

"That leave be granted to introduced the Andhra Pradesh Intermediate Education (Amendment) Bill, 2016.

MR.SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduced the Andhra Pradesh Intermediate Education (Amendment) Bill, 2016.

(Pause)

The Motion was adopted and the Bill was introduced.

2. THE ANDHRA PRADESH FOREST (AMENDMENT) BILL, 2016.

SRI GANTA SRINIVASA RAO, (Minister for Human Resource Development): on behalf of Minister for Environment & Forests, Science & Technology and Co-operation).Sir I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Forest (Amendment) Bill, 2016".

MR.SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Forest (Amendment) Bill, 2016".

(Pause)

The Motion was adopted and the Bill was introduced.

The House is adjourned for tea break for 10 minutes.

(Then the House adjourned at 11.22 a.m. for tea break for 10 minutes).

12.20 p.m. (16)

(తేనేటి విరామం తరువాత సభ మధ్యాహ్నం గం.12.25 ని.లకు మరల సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

* * *

MR.SPEAKER: Now, we will move on to the Demands for grants for 2016-17.

I request the Minister for Rural Development, Housing and Sanitation to move the Demand No.18 – Housing.

SMT. K. MRUNALINI, MINISTER FOR RURAL DEVELOPMENT, HOUSING AND SANITATION: Sir, I beg to move:

“That the Government be granted a sum not exceeding Rs.1132,83,36,000/- under Demand No. XVIII (18) – Housing.”

MR.SPEAKER: I request the Minister for Social Welfare and Empowerment, Tribal Welfare and Empowerment to move the Demand No. 21 – Social Welfare and Demand No.22 – Tribal Welfare.

SRI PALLE RAGHUNATHA REDDY, THE MINISTER FOR INFORMATION AND PUBLIC RELATIONS, INFORMATION TECHNOLOGY & COMMUNICATIONS, NON-RESIDENT INDIAN EMPOWERMENT & RELATIONS, TELUGU LANGUAGE AND CULTURE AND MINORITY WELFARE & EMPOWERMENT: (On behalf of the Minister for Social Welfare & Empowerment, Tribal Welfare and Empowerment): Sir, I beg to move:

“That the Government be granted a sum not exceeding Rs.3236,00,94,000/- under Demand No.XXI (21) – Social Welfare.”

“That the Government be granted a sum not exceeding Rs.1563,36,73,000/- under Demand No.XXII (22) – Tribal Welfare.”

MR.SPEAKER: I request the Minister for BC Welfare & Empowerment, Handlooms and Excise to move the Demand No.23 – Backward Classes Welfare.

SRI KOLLU RAVINDRA, THE MINISTER FOR BC WELFARE & EMPOWERMENT, HANDLOOMS AND EXCISE: Sir, I beg to move.:

"That the Government be granted a sum not exceeding Rs.4430,16,68,000/- under Demand No.XXIII (23) – Backward Classes Welfare.

MR.SPEAKER: I request the Minister for Information and Public Relations, Information Technology & Communications, Non- Resident Indian Empowerment & Relations, Telugu Language and Culture and Minority Welfare & Empowerment to move the Demand No. 24 – Minority Welfare.

SRI PALLE RAGHUNATHA REDDY, MINISTER FOR INFORMATION AND PUBLIC RELATIONS, INFORMATION TECHNOLOGY & COMMUNICATIONS, NON-RESIDENT INDIAN EMPOWERMENT & RELATIONS, TELUGU LANGUAGE AND CULTURE AND MINORITY WELFARE & EMPOWERMENT: Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.710,56,84,000000/- under Demand No. XXIV (24) - Minority Welfare."

MR.SPEAKER: I Request the Minister for Women Empowerment, Child Welfare and Disabled and Senior Citizens Welfare, Mines and Geology to move the Demand No.25 – Women, Child and Disabled Welfare.

SMT. PEETHALA SUJATHA, MINISTER FOR WOMEN EMPOWERMENT, CHILD WELFARE AND DISABLED AND SENIOR CITIZENS WELFARE, MINES AND GEOLOGY: Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.1331,73,53,000/- under Demand No. XXV (25) – Women, Child and Disabled Welfare."

MR.SPEAKER: Demands are moved.

Cut motions from 38-86 are deemed to have been moved.

Now, discussion on Demands. Energy, Sri Ananda Rao...

శ్రీ ఐతాబత్తుల ఆనందరావు (అమలాపురం): ధన్యవాదాలు అధ్యక్షా, ఎనర్జి, ఇన్వెస్ట్‌మెంట్ మరియు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ శాఖకు సంబంధించిన మూడు డిమాండ్స్ పద్దు పైన మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు నా హృదయపూర్వక నమస్కారాలు తెలియజేసుకుంటున్నాను. ఎనర్జి అంటే, ఇవాళ విద్యుత్ రంగం ఏదైతే ఉందో, ఎప్పుడు కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యుత్ రంగం సక్రమంగా పనిచేసినా, అలాగే ఈ రంగంలో అభివృద్ధి మూలాలనేవి ఏర్పడినా అది కేవలం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఎప్పుడు అధికారంలో ఉంటే, అప్పుడు మాత్రమే ఈ విద్యుత్ రంగమనేది ఒక మంచి స్థితిలో ఉంటుంది.

గతంలో తొమ్మిది సంవత్సరాల తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో ఆనాడు కూడా గౌరవ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు విద్యుత్ సంస్కరణలను తీసుకువచ్చి మొట్టమొదటిసారిగా ఈ రాష్ట్రంలో విద్యుత్ సంస్కరణలను తీసుకురావడంలో భాగంగా ట్రాన్స్‌కో, జెన్‌కో, డిస్కాంలన్నింటిని కూడా ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో మంచి నిర్ణయం తీసుకున్న కారణంగా విద్యుత్ ఫలాలను భవిష్యత్తు కాలానికి అందించాలనే నెపంతో ఆనాడు వారు ఎంతో ధైర్యంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. అలాగే, ఆనాటి సంస్కరణల్లో భాగంగా ఆరోజున కేవలం రూ.1,600.00 కోట్లు మాత్రమే విద్యుత్ చార్జీల రూపేణ పెంచితే, ఎంతో అల్లరి చేసి, ఎన్నో ఇబ్బందులు పెట్టి రాజకీయకుట్ర చేసి ఆ తరువాత అధికారంలోకి వచ్చినటువంటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మరియు ఆనాటి ముఖ్యమంత్రి గారైన డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు ఆనాడు లేనిది ఉన్నట్టుగా మాట్లాడే ఆ రోజుల్లోనే అధికారంలోకి వచ్చిన తరువాత రూ. 25,373.00 కోట్లు విద్యుత్ చార్జీల రూపంలో వారితో పాటు, ఆయన తరువాత అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి గారు శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డి గారు పెంచడం జరిగింది. పెంచడమే కాదు.

12.30 pm (17)

ఈ రాష్ట్రంలో వ్యవసాయానికి 9 గంటలు విద్యుత్ ఇస్తామని ఆరోజు చెప్పి, 9 గంటలు ఇవ్వకుండా, మొత్తం విద్యుత్తే లేకుండా చేస్తే, బోరు బావుల దగ్గర భర్తలు, ఇంట్లో భార్యలు ఉండి ఎన్నో అవస్థలు పడటమే కాకుండా, ఎన్నో పాము కాటులకు గురై ఆత్మహత్యలకు బలై, రైతాంగం మొత్తం కుదేలైపోయిన పరిస్థితి ఆరోజు డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారి పాలనలో జరిగింది. ఆవిధంగా చూసుకున్నప్పుడు, డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు గానీ, ఆ తర్వాత శ్రీ నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డిగారు గానీ, వీళ్ల 9 సంవత్సరాల పరిపాలనా కాలంలో మొత్తం బడ్జెట్ సుమారు రూ.8,11,000 కోట్లు ఖర్చు పెడితే, దాంట్లో విద్యుత్ రంగానికి కేవలం 3.9 శాతం మాత్రమే ఖర్చు పెట్టి, విద్యుత్ యొక్క ఉత్పత్తిని గాని, సరఫరాను గాని, అన్నింటినీ కూడా ఆరోజు పూర్తిగా ప్రజలకు, రైతులకు అన్యాయం చేశారు. అలాగే, చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, గత 9 సంవత్సరాల పాలనలో విద్యుత్ రంగానికి 7.8 శాతం నిధులు కేటాయించి, తద్వారా విద్యుత్ సంస్కరణలు చేసి, సంస్కరణలు అంటే, భవిష్యత్‌లో, దీర్ఘకాలంలో ఫలాలు వస్తాయి. అటువంటి సంస్కరణలకు ఆరోజు చంద్రబాబునాయుడుగారు నాంది పలికితే, ఆ రంగాన్ని చంద్రబాబునాయుడుగారి గత పాలనలో ఆరోజు బడ్జెట్‌లో 7.8 శాతం నిధులు కేటాయిస్తే, ఈ రంగానికి డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు కేవలం 3.8 శాతం నిధులు కేటాయించి తీవ్ర అన్యాయం చేశారు.

ఇంకా చెప్పాలంటే, రూ.8,11,000కోట్ల బడ్జెట్‌లో చంద్రబాబునాయుడిగారి మాదిరిగానే డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు కూడా 7.8 శాతం నిధులు కేటాయించి ఉంటే సుమారుగా రూ.62,000 కోట్లు ఆనాడు విద్యుత్ రంగానికి కేటాయింపులు వచ్చేవి. కానీ, అలా కేటాయించకుండా, కేవలం 3.8

శాతం నిధులు కేటాయించడం వల్ల కేవలం రూ.30,000 కోట్లు మాత్రమే విద్యుత్ రంగానికి కిచ్చినందున విద్యుత్ రంగం మొత్తం అధోగతి పాలైంది. ఇవాళ industry రావాలన్నా, infrastructure బాగుండాలన్నా, investments రావాలన్నా, వాటన్నిటికీ ప్రధానమైన కారణం విద్యుత్. అలాంటి విద్యుత్‌ను పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వలన ఈ కాంగ్రెస్ 9 సంవత్సరాల పాలనలో ఒక్క పరిశ్రమ కూడా మన ప్రాంతానికి, మన రాష్ట్రానికి రాకుండా పోయింది. సుమారుగా ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈరోడ్ల మీద లక్ష కార్లు తిరుగుతుంటే ఒక్క కార్ల తయారీ కంపెనీ కూడా ఆంధ్రప్రదేశ్‌కు రాలేదంటే దానికి కారణం డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారి నిర్లక్ష్యం. ఆరోజు ఓక్స్ వ్యాగన్ కంపెనీ వస్తే, ఆ కంపెనీని ఇక్కడ ఉండకుండా చేసి, అవినీతి చేసి, తద్వారా ఏ కార్ల కంపెనీ కూడా రాకుండా చేసిన ఘనత ఆనాడు మంత్రిగా ఉన్న శ్రీ బొత్స సత్యనారాయణకు, ఆనాటి ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిగార్లకే దక్కుతుంది. అలాగే ఈ రాష్ట్రం విడిపోయిన తర్వాత, ఆరోజు రాష్ట్రం విడిపోక ముందు కూడా కరవు పరిస్థితులు ఉన్నప్పటికీ, వర్షాభావం ఉన్నప్పటికీ, ఆరోజు ఎంతో ముందు చూపుతో ఆనాటి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు జల విద్యుత్‌లో గాని, మామూలు విద్యుత్‌లోగాని, మామూలు విద్యుత్ సుమారుగా 550 మెగావాట్లు, జల విద్యుత్ 891 మెగావాట్లు ఆరోజు చంద్రబాబునాయుడుగారు ముందు చూపుతో కష్టపడి, ఎంతో పరిపాలనా దక్షతతో ఉత్పత్తి చేస్తే, మరి అదే 10సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో, అందులో డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారి పాలనలో కేవలం 243 మెగావాట్లు విద్యుత్ మాత్రమే వాళ్లు ఉత్పత్తి చేశారు. ఈ రాష్ట్రం బాగుపడాలి, ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలి, అంకితభావం, పట్టుదల, పరిపాలనా దక్షత, నిజాయితీ ఉన్న ముఖ్యమంత్రిగా శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు విద్యుత్ ఉత్పత్తిని పెంచితే, కేవలం దోపిడీతో మొత్తం డబ్బుల్ని తీసుకెళ్లి విద్యుత్‌కు పెట్టకుండా, జలయజ్ఞానికి పెట్టుకొని, దోపిడీకి గురైనటువంటి, దోపిడీ చేసినటువంటి ఆనాటి కాంగ్రెస్ పాలకులు విద్యుత్ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. ఇలాంటి సందర్భంలో రాష్ట్రం విడిపోయింది. రాష్ట్రం విడిపోయినప్పుడు విద్యుత్ రంగాన్ని చూసుకుంటే పంపకాల్లో కూడా, ఏదైతే ఆస్తులు ఎక్కడ ఉన్నాయో అక్కడ ప్రాతిపదిక మీద, విద్యుత్ విషయంలో మాత్రం వాడకం మీద పంపకాలు జరిగాయి. అటువంటి సందర్భంలో మన రాష్ట్రం విడిపోయే నాటికి చూసుకుంటే ఆనాటికి సుమారుగా 22 మిలియన్ యూనిట్లు విద్యుత్ లోటు ఉంది. అలాంటి దానిని నేను జీవితంలో ఎప్పుడూ చూడని విధంగా, చంద్రబాబునాయుడుగారు మన కొత్త రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా అయిన తర్వాత మొట్టమొదటిసారిగా గ్రామాలలో, ప్రతీ గ్రామానికి విద్యుత్ అధికారుల్ని పంపించి, విద్యుత్ వారోత్సవాలు జరిపించి, ఎన్ని ట్రాన్స్‌ఫార్మర్లు కావాలని, ట్రాన్స్‌ఫార్మర్ కండిషన్ ఏవిధంగా ఉంది, ఎన్ని కరెంట్ పోల్స్ వేయాలి, అలాగే వైర్లు ఇంకా కిందకు ఎక్కడ లూజ్‌గా వేలాడుతున్నాయి, విద్యుత్‌ను అన్ని రకాలుగా కూడా పరిశీలన చేసి రాష్ట్రంలో ఉన్న మొత్తం వేలాది గ్రామాల్లో పూర్తిగా విద్యుత్‌ని ఇవ్వడం కోసం, విద్యుత్ సంస్కరణలు చేయడం కోసం, విద్యుత్ పని తీరును మెరుగుపరచడం కోసం, విద్యుత్ వారోత్సవాల ద్వారా రాష్ట్రం మొత్తానికి ఒక నివేదికను రప్పించుకొని, ఈరోజు చంద్రబాబునాయుడిగారి పనితీరు వల్ల, పరిపాలనా దక్షత వల్ల, అంకిత భావం వల్ల ఈరోజు అడిగిన వెంటనే విద్యుత్ లైన్, ట్రాన్స్‌ఫార్మర్ ఇవ్వగలుగుతున్నాము. అలాగే ఈరోజు ఎక్కడైనా లూజ్

స్పానల్ ఉంటే చేయగలుగుతున్నాం. లో ఓల్టేజ్ ఉంటే తీయగలుగుతున్నాం, వీటన్నింటికీ కారణం గౌరవ ముఖ్యమంత్రిగారి ముందు చూపు. ఈ విధంగా ఈ రాష్ట్రంలో 22 మిలియన్లు విద్యుత్ కొరత ఉంటే దానిని రెండు నెలల్లోనే విద్యుత్ మిగులు రాష్ట్రంగా మార్చిన ఘనత గౌరవ ముఖ్యమంత్రిగారిదేనని ఈ సభా పూర్వకంగా తెలియజేసుకొంటున్నాను.

అలాగే రాష్ట్రంలో చూసుకున్నప్పుడు 2,290 మెగావాట్ల అదనపు విద్యుత్ పెంపు గాని, ఈవిధంగా చేసి రాష్ట్రానికి మిగులు విద్యుత్ వచ్చింది. అలాగే రైతులకు, గృహాలకు ఈరోజు చూసుకుంటే, రైతులకు పగటిపూట 7 గంటలు విద్యుత్‌ను నిర్విరామంగా అందిస్తున్న ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం, ఆ ఘనత మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడిగారికే దక్కుతుందని కూడా మీద్వారా తెలియజేసుకొంటున్నాను.

అలాగే రైతులు అడిగిన వెంటనే ఒక నెల రోజుల లోపలే విద్యుత్ కనెక్షన్ ప్రభుత్వం ఈరోజు ఇవ్వగలుగుతుందంటే రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి, అలాగే ఈ పరిపాలనలో రైతులు సంతోషంగా ఉండటానికి కారణం అని కూడా ఈ సందర్భంగా మీకు తెలియజేసుకుంటూ, గృహాలకు గాని, పరిశ్రమలకు గాని ఈరోజు 24గంటలు విద్యుత్ ఇవ్వగలుగుతున్నామంటే కారణం, ఒకే ఒక్క కారణం. అంకితభావంతో, పరిపాలన దక్షత ఉన్నటువంటి మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారి కృషి, ఫలితమని కూడా ఈ సందర్భంగా నేను ఈ సభద్వారా విన్నవించుకుంటున్నాను.

అలాగే ఈరోజు దేశంలోనే అధ్యక్షా, ఎక్కడాలేనివిధంగా ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యుత్‌కి సంబంధించి జరుగుతున్న కృషి గాని, సంస్కరణలు గాని, ఈ సిస్టంలో వెళ్తున్న విధానం గాని, ఇవన్నీ చూసి కేంద్రప్రభుత్వం మరియు ఇతర ఏజెన్సీలు కలిసి ఈరోజు ఈ రాష్ట్ర విద్యుత్ సంస్థకి నాలుగు అవార్డులు ఇచ్చారు. అవి Efficiency Award, Green Tech Award, Best Infrastructure for Power Plants Award, Plant Load Factor Award. ఈ నాలుగు అవార్డులు కూడా ఈరోజు మన రాష్ట్రానికి వచ్చాయంటే కారణం, దేశంలోనే మన రాష్ట్రం ఈ అవార్డులు తీసుకోవడం ద్వారా గాని, అవార్డులు ఇవ్వడం ద్వారా గాని, ప్రశంసలు అందుకుంటే దానికి కారణం, ఈ ఘనత అంతా కూడా మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడిగారికే చెందుతుందని, ఆయన కృషి వల్ల, ఆయన పట్టుదల వల్ల, ఆయనకున్న ముందుచూపు వల్ల ఈరోజు ఈవిధంగా ఈ రాష్ట్రం భారతదేశంలోనే విద్యుత్ రంగంలో ఈ అవార్డులన్నీ పొందిందని కూడా మీద్వారా ఈ సందర్భంగా సభకు తెలియజేస్తున్నాను.

అలాగే ఈరోజు ఆంధ్రప్రదేశ్‌లో చూసినప్పుడు అనంతపురం, కడప, కర్నూలు జిల్లాలలో, ఈ ప్రాంతాల్లో ఒక్కొక్కటీ 1000 మెగావాట్ల చొప్పున మూడు విద్యుత్ పార్కులకు already పనులు

ప్రారంభించడం జరిగింది. అలాగే 2016వ సంవత్సరం మార్చి 31వ తేదీ నాటికి 4,50,000 విద్యుత్ కనెక్షన్లను అన్ని గృహాలకూ ఇవ్వడానికి ఈరోజు ఈ ప్రభుత్వం కృషి చేస్తున్నందుకు మీద్వారా ఈ ప్రభుత్వానికి ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

అదేవిధంగా 2016వ సంవత్సరం ఏప్రిల్ నెల నాటికి మరో 619 మెగావాట్ల సోలార్ పవర్, గ్రిడ్‌కి రాబోతున్నందుకు చాలా సంతోషం. అలాగే 2,800 సోలార్ పంపుసెట్లు ఇప్పటికే రైతులకు అందించడం జరిగింది. మిగిలినవి కూడా ఈ నెలాఖరిలోపు ఇవ్వటానికి సన్నద్ధం చేశారు. అంతేకాకుండా వచ్చే ఏడాదికి సుమారుగా 20,000 పంపుసెట్లును కూడా రైతాంగానికి అందజేయడానికి ఇవాళ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని కూడా ఈ సభ ద్వారా మీకు తెలియజేసుకొంటున్నాను.

12.40am (18)

అధ్యక్షా, ఈరోజు రాష్ట్రంలో ఒక్కొక్క ఇంటికి రెండు ఎల్.ఈ.డీ. బల్బుల చొప్పున సుమారుగా 93.5 లక్షల ఎల్.ఈ.డీ. బల్బులను ప్రతీ గృహానికీ అందించడం జరిగింది. ఇంకా ఏమైనా ఇవ్వాల్సి వుంటే, వాటిని కూడా అతి కొద్ది కాలంలో అందించడానికి ప్రభుత్వం అన్ని సన్నాహాలు చేస్తోంది.

అధ్యక్షా, అదేవిధంగా 59 పట్టణాల్లో 3 లక్షల స్ట్రీట్ లైట్స్‌ను రీప్లేస్ చేయడం ద్వారా 20 మిలియన్ యూనిట్లు విద్యుత్ ఆదా అవుతుంది. అలాగే, ఇంటింటికీ బల్బులనివ్వడం వలన 14 మిలియన్ యూనిట్లు విద్యుత్ ఆదా అవుతోంది., భవిష్యత్తులోఅన్ని గ్రామ పంచాయతీల్లో , అన్ని గ్రామాల్లో స్ట్రీట్ లైట్స్‌ను రీప్లేస్ చేస్తే 74 మిలియన్ యూనిట్లు విద్యుత్ ఆదా అయ్యే అవకాశముంది. ఈ విద్యుత్ రంగంలో ఎనలేని మార్పులకు గానీ, భవిష్యత్తులో గానీ... విద్యుత్ రంగంలోని సంస్కరణల కోసం, ముఖ్యమంత్రి గారు పడుతున్న కష్టం గానీ, ముందుచూపు గానీ, అభివృద్ధికి ఆయన తీసుకున్న నిర్ణయాలు గానీ... భవిష్యత్తులో ఈ కొత్త రాష్ట్రంలో అనేక విదేశీ పెట్టుబడులు వచ్చి, ఆ పెట్టుబడుల ద్వారా 13 జిల్లాల ఆంధ్రప్రదేశ్... అమరావతి నగరం భవిష్యత్తులో ఈ ప్రపంచంలోనే ఒక గొప్ప నగరంగా, ఈ రాష్ట్రం భారతదేశంలోనే అభివృద్ధిలో మొట్టమొదటి రాష్ట్రంగా అవతరించబోతుందంటే, దానికి కారణం... ఈ విద్యుత్ విషయంలో మన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి ఉన్న ముందుచూపు, పట్టుదల, పరిపాలనా దక్షత అని ఈ సందర్భంగా మీ అందరికీ నేను తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, ఇన్వెస్ట్‌మెంట్ విషయానికి వస్తే, ఏ రాష్ట్రంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కరెక్టుగా ఉంటుందో, అక్కడ ఇన్వెస్ట్‌మెంట్ వస్తుంది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రావాలంటే రోడ్లు కావాలి. ఆరోజు చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా, శ్రీ వాజపేయి గారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఇచ్చిన నేషనల్ హైవే తప్ప, కాంగ్రెస్

పార్టీ తన 9 ఏళ్ళ పాలనలో చెప్పుకోదగ్గ మరో రోడ్డును వేయలేదు. రాష్ట్ర రోడ్లకు గానీ, జాతీయ రహదారులకు గానీ ఈ రాష్ట్రంలో పూర్తిగా అన్యాయం జరిగిందంటే, కారణం, అది కేవలం కాంగ్రెస్ పాలన వల్లే. ఆనాటి ముఖ్యమంత్రి గారు రాజశేఖర రెడ్డి గారు గానీ, కిరణ్ కుమార్ రెడ్డి గారు గానీ... వీళ్ళందరూ కేవలం, రాక రాక అవకాశమొచ్చింది, ఈ అధికారాన్ని దోచుకోవాలి తప్ప, ఈ ప్రజలు ఏమైతే మనకెందుకు? పరిపాలన ఏమైతే మనకెందుకని ఆంధ్ర ప్రజల పట్ల ఏకపక్షంగా, అన్యాయంగా వాళ్ళు ప్రవర్తించారు కాబట్టే, ఆ పది సంవత్సరాల కాలంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అనేది ఈ రాష్ట్రంలో అభివృద్ధి చెందలేదు.

అదేవిధంగా, వారి పరిపాలనలో ఓడరేవులు సముచితమైన గౌరవాన్ని గానీ, అభివృద్ధిని గానీ పొందలేదు. అదేవిధంగా రైల్వే లైన్లు గానీ, రైల్వే వేగన్స్ గానీ.. అన్ని విషయాల్లో, ఈ పది సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పూర్తిగా అట్టడుగుకి పోయిందనడానికి ఎన్నో సాక్ష్యాలు, లెక్కలు, పత్రాలు ఉన్నాయని సభాముఖంగా మీకు తెలియజేసుకుంటున్నాను.

అలాంటి స్థితిలో, ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయిన తరువాత, 13 జిల్లాలతో ఉన్న రాష్ట్రంగా కొత్తగా ఏర్పడింది. ఎన్నికలకు ముందు ఈ రాష్ట్ర ప్రజలు ఇప్పుడు ఎలాగ అని ఆలోచించుకున్నప్పుడు, ఈ రాష్ట్రం పరిస్థితి ఎలా ఉందంటే, ఒక ఇల్లు పూర్తిగా కాలిపోయి, అన్ని వస్తువులు కాలిపోయి కట్టుబట్టలతో ఎవరైనా నిలబడితే, వాళ్ళు ఏ స్థితిలో ఉంటారో.., ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అశాస్త్రీయంగా విడదీయబడి ఆ విధంగా ఈ అంధ్రులందరూ నడిరోడ్డు మీద నించున్నప్పుడు, అందరికీ కూడా ఎంతో దుఃఖం. ఎలా ఉంటుంది ఈ రాష్ట్రం? ఏమైపోతుంది ఈ రాష్ట్రం? ఏంది? అని అనుకున్నప్పుడు, ఆ యొక్క ఏమీ లేని స్థితిలో... ఒకే ఒక్క నమ్మకం, ఒకే ఒక్క ఆధారం... మనమేమీ అవ్వము, మనకీ రాష్ట్రంలో నారా చంద్రబాబునాయుడు గారున్నారు, ఒక పరిపాలనా దక్షుడున్నారు, ఆయన్ను ఎన్నుకోవడం ద్వారా, మనకి ఏమీ లేకపోయినా, ఆయన పరిపాలనతో, ఆయన అనుభవంతో, ఆయనకున్న ముందు చూపుతో తిరిగి ఈ రాష్ట్రాన్ని మళ్ళీ మనం బాగు చేసుకోవడానికి ఆస్కారముంటుందని, 5కోట్ల మంది కూడా ఆ అధికారాన్ని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి, నారా చంద్రబాబునాయుడు గారికి అప్పజెప్పారంటే, అది అధ్యక్షా... ఘనత. అంతేగానీ, ఎవరైతే లక్ష కోట్లు దోచుకున్నారో, ఎవరైతే జైల్లో ఉన్నారో.... అధ్యక్షా, ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రి అంటే, ఆదర్శవంతమైన ముఖ్యమంత్రి అంటే..., జైలుకెళ్ళే వాళ్ళు, పది కేసుల్లో ముద్దాయిలుగా ఉండే వాళ్ళు, చార్జ్‌షీట్లు వేయించుకునే వాళ్ళు, అలాగే ఈ.డీ.తో ఆస్తులు జప్తు చేయించుకునే వాళ్ళు... వాళ్ళు నాయకులు కారు. ఈ భారతదేశంలో నాయకుడు అంటే, కొన్ని లక్షణాలున్నాయి, నాయకుడంటే కొన్ని ఆదర్శాలున్నాయి. ఆ ఆదర్శాలు, లక్షణాలు ఉన్నవాళ్ళే నాయకులు అని ప్రజలు గుర్తించారు కాబట్టే, జగన్మోహన్ రెడ్డి గారిని పక్కన బెట్టి, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గారికి పట్టం కట్టిన విషయాన్ని, ఈరోజు ప్రజలందరూ కూడా ఒప్పుకుంటున్నారు. మనం కూడా ఈ సభాముఖంగా మరొక్కసారి ప్రజలకి నా యొక్క ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, అలాంటి సందర్భంలో ఈరోజు కొత్తగా రాష్ట్రం ఏర్పడిన తరువాత... ఇన్వెస్ట్‌మెంట్ విషయంలో ఇక్కడొక మాట చెప్పాలి. 1994-95 కాలంలో హైదరాబాదు నగరంలో ఐ.టి.కి సంబంధించి ఉన్న ఇన్వెస్ట్‌మెంట్ కేవలం రూ.20 కోట్లు మాత్రమే, అది ఉత్పత్తి గానీ, ఇన్‌కం గానీ, పెట్టుబడులు గానీ. అలాంటి రూ.20 కోట్లని... ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు గారు తొమ్మిదేళ్ళ పాలన చేసిన తరువాత, హైదరాబాద్ నగరంలో ప్రపంచ వ్యాప్తంగా అనేక పెట్టుబడులు ఐ.టి. రంగంలో రావడం గానీ, అలానే సైబరాబాద్ అనే కొత్త నగరాన్ని నిర్మించడం గానీ..., ఈ రోజు ఎక్కడైతే తెలంగాణ పాలకులు మాకు ఐ.టి. అండగా ఉంది, లక్షలాది కోట్లు మాకు ఇన్‌కం వస్తుందని చెప్పుకుంటున్నారో, దానంతటికీ ఆద్యులు, ఆ కృషి, ఆ పట్టుదల, ఆ తెలివితేటలు... బిల్‌గేట్స్‌ని సైతం రప్పించి, కూర్చోబెట్టి... అలాగే అమెరికా అధ్యక్షుడిని కూడా రప్పించి, అందరినీ ఈ రాష్ట్రానికి రప్పించి ప్రపంచం మొత్తాన్ని ఆకర్షించి, లక్షలాది కోట్ల పెట్టుబడుల్ని ఐ.టి. రంగానికి తెచ్చి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని, హైదరాబాద్ నగరాన్ని, ప్రపంచ పటంలో గొప్పగా అభివృద్ధి చేసిన ఘనత నారా చంద్రబాబునాయుడు గారిదే అనే విషయాన్ని ఈ ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని ఈ సందర్భంగా మీకు తెలియజేసుకుంటున్నాను.

అలాంటి ఈరోజు... కొత్తగా ఈ రాష్ట్రం ఏర్పడిన తరువాత, ఈ రాష్ట్రంలో ఇండస్ట్రీ రావాలి, ఇన్వెస్ట్‌మెంట్‌లు రావాలి అనుకున్నప్పుడు, ఈ ఇన్వెస్ట్‌మెంట్స్ విషయంలో చంద్రబాబు నాయుడు గారు తీసుకున్న గొప్ప నిర్ణయం "EASE OF DOING BUSINESS". అంటే, Single Desk విధానం. కొత్తగా రాష్ట్రం ఏర్పడిన తరువాత 2014-15 సంవత్సరంలో పరిశ్రమలు పెట్టుకోవడానికి అనుమతులు ఇచ్చే సమయం 90 రోజులు అయితే, ఈ విధానంలో 2015-16లో దానిని 21 రోజులకు కుదించుకున్నాం. అలా కుదించుకుని భవిష్యత్తులో, రాబోయే సంవత్సరంలో అనుమతులిచ్చే కాలాన్ని కేవలం 14 రోజులకు తీసుకురావడానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోంది.

అలాగే, పరిశ్రమల పాలసీలో ఘనమైన మార్పులు తెచ్చారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎస్సీ, ఎస్టీ ఎంటర్‌ప్రెన్యూయర్స్‌ని ముందుకు తీసుకురావడం కోసం, వారికి కూడా పరిశ్రమలు పెట్టడం కోసం, వాళ్ళని కూడా అభివృద్ధి పరచడం కోసం, ఆరోజు కేవలం ఇండస్ట్రీ పెట్టేవాళ్ళకి maximum subsidy రూ.50లక్షలు ఇచ్చి, 40శాతం subsidy ఉంటే, ఈరోజు చంద్రబాబునాయుడు గారు maximum subsidy ని రూ.75 లక్షలు చేసి, 45 శాతం subsidy ఇవ్వడానికి ముందుకు వచ్చారంటే, ఎస్టీ, ఎస్టీలను భవిష్యత్తులో ఆర్థిక రంగంలో ముందుకు తీసుకువచ్చి అభివృద్ధి చేసే ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే, అది కేవలం నారా చంద్రబాబు నాయుడు గారే అన్న విషయాన్ని నేను గర్వంగా, ఒక ఎస్సీ శాసనసభ్యుడిగా ఈ సభ ద్వారా మీకు తెలుపుకుంటున్నాను. బడ్జెట్ కూడా ఆ విధంగానే ప్రోత్సాహకరంగా ఉంది కాబట్టి, మరొక్కసారి ప్రభుత్వానికి నా యొక్క ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

2015-16 వ సంత్సరంలో చిన్న, మధ్య తరహా పరిశ్రమలు 9000 పరిశ్రమల ఇన్వెస్ట్‌మెంట్ చూస్తే, మన రాష్ట్రానికి రూ.9,505 కోట్లు వచ్చాయి. ఫుడ్ పరిశ్రమలో రూ.315 కోట్లు వచ్చాయి. మొత్తం 80,000ల ఉద్యోగాలు ఈ రాష్ట్రానికి రెండవ సంవత్సరంలో రావడం జరిగింది. అంటే, భవిష్యత్తులో రాబోయే మూడేళ్లలో లక్షలాది ఉద్యోగాలు రావడానికి, చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో, ఏమీ లేదన్న రాష్ట్రంలో... చంద్రబాబు నాయుడు గారి అధ్యక్షతన, ఆయన యొక్క చరిష్మా, ఆయన పలుకుబడిని, పరపతిని ఉపయోగించి ప్రపంచం మొత్తం ఉన్నటువంటి పారిశ్రామిక వేత్తలను ఒప్పించి..., జనవరి 2016న విశాఖపట్నంలో శిఖరాగ్ర సదస్సు జరిగింది. సుమారుగా 41 దేశాలు పాల్గొన్నాయి. 1400 మంది డెలిగేట్స్ దానిలో పాల్గొన్నారు. అందులో 300 మంది విదేశీ డెలిగేట్స్ పాల్గొన్నారు. మొత్తం 328 ఒప్పందాలు చేసి తద్వారా 4 లక్షల 66 వేల కోట్లు పరిశ్రమలకి పెట్టుబడులు వచ్చేలాగా ఆకర్షించారంటే, అందునా కొత్త రాష్ట్రం.

మరొక గొప్ప విషయమేమంటే, చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ఆయన ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్రం ఏర్పడిన తరువాత భారతదేశంలో పరిశ్రమలు స్థాపించుకోవడానికి అనువుగా ఉన్న రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ రెండవ స్థానంలో ఉందంటే, చంద్రబాబు నాయుడు గారి పరిపాలన చూసి మనం ఏ విధంగా గర్వపడాలో ఆలోచించాలి. కానీ, అదే సమయంలో ఈ దేశంలో ఇండస్ట్రీలు రాకూడదని, ఇన్వెస్ట్‌మెంట్‌లు రాకూడదని అశాంతిని సృష్టించడం కోసం, కుల గొడవలు సృష్టించడం కోసం, లేనివి ఉన్నట్టుగా, ఉన్నవి లేనట్టుగా చేయడం కోసం ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్ రెడ్డి గారు ఎప్పుడూ కూడా కుట్రపన్నుతూనే ఉన్నారు.

12.50 PM (19)

ఎందుకంటే ఆయన ఆలోచన ఒక్కటే, ఈ రాష్ట్రానికి పరిశ్రమలు రాకూడదు. ఈ రాష్ట్రానికి ఇన్వెస్ట్‌మెంట్స్ రాకూడదు. ఈ రాష్ట్రం ఎలా ఉందో అలాగే ఉండిపోవాలి. అలాగే ఉండిపోవాలి తప్ప అభివృద్ధి చెందకూడదని ఆయన ఉన్నాడు.

సాధారణంగా ఈ డెమోక్రసీలో ఎవరైతే ప్రతిపక్ష నాయకుడుగా ఉంటారో వారు ప్రజల అవసరాలను, ప్రజల ఎజెండాలను సభ ముందుకు తీసుకొని రావాలి. వాటిని సభలో మాట్లాడాలి. కానీ జగన్మోహన్ రెడ్డి గారు ఈ రెండు సంవత్సరాలుగా చేస్తున్న పని ప్రజా సమస్యల కోసం ఆయన సొంత ఎజెండాలే అధ్యక్షా. ఆయన సొంత విషయాల కోసం, కేసుల విషయాల కోసం, అలాగే ఆయన పూర్తిగా కేసులలో ఉన్నాడు కాబట్టి, ముద్దాయిగా ఉన్నాడు కాబట్టి, అవినీతిలో ఉన్నాడు కాబట్టి, సీబిఐ కోర్టు ప్రూవ్ చేసింది కాబట్టి చార్జీషీట్ ఉంది కాబట్టి, ఈడీ ఎండార్స్‌మెంట్ చేస్తుంది కాబట్టి అందరినీ ఆయనతో సమానం చేసుకోవాలని, అందరూ ఆయనలాగా అయిపోవాలని, ఆయన ఎలా ఉంటే మిగిలిన వారిని అలా చేయాలని, మనం అవకపోయినా అబద్ధాలు చెప్పి, అసత్యాలు చెప్పి, తప్పుడు ప్రచారాల ద్వారా

చేయడానికి ప్రయత్నిస్తాడు. ఈ రాష్ట్రంలో అల్లకల్లోలంగా ఉంది, క్యాస్ట్ గొడవలు ఉన్నాయి, యుద్ధ గొడవలు ఉన్నాయి, ఈ రాష్ట్రానికి ఇండస్ట్రీ రాకూడదని బయటివారు అనుకునే లాగా, ఈరోజు ఒక దుర్మార్గపు ఆలోచనలతో ఈ ప్రతిపక్ష నాయకుడు ప్రవర్తిసున్నా, ఆయన ఎంత అడ్డుకున్నా, ఏవిధంగా ప్రోత్సహించినా, ఎన్ని కుట్రలు చేసినా నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉండగా వీరి తరం కాదు. కచ్చితంగా భవిష్యత్తులో ఈ కొత్త Industry Policy ప్రకారం Investment Policy ప్రకారం Infra Policy ప్రకారం ఈ రాష్ట్రం భవిష్యత్తులో శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో సమున్నతంగా అభివృద్ధి చెందుతుంది.

ఇటీవల నేను గ్రామాలలో తిరిగినపుడు ప్రతి గ్రామంలో కూడా నారా చంద్రబాబు నాయుడు గారి కృషిని, పట్టుదలను, ఆయన చేస్తున్న పనులను ప్రతీ పౌరుడూ ఎంతో సంతోషంగా దీవిస్తుంటే, గొప్పగా చెబుతుంటే, ప్రతిపక్ష పార్టీ రెండు సంవత్సరాలలో చేసిన ఒక్క మంచి పనిని కూడా పొగడలేకపోవడానికి కారణం వారికి ఉన్నదంతా ప్రజా సంక్షేమం కాదు, ప్రజల అవసరం కాదు, వారి వ్యక్తిగతంగా, వారి యొక్క కుట్రలు, కుతంత్రాలు, రాష్ట్రాన్ని అధోగతిపాలు చేయడానికి మాట్లాడుతారు గానీ ఒక్క మంచి పనిని పొగడలేని ప్రతిపక్షం భారతదేశంలో ఏదైతే ఉంది అంటే అది వైఎస్సార్సీపి అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

Income Tax Department తన నివేదికలో ఏమి చెప్పిందంటే, ఏపీలో 2013వ సంవత్సరానికి వారి సొంత డిపార్ట్మెంట్ నివేదికను వారు ఇచ్చుకున్నప్పుడు ఈ రాష్ట్రం నుంచి 1824 పరిశ్రమలు ప్రక్క రాష్ట్రాలైన చెన్నై, ముంబాయికి వెళ్లిపోయాయి. ఆవిధంగా చూసుకుంటే ఒక రూ.లక్ష ముప్పై వేల కోట్లు బయటికి వెళ్లిపోయాయి. కారణమేమంటే పదేళ్ల కాలంలో కాంగ్రెస్ ప్రతిపక్షానికి తెలిసింది వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు గానీ, కిరణ్కుమార్ రెడ్డిగారిని గానీ వారికి తెలిసింది ఒక్కటే జలయజ్ఞం, ధనయజ్ఞం, డబ్బు ఎలా తీసుకోవాలా, పదేళ్లు మనం ఉన్నాం, అంటే మొదటిసారి వచ్చారు గానీ రెండవసారి రాలేదు. కుట్రలతో, కుతంత్రాలతో వచ్చారు. ఏదో ఒకరకంగా ఉన్నంతకాలం ఈ రాష్ట్రాన్ని దోచుకొనిపోవాలనే తప్ప, వారికి ప్రజల సంక్షేమం పట్ల గానీ, పరిశ్రమల పట్ల గానీ, ఇన్వెస్ట్మెంట్ల పట్ల గానీ వారెప్పుడూ శ్రద్ధ చూపలేదనడానికి ఈ గణాంకాలే ఈరోజు నిదర్శనంగా ఉన్నాయి.

అలాగే 2013వ సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి గారు భాగస్వామ్య సదస్సు పెట్టి పెట్టుబడులు వస్తాయని ఎంతో ఉత్సాహం చూపిస్తే , ఆ ఉత్సాహం తాత్కాలికం కాబట్టి అది కుట్రతో చేశారు. రూ.ఆరు లక్షల నలబై తొమ్మిది కోట్లు వస్తాయని ఆయన తూతూ మంత్రంగా చేస్తే అందులో కేవలం రూ.మూడు వేల చిల్లర కోట్లు మాత్రమే వచ్చాయి. తొమ్మిది ఏళ్ల కాంగ్రెస్ పరిపాలనలో Investors విషయంలో ఆవిధంగా వ్యవహరించారు. కానీ ఈరోజు చూసుకుంటే రాష్ట్రంలో కేవలం ఒకే ఒక సంవత్సరం కాలంలో ఇన్వెస్ట్మెంట్ విషయంలో సుమారు రూ.10,000 కోట్లు వచ్చాయంటే అది కేవలం చంద్రబాబు

నాయుడు గారి ముందుచూపు, పట్టుదల, అభివృద్ధికి, స్వచ్ఛమైన ప్రభుత్వానికి, నిజాయితీకి ఆయన Brand Image గా ఉన్నారు. ఈవాళ ప్రపంచవ్యాప్తంగా పరపతి ఉన్న ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది నారా చంద్రబాబు నాయుడు గారు అని చెప్పక తప్పదు. మన రాష్ట్రం భవిష్యత్తులో అమరావతి నగరం చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో విద్యుత్‌రంగం ద్వారా అయితేనేమి, ఇన్వెస్ట్‌మెంట్ రంగంలో అయితేనేమి ఒక మహాద్భుత నగరాన్ని నిర్మించుకొని ఆంధ్రప్రదేశ్‌లోనున్న ఐదు కోట్ల మంది పిల్లలు తమ భవిష్యత్తు ఉద్యోగాలను, ఉపాధిని అమరావతిలో పొందుతామన్న ఆశతో ఉన్న విషయాన్ని ఒకసారి సభాముఖంగా తెలుపుతున్నాను.

రిజర్వ్‌బ్యాంక్ తన నివేదిక ప్రకారంగా 2013 నాటికి ఏపీలో 19,484 చిన్న, మధ్యతరహా పరిశ్రమలు విద్యుత్ లేక మూతపడ్డాయని ఒక నివేదిక ఇచ్చింది. ఈ సందర్భంగా ఒక మాట చెబుతున్నాను.ఈ దేశానికి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చెందకుండగా కేవలం ఏకపక్ష విధానాలతో, అవినీతితో, స్కాములతో పరిపాలించే ప్రభుత్వాన్ని గతంలో చూశాం.

సాధారణంగా ఎవరైనా రాజకీయ పార్టీని పెడితే, ఆ రాజకీయ పార్టీ పెట్టుకొనే వాళ్లు ఆ పేర్లు కూడా కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పెట్టుకుంటారు. కానీ కాంగ్రెస్‌లో పనిచేసి, కాంగ్రెస్ పార్టీలో ఉండి, కాంగ్రెస్ అవినీతి వైరస్ ఎవరికైతే ఎక్కుతుందో, వాళ్లు కొత్తగా పార్టీ పెట్టినా ఆ కాంగ్రెస్ అనే ముక్కను మానరు. ఇవాళ కూడా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పెట్టుకున్నారో ఆ పేరు కాంగ్రెస్ నాయకుడిదే అందులో పదం కాంగ్రెస్‌దే, వాళ్ల బుద్ధులు కాంగ్రెస్‌వే. అలాంటి కాంగ్రెస్ వాళ్లకు నరనరాన జీర్ణించుకోపోయి, అవినీతి జీర్ణించుకొపోయి, స్కాములు జీర్ణించుకుపోయి, దోపిడి జీర్ణించుకొపోయి అన్ని విధాలుగా పూర్తిగా మునిగిపోయిన ఈ జగన్మోహన్ రెడ్డి గారు, అప్పుడప్పుడు తెలుగుదేశం పార్టీ, కాంగ్రెస్ ఒకటే అని అంటున్నారంటే సిగ్గు, ఎగ్గు లేని రాజకీయ నాయకుడు ఎవరైనా ఆవిధంగానే మాట్లాడుతారా సభాముఖంగా తెలియజేస్తున్నాను.

ఏపీలో ఒక కాల్ కంపెనీ (కాల్‌సెంటర్) కూడా మనకు లేదన్న విషయం వాస్తవం. అలాగే పరిశ్రమలు, ఇన్‌ఫ్రా గానీ, పరిశ్రమలు గానీ చూసుకుంటే 1995లో పరిశ్రమల వృద్ధి మన రాష్ట్రంలో 5.3 ఉంటే, తరువాత 2004 నాటికి 9.7 కు చేరింది. అలా చేరిన తరువాత మరలా అదే కాంగ్రెస్ పాలనలో వృద్ధి చూసుకుంటే వాళ్ల దృష్టి మొత్తం జలయజ్ఞానికి, ధనయజ్ఞానికి పోవడం వల్ల, విద్యుత్ లేకపోవడం వల్ల, విద్యుత్ నియమాలు సరిగా చేయకపోవడం వల్ల 2008-09 లో 7 శాతం, 2009-10 నాటికి 7.5శాతం, 2013 నాటికి 0.73శాతం స్థానానికి పరిశ్రమల అభివృద్ధి పడిపోయిందంటే కాంగ్రెస్ పార్టీ, రాజశేఖర్ రెడ్డి గారి పాలన, కిరణ్‌కుమార్ రెడ్డి గారి పాలన ఈ రాష్ట్రాన్ని ఏ విధంగా దెబ్బతీసిందో అర్థం చేసుకోవాలని తెలియజేస్తున్నాను.

మరో గొప్ప విషయం. తడా నుంచి ఇచ్ఛాపురం వరకు బీచ్ వెంట ఒక పెద్ద రహదారి నిర్మించాలని గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు అనుకోవడం, దానిని ముందుకు తీసుకువెళ్లడం చాలా గొప్ప విషయం. ఈ 13 జిల్లాల ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తులో ప్రాథమిక రంగం గానీ, టూరిజం రంగం గానీ, అక్వా రంగం గానీ ఈ మూడు రంగాలను బేస్ చేసుకొని ఆ రహదారి పూర్తి అయితే చంద్రబాబు నాయుడు గారు చరిత్రలో నిలుస్తారు. ఈ 13జిల్లాల ఆంధ్రప్రదేశ్ ప్రపంచంలోనే ఆర్థిక గ్రోత్‌లో మనం టూ డిజిట్‌లో ఉన్నాం. భవిష్యత్తులో మరింత ఎదిగి, ఈ రాష్ట్రం మరింత బాగుపడుతుంది. నేను, సభ్యులు, ఐదు కోట్ల ప్రజలందరూ ఒకటే కోరుకుంటున్నాం చంద్రబాబు నాయుడు గారు ఈ రాష్ట్రానికి రాబోయే 15, 20 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉండి భారతదేశంలో ఈ రాష్ట్రాన్ని ఒక సువర్ణ రాష్ట్రంగా తయారు చేయాలని, అన్ని విధాలుగా ప్రజలను ఆదుకోవాలని, హైదరాబాదుకు మించిన రాజధాని మనకుందని, అంత అభివృద్ధి మనకుందని దీనికి కారణం నారా చంద్రబాబు నాయుడు గారు అని గర్వంగా ఐదు కోట్ల ప్రజలు, ప్రతి ఆంధ్రుడు చెప్పుకొనే విధంగా ఈ ప్రభుత్వం ముందుకు వెళుతుందనడానికి Budget Allocations, విధానాలు, కష్టపడేతత్వం, పనిచేసే విధానం గానీ కారణమని తెలియజేసుకుంటూ మీ ద్వారా ఇంత మంచి బడ్జెట్‌ను ప్రవేశపెట్టినందుకు, తద్వారా ఈ రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతున్నందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి, సంబంధిత మంత్రులకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను. ధన్యవాదాలు అధ్యక్షా.

MR.SPEAKER : Dr.Rama Naidu garu.

డా. నిమ్మల రామానాయుడు : ధన్యవాదాలు అధ్యక్షా. ఈరోజు వ్యవసాయానికి సంబంధించిన పద్దులపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. వ్యవసాయ పద్దులు ఏవైతే ఉన్నాయో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నటువంటి రైతాంగానికి ఒక ఆత్మవిశ్వాసం కల్గించే విధంగా, వ్యవసాయాన్ని రక్షించుకొనే విధంగా ఈరోజు గుర్తుపెట్టుకోవాలి. ఎందుకంటే గడిచిన 20నెలల కాలంలో కూడా, ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఒకప్రక్క రాష్ట్రాన్ని నిర్మాణం చేసుకుంటూ, మరోప్రక్క ప్రభుత్వాన్ని నిర్మాణం చేసుకుంటూ, ఇంకొకప్రక్క ప్రగతిని నిర్మాణం చేసుకుంటూ ముందుకువెళుతున్నటువంటి విషయాన్ని మనం చూస్తున్నాం.

01.00PM. (20)

ఇదే సందర్భంగా కొత్తగా ఏర్పడినటువంటి ఈ నవ్యాంధ్రప్రదేశ్ ఏదైతే ఉందో, ఈ నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఈరోజు వ్యవసాయం ప్రాణం అనేటటువంటి విషయాన్ని ఈ ప్రభుత్వం స్పష్టంగా గుర్తుపెట్టుకుంది. ఈరోజు వ్యవసాయాన్ని కాపాడుకోవాలి, రైతులని రక్షించుకోవాలి అనేటటువంటి ఉద్దేశంతోటే ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలోనే మొట్టమొదటిసారిగా వ్యవసాయానికి ఒక ప్రత్యేకమైనటువంటి బడ్జెట్ కేటాయించాలనేటటువంటి విధానం తీసుకోవడం, అదేవిధంగా గౌరవముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఏదైతే ఈ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ఏడు మిషన్లు

తీసుకున్నారో, ఆ ఏడు మిషన్లలో కూడా మొట్టమొదటి ప్రాథమికరంగ మిషన్‌ని వ్యవసాయానికి కేటాయించిన విషయం కూడా వ్యవసాయం అభివృద్ధి పట్ల ఈ ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి తెలియజేస్తోంది. అంతేకాదు, ఈరోజు ఏదైతే రుణమాఫీ ఉందో, రుణమాఫీ నిమిత్తం కూడా ఈరోజు పెద్దఎత్తున బడ్జెట్లో చేసినటువంటి కేటాయింపులు చూసినట్లైతే రెండవవిడతలో రూ.3,512కోట్ల తో పాటు అంటే మొదటి,రెండు విడతలు కలిపి రూ.7433కోట్లతో దగ్గర దగ్గర 54లక్షల ఖాతాలకు 35.15లక్షల రైతులకు ఈ ఆంధ్రప్రదేశ్‌లో రైతు రుణమాఫీ చేసినటువంటి ప్రభుత్వం ఒక్క తెలుగుదేశం ప్రభుత్వమే అనేటటువంటి విషయాన్ని ఈరోజు స్పష్టంగా గుర్తుపెట్టుకోవాలి. ఈరోజు ఏదైతే ప్రతిపక్షాలకు సంబంధించి ఎవరైతే వైఎస్సార్ పార్టీ సభ్యులు రైతు రుణమాఫీ గురించి మాట్లాడుతున్నారో వాళ్లకి అర్హత లేనటువంటి పరిస్థితి. ఎందుకంటే గతంలో కూడా ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మనం రైతు రుణమాఫీ చూశాం. గతంలో జరిగినటువంటి రైతు రుణమాఫీ రెండుసార్లు జరిగింది. రెండుసార్లు కూడా కేంద్రప్రభుత్వమే చేసింది. కానీ ఈరోజు కేంద్రంతో సంబంధం లేకుండా మొట్టమొదటిసారిగా రుణమాఫీ అమలు చేసినటువంటి ఘనత ఈరోజు ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం ప్రభుత్వానిదే అనేటటువంటి విషయాన్ని ఈరోజు మనం గుర్తుపెట్టుకోవాలి. అంతేకాదు ఆరోజు జరిగినటువంటి రైతు రుణమాఫీ ఏదైతే ఉందో, ఆరోజు కాంగ్రెస్ ప్రభుత్వంలో మన్మోహన్ సింగ్‌గారు రాజశేఖర్‌రెడ్డిగారి హయాంలో జరిగినటువంటి రైతు రుణమాఫీ ఏదైతే ఉందో భారతదేశం మొత్తం అంతా కలిపి రూ.50వేల కోట్లు అయితే, ఈరోజు విడిపోయినటువంటి 13జిల్లాల చిన్న రాష్ట్రమే ఈరోజు రూ.24వేల కోట్ల రైతు రుణమాఫీ అమలు జరుగుతుంది అంటే ఎంత పెద్దఎత్తున ఈరోజు రైతు రుణమాఫీ ఆంధ్రప్రదేశ్‌లో రైతులకు ఉపయోగపడుతుంది అనేదానికి ఇది ఒక ఉదాహరణ అనేటటువంటి విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఎందుకు చెబుతున్నానంటే ఆరోజు రైతు రుణమాఫీ అమలు జరిగినప్పుడు ఆరోజు నేను కూడా ఒక సొసైటీ తరఫున కో–ఆపరేటివ్ బ్యాంక్‌కి అధ్యక్షుడిగా ఉన్నాను. ఆరోజు రాజశేఖర్‌రెడ్డి హయాంలో ఎవరైతే రుణాలు సక్రమంగా చెల్లించలేదో అటువంటి 10శాతం మందికి మాత్రమే ఆరోజు రైతు రుణమాఫీ అమలు జరిగింది. ఎవరైతే రుణాలు సక్రమంగా చెల్లించారో అటువంటి 90శాతం మందికి ఆరోజు రైతు రుణమాఫీ అమలు జరగనటువంటి పరిస్థితి ఆ ప్రభుత్వంలో ఆరోజు చూశాం. కానీ ఈరోజు రుణం చెల్లించినా, చెల్లించలేకపోయినా కూడా ఈరోజు రైతు రుణమాఫీ అమలు జరుగుతున్నటువంటి పరిస్థితి ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చూస్తున్నాం. దీనికి ఉదాహరణగా మొన్న నియోజకవర్గంలో రైతు రుణ ఉపశమన పత్రాలు అందజేస్తుంటే, ఒక గ్రామంలో ఒక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించినటువంటి రైతు రూ.37వేల రుణ ఉపశమన పత్రం అందుకుంటూ రెండు చేతులు జోడించి అయ్యా మా నాయకుడు జగన్మోహన్‌రెడ్డి గారు అధికారంలోకి వచ్చి ఉంటే ఈ రూ.37వేలు రైతు రుణమాఫీ రాకపోను, మీ నాయకుడు చంద్రబాబునాయుడుగారు వచ్చారు కాబట్టే ఈరోజు ఈ రూ.37వేలు నేను రుణమాఫీ నిమిత్తం అందుకుంటున్నాను అని స్పష్టంగా ఒక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించినటువంటి రైతు కూడా చెబుతున్నాడు అంటే ఈరోజు రైతు రుణమాఫీ అనేది ఎంత

పెద్దఎత్తున ఈరోజు ఈ ప్రజలలో చేరుకుంది అనేటటువంటి దానికి ఇది ఒక ఉదాహరణ అనేటటువంటి విషయాన్ని కూడా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అంతేకాదు ఈరోజు సమాజంలో మనందరం కూడా చూస్తుంటాం. చాలామంది రోజువారీ వేతనాలు తీసుకుంటూ ఉంటారు. కొంతమంది నెలవారీ వేతనాలు తీసుకుంటూ ఉంటారు. మనం కూడా నెలవారీ వేతనాలు తీసుకుంటున్నాం. కానీ ఈ దేశంలో రోజు వారీ కానీ, నెలవారీ కానీ వేతనాలు తీసుకోకుండా సంవత్సరానికి ఒక్కసారి మాత్రమే వేతనాలు తీసుకునే వారు ఎవరైనా ఉన్నారంటే అది ఒక్కరైతు మాత్రమే. అటువంటి సంవత్సరానికి ఒక్కసారి వేతనం తీసుకునేటటువంటి రైతు ఏ ప్రకృతి విపత్తు సంభవించో, తుపాను వచ్చో, వరదలు వచ్చో ఆ సంవత్సరానికి ఒక్కసారి తీసుకునేటటువంటి వేతనం కూడా నష్టపోతే తన కుటుంబాన్ని ఏరకంగా సంవత్సరం పాటు పోషించుకోవాలో తెలియనటువంటి పరిస్థితుల్లో ఆత్మవిశ్వాసం కోల్పోయి, ఆత్మహత్యకు పాల్పడితే ఆ రైతు కుటుంబాన్ని ఆదుకోవడానికి కూడా భారతదేశ చరిత్రలో ఏరాష్ట్రంలోను లేనటువంటి విధంగా ఆ కుటుంబానికి రూ.5లక్షల నష్టపరిహారం అందిస్తున్నటువంటి ప్రభుత్వం ఈరోజు తెలుగుదేశం ప్రభుత్వం అనేటటువంటి విషయాన్ని కూడా ఈ సందర్భంగా మనం గుర్తుపెట్టుకోవాలి.

అంతేకాదు ఆరోజు వ్యవసాయాన్ని పండగ చేస్తామని కాంగ్రెస్‌పార్టీ చెప్పింది. కానీ వ్యవసాయాన్ని పండగ చెయ్యలేదు. ఆరోజు కాంగ్రెస్‌పార్టీ నాయకులు వ్యవసాయం పేరు చెప్పి పండగ చేసుకున్నారు. ఎందుకంటే ఎక్కడ చూసినా సరే క్రాప్ హాలిడే, పవర్ హాలిడే, మిల్క్ ప్రొక్యూర్‌మెంట్ హాలిడే ఇలా ఎక్కడ చూసినా కూడా హాలిడేలతో నడిపినటువంటి పరిస్థితి గత ప్రభుత్వంలో మనం చూశాం. మరి అటువంటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఈరోజు ఈ ప్రభుత్వం అందులో ప్రత్యేకించి గౌరవముఖ్యమంత్రిగారు ఈరోజు వ్యవసాయాన్ని కాపాడాలనే ఉద్దేశంతోటి పెట్టుబడులు తగ్గించాలి, దిగుబడులు పెంచాలనేటటువంటి ఆలోచనతో 'పొలం–పిలుస్తోంది' కార్యక్రమాన్ని చంద్రన్న క్షేత్రాలను తీసుకుని ఈరోజు పెద్దఎత్తున రూ.17.50కోట్లు కేటాయించినటువంటి పరిస్థితి. ఈరోజు దాని ద్వారా soil health card లను కూడా వ్యవసాయదారులకు ఈ రాష్ట్రం అందిస్తున్నటువంటి ఘనతను కూడా మనం చూస్తున్నాం. అంతేకాదు ఈరోజు ఏదైతే పెట్టుబడులు తగ్గించాలనే ఉద్దేశంతో సేంద్రీయ వ్యవసాయం, ప్రకృతి వ్యవసాయాన్ని కూడా ప్రోత్సహిస్తూ రూ.68.67కోట్లు దీనికి కేటాయించడం కూడా చాలా అభినందనీయమైన విషయం అని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను.

అంతేకాదు ఈరోజు ఆధునీకరణవైపు పరిగెడుతున్నటువంటి సమయంలో పెట్టుబడులను తగ్గించాలనే ఉద్దేశంతో వ్యవసాయ యాంత్రీకరణకు దీనికి కూడా పెద్దఎత్తున రూ.161.25కోట్లు, ఎందుకంటే ఈరోజు రైతాంగంలో నేను కింది స్థాయిలో స్పష్టంగా చూస్తున్నాం. గతంలో ఏదైనా పవర్ టిల్లర్ తీసుకోవాలంటే రూ.1లక్ష 50వేలు ఉన్నటువంటి పవర్ టి ల్లర్ ఆరోజు గతప్రభుత్వంలో రూ.1లక్ష

5వేలు చెల్లించేవాళ్లం. కానీ ఈరోజు రూ.1లక్ష 50వేల పవర్ టిల్లర్‌కి ఈరోజు కేవలం రూ.45వేలకే, ఒక మోటరు సైకిల్ కూడా రాదు. ఆరకంగా ఈరోజు రూ.45వేలకే పవర్ టిల్లర్‌ని అందిస్తున్నాం. ఈరోజు ఉండేటటువంటి వరికోత యంత్రం రూ.25లక్షలు ఉందో దానిని రూ.12 లక్షల 50వేలకి అందిస్తున్నాం. ఏదైతే ప్యాడీ డ్రయర్ రూ.16లక్షలు ఉందో దానిని ఈరోజు రూ.4లక్షలకు అందిస్తున్నాం. ఈరోజు పెద్దఎత్తున వ్యవసాయ యాంత్రీకరణ నిమిత్తం పెద్దఎత్తున సబ్సిడీలు 50శాతం, 75శాతం సబ్సిడీలు ఇచ్చినటువంటి ప్రభుత్వం ఈరోజు భారతదేశంలో తెలుగుదేశం ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారిది అనేటటువంటి విషయాన్ని ఈ సందర్భంగా మనం తప్పనిసరిగా గుర్తుపెట్టుకోవలసినటువంటి దృష్టి ఉన్నది.

అంతేకాదు అత్యవసరమైనటువంటి ఎరువుల నిమిత్తం కూడా రూ.64.50కోట్లను కూడా ఈరోజు కేటాయించుకోవడం జరిగింది. నిజంగా ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నటువంటి రైతాంగం అంతటికీ కూడా ఎంతో ఊరటనిస్తోంది. ఒక బస్తా ఎరువు కోసం కుటుంబం అంతా కూడా క్యూలైన్లో ఉండి పోలీసుల లాఠీ దెబ్బలు తిన్నటువంటి పరిస్థితి గత ప్రభుత్వంలో చూశాం. కానీ ఈరోజు ఎరువులకి గానీ, నాణ్యమైనటువంటి విత్తనాలకు కానీ ఎక్కడా కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా ఇంత పెద్దఎత్తున నిధులు కేటాయించినటువంటి ప్రభుత్వం కూడా తెలుగుదేశం ప్రభుత్వం అనేటటువంటి విషయాన్ని కూడా స్పష్టంగా గుర్తుపెట్టుకోవలసినటువంటి అవసరం ఉంది.

అంతేకాదు ఈరోజు వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు ఏవైతే ఉన్నాయో అటువంటి వ్యవసాయ అనుబంధ పరిశ్రమలను కూడా అభివృద్ధి చెయ్యాలనేటటువంటి ఉద్దేశంతో ఒక పక్క పశుసంపదను, ఈరోజు ఎన్టీఆర్ సంచార పశు వైద్య సేవలను ఏర్పాటు చెయ్యడం, అదేవిధంగా ప్రతీ జిల్లాలోను కూడా పశు వసతి గృహాలను ఏర్పాటు చేసుకోవడం, అదేవిధంగా గిరిజనుల అభివృద్ధి కోసం 'మన-కోడి' పథకాన్ని తీసుకురావడం ఇవన్నీ కూడా పశుశాఖాభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెద్ద పీట వేస్తుందనేటటువంటి విషయాన్ని కూడా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అంతేకాదు ఈరోజు నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విస్తారమైనటువంటి తీరరేఖ ప్రాంతం ఉంది. అటువంటి విస్తారమైన తీరరేఖను ఆధారం చేసుకుని ఈప్రాంతాన్ని, ఈ రాష్ట్రాన్ని ఒక ఆక్వాహబ్‌గా మార్చాలనేటటువంటి ఆలోచనతో కూడా ఈరోజు ప్రభుత్వం పెద్దఎత్తున దీనికి నిధులు కేటాయించడం, ఆక్వారైతులని ఆదుకునే విధంగా, గతంలో ఎప్పుడూ కూడా ఆక్వారైతుకి ఏవిధమైనటువంటి సౌకర్యం గతప్రభుత్వం ఇవ్వలేదు.

1.10PM (21)

కానీ, మొట్ట మొదటి సారిగా ఆక్వా రైతుకు కావలసిన మోటార్స్‌కు గానీ,రేడియేటర్స్ గానీ, పంపుసెట్లకు గానీ, సోలార్‌కు లైటింగ్స్‌కు గానీ అన్ని విధాలా 50నుంచి 90శాతంకు సబ్సిడీ ఇస్తున్న ప్రభుత్వం చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వమని దృష్టిలో పెట్టుకోవాలి. అదేవిధంగా ఏవరైతే మత్స్యకారులు ఉన్నారో వారికి కూడా నిషేధ వేట కాలంలో వారి కుటుంబాలకు 2వేల రూపాయలు ఇచ్చేటటువంటి విషయంలో గానీ, అదేవిధంగా వారు వాడుకున్న డీజిల్‌కు సబ్సిడీ ఇచ్చేటటువంటి విషయంలోగానీ ప్రభుత్వం తీసుకున్న చర్యలు కూడా ఈ రాష్ట్రంలో ఆక్వా హబ్‌గా మార్చడానికి పెద్ద ఎత్తున ఉపయోగపడేవిధంగా బడ్జెట్‌లో నిధులు ఉన్నాయని ఈ సందర్భంగా మీకందరికీ తెలియజేస్తున్నాను.

అంతేకాదు, ఈరోజు వ్యవసాయానికి సంబంధించి అత్యంత అవసరం నీరు. అటువంటి అత్యంత అవసరమైనటువంటి నీటిని పొందడం కోసం ఇవాళ నదుల అనుసంధానం చేయడం జరుగుతున్నది. గతంలో మన తెలుగువాడు శ్రీ కె.ఎల్.రావు గారు నదుల అనుసంధానం గురించి చెప్పారు. ఆరోజు గంగానది నుంచి మహానది, మహానది నుంచి గోదావరి, గోదావరి నుంచి కృష్ణా, కృష్ణా నుంచి కావేరి ఇలా నదుల పూలమాల. ఒక garland of flowers ఉన్నట్లయితే, ఖచ్చితంగా ఈ భారతదేశంలో గంగా, గోదావరి లాంటి మహానదులు ప్రవహిస్తున్నటువంటి దేశంలో కరవు, కాటకాలు ఉండవని మన ఇంజీనీరు శ్రీ కె.ఎల్ రావు గారు చెప్పారు. ఆరోజు నుంచి ఈరోజు వరకు ఒక కలగా ఉన్న పరిస్థితిని చూశాం. దానిని ఇవాళ మొట్టమొదటిసారిగా గౌ.ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు గారు ఈ గోదావరి జలాలను కృష్ణానదికి అనుసంధానం చేయడం, అది కూడా పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా అనుసంధానం చేయడం చూస్తున్నాం. దీనిని కూడా ప్రతిపక్షాల వాళ్లు రాద్ధాంతం చేస్తూ ఇవాళ విమర్శిస్తున్నటువంటి పరిస్థితి. ఇవాళ గోదావరి జిల్లా వాసులుగా మేము చెప్తూ ఉన్నాం. గోదావరి నది నుంచి వృథాగా పోతున్న వరద నీరు ఏదైతే ఉందో, చాలా క్లియర్‌గా పిల్లవాడికి అందనటువంటి తల్లి పాల వలే సముద్రంలోకి వరద నీరు పోతుంటే, దానిని కృష్ణానదికి అనుసంధానం చేయడం అనేది తప్పుగా మాట్లాడుతున్నారు. గోదావరి తల్లి ఏదైతే ఉందో, ఆ గోదావరి తల్లి నుండి వృథాగా పోయేటువంటి నీరు సముద్రంలో ఉన్న ఉప్పునీరులో కలవలేక తన చెల్లి కృష్ణవేణమ్మలో కలుస్తానంటే ప్రతిపక్షం వాళ్లకు ఎందుకు ఇబ్బందని ఈ సందర్భంగా నేను ప్రశ్నిస్తున్నాను.

అంతేకాదు, ఇవాళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పోలవరం ప్రాజెక్టు అత్యంత అవసరమైన ప్రాజెక్టు. ఇవాళ 3660కోట్ల రూపాయలు ఏదైతే కేంద్ర బడ్జెట్‌లో లోటు ఉందో, ఆలోటును పూడ్చే విధంగా ఈరోజు పెద్ద ఎత్తున పోలవరం ప్రాజెక్టుకు కూడా మనం నిధులు కేటాయించుకున్న విషయం తెలిసిందే. మరి ఇటువంటి పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం ఏడు ముంపు మండలాలను కూడా ఆరోజు నరేంద్ర మోడీ గారి సహకారంతో ఆంధ్రరాష్ట్రానికి బదిలీ చేసుకుంటే, ఇక్కడ వైఎస్సార్ పార్టీ పోలవరం ప్రాజెక్టు గురించి కూడా అవాస్తవాలు, అసత్యాలు చెబుతూ ఉంటుంది. నిజంగా చాలా దురదృష్టకరం. ఎందుకంటే, ఈ పోలవరం ప్రాజెక్టు గురించి, మరి వైఎస్సార్ పార్టీ ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క విధంగా మాట్లాడుతుంది.

ఆరోజు నేను స్పష్టంగా చూశాను. ఏదైతే వైఎస్సార్ పార్టీకి సంబంధించి మనస్సాక్షి ఏదైతే ఉందో, వైఎస్సార్ పార్టీకి సంబంధించి అంత అంతఃస్సాకి ్ఏదైతే ఉందో ఆ సాక్షి పత్రిక ఆరోజు ముంపు మండలాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విలీనం చేసినప్పుడు ఆ పత్రిక ఒకే రోజు మూడు ప్రాంతాల్లో మూడు రకాలుగా ప్రచురించింది. ఈరోజు స్పష్టంగా చెబుతున్నాం. ఇందులో గనుక చూసినట్లయితే ఏదైతే ఆంధ్రప్రదేశ్ మొయిన్ అడిషన్ (పేపర్ ప్రతిని సభకు చూపిస్తూ) ఏదైతే ఉందో, ఆంధ్రప్రదేశ్ మొయిన్ అడిషన్‌లో "ముంపు మండలాలు మన రాష్ట్రానికే " సాక్షి పేపర్లో వచ్చిన మెయిన్ పేజీలో మెయిన్ హెడ్డింగ్ . అంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అక్కడ ఉన్నటువంటి రైతాంగానికి మెయిన్ పేజీలో పాజిటివ్‌గా ఇచ్చారు. అదే హైదరాబాదు వచ్చేసరికి, హైదరాబాదు మెయిన్ ఎడిషన్‌లో "పోలవరానికి ఓ.కె." అంటే హైదరాబాదులో బ్యాలెన్సుగా ఆ పేపర్‌లో ఇచ్చారు. తెలంగాణా రాష్ట్రం పేపరు చూస్తే, తెలంగాణా మెయిన్ ఎడిషన్‌లో "కేంద్రం ముంచేసింది" అని రాశారు.అంటే ఈరకంగా ఒకేరోజు ఒకేపత్రిక మూడు రకాల వెర్షన్లు. ఆంధ్రాలో వచ్చేసరికి ముంపు మండలాలు మన రాష్ట్రానికే, హైదరాబాదు వచ్చేసరికి పోలవరానికి ఓ.కే అంటూ బ్యాలెన్సు ప్రదర్శిస్తారు. అదేవిధంగా తెలంగాణాకు వచ్చేసరికి అక్కడ రైతాంగాన్ని రెచ్చగొట్టేలా కేంద్రం ముంచేసిందనే విధంగా మూడు రాష్ట్రాల్లో ఒకేపేపరు ఒకేరోజు మూడు రకాలైన స్టేట్‌మెంట్లు ఇస్తుంది అంటే పోలవరం ప్రాజెక్టు మీద వీళ్లకున్న చిత్తశుద్ధి అనేది చాలా క్లియర్‌గా సాక్షి పేపర్ చూస్తే అర్థమవుతోందనేది మీకందరికీ తెలియజేస్తున్నాను.

అంతేకాదు, ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒక అన్నపూర్ణగా, పేరు పొందిన ఒక ధాన్యగారంగా ఉందంటే దానికి కారణం ఇవాళ గోదావరి. మరి అటువంటి గోదావరినదికి సంబంధించి పుష్కరాలను కూడా మనం చేపడితే పుష్కరాలను కూడా విమర్శించేటువంటి నీచమైనటువంటి స్థాయికి ఈరోజు వైఎస్సార్ జగన్మోహన్‌రెడ్డిగారు దిగిపోయినటువంటి పరిస్థితి. ఇవాళ గోదావరి అంటే, ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నటువంటి కొట్లాది మంది దాహార్తిని తీరుస్తుంది. ఇవాళ ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న కొట్లాది మందికి ఆహారం అందించే విధంగా సాగునీరును అందిస్తుంది. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కరవు రహిత రాష్ట్రంగా మార్చేందుకు శక్తి ఉన్నటువంటి గోదావరి నది ఆ తల్లి గోదావరి. ఆ రకంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు అత్యంతవసరమైనటువంటి ఆ గోదావరి తల్లిని పూజించుకోవడం, గౌరవించుకోవడం మన సంస్కృతి, సంప్రదాయం. మరి ఈరోజు జగన్మోహన్‌రెడ్డి ఏదైతే మాట్లాడుతూ ఉన్నాడో అది భారతదేశం సంస్కృత్తి సంప్రదాయాలు మీద ఒక దాడిగా కూడా మనం చూడవలసినటువంటి అవసరం ఉందనిభావిస్తున్నాం. ఆయన ఆరోజు చెబుతూ ఇవాళ 1600కోట్ల రూపాయలు పుష్కరాలకు అవసరమా? పిండ ప్రధానాలకు 1600కోట్ల రూపాయలు అవసరమా? అని అంత నీచమైనటువంటి భాషను ఉపయోగిస్తూ గోదావరి సంస్కృతి సంప్రదాయాల మీద దాడి చేయడం అంటే నిజంగా మా అందరి మీద దాడి చేయడం అని ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

అంతేకాదు, వ్యవసాయానికి అవసరమైనటువంటి నీటి పారుదల వ్యవస్థ ఏదైతే ఉందో, మరి దానికి కూడా అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం ఇవాళ తెలుగుదేశం ప్రభుత్వం. ఎందుకంటే, గతంలో జలయజ్ఞం పేరు చెప్పి ధనయజ్ఞంతో లక్షల కోట్లు దోపిడి చేసుకొని ఒక్క ఎకరానికి కూడా కొత్తగా నీరు ఇవ్వనటువంటి పరిస్థితి గత ప్రభుత్వంలో చూశాం. కానీ, ఒక ప్రాధాన్యత క్రమంగా ఈరోజు ప్రాజెక్టులు పూర్తి చేయాలనే ఆలోచనతో ఈరోజు ప్రభుత్వం పనిచేస్తుంది. అంత ప్రాధాన్యత క్రమంలో ఈరోజు ప్రాజెక్టులు పూర్తి చేయాలనే ఆలోచనలో ఈ ప్రభుత్వం ఉంటే దానిని చూసి అసూయతో, ఈర్షతో ఇవాళ అవినీతి జరుగుతుందని వైఎస్సార్ పార్టీ నాయకులు విషప్రచారం చెస్తూ ఉన్నారు. ఎందుకంటే, అవినీతి గురించి వాళ్లు మాట్లాడుతుంటే "పచ్చకామెర్లవాడికి లోకమంతా పచ్చగానే కనిపిస్తోందని" అదేవిధంగా అవినీతిలో కూరుకుపోయిన వాళ్లకు అంతా అవినీతిగానే కన్పిస్తుందని అటువంటి విషయాన్ని మనం గుర్తు పెట్టుకోవాలి. ఎందుకంటే, వాళ్ల గురించి మనకందరికీ తెలుసు. ఎర్రచందనం స్మగ్లర్లు, ఏటీఎం దొంగలు, ఆర్థిక నేరగాళ్లు, దొంగ నోట్ల దొరబాబులను అక్కున చేర్చుకొనేటటువంటి వాళ్లు ఈరోజున అవినీతి గురించి మాట్లాడితే" దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లుగా" ఉంటుందనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఎందుకంటే, ఇవాళ మనం చూస్తూ ఉన్నాం. ఈదేశంలో గానీ, ఈ ప్రపంచంలోగానీ, మరి ఉగ్రవాదుల్ని చూస్తూ ఉంటాం. రహస్యమైనటువంటి ఒక సంకేత భాషను ఉగ్రవాదులు రూపొందించుకున్నటువంటి విషయాన్ని ఇవాళ ప్రపంచంలో చూస్తున్నాం. ఉగ్రవాదులు ఏరకంగా అయితే సంకేత భాషను రూపొందించుకున్నారో అదేవిధంగా వైఎస్సార్ పార్టీ నాయకులు కూడా ఒక సంకేత భాషను A1,A2 కలిపి ఈ రాష్ట్రంలో రూపొందించుకున్నారు. దురదృష్టం ఏమంటే 16నెలలు జైల్లో ఉన్నటువంటి వ్యక్తి, 11చార్జ్‌షీట్లలో A1గా ఉన్న వ్యక్తి 11చార్జ్‌షీట్లలో A2గా ఉన్న వ్యక్తి విజయ్ సారధి రెడ్డి. దురదృష్టం ఏమంటే ఈరోజు పార్టీలో కూడా అక్కడ A1 ఇక్కడ అధ్యక్షుడు. అ చార్జ్ షీట్లలో A2 ఇక్కడ కార్యదర్శి. ఇక్కడ కూడా A1, A2లు కలిసి ఒక సంకేత భాషను రూపొందించుకున్నారు. వీళ్లు రూపొందించుకున్న సంకేత భాష వాళ్లకు వచ్చిన మెయిల్స్ చూస్తూ ఉంటే తెలుస్తుంది.

1.20 PM (22)

ఒక టన్ను అంటే ఒక లక్ష రూపాయలు. వంద టన్నులంటే కోటి రూపాయలు. సరుకు సరఫరా అంటే ముడుపులు అందిపుచ్చుకోవడం. వాళ్లకొచ్చిన ఒక మెయిల్ పరిశీలిస్తే 2010 డిసెంబర్ 25న 3500 టన్నుల సరుకొచ్చింది. మళ్లీ జనవరి ఐదవ తేదీన 5000 టన్నుల సరుకొస్తుంది అంటే డిసెంబర్ 25న రూ.3500కోట్లు వచ్చాయి. మళ్లీ జనవరి ఐదవ తేదీన రూ5000 కోట్లు వస్తాయని దాని సంకేతమన్న మాట. ఈ రకంగా ఉగ్రవాదులు ఏదైతే రహస్య సంకేత భాషను రూపొందించుకుంటారో ఆ రకంగా ఏ1 ఏ2లు కలిసి ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దోపిడీ చేయడానికి ఒక రహస్య సంకేత భాషను ఏర్పాటు చేసుకొని పెద్దయెత్తున ఈ రాష్ట్రాన్ని దోచుకున్న విషయాన్ని ఈ సందర్భంగా మీ అందరికీ గుర్తు చేస్తున్నాను. ఈ రకంగా ఈ రాష్ట్రాన్ని వ్యవసాయికంగా అభివృద్ధి చేసి రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవాలనే ఆలోచనతో మన ప్రభుత్వం అమలు చేస్తున్న నీరు–చెట్టు కార్యక్రమం కాని, పంట సంజీవని కార్యక్రమం కాని ఈ విధంగా

అనేకమైన కార్యక్రమాలను అమలు చేస్తూ ఇవ్వాళ రైతు పక్షపాతిగా తెలుగుదేశం ప్రభుత్వం కచ్చితంగా పనిచేస్తున్నది. ఇందుకు ఒకటే గుర్తు. ఇవ్వాళ ఏదైతే 13 జిల్లాలతో ఈ రాష్ట్రం ఏర్పడిందో ఆ 13 జిల్లాలన్నీ వ్యవసాయిక జిల్లాలే కాబట్టి ఆయా జిల్లాలలో వ్యవసాయాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేయాలన్న ఏకైక ధ్యేయంతో, లక్ష్యంతో ఇవ్వాళ గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని ఈ తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేస్తుందన్న విషయాన్ని మీ ద్వారా ఈ రాష్ట్ర ప్రజానీకానికి ముఖ్యంగా రాష్ట్ర రైతాంగానికి తెలియజేస్తూ నాకు అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ः అధ్యక్షా, ఇవాళ వ్యవసాయ పద్దుల మీద మాట్లాడడానికి నాకు అవకాశం కల్పించినందుకు మీకు నా ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఎందుకంటే ఒక రైతుగా, ఒక రైతుబిడ్డగా రైతుల సమస్యల మీద మాట్లాడడమనేది నాకు లభించిన ఒక సముచిత అవకాశమని నేను భావిస్తున్నాను. ఇవాళ రైతులకు కేటాయించిన బడ్జెట్ పద్దుల గురించి కాని రైతుల సంక్షేమం గురించి కాని ఈ బడ్జెలో చేసిన కేటాయింపులు కాని రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం చేసిన, చేస్తున్న ఆలోచనలు నాకు చాలా ఆనందాన్ని కలిగిస్తున్నాయి. మరీ ముఖ్యంగా ఈ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆలోచనా సరళి గమనిస్తే మనకు కొన్ని విషయాలు తెలుస్తాయి. ఇవాళ ప్రపంచం మొత్తం చూసినట్లయితే వ్యవసాయ రంగం గురించి, వ్యవసాయ రంగం మీద ఆధారపడిన ఇతర రంగాల గురించి మరీ ముఖ్యంగా ఆహారోత్పత్తుల మీద మొత్తం మానవాళి ఆరోగ్య పరిరక్షణ కోసం ఏ రకమైన వ్యవసాయ విధానాలనవలంబిస్తే ఉత్పాదకత, ఉత్పత్తి పెరుగుతుంది, ఆరోగ్యకరమైన మానవాళి మనుగడ ఉంటుందన్న దిశలో ఆలోచన చేసిన విధానానికి తొలి అడుగు వేసిన మన ముఖ్యమంత్రి గారి ఆలోచనా విధానాలే ఇవాళ ప్రపంచవ్యాప్తంగా కూడా మనకు కనిపిస్తున్నాయన్నది నా భావన. అదేవిధంగా ఈ రోజున వ్యవసాయమన్నది లాభసాటిగా ఉండాలంటే మోర్ ఫ్రమ్ లెస్‌గా ఉండేట్లు చూసుకోవాలి. అంటే తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఉత్పత్తి సాధించాల్సిన అవసరముంది. ఆ దిశలో జరిగిన మన బడ్జెట్ కేటాయింపుల్లో ప్రధానంగా భూమి కోసం, నీటి కోసం ఆహార ఉత్పాదకత కోసం చేసిన కేటాయింపులు చూసినట్లయితే చాలా ఆనందంగా ఉంది. మరీ ముఖ్యంగా ప్రకృతి మనకు ప్రసాదించిన భూమిని మనం పరిరక్షించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. అలాంటి భూమిని మనం సక్రమమైన, సమర్థవంతమైన పద్ధతుల్లో వినియోగించుకోకుండా ఉన్న పరిస్థితుల్లో ఆనాడు పంజాబ్ తదితర రాష్ట్రాల్లో హరిత విప్లవానికి నాంది పలికి ఆ రోజున మనం అమలు చేసిన ప్రయోగాలూ అమలు చేసిన పద్ధతుల యొక్క దుష్ఫలితాలు మానవాళికి నష్టం కలిగించిన కారణంగా ఆ దుష్ఫలితాలను మనమేమాత్రం పట్టించుకోకుండా గుడ్డిగా దానినే ఫాలో అయిన కారణంగా ఈనాటి మన వ్యవసాయ విధానాలకు అది శాపంగా పరిణమించిన పరిస్థితి కనపడుతోంది. అలాంటి తరుణంలో మన భూమిని కాపాడుకోవడానికి భూసార పరీక్షలు జరిపి ఎక్కడెక్కడ ఏయే లోపాలున్నాయి, ఆ లోపాలనే విధంగా సవరించాలన్న విధానానికి

మద్దతుగా ఈ రోజున వ్యవసాయానికి చక్కటి బడ్జెట్ కేటాయింపులు చేసినందుకు ప్రభుత్వానికి నేను ధన్యవాదాలు తెలుపుతున్నాను. నేను ఇప్పటివరకు మా సోదర శాసన సభ్యులు మాట్లాడిన విషయాల జోలికి పోదలచుకోలేదు కాని భూమి ఆల్‌రెడీ ఉంది కాబట్టి భూసార పరిరక్షణ చర్యలకు సంబంధించి భూసారాన్ని మరింతగా పెంపొందించడానికి శాస్త్రవేత్తలతో నిపుణులతో అనేకరకాలైన విధానాలను మనం తీసుకొచ్చి ప్రతి జిల్లాలోనూ భూసారాన్ని పెంపొందించేందుకు అవసరమైన చర్యలను తీసుకోవలసిన అవసరముంది. భూసార పరీక్షల అనంతరం భూసారంలో ఉన్న లోపాలు తెలుసుకున్న పిదప ఆయా లోపాలను అధిగమించేందుకు తీసుకోవలసిన చర్యలపై మరింతగా దృష్టి సారించాలని నా యొక్క విన్నపం. కాబట్టి దానిని కూడా పరిగణనలోకి తీసుకోవాలని ఈ సందర్భంగా మీ ద్వారా మంత్రి గారికి సూచిస్తున్నాను.

ఇక నీటి విషయానికొస్తే చాల గొప్ప విషయం చరిత్రలో ఎవరూ మరచిపోలేని అంశం ఏమిటంటే జాతీయ స్థాయిలో నదుల అనుసంధానం. అది ఒక జాతీయ భావన. అది మరువలేని, మరచిపోలేని అంశం. ప్రతియొక రైతు వర్షం కోసం ఆకాశం వంక చూస్తూ బతికే పరిస్థితుల్లో నదుల అనుసంధానం ద్వారా ప్రతి ఒక నీటి చుక్కను ఒడిసి పట్టుకుని రైతులకు అప్పగించాలనే తపన ఏదైతే ఉందో దానిని చాలా గొప్ప విషయంగా భావిస్తున్నాను. ఆ రకంగా ఈరోజున పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా రూ.2500 కోట్ల విలువైన పంటను కాపాడగలిగిన ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానిది, ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులైన చంద్రబాబు నాయుడు గారిదని ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకొస్తున్నాను. ఇవాళ ఎవరేం మాట్లాడినా రాజకీయాలకు అతీతంగా వర్గాలకు అతీతంగా రైతు సంక్షేమం గురించి అభివృద్ధి గురించి అందరూ ఆలోచించాల్సిన అవసరముంది. నదుల అనుసంధానం గురించి ఇలాంటి గొప్పపని గతంలో ఎవరూ చేయలేదని ప్రతి రైతూ అనుకుంటున్నాడు. మన ముఖ్యమంత్రి గారిని అపర భగీరథునిగా భావించి కృష్ణా , గుంటూరు జిల్లాలోని రైతాంగం ఆయనను ఎన్నడూ మరచిపోలేని పరిస్థితి ఉంది. ఎక్కడ నీటి వసతి ఉందో ఆ నీటి వసతిని పట్టుకొని ఎక్కడ నీటి వసతి లేదో రాయలసీమ తదితర ప్రాంతాలకు తరలించే కార్యక్రమం చేయడమన్నది మంచి ఆలోచన. నాకిప్పుడు 55 ఏళ్లు. నేను 14, 15 ఏళ్ల వయసులో ఉన్నప్పుడు వ్యవసాయానికి 24 గంటలు విద్యుత్ సరఫరా ఉండేది. కాని గత 40 ఏళ్లుగా నేను చూడని ఆ పరిస్థితిని మళ్లీ ఇప్పుడు 24 గంటల విద్యుత్ సరఫరా డొమెస్టిక్‌తో పాటు వ్యవసాయానికి కూడా చేస్తున్న పరిస్థితిని ఈ ప్రభుత్వం వచ్చాకనే చూస్తున్నాను. గతంలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి లేదు. చేతికొచ్చిన పంట చేజారిపోకూడదని రైతుల పంటలను కాపాడాలనే ఉద్దేశంతో ఆ రెండు నెలల పాటు వ్యవసాయానికి కూడా 24 గంటల విద్యుత్ సరఫరా చేసి రాష్ట్ర రైతాంగ ప్రయోజనాలను కాపాడిన పరిస్థితి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు వచ్చాకనే చూస్తున్నాను. దీనితో రాష్ట్ర రైతాంగమంతా ఈ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు తెలుపుతున్నారని చెప్పవచ్చును. సకాలంలో వర్షాలు లేక కొన్ని చోట్ల, వరదలొచ్చి కొన్ని చోట్ల, ప్రకృతి అనుకూలించక కొన్ని చోట్ల ఈ సంవత్సరంలో మన రాష్ట్రంలో వ్యవసాయానికి మిశ్రమ ఫలితాలున్నప్పటికీ వ్యవసాయ అనుబంధ

రంగాలలో మంచి ఫలితాలొచ్చిన కారణంగా ఈ సంవత్సరం మన రాష్ట్రం యొక్క స్థూల వృద్ధి రేటు 10.99శాతముండగా అందులో వ్యవసాయాభివృద్ధి రేటు 8.40 శాతముండడం నిజంగా హర్షణీయమని, దీనికి పాలకుల దూరదృష్టి ఆలోచనలే కారణమని,ముఖ్యంగా మన ముఖ్యమంత్రి గారికి వ్యవసాయరంగం మరియు దాని అనుబంధ రంగాల మీద ఉన్న మక్కువే కారణమని నిస్సందేహంగా చెప్పవచ్చును. అంతేకాకుండా ఉపాధి హామీని కూడా దానికి జత చేయడం నూతన సంస్కరణలకు నాందిగా నేను భావిస్తున్నాను. ఎందుకంటే రైతు మరియు రైతు కూలీ ఇద్దరూ కాడికింద జోడెద్దుల లాంటి వారు. పాలకుల ఆలోచనలూ, దృష్టి వ్యవసాయం వైపు ఎప్పుడైతే మరలుతుందో కచ్చితంగా మనమనుకునే "పుట్ ది విలేజ్ బ్యాక్ ఇన్ టు ది సిటీ" అన్న నానుడిని గుర్తు తెచ్చుకున్నవాళ్లమవుతాము. "ఇండియా లివ్స్ ఇన్ ది విలేజెస్" కాబట్టి గ్రామీణ ప్రాంతాలలో జీవనం కొనసాగిస్తున్న రైతుల, రైతు కూలీల అభివృద్ధికి ప్రభుత్వం ఎప్పుడైతే పాటుపడుతుందో, ఎప్పుడైతే ప్రభుత్వానికి వ్యవసాయ విధానంపై స్పష్టత ఉంటుందో అక్కడ వ్యవసాయం అభివృద్ధి చెందుతుందని, అందుకు మన రాష్ట్రంలో జరిగిన అభివృద్ధే తార్కాణమని నేను తెలియజేస్తున్నాను. అంతేకాకుండా వ్యవసాయ అను బంధ రంగ పరిశ్రమలైన మత్స్య పరిశ్రమ, పాడి పరిశ్రమ, కోళ్ల పరిశ్రమ, హార్టికల్చర్‌ల అభివృద్ధి కోసం ప్రభుత్వం కొన్ని ప్రత్యేకమైన చర్యలు తీసుకోవటం జరుగుతున్నది. వీటి అభివృద్ధి కోసం కచ్చితంగా ఒక రీసర్చ్ అంటూ ఉండాల్సిన అవసరముంది. అందుకుగాను వ్యవసాయ విశ్వవిద్యాలయాలు గతంలో ఎంతవరకు తోడ్పడుతూ వచ్చాయన్న విషయాన్ని మనం ఒకసారి ఆలోచించాలి. గత పదేళ్ల కాలంలో అలాంటి దాఖలాలు నాకు కనపడిన పరిస్థితి లేదు. వ్యవసాయ విశ్వవిద్యాలయాలు వ్యవసాయ రంగం అభివృద్ధి కోసం ఎన్నడూ పాటు పడలేదు. అందుకే వ్యవసాయ రంగ అభివృద్ధి నిమిత్తం వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో నిరంతరం పరిశోధన, అభివృద్ధి జరిగే విధంగా తగు చర్యలు తీసుకోవాలని నేను ఈ సందర్భంగా మంత్రివర్యుల దృష్టికి తీసుకొస్తున్నాను. పండ్లతోటల పెంపకానికి, వాటికి తగిన మద్దతు ధరలు లభించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

మ.1.30 (23)

అంతేగాకుండా ఈరోజున దీనికి తోడు ఉపాధి హామీని కూడా లింక్ చేయడం నూతన సంస్కరణలకు నాంది అని ఈ సందర్భంగా భావిస్తున్నాను. ఎందుకంటే, ఎప్పుడు కూడా రైతులు, రైతు కూలీలు ఇద్దరూ కూడా ఒకే కాడి కింద జోడెద్దుల లాంటి వారు. వారినిద్దరినీ సమానమైన నిష్పత్తితో, ఆలోచనతో ఎపుడైతే ఈ పాలక ప్రభుత్వం ఆలోచిస్తుందో, ఎపుడైతే పాలకుల దృష్టి ఆ వైపు మరలిస్తారో అపుడు కచ్చితంగా మనం అనుకొనే put the village back into the city అనే నానుడి గుర్తుకు తెచ్చుకున్నావారమవుతాం. గ్రామీణ ప్రాంతాలలో ఇవాళ India lies in the villages అని అన్నారు. గ్రామీణ ప్రాంతం ఎప్పుడు అభివృద్ధి చెందుతుందో, గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయానికి సంబంధించిన రైతులు, రైతుకూలీలు శాంతియుతంగా జీవనం కొనసాగిస్తున్నారో వారి అభివృద్ధి గురించి ఎపుడు ప్రభుత్వం దృష్టి పెడుతుందో ఆ రకమైన విధానంలో ఎపుడైతే స్పష్టత ఉందో అపుడే కచ్చితంగా

వ్యవసాయం అభివృద్ధి చెందుతుందనడానికి తార్కాణమని నేను ఈ సందర్భంగా మీకు తెలియజేస్తున్నాను.

ఈ రోజున వ్యవసాయ అనుబంధ రంగాలైన పాడి పరిశ్రమ, మత్స్య పరిశ్రమ, కోళ్ల పెంపకం, హార్టికల్చర్, సెరికల్చర్ అభివృద్ధికి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవడం జరుగుతుంది. హార్టీకల్చర్ అభివృద్ధి చెందాలంటే కచ్చితంగా రీసెర్చ్ ఉండాలి. ఆ రీసెర్చ్‌కు ఎంతవరకు వ్యవసాయ విశ్వవిద్యాలయాలు తోడ్పడుతున్నాయనే విషయం ఒకసారి ఆలోచించాలి. గతంలో ఎక్కడా అటువంటి దాఖలాలు కనిపించలేదు. ఎక్కడో ఒక చోటనుంచి రైతు తనంతట తాను స్వయం ఉపాధి లేక తనకు తన ఆలోచనవల్ల ముందుకు వెళితే తన నిర్ణయంగా ప్రభుత్వం అడుగులు వేస్తుంది తప్ప ఎక్కడా, ఎపుడు కూడా వ్యవసాయరంగాన్ని పెంపొందించే విధంగా ఇప్పటివరకు వ్యవసాయ విశ్వవిద్యాలయాలు పనిచేయడం లేదు. మీద్వారా గౌరవ మంత్రిగారికి చేప్పేదేమంటే, వ్యవసాయరంగాన్ని అభివృద్ధి చేయడానికి వ్యవసాయ విశ్వవిద్యాలయాలలో కచ్చితంగా రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ జరగాల్సిన అవసరముంది. పప్పుధాన్యాలలో కొన్ని రకాల మేలు రకాల వంగడాలను, సంకరజాతి విత్తనాలను ఉత్పత్తి చేయాలని వ్యవసాయ బడ్జెట్ ప్రసంగంలో వ్యవసాయశాఖ మంత్రిగారు చాలా గొప్పగా చెప్పినందుకు చాలా సంతోషం. కానీ ఈ రోజున పండ్ల తోటల్లో చీనీ, నారింజ, అరటి, బొప్పాయి సాగు చేస్తున్న రైతులకు న్యాయం జరిగేలా, లాభం వచ్చేలా, వారు పండించిన పంటలకు సరసమైన ధర వచ్చేలా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది.

రైతులు పండించిన పంటలకు మార్కెటింగ్ సౌకర్యం పెంచడానికి మార్కెటింగ్ విధానాన్ని మెరుగుపరచాల్సిన అవసరముంది. అదే విధంగా వాటిని నిల్వచేసుకోవడానికి స్టోరేజ్ సదుపాయాలను పెంచేందుకు కూడా ఆలోచించాలి. ఎందుకంటే ముఖ్యమంత్రిగారి ఆలోచనలకు అనుగుణంగా పనిచేయాలంటే వ్యవసాయ శాఖ మంత్రిగారికి వీటి మీద వెంటనే స్పష్టత ఉండాలి. ఈ రోజున పంటలను నిల్వచేసుకొనే సౌకర్యం కల్పించలేకపోతే వచ్చిన పచ్చి సరకును సహేతుకంగా నిల్వ చేసుకోకపోతే దానికి సరైన ధర రాదని నా ఉద్దేశం. అందుకని కోల్డ్ స్టోరేజ్‌లో మిరపకాయలు, మినుములు, కందులు, పెసలు, బెల్లం, చింతపండు లాంటి పంటలకు నష్టం రాకుండా సరైన ధర రాకపోతే నిల్వచేసుకోవడమే కాకుండా, అదే విధంగా పచ్చి సరకును నిల్వ చేసుకొనే పరిస్థితి మన రాష్ట్రంలో ఎపుడు అభివృద్ధి చేయగలుగుతామో ఆ పచ్చి సరకును ఎన్ని రోజులు కాపాడితే అంత ధర రైతులకు వస్తుంది కాబట్టి వారికి న్యాయం జరుగుతుందని తెలియజేస్తున్నాను. అందుకని కోల్డ్ స్టోరేజ్ విధానంతోబాటు పండ్లను మగ్గించడానికి రసాయనాలను ఉపయోగించకుండా మగ్గపెట్టడంలో కానీ, నిల్వ చేయడంలో గానీ తీసుకోవలసిన చర్యలపై పరిశోధనచేయాలి. రసాయనాలు వినియోగించి పండ్లను పక్వానికి తేవడంవలన అవి విషతుల్యంగా తయారవుతాయి. ఈ మధ్య పత్రికల్లో కూడా చూశాం. ఉభయరాష్ట్రాల హైకోర్టు కూడా ఈ విషయంలో జోక్యం చేసుకొని రసాయనాలతో పండ్లను మగ్గించేవారిపై చర్యలు తీసుకోవాలని చెప్పింది. ఆ విధంగా పండ్లను పక్వానికి తేవడం చాలా ద్రోహం, అన్యాయం. ఎందుకంటే ప్రకృతిసిద్ధంగా ఫలాన్ని పక్వానికి వచ్చిన

తర్వాత మనం తినాలి గానీ కృత్రిమ పద్ధతులత్లో పండించి వాటిని విషతుల్యంగా చేసే హక్కు ఎవరికీ లేదని మనం గమనించాలి. రైపెనింగ్ స్టోరేజెస్ ఏర్పాటుచేసి ఆ రంగంలో ప్రపంచలోని దేశాలు ఏరకంగా చేస్తున్నాయో, ఆ రకమైన పద్ధతులు అవలంబిస్తున్నారో వాటిని మన దేశంలో, మన రాష్ట్రంలో ముందుకు తీసుకొచ్చి మన రాష్ట్ర ప్రజలకు కూడా ఎటువంటి హానికర పదార్థాలు లేని పండ్లను అందించేందుకు ఆలోచించాలి.

అదే విధంగా విత్తనాలకోసం రైతు క్షేత్రాలను ఏర్పాటుచేసి, రైతులను సంఘాలుగా ఏర్పాటుచేసి రైతులను వాటిలో సభ్యులుగా చేర్చి విత్తన క్షేత్రాలను రైతులు ఏర్పాటుచేసుకొనేలా ఏర్పాటు చేస్తామని చెప్పడం చాలా సంతోషం. విత్తనాల గురించి ఒకసారి ఆలోచిస్తే ఇవాళ రైతులు పండించే పంటలకు రైతులు కనీసం 25శాతం కూడా అందించలేకపోతున్నారు. మిగతా 75శాతం విత్తనాలు ఇవాళ రైతు సృష్టించుకొనేందుకు వీలు లేక ఏదో ఒక విత్తనం వేసి పండించుకోవాలనుకుంటున్నాడు తప్ప రైతుకు విత్తనం సృష్టించుకొందామనే ఆలోచన ఏమాత్రం లేదు. రైతులకు వ్యవసాయం తప్ప మరొక వృత్తి గురించి తెలియదు కాబట్టి మనం మంచి విత్తనాలు అందించలేకపోతున్నాం కాబట్టి రైతులు ఏదో ఒక విత్తనం ద్వారా పంటలు పండిస్తున్నారు. సరైన విత్తనం, సరైన పాలంతోబాటు సరైన సహకారం రైతులకు అందిస్తే మనం ప్రపంచం మొత్తంలో ముందు ఉంటాం. ఆ రకమైన దశ, దిశ నిర్దేశించుకుంటూ ముందుకు నడిచే ఈ ప్రభుత్వంలో ఒక అడుగు ముందుకేసి ఈ రాష్ట్ర రైతాంగాన్ని అభివృద్ధి చేసే విధంగా రైతులకు కాపాడే విధంగా నడిపించాలి. ఎపుడైతే రైతులను రక్షిస్తే రైతు ప్రయోజనాలకు మనం కూడా తోడు ఉండగలిగితే రైతును రాజును చేసిన ఘనత ఈ పాలకులది అవుతుంది. అంతేకాకుండా మనం ఆలోచించవలసినదేమంటే ఇవాళ రైతులు ఎన్నో కష్టనష్టాలకు గురవుతున్నారు. దీనిని ఆసరాగా తీసుకొని ప్రతిపక్ష పార్టీ రాజకీయంగా లబ్ధి పొందడానికి వాడుకుంటుంది. ఒక్కొక్కసారి చంద్రబాబు నాయుడుగారు మాట్లాడుతుంటే ఆశ్చర్యం, సంతోషం కలుగుతుంది. చంద్రబాబు నాయుడుగారు చిన్న పిల్లలతో మాట్లాడుతూ మీరెపుడు సంతోషంగా ఉంటారని అంటే ఆ పిల్లలు మాకు మంచి మార్కులు వస్తే సంతోషం అన్నారు. అపుడు చంద్రబాబు నాయుడుగారు చెప్పిన మాటలను వింటే నాలో చాలా భావోద్వేగం కలిగింది. నేను పని చేస్తుంటే ఆ పనిలో నాకు తృప్తి కలుగుతుంటుంది అని చెప్పినపుడు నాకు బెర్నార్డ్ రస్సెల్ గారు చెప్పిన కొటేషన్ గుర్తుకు వచ్చింది. "ఈ ప్రపంచం చాలా కఠినమైనది. ఏవేవో సమస్యలు వస్తూనే ఉంటాయి కాబట్టి మనం వాటి వాస్తవాన్ని గ్రహించి ఎదుర్కోవడంతోనే సంతోషమనే రహస్యం ఇమిడి ఉంది" అనే అంశాన్ని చదివినపుడు అక్షరాలా ప్రతి అక్షరం కూడా ఈనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి సూట్ అవుతుందని నాకు అనిపించింది.

రాష్ట్ర విభజన జరిగిన తర్వాత విభజన జరిగిన విధానం కానీ, విజభన తర్వాత వచ్చిన ఇబ్బందులు, నష్టాలు కానీ, లేదా ప్రకృతి మనకు కలిగించిన నష్టం గానీ, వరదలు కానీ, అన్ని కష్టనష్టాలు ఉన్నప్పుడు కూడా వాటినన్నింటినీ ఎదుర్కొని సమస్య ఎదురైనపుడు తప్పుకోవడం కాకుండా దానిని ఛాలెంజ్‌గా

తీసుకొవాలనే సూత్రాన్ని ప్రజల్లోకి పంపించి ప్రజలను నడిపించి ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లే ప్రజా ప్రభుత్వాన్ని సృష్టించిన వ్యక్తి చంద్రబాబు నాయుడుగారు. ఎందుకంటే, ఈరోజున ప్రజలే మనల్ని నడిపిస్తున్నారు. ప్రభుత్వాన్ని ప్రజలు నడపడమే కాకుండా ప్రజలు దిక్సూచిగా నడచుకొని దశ, దిశ నిర్దేశత్వం చూపిస్తున్నారు. ఇవాళ గుంటూరు జిల్లాలో రాష్ట్ర రాజధాని నిర్మించుకోవడానికి భూమిని ఇచ్చిన వ్యవసాయ రైతాంగం ఈ రోజున రాష్ట్రానికి ఒక మార్గాన్ని చూపించిన విధానాన్ని రాష్ట్రంలోని ప్రతి ఒక్క వ్యక్తి భారతదేశంలో భారతీయుడిగా పుట్టినందుకు ఎంత గర్వించాలో, ఈరాష్ట్రంలో తెలుగువాడిగా పుట్టినందుకు, ఇక్కడ జీవిస్తున్నందుకు అంతకంటె ఎక్కువ గర్వపడాలనే అంశం రాజధానికి భూసమీకరణ. అలాంటి రైతులు వాస్తవంగా వ్యవసాయం అంటే మక్కువతో అనాదిగా భూమిపై హక్కు ఉన్నవారు నిస్వార్థంగా, నిజాయితీగా రాష్ట్రాభివృదికోసం రాష్ట్ర రాజధాని నిర్మాణంకోసం ఎంతో త్యాగం చేస్తే దానిని కూడా తప్పుపట్టాలని ప్రతిపక్ష పార్టీ మాట్లాడుతుండటం బాధ కలుగుతుంది.

అధ్యక్షా, నేను ఎక్కువ సమయం తీసుకోను. ఈ ప్రభుత్వానికి ఒకటే మనవి చేయాలి. సేద్యం విషయంలో పెద్దలు పాలేకర్‌లాంటివారిని తీసుకొచ్చి ఈ ప్రభుత్వం అనేకమైన కార్యక్రమాలు తీసుకుంటుంది. అదేవిధంగా ఆలపాటి సత్యనారాయణ లాంటి వారు ఈ రాష్ట్ర ప్రగతి, అభివృద్ధి కోసం పాటుపడే వ్యక్తులుగా మనం పరిగణనలోకి తీసుకోవాలి.

1.40 pm (24)

ఈరోజున మనమందరం పంచకావ్యం ఉపయోగించి ప్రకృతి సేద్యానికి ప్రాతినిధ్యం వహిస్తున్న పాలేకర్ లాంటి వాళ్లను మనం ఉపయోగించుకోవలసిన అవసరముంది. నేల తల్లిని నమ్ముకోవాలి. వాళ్లందరికీ మనం అవకాశం ఇవ్వాలి.

కౌలురైతుల విషయానికొస్తే... వ్యవసాయం గురించి మనం మాట్లాడుకునేటప్పుడు కౌలు రైతుల గురించి మనం మాట్లాడుకోకపోతే అది భావ్యం కాదని ఈ సందర్భంగా కౌలు రైతుల గురించి ఒక్క మాటైనా ఈ సభ ద్వారా మంత్రివర్యులకు, పాలకులకు తెలియచేయాలనే బాధ్యతతో కూడిన అంశంగా భావిస్తూ ఈ మాట మాట్లాడుతున్నాను. ఈరోజున వ్యవసాయం మీద 70 శాతం మంది ప్రజలు ఆధారపడితే, వీరిలో మెజారిటీ కౌలు రైతులే ఉన్నారు. వీళ్లు పంట వేసుకుంటున్నారు. ఈ పంటలో ఏదైనా నష్టం జరిగితే, ఎవరికైతే ఆ భూమి మీద హక్కు ఉందో వాళ్లు ఆ కాంపన్సేషన్ తీసుకుంటున్నారు తప్పితే కౌలు రైతుకు దక్కడం లేదు. ఎవరైతే కష్టించి పనిచేస్తున్నాడో, pillar is the tenant గా ఉంటే ఆ పిల్లర్‌కు ఏమీ దొరకడం లేదు. శ్రమ దోపిడీ జరుగుతున్నది. ఈ శ్రమ దోపిడీని అరికట్టాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉందని నేను మనవి చేస్తున్నాను. ఎందుకంటే దున్నే వాడిదే భూమి అని గతంలో అన్నారు. ఇవేళ దున్నేవాడిదే భూమి అనే విషయాన్ని పక్కన బెట్టండి. రైతు శ్రమ పడుతున్నాడు. ఆ శ్రమకు నష్టం జరిగినప్పుడు, ఆ నష్టానికి మనం బాధ్యత తీసుకోవాలి. ఈరోజున పాలకులు ఎంతో ఔదార్యంతో,

ఉన్నతమైన ఆలోచనలతో ఉండే పరిస్థితిని చూస్తున్నాం. గతంలో ఎవరైనా రైతు చనిపోతే ఇస్తున్న లక్షన్నర రూపాయలని ఈరోజు రూ.5లక్షలకు పెంచడం జరిగింది. ఇవేళ రేయింబగళ్లు కష్టపడి, ఆరుగాలం కష్టించి పనిచేసి రాత్రనక, పగలనక, ఎండనక, వాననక, కష్టించి పనిచేసిన కుటుంబానికి యావత్తు శ్రమ దోపిడీ జరుగుతున్నది. ఆ దోపిడీ జరుగకుండా కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వానిది. కౌలు రైతులను రక్షించాల్సిన అవసరముంది. ఈరోజున ఏ కౌలు రైతు కూడా సంతోషంగా లేడు. ఎందుకంటే ఎవరికైతే భూమి ఉందో, ఆ భూమిదారుడు సంతకం పెట్టడు.

మొన్ననే వ్యవసాయ ముఖ్య కార్యదర్శి గారు ఒక మాట చెప్పారు. ఎస్ఎల్బీసీ సమావేశంలో హాజరైన ప్రతినిధులందరూ కౌలు రైతులకు పంటసాగు సర్టిఫికేట్పై ఎటువంటి తనఖాకు నిర్బంధించకుండా పండే పంటను మాత్రమే తనఖాకు చూపిస్తూ కనీసం లక్ష రూపాయల వరకూ బ్యాంకులు రుణ సహాయం అందించవలసిందిగా తీర్మానించడమైనది అని చెప్పడం జరిగింది. దీనిని నేను చాలా గొప్ప విషయంగా భావిస్తున్నాను. ప్రపంచంలో ఈ భారతదేశంలోని 29 రాష్ట్రాల్లో ఏ ఒక్క రాష్ట్రం కూడా ఇలాంటి సాహసం ఇంత వరకూ చేయలేదు. ఇటీవల బిహార్ రాష్ట్ర ఎన్నికల కంటే ముందు అప్పటి ముఖ్యమంత్రి, ఇప్పడు ముఖ్యమంత్రి నితీష్ కుమార్ గారు కూడా ఈ ఆలోచన చేసి అమలు చేయలేకపోయారు. కానీ ఈరోజు ఈ ప్రభుత్వం అమలు చేసే ఒక చిరు ప్రయత్నం చేసినందుకు గాను ముఖ్యమంత్రి గారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఆ రకంగా మనం కౌలు రైతులను కాపాడవలసిన అవసరముంది.

రుణ సహాయం మనం అందించిన విధానం గురించి ఒక్కసారి ఆలోచించాలి. రుణ సహాయాన్ని గొప్పగా అమలు చేసిన విధానాన్ని కూడా ప్రతిపక్షాలు వేరే రకంగా సృష్టించడానికి ఆలోచన చేస్తున్నారు. అధ్యక్షా, ఈ రాష్ట్ర రైతాంగాన్ని కాపాడటానికి ఈ రాష్ట్రంలో రుణ సదుపాయం కలుగచేసే విధానాన్ని అవలంభించాలని కుటుంబరావు కమిటీ లక్ష రూపాయలకు మాత్రమే పరిమితం చేసినా లక్షన్నర రూపాయలివ్వాలి, ఈ రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవాలి అని 2800 కి.మీ.నడచిన నేపథ్యంలో ఆయనకు కలిగిన అనుభవం రైతులు పడిన ఆవేదనను, అర్థం చేసుకున్న ముఖ్యమంత్రిగా లక్షన్నర రూపాయలు కేటాయించారు. ఆ నేపథ్యంలోనే మొదటి విడతగా రూ.3200 కోట్లు విడుదల చేయడమే కాకుండా ఆ తరువాత రెండవ విడతగా రూ.3500 కోట్లు విడుదల చేయడం జరిగింది. రైతులకి న్యాయం చేయాలనే ఉద్దేశంతో రూ.24,000 కోట్ల రుణాలను మాఫీ చేయడం ద్వారా న్యాయం చేసే ఆలోచన ఈ ప్రభుత్వం చేస్తే, దానిని ఈరోజున ఒకరకంగా ప్రతిపక్షం నులక మంచానికి కంతలు వెతికేందుకు ప్రయత్నిస్తున్నట్లుగా ఉన్నది. రైతుకి న్యాయం చేసే ప్రభుత్వాన్ని హర్షించలేకపోతున్న ప్రతిపక్షం ఇది అని నేను చెప్పదలచుకున్నాను.

ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీ ఈరోజున చాలా బ్రహ్మాండంగా ఇస్తున్నది. గతంలో మీరెవరూ చేయలేకపోయారు. గత పది సంవత్సరాల కాలంలో ఇచ్చిన ఇన్‌పుట్ సబ్సిడీ ఎంత, ఇవేళ మనమిచ్చిన ఇన్‌పుట్ సబ్సిడీ ఎంత అన్నది చూస్తే తేడా తెలుస్తుంది. కేంద్రం నుంచి సహాయం తెచ్చుకుంటున్నాం. రాష్ట్రం కూడా రూపాయికి, రూపాయి కలుపుతున్నది. ఆ రకంగా రైతులని ఆదుకోవాలని మనం ప్రయత్నం చేస్తున్నాం. అంతేకాకుండా ఉచితంగా విత్తనాల సరఫరా చేస్తున్నాం. మంచి విత్తనాలను, ఎరువులను కేటాయిస్తున్నాం. అధ్యక్షా, ప్రతిపక్షాలు ఒక్కసారి గుర్తుకు తెచ్చుకోవాలి. వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఎరువులు ఏ రకంగా ఇచ్చారు? రైతు రోడ్డున నిలుచునే పరిస్థితి. రైతు క్యూలో నిలుచునే పరిస్థితి. రైతులు లాఠీ దెబ్బలు తినే పరిస్థితి తెచ్చింది ఎవరిఉ వాళ్లా మేమా? వాళ్ల ఇవేళ రైతులకి ఎక్కడా ఎరువులకు కొరత లేదు. మనం ఎక్కడా కృత్రిమంగా ఎరువులకు కొరత ఏర్పరచడానికి కూడా మనం ఊరుకోవడం లేదు. రైతుకి న్యాయం జరగాలి. రైతుకి రక్షణ విధానాన్ని అవలంబించాలని మనం చూస్తున్నాం. ఎరువులతో పాటు పెస్టిసైడ్స్ విషయంలో గత ప్రభుత్వాల హయాంలో చాలా దుర్మార్గంగా ఉండేది. తమరికి కూడా తెలుసు. వ్యవసాయం మన జిల్లాకు నిలయం. కృత్రిమ రసాయనిక మందులను, పెస్టిసైడ్స్ విషయంలో ఏ రకమైన విధానం అవలంబించారో మీకు తెలుసు. అసలే రసాయనిక ఎరువులను గానీ, రసాయనిక మందులను గానీ, క్రిమి సంహారక మందులను గానీ మనం వాడే విధానం చాలా ఎక్కువగా ఉంది. దీనిమీద వ్యవసాయ విస్తరణాధికారులను మనం ఈరోజు ఒక రీసెర్చ్ ప్రోగ్రామ్ లాగా క్రిమి సంహారక మందులు ఎలాంటివి వాడుతున్నాం, ఏ రకంగా వాడుతున్నాం ఎంతెంత వాడుతున్నామనేది చూడాల్సిన అవసరముంది. పంటలను నష్టపరచుకునే విధంగా, ఎక్స్‌పోర్టుకి పనికి రాని విధంగా మన ఆరోగ్యం చెడిపోయే విధంగా ఈరోజున క్రిమి సంహారక మందులు ఉంటున్నాయి. దీనిమీద ఒక కన్ను వేసి ఉంచాలని ప్రభుత్వానికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. రైతుకి లాభం కలగాలంటే, మంచి పంట పండాలంటే, పండిన పంట అప్ టు ది మార్క్ లాగా ఉండాలంటే విదేశాలకు వెళ్లి వాళ్లు కూడా తినేలాగా ఉండాలంటే, సేంద్రియ వ్యవసాయ విధానాన్ని పెద్ద యెత్తున మనం ఈ రాష్ట్రంలో ముందుకు తీసుకువెళ్లాలంటే కచ్చితంగా ఈ క్రిమిసంహారక మందులను తగ్గించి మిగతా వ్యవహారాన్ని మనం చూడవలసిన అవసరముంది.

ఇదే సందర్భంలో మనం గుర్తు పెట్టుకోవలసింది ఏమిటంటే ఈరోజున మనమందరం ఎన్నో విషయాలను వ్యవసాయంలో చూస్తున్నాం. వీటన్నింటినీ మనం గమనంలోకి తీసుకోవలసిన అవసరముంది. అగ్రికల్చర్‌లో మనం Allied Agricultural Sector ని అభివృద్ధి చేయాలంటే వెటర్నరీ ఆసుపత్రులను బలోపేతం చేయాలి. ఆసుపత్రులున్నాయి గానీ డాక్టర్లు లేరు. డాక్టర్లను నియమించుకోవాలనుకుంటే అసలు వెటర్నరీ ఎడ్యుకేషన్ చేసిన డాక్టర్లు లేరు. వెటర్నరీ డాక్టర్లను పెంపొందించుకునేలాగా మనం వెటర్నరీ ఎడ్యుకేషన్‌ని డెవలప్ చేయాలి. వెయ్యి మంది మానవులను రక్షించడానికి ఎంత మంది డాక్టర్లున్నారంటే మనం ఒకటి నుంచి పది మంది ఉన్నారని చెప్పుకోవచ్చు. కానీ ఇక్కడ ఇన్ని లక్షల ఎకరాలు సేద్యం జరుగుతుంటే, ఇన్ని లక్షల పశువులు ఉంటే, ఇన్ని లక్షలతో కూడిన ఎన్నో

రకాలైన అనుబంధ రంగాలను మనం పెంపొందించుకోవాలంటే దీనికి సంబంధించిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మన దగ్గర ఏముంది? ఈ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేసుకోవడానికి బడ్జెట్‌లో ఎంత మొత్తం కేటాయించాలనే విషయంలో మనం రియలైజ్ కావలసిన అవసరముంది. ఈ సందర్భంలో ముఖ్యమంత్రి గారికి మనవి చేసేదేమంటే ఈ అంశాల మీద దృష్టి కేంద్రీకరించినప్పుడే వ్యవసాయ రంగంలో మనం వేసిన అడుగు నుంచి మరొక అడుగు వేయడానికి మార్గం చూపించిన వాళ్లమవుతామని అందుకనే వెటర్నరీ డాక్టర్లు ఉండాల్సిన అవసరముందని కచ్చితంగా కోరుకుంటున్నాను. ఆర్ అండ్ డి డిపార్ట్‌మెంటును కూడా డెవలప్ చేయాల్సిన అవసరముంది. అదేవిధంగా పశువులు బతకాలంటే ఎంత రైప్ వాటర్ ఉంది, నేషనల్ రైప్ వాటర్ సరిపోతున్నదా, లేదా ఏ రకంగా రైప్ వాటర్‌ని డెవలప్ చేసుకోవాలో చూడాలి. అంతేకాకుండా యాంత్రీకరణ విషయంలో కూడా మనం ఒకసారి ఆలోచన చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం యాంత్రీకరణ ద్వారా వ్యవసాయ విధానాన్ని సాంకేతిక పరంగా డెవలప్ చేసుకోవడానికి చాలా బ్రహ్మాండంగా రూ.118 కోట్లు కేటాయించడమనేది హర్షించదగ్గ విషయమని ఈ సందర్భంగా మీకు మనవి చేస్తున్నాను.

1.50 pm (25)

అంతేకాకుండా ఈరోజు సాగునీటి పరిస్థితి గురించి కూడా ఒక్కసారి మనం ఆలోచించాలి. ఎందుకంటే ఇరిగేషన్‌శాఖా మంత్రిగారు కూడా ఈ సందర్భంలో సభలో ఉన్నారు. వ్యవసాయ రంగం అభివృద్ధి చెందాలంటే వ్యవసాయ రంగం, సాగునీటి రంగం ఈ రెండు రంగాలు కలిసి నడవాల్సిన అవసరం ఉంది. అందుకనే ఈ యొక్క మెగా డ్యామ్స్, మేజర్ డ్యామ్స్, మైనర్ డ్యామ్స్ లేక మైనర్ ఇరిగేషన్ వీటిలో భాగంగా నేను చెప్పేదేమంటే సాగునీటి సంఘాలు, సాగునీటి కాలువలను ఎక్కడైతే రైతు తన భూమిలోనికి నీటిని తీసుకెళ్లే వ్యవహారం ఉందో, దానిని చాలా జాగ్రత్తగా మనం కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. దాని వల్ల వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఆ రకంగా నీటి ప్రవాహాన్ని ఒడిగట్టి మనం పొలంలోకి తీసుకొచ్చినప్పుడే నిజమైన వ్యవసాయానికి ఆ విధమైన అభివృద్ధిని సూచించిన వాళ్లం, శాసించినవాళ్లం అవుతాం. రైతును నిజమైన రాజుగా ఈ దేశానికి వెన్నెముకగా సృష్టించడానికి ప్రభుత్వం తీసుకునే విధానాలు నిర్ణయాత్మకంగా ఆచరణాత్మకంగా ఉండాలని కోరుకుంటూ, ఆ విధానంలో తెలుగుగంగ విషయంలో శివరామ కృష్ణయ్య గారు చేసిన సూచనలను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను. అట్లాగే శ్రీ గుర్రం జాషువ గారు చెబుతారు " వాని రెక్కల కష్టంబు లేని నాడు సస్యరమ పంట పులకింపు సంశయించు" అంటారు. అందుకనే వ్యవసాయం చేసే వ్యక్తుల్ని గౌరవించమని, ఆ గౌరవానికి తగ్గట్లు లాభం వచ్చేలాగా, కళ్లనీళ్లు ఎక్కడా రాలకుండా చూడమని తమరి ద్వారా వ్యవసాయ శాఖా మంత్రిగారిని అదేవిధంగా ముఖ్యమంత్రిగారిని కోరుకుంటూ నాకు ఈ అవకాశమిచ్చిన మీకు ధన్యవాదాలను తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ ః ఈరోజు డిస్కషన్ జరిగిన డిమాండ్లపై సమాధానం మరియు మిగతా డిమాండ్ల పైన చర్చ రేపు కొనసాగుతుంది. ఇప్పుడు Adoption of the reports of the Committee on Privileges and Short Discussion on the Resolution of the House dated 18th December, 2015 on the suspension of the Members in relation to the Member and followed events will be taken up. Now, I request Sri R.Syam Sunder Sivaji to initiate the discussion.

శ్రీ గౌతు శ్యాంసుందర్ శివాజి (పలాస)ః అధ్యక్షా ఈ సమస్య పైన రాష్ట్రమంతా ఉత్కంఠతో ఎదురు చూస్తోంది. ఇది అత్యంత సున్నితమైన సమస్య అని వేరే చెప్పాల్సిన అవసరం లేదు. అయితే ఈ సమస్యకు పరిష్కారం విషయంలో ఇప్పుడు శాసనసభలో తీసుకునే నిర్ణయమే ప్రివెయిల్ అవుతున్నందున ఇది చర్చకు వచ్చే ఒక ప్రత్యేక పరిస్థితి ఏర్పడింది. ఏమైనా స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రముఖుల్ని / న్యాయ నిర్ణేతలను అందులోనూ ఎప్పుడూ మనం ఉదహరించుకునే డా.బాబా సాహె బ్ అంబేడ్కర్ గారి ఆధ్వర్యంలో రాజ్యాంగాన్ని ఏదైతే మనం ఏర్పరచుకున్నామో ఆ రాజ్యాంగానికి లోబడి మూడు వ్యవస్థలు నడుస్తున్నాయి. అవి లెజిస్లేచర్, జుడీషియరీ, ఎగ్జిక్యూటివ్. లెజిస్లేచర్ అయినా జుడీషియరీ అయినా పెద్దది చిన్నది అని కాదు గానీ, కచ్చితంగా అందులో ఎవరి బాధ్యతలేమిటి, ఎవరి విధులేమిటి, అన్నది కూడా స్పష్టంగా చెప్పడం జరిగింది. దానికి లోబడే ఈనాడు భారతీయులందరం మనుగడ సాగిస్తున్నాం. అందులో భాగంగానే, ఇప్పుడు ప్రధానమైన అంశం మన చట్టసభ తీసుకున్న నిర్ణయం, రాజ్యాంగానికి లోబడి తీసుకుందా? రాజ్యాంగ పరిధిని దాటి మనం నిర్ణయం తీసుకున్నామా? అన్నది ఒక్కసారి విశ్లేషించుకోవాల్సిన అవసరం ఉంది. ఈ సందర్భంగా ఆనాటి రాజ్యాంగ నిపుణులు అంబేడ్కర్ గారు రూపొందించిన రాజ్యాంగం అప్పుడు దేశం ప్రశాంతంగా ఉంది కాబట్టి ఆయన రాబోయే కాలాన్ని దూరదృష్టితో అంచనా వేసి, చట్టసభలంటే ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం, 208 రాజ్యాంగ అధికరణ క్రింద చట్టసభల నిబంధనలు, ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం ఏర్పరుచుకునే అవకాశం కల్పించింది. వాళ్లు నిర్దేశించలేదు. ఓవరాల్‌గా సారూప్యత ఉన్నప్పటికీ ప్రతి చట్టసభ నిబంధనలన్నీ ఒకే మాదిరిగా లేవు. ఆ నిబంధనలన్నది మనం తెచ్చుకున్నాం. ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం తెచ్చుకున్నది. సందర్భాన్ని బట్టి ఆ నిబంధనలను సవరించుకోవడం జరుగుతుంది. ఇకపోతే స్పీకర్‌గా మీరు మీ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తిస్తూ నిబంధనలు చక్కగా అమలు చేస్తున్నారు. ఈ నిబంధనలను ఇప్పుడు అతిక్రమించామని వారి తాలుకు వాదన. అయితే నేను మీ పట్ల అంతకు మించి ఈ శాసనసభ పట్ల అదే విధంగా రాజ్యాంగంలో పొందుపరచిన న్యాయ వ్యవస్థ అధికారాల పట్ల పరిపూర్ణమైన విశ్వాసం ఉంచి మాట్లాడుతున్నాననే విషయాన్ని ఈ సందర్భంగా మీకు తేటతెల్లం చేయాల్సిన అవసరం ఉంది.

అయితే ఈ నిబంధనల ప్రకారం, ఉల్లంఘన ప్రకారమే అన్న దాని మీదే వాళ్లు వాదిస్తున్నారు తప్ప మనం ఎక్కడా ఎట్టి పరిస్థితుల్లో రాజ్యాంగాన్ని దాటి వెళ్లడం లేదు. నిబంధనల జోలికి వస్తే చాలా నిబంధనలను మన రూల్స్ బుక్‌లో పొందుపరచాము. అందులో సభ్యుల యొక్క ప్రవర్తనా నియమావళిని

కూడా పొందుపరచాము. పోడియం దగ్గరకు రాకూడదు, స్పీకర్ గారి మీద సభా నాయకుడి మీద, ఆ మాటకొస్తే ఏ శాసనసభ్యుడి మీద కూడా వ్యక్తిగతమైన దూషణలు, ఆరోపణలు చేయకూడదు. ఆరోపణలు వేరు దూషణలు వేరు. దూషణలు కూడా చేయకూడదని స్పష్టంగా మన రూల్స్‌లో నిర్దేశించడం జరిగింది. మన రూల్ అని ఎందుకంటున్నానంటే, మన రూల్‌ని ఒకటి అతిక్రమించి మనమేదో చేశామన్నది ప్రధానంగా వాళ్లు పదే పదే చెబుతున్నారు, కాబట్టి అది చెప్పాల్సిన అవసరం ఉంది. ఈ సందర్భంగా సభ్యుల అవగాహన గురించి, ప్రతిపక్ష సభ్యులు కూడా ఉండి ఉంటే బాగుండేది. ఈ విధమైన చర్చ, ఒక బడ్జెట్ చర్చ, బడ్జెట్లో సూచనలు, బడ్జెట్లో సలహాలు ఏ విధమైన సలహాలు సూచనలు అటు వైపు నుంచి ఉండవు. గతంలో ఇచ్చిన దాఖలాలు కూడా లేవు. ఎంతసేపు బురదజల్లడం తప్ప మరొకటి ఉండేది కాదు. ఇప్పుడు గనుక ఆ శాసనసభ్యులు సభలో ఉండి ఉంటే, మన శాసనసభ ఔన్నత్యానికి సంబంధించి ఒక క్లారిటీ వారికి వచ్చి ఉండేది. ఇక్కడ మనం ప్రస్తావించదలచింది శాసనసభ యొక్క ఔన్నత్యమే. ఇప్పుడు రాజ్యాంగ వయొలేషన్‌కి, మన నిబంధనల వయొలేషన్‌కి మధ్య తేడా ఏమిటనే దానికి ఒక ఉదాహరణ తమరి ద్వారా సభ్యులకు తెలియజెప్పదలచాను.

2.00 PM (26)

ఇప్పుడు కూడా ఆ శాసనసభ్యులు కనుక హౌస్‌లో ఉండి ఉంటే వాళ్లకు కూడా ఈ శాసనసభ యొక్క ఔనత్యానికి సంబంధించి కొంత క్లారిటీ వచ్చి ఉండేది. ఇక్కడ నేను ప్రస్తావించదలచుకున్నది కూడా శాసనసభ యొక్క ఔనత్యమే. ఇప్పుడు రాజ్యాంగ violation కు మన నిబంధన violation కు ఉన్న తేడా కూడా ఏమిటో ఇక్కడ ఒక ఉదాహరణగా మీ ద్వారా ఇక్కడి సభ్యులకు తెలియజెప్పదలిచాను.

రాజ్యాంగంలోని 176వ అధికరణ క్రింద ఒక సభ ఉంటే ఒక సభ, ఉభయ సభలుంటే ఉభయ సభలకు గవర్నర్ గారి ప్రసంగం తప్పనిసరి. అందుకనే మనం ఇప్పుడు మన 14వ శాసనసభను జరుపుకుంటున్నాం. ఈ శాసనసభ 14వది. ఏడవ సిట్టింగ్‌ను మనం ప్రస్తుతం జరుపుకుంటున్నాం. గవర్నర్ గారి ప్రసంగం అనేది తప్పనిసరి. రాజ్యాంగ రీత్యా mandatory. అదికానీ అసంపూర్తిగా ఆగిపోయినా, నిర్వహించుకోకపోయినా, ఆ తరువాత జరిగినటువంటి సభా ప్రొసీడింగ్స్ అన్ని విలువలేనివవుతాయి. అది మీకు తెలియనిది కాదు. కొత్తగా హౌస్‌కు వచ్చిన సభ్యులకు మీ ద్వారా తెలియజేసే ఉద్దేశంతో చెబుతున్నాను. ఎందుకంటే, దీని మీద ప్రతిపక్షసభ్యులు మొన్న అటు మొన్న ఈ జడ్జిమెంట్ వచ్చాక ఇక్కడ మా శాసనసభ్యుల దగ్గర ఒక భయోత్పాతం సృష్టించడానికి, "దీని మీద ఎవరెవరు మాట్లాడతారో, వాళ్ల పని సరి, కోర్టు వాళ్ల పని చెబుతుంది" అని ఏదో ఒక విధంగా కామెంట్స్ చేస్తున్నారు. మనకు ఒక స్పష్టత ఉండాలి. మన అధికారాల పట్ల, మన చట్ట సభల వ్యవస్థ పట్ల స్పష్టత ఉండాలని చెప్పే ప్రయత్నమే నాది.

మరి గవర్నర్ గారి ప్రసంగం తప్పనిసరి. ఈ ప్రతిపక్షం వాళ్లు చేస్తున్న అలజడికి ఎప్పుడైనా గానీ కొంత కోపం తెచ్చుకునో, అసహనం వ్యక్తం చేసో మధ్యలో గాని వెళ్లిపోతే దాని తరువాత ప్రొసీడింగ్సే ఆగిపోతాయి. ఒకవేళ ప్రొసీడింగ్స్ జరిపినా అవి చెల్లవనే విషయాన్ని నేను ఇక్కడ స్పష్టం చేయదలిచాను. అందుకే గవర్నర్ గారు మాట్లాడుతున్నప్పుడు ప్రతిపక్షసభ్యులు ఎంత గొడవ చేస్తున్నా కూడా, ఆ ప్రసంగ ప్రతులను చింపి గాలిలో విసిరివేస్తున్నా సరే, ఆయన తొణకకుండా, బెణకకుండా ప్రసంగాన్ని పూర్తిగా చదివే ప్రయత్నం ఇంతవరకు తప్పనిసరిగా చేస్తున్నారు. అదే గవర్నర్ ప్రసంగాన్ని బయట ఎక్కడైనా పబ్లిక్ ఫంక్షన్‌లో చేస్తే వీళ్లు అలా ప్రవర్తించగలరా? నిబంధనలకు చట్ట సభల్లో ఉన్న అంటే, మన అధికరణలకు ఉన్న పవర్ లేదా శక్తి కారణంగా గవర్నర్ గారు తన ప్రసంగాన్ని పూర్తిచేసే ప్రయత్నం ఇంతవరకు చేస్తూ వచ్చారు. చేశారు కూడా. ఎందుకంటే, అది mandatory కాబట్టి.

అదే విధంగా 212 అధికరణ ప్రకారం మన తాలూకు విధి విధానాలు మనం పూర్తిగా నియంత్రించుకోవచ్చును, నిర్వహించుకోవచ్చును. ఇది కూడా మన రాజ్యాంగం ద్వారా చట్ట సభలకు కల్పించబడినటువంటి ఒక అధికారం. అది మీకు వేరేగా చెప్పనవసరం లేదు. ఏమైనా ఈ సందర్భంగా వాళ్లు ఈ రూల్ 340 అన్నది వైలెట్ చేశారు, వైలెట్ చేశారు అనేదే వాళ్ల యొక్క ఆరోపణ. అయితే, ఈ ఆరోపణ అన్నది అది ఆరోపణ వరకే. ఎందుకంటే, చట్ట సభలను సక్రమంగా నడిపించవల్సిన బాధ్యత మీ మీద ప్రత్యేకంగా ఉన్నదని కూడా నేను ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈ సందర్భంగానే పేజ్ కమిటీ గురించి చెప్పాలి. పేజ్ అనేది ఒక వ్యక్తి పేరు. తమకు కూడా తెలుసు. ఆయన కమిటీ కూడా findings క్లియర్‌గా ఇచ్చింది.

"The Hon'ble Speaker is a part of the House. He draws his powers from the House for the better functioning of the House. Ultimately, he is not the Master of the House, but it's servant".

ఇక్కడ ఇదొక సారి గమనించాలి. మీకు, మీ హోదా ప్రకారం అనేకమైనటువంటి అధికారాలు, Suo motu గా సభ్యులను name చేయొచ్చు, Suo motu గా సభ్యులను సస్పెండ్ చేయొచ్చు. Suo motu గా ఏమైనా చేసే అధికారాలు మీకు సంపూర్ణంగా ఉన్నా కూడా మీరు ఏనాడు అది ఉపయోగించడం లేదు. సభ్యులు హౌస్ తాలూకు మూడ్‌ను బట్టి, హౌస్‌లో తీసుకున్న నిర్ణయాలు అంటే, శాసనసభ నిర్ణయాలు, అంటే ప్రజాస్వామ్యంలో కూడా శాసనసభ అన్నది ఒక భాగస్వామ్యం. అది కూడా తమకు తెలిసిందే. ప్రజాస్వామ్యం, డెమోక్రసీ, ఎన్నికలు అన్నప్పుడు బయటి వ్యవహారాల గురించి ఒకసారి ఆలోచిస్తే, అందరం ఆ ఎన్నికల్లోనే నెగ్గి ఇక్కడకు వచ్చాం. ఇందులో కొంత మంది ఎక్కువ మెజారిటీతో నెగ్గొచ్చు, కొంత మంది తక్కువ మెజారిటీతో నెగ్గొచ్చు. for example, ఒక పార్లమెంట్ స్థానంలో అనకాపల్లి గానీ లేదా విశాఖపట్టణం పార్లమెంట్ స్థానం ఎన్నికల్లోనో తొమ్మిది ఓట్లతో కూడా ఆనాడు కొణతల రామకృష్ణ గారు నెగ్గిన విషయాన్ని కూడా ఇక్కడ ప్రస్తావించదలిచాను. ఆ ఎలక్షన్ విషయం ఇక్కడ ఇప్పుడు ఎందుకు

అంటే, ఇక్కడ కూడా తమరు మెజారిటీ సభ్యుల నిర్ణయాన్ని, ఒక విధంగా చెప్పాలంటే మీకు అంతులేని అధికారాలున్నప్పటికి కూడా మీరు మెజారిటీ నిర్ణయాల సభ్యుల తాలూకు మనోభావాలను దృష్టిలో పెట్టుకుని, వాళ్ల అభిప్రాయం మేరకు వాళ్లు ఏదైతే ఇక్కడ ప్రస్తావిస్తారో, వారు ఏదైతే ఇక్కడ మూవ్ చేస్తారో దాన్ని కూడా తప్పనిసరిగా విధిగా వీరు ఫాలో అవ్వవల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా మీకు చెబుతున్నాను.

ఇక్కడ కౌల్ అండ్ షక్దర్ పుస్తకం గురించి చెప్పాలి. ఒక విధంగా నాకు అనిపిస్తున్నది ఏమిటంటే, కౌల్ అండ్ షక్దర్ పుస్తకం అనేది ఎప్పుడు కూడా నేను చదువలేదు. మొన్న కూడా తమరి మీద ప్రతిపక్షంవాళ్లు అవిశ్వాసం మూవ్ చేసినప్పుడు మా సభ్యుడు ఈ కౌల్ అండ్ షక్దర్ పుస్తకాన్ని పట్టుకుని "ఈ పేరా చదువు శివాజి" అని అన్నారు. ఆ పుస్తకం తెస్తుంటే, "ఏంటి శివాజి, నీవు కూడా కౌల్ అండ్ షక్దర్ పుస్తకం పట్టుకుని వచ్చావ్" అని కూడా కామెంట్ చేశారు. కానీ అది తెచ్చి ఇక్కడే ఉంచి, నేను చెప్పదలచుకున్నది చెప్పాను. అయితే, ఇక్కడ మనం నియమ నిబంధనల గురించి ప్రధానంగా మాట్లాడుతున్నాం. మన సభ యొక్క ఔచిత్యాన్ని గురించి మనం మాట్లాడుతున్నాం కాబట్టి, సభ ఔచిత్యం చూస్తే, కౌల్ అండ్ షక్దర్ పుస్తకంలో దాని గురించి పొందుపరచబడి ఉందంటున్నారు. ఒక విధంగా నా వ్యక్తిగత అభిప్రాయం కూడా సభ ఔచిత్యాన్ని పెంపొందించాలన్నదే. దాంట్లో చాలా ఉన్నాయి. అంటే, నా అనుభవంతో వాటిని చదువుతుంటే, నేను విన్నాను. నేను అత్యంత చిరకాలం సన్నిహితంగా మెలిగిన కీర్తిశేషులు శ్రీ కె.ఎర్రన్నాయుడు గారు కూడా రూల్స్‌కు సంబంధించిన పుస్తకాలు చదివి thorough గా ఉండేవారు. కౌల్ అండ్ షక్దర్ పుస్తకం మనకు ఒక గైడ్ లాంటిది. అంటే పాఠ్యాంశం పుస్తకం వేరేగా ఉంటుంది. దానికి గైడ్ వేరేగా ఉంటుంది. అందులోనే అనేక అంశాలు, అనేక సందర్భాలను ఉటంకించి ఆయన తెలియజేశారు. దాని ప్రకారం ఒకసారి చూసుకుంటే మనకు తెలుస్తుంది. ఈ 231 అధికరణ కౌల్ అండ్ షక్దర్ 5th Edition ను మనం ఈనాడు ఫాలో అవుతున్నాం.

"Each House has the power to punish its members for disorderly conduct and other contempt's committed in the House while it is in sitting. This power is vested in the House by virtue of its right to exclusive cognizance of matters arising within the House and “to regulate its own internal concerns”.

ఇక్కడ మనం ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకోవాలి. ప్రత్యేకంగా indiscipline విషయంలోనే సభను నియంత్రించడానికి ఇది మనకు అనేక సందర్భాల్లో ఉపయోగపడుతుంది. ఈవిధంగా కోర్టు వర్సస్ శాసనసభ వ్యవహారాల మీద భారత దేశం మొత్తం మీద అనేక రాష్ట్రాల్లో అనేక సంఘటనలు జరిగినప్పటికి ఆయా కోర్టుల తాలూకు జడ్జిమెంట్లు అనేకం ఉన్నప్పటికి కూడా వాటి జోలికి నేను పోదలచుకోలేదు. ఎందుకంటే, అది ప్రభుత్వం తరఫున గానీ, శాసనసభ తరఫున గానీ అడ్వకేట్లు ఆయా కోర్టుల్లో వినిపించాల్సిన అంశాలు, ఆ తీర్పులు. ఆ తీర్పులన్నది నేను ఇక్కడ చెప్పదలచుకోలేదు. ఆ విధంగా అనేక ఉదాహరణలు కోర్టువి కూడా వ్రాసుకుని వచ్చినప్పటికి ప్రస్తావించడం ఇది సందర్భం కాదు. అయితే,

మనముందు ప్రస్తుతం ఉన్న కేసు విషయాన్ని చూసుకుంటే, 'In this case the members as well as the entire House supported the suspension of the member on the ground of her proven misbehavior, therefore, the House is bound to support its justified stand".

2.10PM (27)

అలాగే ఈ విషయంలోనే ఇంకనూ తమకున్న అధికారం మీకు తెలిసిందే. ఇక్కడ ఒక ప్రత్యేకత ఉంది. ఆమె శాసనసభ్యురాలిగా అసెంబ్లీకి ఎన్నికైనప్పటి నుంచి కూడా ఇప్పటి వరకు జరిగిన ఏడు సమావేశాలలోను ఆమె ఏనాడైనా ప్రజల గురించి ప్రజా సమస్యల గురించి కాని, ప్రభుత్వ విధానాల గురించి కాని మాట్లాడలేదు. ఆమెది మొత్తం ఒకే ఒక అజెండా వెల్‌లోకి రావడం, వెల్‌లోనే ఆమె ప్రవర్తన... ఈరోజు ఒక ప్రత్యేక పరిస్థితుల్లో కావచ్చు, రొటీన్‌గానూ కావచ్చు, ప్రివిలేజ్ కమిటీ రిపోర్టు సభముందు ఉంచారు. ఆమె వెల్‌లోకి వచ్చి ఆమె హావభావాలు, బాడీ లాంగ్వేజ్ ప్రదర్శించడం ప్రత్యక్షంగా చూశాం. నేను ఇక్కడే కూర్చున్నందుకు ఒక ప్రక్క నా అదృష్టం అనుకోవాలో, వెల్‌లో మా ముందు జరుగుతున్న దురదృష్టకర వ్యవహారాలు అనుకోవచ్చో నేను చెప్పలేకపోతున్నాను. శాసనసభతో నాకు సుదీర్ఘ అనుభవం ఉందని నేను మొన్న చెప్పాను. గతంలో ఎప్పుడూ చూడని విధంగా, ఎక్కడా కనీవినీ ఎరుగని విధంగా జరుగుతున్న పరిస్థితులు చూశాం, అందులోనూ ఆమె బాడీ లాంగ్వేజ్ చూశాం. మైక్ క్యాచ్ చేసినటువంటి ఆమె మాటల్ని ఈరోజు ప్రివిలేజ్ కమిటీ ఏదైతే రిపోర్టును సభముందు ఉంచిందో ఆ రిపోర్టులో పొందుపరచిన మేరకు సభలో ఆమె ప్రవర్తన కాని మాట్లాడిన మాటలు కాని, ఉపయోగించిన భాష కాని సభ్యసమాజంలో ఎవరూ హర్షించేది కాదు అందరూ అసహ్యించుకునే స్థాయిలోనే ఉన్నాయి. సభలో ఉంచిన ఆ రిపోర్టును తమ అనుమతి పొంది చదవచ్చు కానీ, చదవడానికి కూడా నోరురాని పదజాలం ఆమె ఇక్కడ వాడారు.

ఆ పదజాలం ఎవరిమీద వాడారు అధ్యక్షా? తమమీద, సభా నాయకునిమీద, ఇతర సభ్యులమీద వాడారు. పరాకాష్ట అంటే ఎంతటి పరాకాష్టో చెప్పలేనంత పరాకాష్టకు వెళ్లిపోయి అటువంటి పదజాలం ఉపయోగించడం జరిగింది. ఆరోజు హడావిడిలో మేము సరిగా వినలేక పోయి, ఇప్పుడు చదువుకునే కర్మ మాకు పట్టింది. అవన్నీ నిబంధనల అతిక్రమణలు కావా అధ్యక్షా? అందుకే నేను అన్నాను. ఇంకొకచోట గవర్నర్ ప్రసంగం జరిగితే వారు వెళ్లి ఈవిధమైన గొడవ చేయగలరా అని అన్నాను. అలా చేస్తే వెంటనే వారికి అలవాటైన స్థానానికే పంపిస్తారు. నేను పరోక్షంగా చెబుతున్నాను. నేను ప్రత్యక్షంగా అనే మనిషిని కాను కాబట్టి.

ఇంకొక విషయం కూడా మీరు క్లారిఫై చేయాలి. (Subject to correction) నేను మన కేసును ఉటంకించి చెప్పడం లేదు, ఇతర కేసుకు సంబంధించి, అలాగే కోర్టు ఆదేశాలు పాటించకపోతే ఏవిధంగా కోర్టు దిక్కరణ కేసులుంటాయో, అలాగే చట్టసభల్లో చట్టసభ దిక్కారం కేసు ఉంటుందా లేదా అనేది క్లారిఫికేషన్ కావాలి. నాకు ఉన్న అవగాహన మేరకు మిమ్మల్ని ఛాలెంజ్ చేసి బయటకు ఎక్కడకన్నా వెళ్లడం

అనేది సభ ధిక్కారం కిందకే వస్తుందనేది నా వ్యక్తిగత అభిప్రాయం. వ్యక్తిగత అభిప్రాయం ఎందుకు అంటున్నానంటే ఆ రూల్ తమరు చెప్పాలి. అధ్యక్షా, ఇక అధికరణ 105 అన్నది కేంద్రానిది, రాష్ట్ర శాసనసభ విషయానికి వస్తే 194. దీనిప్రకారం చూసుకుంటే మనకున్న అధికారాల విషయంలో మనము ఎవరమూ ఎటువంటి సందేహం పెట్టుకోవల్సిన అవసరం లేదు. అంటే నేను మిమ్మల్ని క్రోడీకరించడం లేదు. సహచర శాసనసభ్యులకు తమద్వారా చెప్పే ప్రయత్నమే. ఆ అంశంలో మాత్రం నిర్వివాదాంశంగా ఆనాడు రాజ్యాంగం రచించిన పుణ్యాత్ములు దూర చూపుతో శాసనసభ్యులకు కూడా హక్కులు కల్పించారు. ఈ విషయంలో అనేక దఫాలుగా సభ్యులకు అవగాహన కల్పిస్తున్నారు. మొన్న కూడా కామన్‌వెల్త్ పార్లమెంటరీ సమావేశాలకు తమరు కూడా విచ్చేశారు. నాకున్న సమాచారం ప్రకారం 1965వ సంవత్సరం జనవరి 11,12 తేదీలలో ఒకసారి ఇటువంటిది బొంబాయిలో స్పీకర్స్ అంటే Presiding officers సమావేశంలో కూడా ఒక తీర్మానం చేశారు. సభాహక్కులకు సంబంధించి ఆ తీర్మానం చేశారు. ఆ తీర్మానం కూడా Constitutionలో పొందుపరచిన ఇతర అధికరణలతోపాటు సమానమైనది అని కూడా ఆనాటి Presiding officers సమావేశంలో చెప్పడం జరిగింది.

మన విధివిధానాల్ని మనమే ఏర్పాటు చెసుకోవచ్చని ఇంతకు మునుపే నేను చెప్పాను. నిబంధనల్ని ఉల్లంఘించినప్పుడు కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో మీరు జోక్యం చేసుకోవచ్చు. సభ నిర్ణయం అంటే సభలో మెజారిటీ సభ్యుల నిర్ణయమే అంతిమ నిర్ణయం అని కూడా ఈ సందర్భంగా మీద్వారా తెలియజేస్తున్నాను. ముఖ్యంగా ఇంతకు మునుపు నేను ప్రత్యేకించి చెప్పినట్లుగా, సభా గౌరవాన్ని దిగజార్చే పరిస్థితులు ఏర్పడినప్పుడు మాత్రం మీరు తప్పనిసరిగా జోక్యం చేసుకోవడంలో సభ అంగీకారం తెలిపినప్పుడు ఎటువంటి తప్పు లేదని, ఎటువంటి పొరపాటుకు అవకాశం లేదని నేను స్పష్టం చేయదలిచాను. మన పరిధిలోనే, సభ శాసనసభ్యులను అభిశంసిస్తే, శాసనసభ్యులు తిరిగి మీవద్దకే వచ్చి మిమ్మల్ని వేడుకునే అవకాశం ఉంది. అంటే మామీద వేసిన శిక్ష విషయంలో గాని, మామీద మీరు చేసిన అభిశంసన విషయంలో గాని ఏదైనా జరిగినప్పుడు అది పునఃపరిశీలించవలసిందిగా మిమ్మల్ని మేము వేడుకోవచ్చు. జరిగిన దానికి మేము తమకు క్షమాపణ చెప్పుకోవచ్చు. మీ ఆదేశాల్ని మేము పాటించాలి. అటువంటి అవకాశాలన్నీ ఆమె గారికి ఉన్నప్పటికీ కూడా విపరీతమైన మనస్తత్వంతో వ్యవహరించే వ్యక్తిగా ఆమె ఉంది. ఇక్కడెలాగో, బయట ఆమె ఇంతకన్నా ఘోరంగా, దీనితో సమానంగానే బయట ప్రెస్, మీడియా ముందు వ్యవహరిస్తున్న తీరును కూడా ఈ సందర్భంగా తమకు చెప్పదలిచాను.

ఈ సభను నియంత్రించేటప్పుడు సభాపతి గారు అనేక సందర్భాలలో అనేక నిర్ణయాలు తీసుకుంటారు. ఉదాహరణకు ప్రస్తుత శాసనసభా వ్యవహారాల మంత్రి వర్యులు రామకృష్ణుడు గారు సభాపతిగా పనిచేసిన కాలంలో ఆయన ఒక రెడ్‌టేప్‌ను ఇక్కడ పెట్టించారు ఆ రెడ్‌టేప్‌ను ఎవరన్నా దాటివస్తే, వారిని ప్రత్యేకంగా ప్రస్తావించవలసిన అవసరం లేదు. They are deemed to be suspended. అది కొంతకాలం నడిచింది. తరువాత అది కూడా కాలగర్భంలో కలిసిపోయింది. ఇప్పుడు

కూడా మీరు ప్రతి సమావేశంలోనూ, ఇంచుమించు వాళ్లున్న ప్రతిరోజు కూడా అనేక సందర్భాల్లో వారికి చెబుతున్నారు, ఆ తర్వాత కూడా ప్రకటిస్తున్నారు, వెల్‌లోకి రాకూడదని. వెల్‌లోకి వస్తే చర్యలు తీసుకుంటామని చెబుతున్నా కూడా లెక్కచెయ్యకుండా వ్యవహరిస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో మనం తీసుకునే నిర్ణయం ముఖ్యంగా మెజారిటీ సభ్యుల అభిప్రాయం ప్రకారం, ప్రజాస్వామ్య బద్ధంగా, రాజ్యాంగం ప్రకారం, మనకు కల్పించిన, మన అధికారాలను బట్టి తీసుకునే నిర్ణయానికి మనం కట్టుబడి ఉండాలి. అందులో నాకు ఎటువంటి సందేహం లేదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఆమె వలన దూషింపబడిన వ్యక్తులు అటు అనిత గారు గాని, ఇటు అచ్చెన్నాయుడు గారు గాని, వీరందరూ వాళ్లకు జరిగినటువంటి పరిస్థితుల్ని బట్టి వారు కోర్టుకు వెళ్లలేదే? కోర్టుకు వెళితే తీసుకుంటారా అధ్యక్షా?

2.20 pm (28)

అది మీద్వారా Privilege Committee కే move చేశారు. ఎందుకంటే ఇక్కడ జరగరానిది, మీ సమక్షంలోనే, అందరి సమక్షంలోనే జరిగింది కాబట్టి. అంటే, విధివిధానాలంటే గౌరవం లేకుండా ఆవిధంగా అన్నదని ఆమెకు తెలిసినప్పటికీ కూడా, ఒక విధంగా చెప్పాలంటే, అహంకారపూరితమైన, అంటే "యథా రాజ– తథా ప్రజ" అన్న ఉపమానం మనకుంది. కాబట్టి, వాళ్ల నాయకుడికి ఎన్ని లక్షణాలున్నాయో, ఆవిడకు అంతకు మించే ఉన్నాయని నాకు అనిపిస్తోంది.

అయితే అధ్యక్షా, చట్ట సభలలో హుందాగా ప్రవర్తించాలి. ఇదిగోండి, ఇప్పుడు ప్రశాంతంగా సభ జరుగుతోంది, బడ్జెట్ మీద జరుగుతోంది, సహచర శాసనసభ్యులు మంత్రివర్యులకు సూచనలు చేస్తున్నారు. చట్ట సభ అన్నది నాకు చాలా కాలం తర్వాత ఈరోజు ఎందుకో నాకు చాలా ఆనందంగా ఉంది. చట్ట సభ అంటే చట్ట సభలాగే ఈరోజు జరుగుతోంది. మరి ప్రతిపక్ష సభ్యులు రాకపోవడమనేది వాళ్ల దురదృష్టకరం. గతంలో ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వానికి సపోర్ట్ చేసిన సందర్భాలు, వ్యతిరేకించిన సందర్భాలు కూడా ఉన్నాయి.

చిట్ట చివరిగా నేను మీకు తెలియజేసుకోవలసింది ఏమిటంటే, మొన్న ఒక సందర్భంగా, అవకాశాలు రావడం లేదు, అవకాశాలు ఇవ్వడం లేదని చెప్పి మీమీద అవిశ్వాస తీర్మానం పెట్టినప్పుడు, వాళ్లు ప్రస్తావించిన దానికి గౌరవ శాసనసభా వ్యవహారాల శాఖా మంత్రిగారు సభలో సభా నాయకుడికి ఎంత సమయం కేటాయించారు, అదేవిధంగా ప్రతిపక్ష నాయకుడికి ఎంత సమయం కేటాయించారనేది ఒక లెక్క చెప్పారు. మరొక లెక్క కూడా ఇక్కడ అవసరమే. అది కూడా మరి సమంజసమో, అసమంజసమో అన్నది మీరే నిర్ణయించండి. అది కూడా ప్రకటించాలి. వారు మొత్తం శాసనసభ కాలంలో వాళ్లు సీట్లలో

కూర్చున్న సమయం ఎంత, పోడియం ముందు, మీ ముందు ధర్నాలు చేసి, అల్లర్లు సృష్టించిన సమయం కూడా ప్రజలకు వెళ్లవలసిన అవసరముంది. ఇక్కడ వాళ్ల సీట్లలో కంటే వాళ్ల నాయకుడి యొక్క సూచనల మేరకు వాళ్లు పోడియంలోనే ఎక్కువసేపు కూర్చుంటున్నారన్నది నా తాలూకు అభిప్రాయం. అది మన రికార్డ్స్‌లో ఉంటుంది. కాబట్టి దయచేసి అది కూడా బయటికి తీయాలి. ఇంత జరిగినా, శ్రీమతి రోజాగారి మీద ప్రత్యేకమైన పరిస్థితిల్లో ఒక శిక్ష పడినా, మళ్లీ మొన్న మొన్న ఆమె ప్రవర్తన కళ్ల ముందే చూశాము. నిజంగా అది చాలా బాధాకరం. మీరెలా అక్కడ కూర్చొని ఓర్చుకుంటున్నారో! మీ విషయంలో చెబుతున్నప్పుడు ఆ ఛైర్‌కు ఉన్న విలువను చెబుతూ పూర్వ కాలం అన్నాను గానీ, అప్పుడు రాజుగారి పేరు చెప్పలేదు. విక్రమాదిత్యుడు అనే మహారాజు, చక్రవర్తి కాలంలో వాస్తవంగా జరిగింది. ఆయన సింహాసనం మీద కూర్చొని అనేక తీర్పులు ఇచ్చారు. ఆ సింహాసనం లాంటిదే మీరు కూర్చున్న ఈ సింహాసనం కూడా. అటువంటిది మీరు కూడా ఎలా ఓర్చుకుంటున్నారో మాకైతే అర్థంగాని విషయం. ఏదైనా ఈ విషయంలోనే మన సభకు, అత్యున్నతమైన మన సభా గౌరవాన్ని నిలబెట్టవలసిన బాధ్యత ఇటు శాసనసభ్యులుగా మాకు, అటు స్పీకర్‌గా మీమీద ఉందని తెలియజెప్తూ , ఈ చెప్పుకునే అవకాశాన్ని కల్పించినందుకు మీకు ధన్యవాదాలు చెబుతూ సెలవు తీసుకొంటున్నాను.

మిస్టర్ స్పీకర్ఃబొండా ఉమా మహేశ్వరరావుగారు.

(ఈ సందర్భంలో శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

Minister for Legislative Affairs.

శ్రీ యనమల రామకృష్ణుడు (ఆర్థిక మరియు శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి ఃఅధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా నేను స్పీకర్‌గా ఉన్నప్పుడు red tape ను పెట్టడం జరిగింది. ఎందుచేతంటే అప్పుడు మాటిమాటికి Motion move చేయవలసి వస్తుందనే ఉద్దేశంతో, అస్తమానం పోడియం వద్దకు వస్తున్నారనే ఉద్దేశంతో స్పీకర్‌గా నేనొక decision తీసుకుని red tape ను పెట్టాను. Red tape ను ఎవరు దాటితే వాళ్లు automatic గా suspend అవుతారు. Motion కూడా move చేయవలసిన అవసరం లేదు. సరే, సభ్యులు మాట్లాడుతూ, కాలగర్భంలో కలిసిపోయిందని మాట్లాడారు. అందుకే నేను లేచి మాట్లాడుతున్నాను. అది కాలగర్భంలో కలిసిపోలేదు. అట్లాగే దాదాపు one week maintain చేశాను. One week maintain చేసిన తర్వాత all Floor Leaders నా దగ్గరకు వచ్చి, మీ red tape అనేది మాకు అవమానంగా ఉంది, ఆ red tape తీసేయండి, మేం రూల్స్ పాటిస్తామని చెప్పారు. ఆరోజున reasonable Opposition Leaders ఉన్నారు. రూల్స్‌కి కట్టుబడేవిధంగా Opposition Leaders ఉన్నారు. కాబట్టి, ఎవరైతే Opposition Leaders, Floor Leaders ఉన్నారో, వాళ్లందరూ వచ్చిన తర్వాత మాకు red tape ఉంటే బాగుండట్లేదు అని చెప్పారు. ఇది ఒకప్పుడు House

of Commons లో ఉండేది. అందుచేత ఇక్కడ కూడా పెట్టుకున్నాం. అందుచేత ప్రతిపక్ష నాయకులు ఇంకా ఎవరైతే, Floor Leaders, Group Leaders ఉన్నారో, వాళ్ల request మేరకే ఆ red tape తీయడం జరిగింది తప్ప, కాలగర్భంలో కలిసిపోలేదు.

మిస్టర్ స్పీకర్ః బొండా ఉమా మహేశ్వరరావుగారు.

శ్రీ బొండా ఉమా మహేశ్వరరావు (విజయవాడ సెంట్రల్)ః ధన్యవాదాలు అధ్యక్షా. మొన్న తేదిః18.12.2015 న ఈ సభలో జరిగిన సంఘటనలు చాలా దురదృష్టకరం. ఆరోజు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు శ్రీమతి ఆర్.కె.రోజాగారు గాని, శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (కొడాలి నానిగారు) గాని, శ్రీ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిగారు గాని, అలాగే శ్రీ జ్యోతుల నెహ్రూగారు గాని, శ్రీ చెవిరెడ్డి భాస్కరరెడ్డిగారు గాని, ఈ సభా గౌరవాన్ని మంట కలిపేటట్టుగా, సభ్య సమాజం దృష్టిలో ఈ సభ గౌరవం తగ్గేటట్లుగా వాళ్లు ప్రవర్తించిన తీరు, ముఖ్యంగా శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (కొడాలి నానిగారు) గాని, శ్రీమతి ఆర్.కె. రోజాగారైతే స్వయానా తన తోటి మహిళ గురించి ఎందుకంటే మహిళలకు ఈ భారత సమాజంలో అత్యంత గౌరవం ఇచ్చే సంస్కృతి, సంప్రదాయాల మధ్య పెరిగిన వ్యక్తులం మనం. ఒక మహిళ అయి ఉండి, తన సోదరిలాగ చూసుకున్న మరొక మహిళని అకారణంగా, చాలా అసభ్యకర పదజాలంతో దూషించిన తీరు, సభ్య మహిళా ప్రపంచం మొత్తం కూడా చూసి నివ్వెరపోయింది. ఆరోజున ఎంత ఇదిగా అనుకున్నారంటే అధ్యక్షా, ఇలాంటి మహిళలు కూడా బయట ఉంటారా, ఇలాంటి మహిళలను మనం చూస్తామా అనుకున్నారు. ఎంతో అత్యున్నతమైనటువంటి శాసనసభ మనది. ఈ అత్యున్నతమైన శాసనసభలో, చట్ట సభల్లో, ఈవిధంగా vulgar language ని వాడటం గాని, సభ్య మహిళా లోకం మొత్తం నివ్వెరపోయేటటువంటి వ్యాఖ్యల్ని ఆమె ఆరోజు మాట్లాడటం, దానిమీద శాసనసభా వ్యవహారాల శాఖా మంత్రి గౌరవనీయులు శ్రీ యనమల రామకృష్ణుడుగారు ఆరోజు సభ ద్వారా ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇవాళ చాలా కీలకమైన ఈ బడ్జెట్ సమావేశాలలో ప్రభుత్వం ఒక్క నిమిషం సమయాన్ని కూడా వృథా చేయకుండా, అటు వ్యవసాయం మీద, ఇటు అభివృద్ధి మీద, ఒకవైపు రాజధాని నిర్మాణం మీద, మరో వైపు సంక్షేమ పథకాలు, అలాగే బడ్జెట్ కేటాయింపుల మీద చర్చ జరుగుతున్నది. ఈ బడ్జెట్ సమావేశాలు అన్నవి అత్యంత కీలకమైన సమావేశాలు, ఈ రాష్ట్రానికి ఉపయోగపడే ఇలాంటి సమావేశాలలో ప్రతిపక్షం అకారణంగా..... అసలు వాళ్లు ఎందుకు ఈ విధంగా చేస్తున్నారో అర్థంగాని పరిస్థితిలో, గత బడ్జెట్ సమావేశాలలో ఒక ఆదర్శవంతమైన చర్చ జరగనీయకుండా ఆరోజున ప్రతిపక్ష పార్టీగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విఫలం చెందింది. మళ్లీ ఈ సమావేశాలలో కూడా నాలుగు రోజులు కేవలం శ్రీమతి ఆర్.కె.రోజా గారు తన సోదరి అని శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారు ఏదైతే మాట్లాడుతున్నారో, ఆ రోజాగారి గురించి నాలుగు రోజులు విలువైన సభా సమయాన్ని వృథా చేశారు. తొలి మూడు రోజులేమో ఈ తీర్పు మీద గాని, లేక శ్రీమతి

ఆర్.కె. రోజాగారి సస్పెన్షన్ వ్యవహారం మీద చర్చ పెట్టాలని పట్టు పట్టిన తరువాత నిబంధనల ననుసరించి చర్చకు అనుమతిస్తామని స్పష్టంగా ఆరోజు మీరు తెలియజేశారు. ఆ మేరకు ఈరోజు (గౌరవ సభాపతినుద్దేశించి) మీరు పోస్ట్ చేశారు. తీరా చర్చకు పోస్ట్ చేసేనాటికి మరి ఎందుకు వాళ్లు ఈ సభలో లేకుండా పోయారో, వాళ్లకీ అర్థం కాని, ప్రజలకీ అర్థంగాని పరిస్థితిలో జగన్మోహన్‌రెడ్డిగారు మాత్రం ఈ సభా సమయాన్ని వృథా చేసిన విషయంలో ప్రజలకు క్షమాపణ చెప్పాల్సిన అవసరం ఉంటుంది, ప్రజలకు జవాబు చెప్పాల్సిన అవసరం ఉంది. ఈ నాలుగు రోజులు శ్రీమతి ఆర్.కె. రోజాగారి వ్యవహారం మీద ఈ సభా సమయాన్ని వృథా చేయడమే కాకుండా, ప్రభుత్వం మీద, స్పీకర్‌గారి మీద అవిశ్వాస తీర్మానం పెట్టారు. అంటే అనేక రకాలుగా ఈ సభా సమయాన్ని ఏదో విధంగా వృథా చెయ్యాలన్న ఆలోచనతోనే ప్రతిపక్షం ఉపయోగించుకుంది. పాలక పక్షం అయిన మేము మాత్రం మా నాయకుడు చంద్రబాబునాయుడుగారి నాయకత్వంలో అనుక్షణం ఈ రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమం, అభివృద్ధి, ఉపాధి, డెవలప్‌మెంట్ మీద దృష్టి పెట్టి, ప్రతీ నిమిషం కూడా సద్వినియోగం చేశాము. ఇవాళ చాలా కీలకమైన ఈ సమావేశాల్ని నిర్వీర్యం చేశారు. ఇవాళ సమాజంలో మన చట్ట సభలకు ఒక అత్యున్నతమైన గౌరవం ఉంది.

2.30pm (29)

దేవాలయంగా భావించే ఈ చట్టసభలో ఏ విధంగా ప్రవర్తిస్తున్నామనేది వాళ్ళు కూడా ఒకసారి అర్థం చేసుకోవలసిన అవసరముంది. ఈ దేవాలయంలో వాడే భాష గానీ, ప్రవర్తించే తీరు గానీ, ఇక్కడున్నటువంటి 175 మంది శాసనసభ్యులు మాత్రమే చూడడం కాదు, కోట్ల మంది live telecast ద్వారా observe చేస్తున్నారు. ఈరోజు ప్రివిలేజ్ కమిటీ విచారణ నివేదికను చైర్మన్ గారు సభకు దాఖలు చేశారు. మాకందరికీ కాపీలు వచ్చాయి. ఇందాక సభ్యులు శివాజీ గారు చెప్పినట్లుగా ఆ భాషను ఉచ్చరించాలంటేనే అసహ్యంగా ఉంది. ఎవ్వరూ కూడా మాట్లాడనటువంటి భాషను వాళ్ళు మాట్లాడడం చాలా దారుణం. రోజా గారికి అలాంటి మాటలు మాట్లాడడానికి నోరు ఎలా వచ్చిందో కూడా అర్థం కాని పరిస్థితి. కొడాలి నాని గారు గానీ, చెవిరెడ్డి భాస్కర రెడ్డి గారు గానీ, శ్రీధర్ రెడ్డి గారు గానీ... ఆఖరికి సీనియర్ శాసనసభ్యులైనటువంటి జ్యోతుల నెహ్రూ గారు కూడా, సభ విలువలు మంటగలిసేట్లుగా ఆయన మాట్లాడిన భాష కూడా చాలా దురదృష్టకరం.

అధ్యక్షా, చట్టసభల పవిత్రతను అందరమూ కాపాడాలి. స్పీకర్ గారు అయినటువంటి మీ మీద అనుచిత వ్యాఖ్యలు చేయడం గానీ, సాక్షాత్తూ ప్రతిపక్ష నాయకుడు 'ఇది కౌరవ సభ, కౌరవ సభ' అని మాట్లాడారు. పతాక శీర్షికలో ఒక పేపర్‌లో వచ్చాయి. అలాగే, సాక్షాత్తూ మిమ్మల్ని కూడా 'స్పీకరా, టీడీపీ ఎమ్మెల్యేనా' అని అంటే, ఆ చైర్‌లో కూర్చున్నటువంటి వ్యక్తులు, అన్ని పార్టీలకూ అతీతంగా ఈ సభ గౌరవాన్ని కాపాడేట్లుగా మీరు నిరంతరమూ, ఓపికతో ఎన్ని సంఘటనలు జరిగినా సరే, ఆఖరుకి మీమీద

కూడా అలా మాట్లాడినా భరించినటువంటి పరిస్థితుల్లో మీరు ఈ సభను నడుపుతూ ఉంటే, ప్రతిపక్ష నాయకుడిగా జగన్మోహన రెడ్డి గారు వారి సభ్యులతో గానీ, సభలో ఆయన మాట్లాడే విధానం గానీ... ఈరోజు సభతో పాటు 5 కోట్ల మంది తెలుగు ప్రజలందరూ గమనిస్తున్నారు.

అధ్యక్షా, ఈ నాలుగు రోజుల నుంచీ చాలా వ్యాఖ్యలు చేశారు. కోర్టు తీర్పు వచ్చినా ఈ సభ వ్యవహరించే తీరు బాగాలేదనీ... దాన్ని అనేక రకాలుగా మాట్లాడుతున్నారు. ఈ సభకు ఉన్నటువంటి హక్కులను కూడా మనం ఒకసారి గుర్తు తెచ్చుకొని ఆలోచించుకోవాలి. రాజ్యాంగంలో, అత్యున్నతంగా మనం గౌరవించే మన భారత రాజ్యాంగ వ్యవస్థలో ఈ సభకి ఆర్టికల్–212 ద్వారా ప్రత్యేకమైన హక్కులు, ప్రత్యేకమైన బాధ్యతలు ఈ సభకి కల్పించడం జరిగింది. 'విధాన పరమైన లోపాలు చోటు చేసుకున్నా కూడా శాసనసభలో జరిగే కార్యకలాపాలను ప్రశ్నించే అధికారం న్యాయస్థానాలకి లేదని ఆర్టికల్–212 స్పష్టంగా చెప్తోంది'. అయినప్పటికీ ఈ సభ గానీ, ఈ ప్రభుత్వం గానీ, పూర్తిగా న్యాయస్థానాలు ఇచ్చినటువంటి తీర్పుని గౌరవించి, మరలా ప్రభుత్వం తరపున అప్పీలుకు వెళ్ళాం. ఎందుకంటే, కొన్ని వాస్తవాలను కోర్టుకు తెలియజేయకపోయి ఉండవచ్చు. అయినా సరే, ఈ సభకు ఉన్నటువంటి హక్కుల్ని... అటు జుడీషియరీ వ్యవస్థ గానీ, లెజిస్లేచర్ వ్యవస్థ గానీ, ఎగ్జిక్యూటివ్ వ్యవస్థ గానీ.. ఎక్కడా కూడా ఎవరికి ఎవరూ ఇతరుల హక్కుల్లో జోక్యం చేసుకోవడం గానీ... ఆటంకాలుగానీ రాకుండా ఉండాలనే భావన మరియు గౌరవం న్యాయస్థానాల మీద ఈ ప్రభుత్వానికి ఉంది. న్యాయస్థానాల్ని గౌరవించడం ఈ దేశంలోని అందరి బాధ్యత. స్వయానా జగన్మోహన్ రెడ్డిగారు నిండు సభలో మొన్న మాట్లాడిన తీరు చూశాం. 'జడ్జ్‌మెంటుల్ని మేనేజ్ చేశారు. వ్యవస్థల్ని మేనేజ్ చేసి జడ్జ్‌మెంటుల్ని తీసుకువచ్చార'ని కించపరిచే విధంగా జుడీషియరీ వ్యవస్థల్ని గురించి మాట్లాడినటువంటి జగన్మోహన్ రెడ్డి గారు ఈ నాలుగు రోజుల్లో ఎప్పుడైతే ఈ తీర్పు వచ్చాక తన స్టాండ్ మార్చుకొని, మరలా ఇవాళ అటు మాట్లాడుతున్నారు. అంటే, ఈయన వ్యక్తిత్వం ఎలా ఉందంటే, ఒక దమన నీతితో అంటే, తనకు అనుకూలంగా ఉంటే ఒకలా, వ్యతిరేకంగా ఉంటే మరొకలా మాట్లాడుతున్నారు. అంటే ఆయనకు బెయిల్ ఇవ్వకపోతే ఒకరకంగా మాట్లాడుతున్నారు, బెయిల్ వస్తే ఒక రకంగా, రోజా గారి విషయంలో ఒక రకంగా... అలాగ ఆయన మాట్లాడే మాటలు ఒక పద్ధతి లేకుండా మాట్లాడుతున్నారు. దేశంలో 29 రాష్ట్రాలు ఉంటే, 29 అసెంబ్లీల్లో ఎక్కడా, ఎప్పుడూ జరగనటువంటి, మాట్లాడనటువంటి తీరు... ఏ రాష్ట్రంలో కూడా.... వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు మాట్లాడినటువంటి భాష గానీ, body language గానీ, vulgarity గానీ ఎక్కడా లేదు. అంత ఘోరంగా ఈ శాసనసభలో వాళ్ళు ప్రవర్తించిన తీరు వల్ల అందరం కూడా బాధ పడుతున్నాం. ప్రజలు కూడా అసహ్యించుకుంటున్నారు. ఆమె నేనొక మహిళని అని అంటుంది. ఆమె మాట్లాడిన మాటలను బట్టి, ఒక మహిళ మాట్లాడే మాటలేనా అని మన రాష్ట్రంలోని తెలుగు మహిళలు అందరూ కూడా అనే పరిస్థితి ఉంది.

అధ్యక్షా, రాష్ట్రాల్లో ఉన్నటువంటి చట్టసభలకి భారత రాజ్యాంగంలోని ఆర్టికల్– 212 ఎలా అయితే ఉందో, అందులో చాలా స్పష్టమైనటువంటి విధానాలని పొందుపరిచారు. అలాగే ఆర్టికల్–105, సెక్షన్–3లో, ఆర్టికల్–194 లోగానీ, భారతదేశంలోని పార్లమెంట్ చట్టాలుగానీ, అలాగే అసెంబ్లీలో గానీ ఏవిధంగా ఉండాలనేది చాలా స్పెసిఫిక్‌గా ఉన్నటువంటి పరిస్థితుల్లో, ఇవాళ అన్నీ కూడా మనం పాటించాలి. అయినా సరే, ఇవాళ మళ్ళీ ఈ చర్చ ద్వారా ఏం జరిగిందో ఒకసారి గుర్తు తెచ్చుకొని, ఆరోజు జరిగిన సంఘటనలు, దాని తరువాత జరిగిన సంఘటనలు గుర్తు తెచ్చుకోవడమనేది మంచి సంప్రదాయం.

2015 డిసెంబరు 18వ తారీఖున జరిగిన సంఘటన తరువాత రెండు కమిటీలను ఏర్పరచుకోవడం జరిగింది. డిప్యూటీ స్పీకరు గారి అధ్యక్షతన తమరు ఒక కమిటీని ఏర్పరిచారు. దాని ద్వారా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున గానీ, బి.జె.పి. తరపున గానీ, అధికార పార్టీ తరపున సభ్యులు గానీ నలుగురు సభ్యులతో ఆ కమిటీ పూర్తిగా విచారణ చేయడం, వాళ్ళు నివేదిక ఇవ్వడం జరిగింది. అధ్యక్షా, ప్రివిలేజ్ కమిటీ నాలుగు సార్లు సమావేశమై, మూడు సార్లు రోజా గారిని కమిటీ సమావేశానికి రమ్మన్నా రాలేని పరిస్థితి. ఇవాళ ఈ సభలో ఎవరన్నా అనుచితంగా మాట్లాడినా, అనుచితంగా ప్రవర్తించినా మనం ఈ సభ ద్వారా గానీ, ప్రివిలేజెస్ కమిటీ ద్వారా గానీ క్షమాపణ చెప్పుకోవడం గానీ, తప్పైపోయిందని చెప్పడం గానీ ఉంటుంది. సాక్షాత్తూ మొన్న జగన్మోహన్ రెడ్డి గారిని చూశాం, జుడిషియరీ వ్యవస్థ మీద చేసినటువంటి వ్యాఖ్యల్ని ఉపసంహరించుకోమని మీరు కోరినా, మంత్రి గారు యనమల రామకృష్ణుడు గారు కోరినా ఆయన మొండికేసిన విధానం చూశాం. ఆయన లాగే ఆయన శాసనసభ్యురాలు రోజా గారు కూడా ప్రవర్తిస్తున్నారు. కనీసం, మనం ఈ సభ హక్కుల్ని కాపాడుకోవడం కోసం ఏర్పాటు చేసిన ప్రివిలేజ్ కమిటీ ముందు కూడా ఆమె హాజరు కావడానికి ఇష్టపడలేదని, మనకి అనేక సార్లు అంటే మూడు సార్లు ఉత్తరం ద్వారా సమాధానం చెప్పింది. ఇప్పుడు కూడా, ఈ నిమిషం కూడా హాజరు కాలేదంటే... శాసనసభలో మనకున్న హక్కుల్ని గానీ, చట్టాల్ని కానీ ఏ మాత్రం గౌరవిస్తున్నారనేది అర్థమవుతోంది. ఖచ్చితంగా ఇవన్నీ కూడా మనం చూడాల్సిన అవసరముంది. ప్రివిలేజ్ కమిటీ పూర్తిగా విచారించిన తరువాత, రికార్డులు పరిశీలించిన తరువాత, వీడియో క్లిప్పింగ్స్‌ని పూర్తిగా పరిశీలించిన తరువాత తేలింది చాలా బాధాకరం. వాళ్ళు స్పీకర్ గారి పట్ల గానీ, సభ పట్ల గానీ ప్రవర్తించిన తీరు చాలా దుర్మార్గం. గతంలో కూడా అనేక శాసనసభలకు సంబంధించిన సమావేశాలు జరిగాయి. కానీ ఎప్పుడూ, ఎక్కడా చూడనటువంటి విధంగా ఈ శాసనసభలో ఈ ప్రతిపక్షం వ్యవహరించడమనేది నివ్వెరపోయే విషయం. సాక్షాత్తూ స్పీకర్ గారిని దూషిస్తున్నారు. మన స్పీకర్ స్థానాన్ని గౌరవించుకోకపోతే మనల్ని మనం గౌరవించుకోనట్లే. ఇవాళ ఆ స్థానాన్ని మనం గౌరవించుకోకపోతే ఎలా? అన్ని రకాలుగా ఉన్నతంగా ఉండే స్పీకర్ గారు ఛైర్‌లో కూర్చుని ఉండగా ' ***స్పీకర్' అని, ***స్పీకర్' అని ఇష్టమొచ్చినట్లుగా వీళ్ళు

*** Expunged as ordered by the Chair

చేసినటువంటి వ్యాఖ్యలు, ఈ శాసనసభ ద్వారా 5 కోట్ల మంది ప్రజలు చూశారు. ప్రపంచంలోని తెలుగువాళ్లు అందరూ కూడా చూడడం జరిగింది.

ఈ శాసనసభలో ఈమెను సస్పెండ్ చేశారు. ఏ శాసనసభలో ఇలాగ జరగలేదు. ఒక మహిళకి ఇలా జరిగిందని ఏదేదో మాట్లాడుతున్నారు. భారత దేశంలో స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి సస్పెండ్ చేసిన సంఘటనలు అనేకం ఉన్నాయి. అలాగే, 18.11.1977లో పార్లమెంటులో శ్రీమతి ఇందిరా గాంధీ గారిని సభలో ప్రవర్తించిన ఒక అనుచితమైన ప్రవర్తనా తీరుకు నిరశనగా ఆరోజున సస్పెండ్ చేసిన విషయాన్ని ఈ సందర్భంలో గుర్తు చేస్తున్నాను. ఎక్కడా లేనటువంటిది ఈరోజు ఇక్కడ జరిగినట్లుగా expose చేస్తూ, ప్రజలకి తప్పుడు సంకేతాలిస్తూ, తప్పుడు సమాచారమిస్తూ, బయట గొడవ చేస్తూ, అసెంబ్లీ గేటు ముందు గొడవ చేస్తున్నారు.

2.40 PM (30)

మీడియా పాయింట్ దగ్గర గొడవ చేస్తూ ఇష్టారీతిన ప్రవర్తించడం కరెక్ట్ కాదు. చాలా precedents ఉన్నాయి. అనేక చట్టసభల్లో తమిళనాడులో, మహారాష్ట్రలో, మధ్యప్రదేశ్‌లో, దిల్లీలో, పార్లమెంట్‌లో, రాజ్యసభలో అనేకచోట్ల ఇలాంటివి జరిగాయి అధ్యక్షా. జరిగిన అన్నిచోట్ల పార్లమెంట్‌కు ఉండే సెక్షన్లు, ఆర్టికల్స్ ప్రకారం వాళ్లకు రక్షణ ఉంది. చట్టసభలకు ఉండే రక్షణ చట్టసభలకు ఉంది.

ఈవాళ న్యాయ వ్యవస్థని ఈ ప్రభుత్వం పూర్తి స్థాయిలో గౌరవిస్తోంది. ఈ శాసన వ్యవస్థ అధికారాలను, హక్కులను కాపాడుకోవడం మనందరి బాధ్యత. రెండింటినీ, అటు న్యాయ వ్యవస్థ గౌరవం తగ్గకుండా చూసుకోవాల్సిన అవసరం పౌరులుగా మనందరిపై ఉంది. అలాగే శాసన నిర్వాహణ వ్యవస్థను, హక్కులను, అధికారాలను కాపాడుకోవాల్సిన అవసరం అందరిపై కూడా ఉంది.

ఈ సందర్భంగా ప్రివిలేజ్ కమిటీ ఇచ్చిన రిపోర్ట్ సభ్యులందరికీ సర్వ్ చేయడం జరిగింది. ఈ రిపోర్ట్‌ను నేను బాధపడుతూ చదవాల్సి వస్తుంది. ఎందుకంటే ఈ సభ ద్వారా ఏమి జరిగిందో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది. ప్రజలకు ఇప్పటికీ జరిగిన మాటలన్నీ గుర్తున్నాయి. వీరు (ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి) ప్రవర్తించిన తీరు వీడియో క్లిప్పింగ్స్ అన్నీ మీద్వారా, సభ ద్వారా రిలీజ్ అయిన తరువాత ప్రజలందరూ చూశారు. చాలా అసభ్యకరంగా ఆరోజు ఆమె వెల్‌లోకి వచ్చి ప్రవర్తించిన తీరు, ఒక దళిత మంత్రి శ్రీమతి పీతల సుజాత గారిని ఎంత అసభ్యకరంగా ఆమె మాట్లాడుతూ, కాలి చెప్పు చూపుతూ, పర్సనాలిటీ మీద కామెంట్స్ చేయడం, మంత్రి గారిని ఏవిధంగా తిట్టిందో ఆరోజు ప్రజలందరూ చూశారు.

అలాగే డిసెంబర్ 18, 2015 న జరిగిన సంఘటనలు, దాని ముందు జరిగిన సంఘటనలు ప్రివిలేజ్ కమిటి విచారణ చేసి ఇచ్చిన రిపోర్ట్‌లో 'శాసనసభ స్పీకర్ పోడియం వద్ద సభ్యులు చేసిన నినాదాలు, వ్యాఖ్యలు' అని ఇచ్చారు. ఇవన్నీ ఆడియో, వీడియో రికార్డులను పరిశీలించాక ఇచ్చిన రిపోర్ట్ అనుకుంటాను అధ్యక్షా. 'స్పీకర్ వైఖరి నశించాలి', 'చంద్రబాబు నాయుడు గారి వైఖరి నశించాలి', 'కాల్ మనీ సీఎం డౌన్, డౌన్' అంటూ శ్రీమతి ఆర్.కె. రోజా గారు నినాదాలు చేశారు.

అలాగే మహిళల గురించి 'వీళ్లా మహిళల గురించి మాట్లాడుతున్నారు',నేను అనితలాగ ***పోలీస్ స్టేషన్‌కు పోలేదు, ఎవరితో పడితే వారితో ***, ఇవాళ నా ఎనిమీస్ సార్ వీళ్లు, నా గురించి వీళ్లు మాట్లాడమేమిటి సార్', అని ఆమె వ్యాఖ్యానించిన తీరు చాలా బాధాకరం అధ్యక్షా. ఒక ఎమ్మెల్యేగా కాదు, ఒక సామాన్యమైన మామూలు పౌరులు కూడా మాట్లాడని vulgar language ని ఈ పవిత్రమైన శాసనసభలో మాట్లాడడం చాలా దారుణం, అది అందరం విన్నాం, నివ్వరపోయాం.

అలాగే శ్రీ కొడాలి నాని 'ఆ కెమెరాకు అడ్డం పెట్టండి... సస్పెండ్ అయితే అవుతాం... సస్పెండ్ అయితే అవుతాం... కెమెరాకు అడ్డం పెట్టండి' అని చెప్పిన మాటలు గానీ, వీడియో క్లిప్పింగ్స్ గానీ ప్రివిలేజ్ కమిటీ రిపోర్టులో వచ్చింది.

అలాగే శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గారు 'సార్... విజయవాడలో అందరూ భయపడుతున్నారు సార్... చంద్రబాబు పెద్ద *** సార్... లోకేష్‌బాబు పెద్ద *** సార్... చంద్రబాబు అరడజను *** ల్లాగ ఉన్నారు సార్...' ఎవరు అధ్యక్షా ***? *** ఎవరో ఈ రాష్ట్రంలో చిన్న పిల్లలు, Elementary School పిల్లలను అడిగినా చెబుతారు. 16 నెలలు జైలు శిక్షను అనుభవించిన వాళ్లను ***లంటారు. ఎర్రచందనం దుంగలను దొంగతనం చేసి రాజమండ్రి జైలుకు వెళ్ళివచ్చిన వాళ్లను, కేసులలో ఉన్నవాళ్లను ***లంటారు గానీ శాసనసభలో సభానాయకున్ని అనే మాటలా సార్ ఇవి? ఐదు కోట్ల మంది ఎన్నుకున్న ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిని నిండు సభలో, పవిత్రమైన దేవాలయం లాంటి సభలో ముఖ్యమంత్రి గారిని ఇలా మాట్లాడడం, స్పీకర్ గారిని, తోటి శాసనసభ్యులను, దళిత శాసన సభ్యురాల్ని, మమ్ములను, ఏ శాసనసభ్యుడినైనా అన్నయ్యా అని పిలుస్తారు. అంటే అన్నా అనే సంబంధంతో పిలిచే మహిళను, నీవు (శ్రీమతి రోజాను ఉద్దేశించి) తోటి మహిళగా గౌరవించాల్సింది పోయి ఎలా మాట్లాడిందో తెలుగుజాతి మొత్తం చూశారు. ఈరోజు వీరిని ఎవరూ క్షమించే పరిస్థితి లేదు.

*** Expunged as ordered by the Chair
*** Expunged as ordered by the Chair

అలాగే శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గారు స్పీకర్ గారినుద్దేశించి 'దానికి సీనియర్లు పడాలా... ఎప్పుడు వచ్చాము కాదు... కరెక్టుగా దిగిందా లేదా అనేది ముఖ్యం... గుర్తు పెట్టుకోండి' అని మాట్లాడారు. ఏమిటి అధ్యక్షా ఇది? గూండాల్లాగా, రౌడీల్లాగా, దొంగల్లాగా మాట్లాడుతున్నారు.

శ్రీమతి రోజా గారు ఇంకా దిగజారిపోయి మాట్లాడారు. మాకైతే అలాంటి మాటలు కూడా రావు. కాని వాళ్లు అలాంటి మాటలు మాట్లాడుతున్నారు.

మా అందరి హక్కులను కాపాడవల్సిన బాధ్యత తమరి మీద, సభపై కూడా ఉంది అధ్యక్షా. మాకందరికీ న్యాయం జరగాలి అధ్యక్షా. ఎవరు కూడా ఇంట్లో విషయాలు, ఆడవారు భర్త గురించి గానీ, మగవారు భార్య గురించి గానీ, పిల్లల గురించి గానీ వీరికి మాట్లాడే హక్కు ఎవరిచ్చారు? మా ఫ్యామిలీల గురించి గానీ, మా కుటుంబాల గురించి గానీ, లేనిపోని విషయాలు మాట్లాడే హక్కు వీరికి ఎవరిచ్చారు అధ్యక్షా?

అలాగే వైకాపా బృందం "'***సీఎం డౌన్ డౌన్' అని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గారు, '*** సీఎం డౌన్ డౌన్', '*** సీఎం డౌన్ డౌన్' అని కొడాలి నాని గారు" అన్నారు. ఈ భారతదేశంలో 29 రాష్ట్రాలలో ఏ రాష్ట్రంలోనైనా ఇలాంటివి చూశామా అధ్యక్షా? మీరు ఎన్నోసార్లు శాసనసభలో ఉన్నారు, మీరు ఎన్నో పదవులు చేశారు, ఎక్కడైనా విన్నామా అధ్యక్షా ఇలాంటి భాష? దురదృష్టం అధ్యక్షా.

ఈ నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ఏర్పడిన ఈ శాసనసభలో ఇంత నీచమైన భాషను ప్రయోగించిన ప్రతిపక్షం, వారి శాసనసభ్యులు గానీ, ప్రతిపక్ష నాయకుడు శ్రీ జగన్మోహన్ రెడ్డి గానీ ఆలోచించుకోవాలి. వారందరూ మరొక్కసారి ప్రజలకు క్షమాపణ చెప్పాలి.

శ్రీమతి రోజా గారు 'చంద్రబాబు నిరంకుశ వైఖరి నశించాలి', 'మహిళల జీవితాలను సర్వనాశనం చేస్తున్న సీఎం', '***సీఎం డౌన్ డౌన్', '*** సీఎం డౌన్ డౌన్', '*** సీఎం డౌన్ డౌన్', '***సీఎం డౌన్ డౌన్', అని అన్నారు. ఇది ఏమి అధ్యక్షా?

ఈ తెలుగుదేశం పార్టీ పుట్టిందే మహిళలను ఆదరించడం కోసం, గౌరవించడం కోసం. మహిళల కోసం అన్ని రకాలుగా మంచి చేసింది. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో గానీ, ఇప్పుడు గానీ మంచి చేసింది, చేస్తున్నది ఒక్క తెలుగుదేశం పార్టీ మాత్రమే అధ్యక్షా. ఆస్తి హక్కులో సమాన హక్కును ఇవ్వడం గానీ, మహిళలను తోబుట్టువులుగా చూడడం గానీ, మేము కూర్చున్నప్పుడు మహిళా శాసనసభ్యులు వస్తే

*** Expunged as ordered by the Chair

మేము లేచి మా కుర్చీలను వారికి ఇస్తాం. అది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యురాలు కావచ్చు, మా పార్టీ శాసనసభ్యురాలు కావచ్చు. అంటే సోదరిలాగా చూసుకుంటోంది ఈ ప్రభుత్వం. 67 సంవత్సరాల వయస్సులో ఈ రాష్ట్రం కోసం నిత్యం కష్టపడుతున్న గౌరవ ముఖ్యమంత్రి గారిని '*** సీఎం, *** సీఎం, రౌడీ సీఎం, *** సీఎం డౌన్ డౌన్', అని మాట్లాడారు. డౌన్ డౌన్ అని వీరిని (ప్రతిపక్షంను ఉద్దేశించి) ప్రజలు ముందే గుర్తించి ఈ విధంగా అక్కడ కూర్చోబెట్టారు. సభా నాయకున్ని నిండు సభలో, దేవాలయంలా ఉండే సభలో ఇంత నీచమైన, నికృష్టమైన భాషని ప్రయోగించిన వారు ఏమి చెబుతారు? ఈరోజు సభకు వచ్చి ఉండి ఉంటే బాగుండేది. ఈరోజు చర్చలో ఉండి ఉంటే ఇంకా బాగుండేది అధ్యక్షా.

ఈ చర్చ కోసం నాలుగు రోజులు సభను స్టాల్ చేసి బయట కూర్చోని చేసిన జగన్మోహన్ రెడ్డి గారు, ఈవాళ ఈ విషయం సభకు చర్చకు వచ్చినపుడు, ఆయన ఎందుకు వెళ్లిపోయారో, ఎందుకు ఉండనన్నారో, ఎందుకు అకస్మాత్తుగా న్యాయస్థానాలపై ప్రేమ, గౌరవం పుట్టుకొచ్చిందో అర్థం కానటువంటి పరిస్థితి. ఈ చర్చ కోసమే నాలుగు రోజులు నిండు శాసనసభా సమయాన్ని వృథా చేశారు.

అలాగే శ్రీ జ్యోతుల నెహ్రూ గారు ఇంకా చాలా... vulgar language మాట్లాడారు. వాటిని కోట్ చేయడం అనవసరం అధ్యక్షా.

అలాగే కొడాలి నాని గారు 'సార్, ***మొరుగుతాడు సార్, *** సార్, *** అచ్చెన్నాయుడు, ***, ** లాగా పెరిగాడు, *** లాగా ఉన్నాడండి, *** బుద్ధిలేదు, ***, ఆళ్ల ముఖ్యమంత్రి *** అంటూ *** లేకుండా మాట్లాడుతున్నాడు, *** ముఖ్యమంత్రి, ఎన్టీ రామారావు గారిని చంపిన *** వీళ్లు, *** సార్' అని మాట్లాడారు. గౌరవ మంత్రివర్యులను ఈ సమాజంలో, ఈ శాసనసభలో మనలను మనం గౌరవించుకుంటూ, ఎదుటివ్యక్తులను గౌరవించలేని, గౌరవంగా చూడలేని వ్యక్తులు ఎవరు సార్ వీళ్లు? ఎక్కడ నుంచి వచ్చారు సార్ వీళ్లు? వీరిని ఏవిధంగా చూసుకోవాల్సి వస్తుంది?

02.50PM. (31)

అలాగే కొడాలి నాని నన్ను సస్పెండ్ చెయ్యండి అని, చెవిరెడ్డిభాస్కర్‌రెడ్డి 'వాళ్లు ***, అచ్చెన్నాయుడు ఏం మాట్లాడాడు సార్,' కొడాలి నాని 'నన్ను సస్పెండ్ చెయ్యడం అన్యాయం సార్. *** – బాబుకు డాక్టరేట్ ఇచ్చారు సార్. అన్యాయం సార్ మమ్మల్ని సస్పెండ్ చెయ్యడం' అని వాళ్లు మాట్లాడుతోంది సభ ఏవిధంగా అర్థం చేసుకోవాలి? అధ్యక్షా, తప్పనిసరిగా ఈరోజు ఈ వ్యాఖ్యలు రాబోయే వంద సంవత్సరాల వరకూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేసినటువంటి వ్యాఖ్యలు జగన్మోహన్‌రెడ్డి కానీ, రోజారెడ్డి కానీ, కొడాలి నాని కానీ, చెవిరెడ్డిభాస్కర్‌రెడ్డి కానీ, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికానీ, జ్యోతుల నెహ్రూ కానీ వీళ్లు మాట్లాడిన మాటలు ఈ సభలో భవిష్యత్తులో కూడా ఎప్పుడూ ఇంక మనం చూడలేం. అంత నీచంగా

*** Expunged as ordered by the Chair

వీళ్లు మాట్లాడిన సంగతిని ఈరోజు ఇక్కడ మనం ఏదో అభియోగం చెయ్యడం కాదు. ఈరోజు ప్రివిలేజ్ కమిటీ మీటింగులో వీళ్లు మాట్లాడినటువంటి వీడియోలు, వీళ్లు మాట్లాడినటువంటి ఆడియో క్లిప్పింగ్స్, వీళ్ల బిహేవియర్ తెలిపే వీడియోలు వేసి చూపిస్తుంటే ఈసభకి వీళ్లు ఏవిధంగా సమాధానం చెప్పుకుంటారో? సభలోనే కాదు, సభ బయట కూడా రోజారెడ్డిగారు చేసిన వ్యాఖ్యలు మీడియా పాయింట్‌లో 18.03.2015న సభలో జరిగిన సంఘటనలపై చేసిన వ్యాఖ్యలు తరువాత మీడియా పాయింట్‌కి వెళ్లి 'నన్ను *** , నన్ను *** చెయ్యగలరా, *** చేసే ధైర్యం ఎవరికైనా ఉందా, అయితే చంపాలి లేదా ఎస్సీ, ఎస్టీ అని పెడతారు అంతకంటే ఏమీ ***' అంటే ఇవన్నీ మామూలుగా వాళ్లు మాట్లాడినది ఆడియోలు రికార్డు అయి ఉన్నాయి. ఒక ఎలక్ట్రానిక్ మీడియా ఎవరు చేస్తారమ్మా *** నిన్ను అని అంటే 'నువ్వు చేస్తావా *** , రా అని అంటోంది.' అంటే అంత vulgar గా ఒక భారతీయ మహిళ మాట్లాడే మాటలు మాత్రం కాదు. ఖచ్చితంగా వీళ్లు ఏజాతికి చెందిన వాళ్లో, లేదంటే పురాణాలలో మనం చూసినటువంటి రాక్షస జాతికి చెందిన వాళ్లనేది కనబడుతోంది. ఇక '*** స్పీకర్ డౌన్ డౌన్, *** స్పీకర్ డౌన్ డౌన్' అన్నారు. ఇక నన్ను కూడా చాలా మాటలు మాట్లాడినటువంటి మాటలు ఇవన్నీ కూడా..

మీరు సభా గౌరవాన్ని పెంచాల్సిన అవసరం ఉంది. ఈరోజు బయటికి వెళ్లి వాళ్లు మాట్లాడుతున్న మాటలు న్యాయస్థానాలకి, చట్టసభలకి, న్యాయస్థానం ఆదేశాలను చట్టసభ నిబంధనలను ధిక్కరిస్తున్నాయి. కోర్టులంటే ఈ సభకి గౌరవం లేదు అని మాట్లాడుతున్నారు. చాలా తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈరోజు మాకు, ఈసభపై గౌరవం ఉండబట్టే సాక్షాత్తు గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాలతో ఈరోజు పూర్తిగా మళ్లీ దానిమీద అప్పీల్‌కి వెళ్లాం. కోర్టు ముందుకి వాస్తవాలు తెలుస్తున్నాయి. వాస్తవాలు పెట్టడం జరుగుతుంది. వీళ్లు దేన్నైనా, ఏవ్యవస్థనైనా అనుకూలంగా మార్చుకుంటూ, వాళ్లకి ఇష్టం లేకపోతే నీచాతినీచంగా మాట్లాడతారు. వాళ్లకి అవసరాలుంటే మాత్రం పొగిడే సంస్కృతి ఉంటుంది. అది ఈ ప్రభుత్వానికి అయితే లేదు. మేము చట్టసభలకి ఉన్నటువంటి హక్కులను, చట్టసభలకు ఉండే రాజ్యాంగ హక్కులన్నింటినీ కూడా గౌరవించుకుంటూ, కాపాడుకుంటూ వస్తున్నాము. అదేవిధంగా న్యాయవ్యవస్థలని కూడా తప్పనిసరిగా చాలా, అత్యంత ప్రయారిటీతో వాటిని గౌరవించే బాధ్యత ఈ సభకి ఉంది. తప్పనిసరిగా ఇలాంటి విషయాలలో ఈసభ కఠినమైన నిర్ణయాలు తీసుకుని, కఠినమైనటువంటి ఆ పద్ధతులను అమలు చేస్తేనే భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా ఉంటాయి. కాబట్టి ఈ సభ ద్వారా అందరినీ కూడా, ఒక మిమ్మల్నే కాదు, ప్రతీ శాసనసభ్యున్ని కూడా కోరుతున్నాం. ఇలాంటివి పునరావృతం కాకుండా, ఇలాంటివి మళ్లీ భవిష్యత్తులో ఎవరైనా ఇలాంటి వ్యాఖ్యలు చెయ్యాలంటే బయపడేటట్టుగా ఈ శాసనసభకు ఉన్నటువంటి విచక్షణ, అధికారాలను ఉపయోగించి ఈ శాసనసభకి ఒక శాసనసభ్యున్ని పూర్తి కాలాన్ని సస్పెండ్ చేసే అధికారం కూడా ఉందని మన రూల్స్ బుక్‌లో చెబుతున్నాయి. కాబట్టి పూర్తిస్థాయిలో ఈ శాసనసభ సభ్యుల గౌరవాన్ని కాపాడుతూ, సభ్యుల హక్కులని కాపాడుతూ అలాగే ఈ సభ గౌరవాన్ని కూడా పెంచేటట్లుగా మనందరం వ్యవహరించాల్సినటువంటి పరిస్థితి ఉంది. దానితోపాటే మరొక్కసారి విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రతీ ఒక్క శాసనసభ్యుడు కూడా దీంట్లో బాధ్యతగా ఉండి, ఈ చర్చలో ఇంకా అనేకమంది

చెప్పినవిధంగా భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాల్సినటువంటి బాధ్యత అందరూ గమనించాలని, ఈరోజు ప్రతిపక్షనాయకుడు లేడు కానీ, ఆయన కూడా దీనిని అర్థం చేసుకుని ఇలాంటి భాష కరెక్టా కాదా అని అన్నది విశ్లేషించుకొని ఐదుకోట్ల మంది ప్రజలకి వీళ్లు చేతులు కట్టుకుని మళ్లీ లోటస్‌పాండ్‌లోనో, నిండుసభలోనో, మీడియా ముందో కూర్చొని వీళ్లందరూ కూడా క్షమించమని చెప్పవలసినటువంటి అవసరం ఉందని తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ః అనిత గారూ..

శ్రీమతి వంగలపూడి అనిత (పాయకరావు పేట) ః ధన్యవాదాలు అధ్యక్షా, ఈరోజు సభాపూర్వకంగా మండలి బుద్ధప్రసాద్‌గారి కమిటీకి మీ ద్వారా, ప్రివిలేజ్ కమిటీకి వీటన్నిటికీ ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. గత 18వ తారీఖున జరిగిన ఇన్సిడెంట్ గురించి ప్రివిలేజ్ కమిటీకి వెళ్లగా, దానిమీద విచారణ జరిపి ఈరోజు అసెంబ్లీలో దాని తాలూకు రిపోర్టునంతటినీ కూడా సభ్యులందరికీ ఇచ్చి, నాకు న్యాయం చేసే వ్యవస్థలో మన అసెంబ్లీ ముందున్నదన్న సంగతిని మరొక్కసారి రుజువు చేసినందుకు ప్రివిలేజ్ కమిటీకి మీ ద్వారా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, ముఖ్యంగా నేనొక విషయం చెప్పగలను. ఈ అసెంబ్లీకి నేను మొట్టమొదటిసారిగా ఎన్నికైన ఎం.ఎల్.ఏని. ఎం.ఎల్.ఏగా వచ్చేముందు కూడా ఒక ఉన్నత విద్యను చదువుకుని, ఒక గౌరవ ప్రదమైన కుటుంబం నుంచి వచ్చి ఉన్నతమైన విద్యాశాఖలో గవర్నమెంటు ఉద్యోగం చేసుకుంటూ నేను ఇక్కడికి వచ్చాను. ఇక్కడికి వచ్చిన తరువాత ప్రజా సమస్యల మీద, రాజకీయం మీద ఉన్న ఇంటరెస్ట్‌తో ముఖ్యంగా చంద్రబాబునాయుడు గారి ఆశయాలకు అనుగుణంగా రాజకీయాలలోకి ప్రవేశించి మొట్టమొదటిసారిగా ఎన్నో ఆశలతో నేను అసెంబ్లీలోకి అడుగుపెట్టిన తరువాత within time span లోనే, చాలా తక్కువ సమయంలోనే చాలా చేదు అనుభవం ఈరోజు నేను ఎదుర్కొన్నానంటే దానికి కారణమైన ప్రతిపక్షసభ్యుల గురించి మరొక్కసారి మీముందు నుంచోవాలని నేను నిర్ణయించుకున్నాను. ముఖ్యంగా చెప్పాలంటే ఏడు సెషన్స్ జరిగాయి. ఆరవ సెషన్‌లో ప్రపంచ వ్యాప్తంగా అందరూ చూస్తుండగా రోజా గారు నామీద చేసిన ఎలిగేషన్, గౌరవసభ్యురాలు రోజాగారు నామీద చేసిన వ్యాఖ్యలని ఇప్పుడు అన్న బొండా ఉమాగారు కూడా ప్రస్తావించారు. నిజంగా ఆ మాట మాట్లాడడానికి కానీ, వినడానికి కూడా చాలా జుగుప్సాకరమైన సంఘటనలాగా నేను భావిస్తున్నాను. నాతోపాటు చాలామంది ఎంఎల్ఏలు నాకు ఆరోజు సపోర్టు చేస్తూ మాట్లాడినందుకు మళ్లీ సభాపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

ఆరోజు జరిగిన situationని మళ్లీ ఒకసారి పునరావృతం చేసుకుంటే ముఖ్యమంత్రిగారిమీద, స్పీకర్‌గారిగా మీ మీద, ఉన్న మంత్రుల మీద, ఎంఎల్ఏలు వాళ్లకి వాళ్లు, వీళ్లు అని ***ఏమీ లేవు. ఎంఎల్ఏల దగ్గర నుంచి, మంత్రుల దగ్గర నుంచి ...(మైకు కట్ చేయబడింది)

MR.SPEAKER: Simple lunch is arranged. I request members to have the lunch. Media is also invited.

(శ్రీమతి వంగలపూడి అనితకు మైకు కనెక్ట్ చేయబడింది)

శ్రీమతి వంగలపూడి అనితఃధన్యవాదాలు అధ్యక్షా, ఎంఎల్ఏల దగ్గర నుంచి, మంత్రుల దగ్గర నుంచి స్పీకర్‌గారి వరకూ ఆఖరికి సభానాయకుడైన సి.ఎం గారిని కూడా ఎన్ని రకాలుగా ఎలిగేషన్స్ చేశారో కూడా మనం చూశాం. ఇప్పుడు ఏడవ సెషన్ జరుగతోంది. నేను జరిగిన గత ఆరు సెషన్స్ గురించి మాట్లాడుతున్నాను. ఈ ఆరు సెషన్స్‌లోనూ ఇంచుమించుగా రెండు సార్లు ప్రివిలేజ్ మోషన్ మూవ్ చేయించుకున్నారు అదే సభ్యురాలు, మిగతా సభ్యులందరూ కూడా. అటువంటిది ఈరోజు ఒకసారి మన సభ్య సమాజం గురించి ఆలోచించుకున్నట్లైతే ఇది గౌరవమైన అసెంబ్లీ. మనం దేవాలయానికి ఎంత ఉన్నతమైన స్థానం ఇస్తామో, అటువంటి ఉన్నతమైన స్థానం కలిగిన ఇటువంటి దేవాలయమైన అసెంబ్లీలో లాస్ట్‌టైం ప్రస్తావించినపుడు కూడా చెప్పాను. ఐదు కోట్లమందిలో ఎంతోమందికి రాని అదృష్టం ఈ 175మందికి వచ్చింది. ఈ 175మంది ఎంఎల్ఏలుగా మన పనితీరుకానీ, ప్రతీ ఒక్కరు కూడా జనాలకి అందిస్తూనే ఉంటారు. అటువంటిది అందరూ గమనిస్తున్నారని తెలిసి కూడా ఇది ఒక రకమైన అసెంబ్లీ అనుకుంటున్నారో, ఇది ఒక సెట్టింగ్ అనుకుంటున్నారో నాకైతే తెలియకుండా వాళ్లు మాట్లాడుతున్న తీరు మరొక్కసారి గుర్తు చేస్తాను. స్పీకర్‌గారిగా మీ మీద వచ్చిన ఎలిగేషన్‌కి ప్రివిలేజ్‌మోషన్‌కి ఆనాడు నేను మూవ్ చేశాను. ఆ తొమ్మిదిమంది సభ్యులు కూడా మీరు పెట్టిన క్షమాభిక్ష మీద కూర్చొని కనీసం ఆ పశ్చాత్తాపం కానీ, ఆ రియలైజేషన్ కానీ రెండూ లేకుండా తిరిగి సి.ఎం.గారిమీద రకరకాలుగా మాట్లాడుతుంటే నువ్వు చేస్తున్నది తప్పు, సభ్యసమాజం తలదించుకునేలాగా మాట్లాడుతున్నారు. మీరు ప్రభుత్వ విధానాలను ఎత్తి చూపించడమే కాకుండా, పర్సనల్ ఎలిగేషన్స్‌కి వెళ్తున్నారు అని నేను చెబుతూ సిఎం గారిని ఈరకంగా ఎలిగేట్ చేసినందుకు నువ్వు చేసింది పొరపాటమ్మా అని చెప్పి one year suspend చెయ్యమని నేను ప్రపోజల్ పెట్టినందుకు గాను ఆరోజు ఒక మహిళనని చూడకుండా సాటి మహిళగా కూడా ఆలోచించకుండా మాట్లాడారు. నిజమే అధ్యక్షా, ఆవిడ చెప్పిన మాటలు, ఆవిడ అన్న మాటకి నేను సమాధానం చెబుతున్నాను ఈరోజు. ఆ రోజు కూడా ప్రివిలేజ్ మోషన్ మూవ్ చేసినప్పుడు కూడా మీకు చెప్పాను. ప్రతీ ఒక్కరి తలరాత అందరికీ నచ్చినట్టుగా రాయడు ఆ దేవుడు. ఎవరి తలరాత వాళ్లకి ఉంటుంది. ఎవరి ప్రాబ్లమ్స్ వాళ్లకి ఉంటాయి. ఏ ప్రాబ్లమ్స్ లేకుండా ఏ మహిళ కూడా ఈరోజుకి లేరు. అటువంటి నన్ను సాటిమహిళగా, ప్రాబ్లమ్ అర్థం చేసుకోవడం ఒక ఎత్తు, మానడం ఒక ఎత్తు

*** Expunged as ordered by the Chair

అయితే తిరిగి నామీద కారణం లేకుండా అకారణంగా నామీద వేసినటువంటి నింద. అది నిజంగా నాకైతే వారం, పదిరోజులు ఇప్పటికీ నాకు ఆ విషయం గుర్తు వస్తుంటే ఏడుపు తన్నుకువచ్చే పరిస్థితి వస్తుంది.

3.00 PM (32)

నా దురదృష్టం ఏమిటంటే, తాటి చెట్టు కింద కూర్చొని పాలు తాగుతున్న వ్యవహారం అయ్యింది. నేను నిజంగా బాధపడుతున్నా,నిజంగా నా కళ్లలోంచి నీళ్లు వస్తున్న ఆ వ్యవహారం గుర్తు వచ్చి బాధ పడుతున్నా నేను ఆవిడ లాగా నటిస్తున్నానేమోనని జనాలు కూడా అనుకుంటున్నారు. నిజంగా ఆ విషయంలో ఇప్పటికీ బాధ అనిపిస్తోంది. ఎందుకంటే, జనాలు చాలా మంది అనుకొనేది వాళ్ల పార్టీ వాళ్లే మాట్లాడుకుంటున్నారు. నేను గ్లిజరిన్ పెట్టుకొని ఏడుస్తున్నాననీ, గ్లిజరిన్ పర్స్‌లో పెట్టుకొని వెళ్లడానికి అటువంటి వృత్తిలో నేను లేను. దయచేసి ఒక ఆడదానిగా ఆడదాని బాధను అర్థం చేసుకోలేనంత నీచమైన స్థితిలో ప్రతిపక్షం ఉందంటే, దానికి నేను ఏమి చెప్పుకోవాలో నాకు అర్థం కావడం లేదు. ఒక విషయం మీ ద్వారా చెప్పదలచుకున్నాను. ముఖ్యంగా ప్రతిపక్ష నాయకుడు రోజా సస్పెన్షన్ విషయంలో ఈరోజు సభలో చర్చ జరుగుతుందనే సంగతి తెలిసి కూడా మానివేశారంటే, ఆవిడకు అన్యాయం జరిగిపోతుందనే ఉద్దేశమా? మాకు న్యాయం జరుగుతుందనే బాధ వాళ్లకు ఎందుకుందో నాకైతే అర్థం కావడం లేదు.ఏ సస్పెన్షన్‌ల గురించి అయితే రెండు రోజులు స్టాల్ చేసుకొని బయట ఒకసారి, లోపల ఒకసారి చాలా రకరకాల గొడవలు పెట్టి సభను స్టాల్ చేసి, ఈ రోజు అదేవిషయం ప్రస్తావనకు వస్తుందని చెప్పి రండీ అన్న తరువాత యునానిమస్‌గా వాళ్లందరూ ఈరోజు సభకు హాజరు కాకుండా ఉంటే, దానిని ఏ రకంగా అర్థం చేసుకోవాలి. నేను ఒక్కటే అడుగుతున్నాను. మహిళా ఎమ్మెల్యేగా ఉన్నది రోజా ఒక్కరేనా? మరి మేము మహిళా ఎమ్మెల్యేలం కాదా? మహిళా దినోత్సవం సాక్షిగా ఒక అన్న అని న్యాయం అడిగాను మీ సాక్షిగా అడిగాను. అదేవిషయం ఈరోజు కూడా అడుగుతున్నాను. మహిళా ఎమ్మెల్యేగా నన్ను తిరిగి ఒక మాట అన్నందుకు ఒక మాట మందలించక పోగా, తిరిగి అటువంటి వ్యక్తిని వెనకేసుకొని, అటువంటి వ్యక్తి గురించి, అటువంటి వ్యక్తి పక్కన కూర్చొని, అటువంటి వ్యక్తి గురించి రెండు రోజులు సభా సమయాన్ని స్టాల్ చేయడమేకాకుండా, ఈరోజుకు కూడా నీవు చేస్తున్నది తప్పు అని "మసి పూసి మారేడు కాయ చేయడానికి ప్రయత్నం చేసి" ఈరోజు సభాసమయాన్ని ప్రజలకు ఇవ్వవలసిన సమయాన్ని నీవు వృథా చేసుకుంటే, ప్రజలు ఏవిధంగా అర్థం చేసుకుంటారు? మీ ద్వారా ప్రతిపక్ష నాయకుడిని నేను ఒక్కటే అడుగుతున్నాను.నిజంగా ఇదే వ్యవహారం గనుక మా పార్టీలో మా చంద్రబాబు నాయుడుగారి నాయకత్వంలో జరిగి ఉంటే, మీ వరకు కూడా situation రాదు. మమ్మల్ని పార్టీ నుంచి ఇప్పుడే డిస్‌మిస్ చేసే పరిస్థితి వస్తుంది. అంత క్రమశిక్షణ కలిగిన పార్టీ. నువ్వు ఏమి చేస్తున్నావు? నీ పార్టీలో ఉండి ఒక మహిళా శాసనసభ్యురాలు, ఇంకొక మహిళా శాసనసభ్యురాలిని గానీ, ఒక దళిత మంత్రిని గానీ ఇంకొక మంత్రులను గానీ, స్పీకర్‌ని గానీ, సిఎంని గానీ మాట్లాడుతున్నప్పుడు ఒక మాట తప్పు అని చెప్పలేనప్పుడు నీ నాయకత్వం ఎందుకు అని అడుగుతున్నాను. ఒక రకంగా చెప్పాలంటే, ప్రజలందరూ

కూడా చూస్తున్నారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నావు. ఈరోజున కోర్టును తప్పుదోవ పట్టిస్తున్నావు. ఒకానొక సమయంలో ఇదే అసెంబ్లీ సాక్షిగా న్యాయవ్యవస్థలను మీరందరూ మేనేజ్ చేస్తున్నారని చెప్పిన వ్యక్తి. ఈరోజు అదే న్యాయవ్యవస్థల మీద నీకు ఎందుకు అంత ఇష్టం పుట్టుకు వచ్చింది? ఎందుకంత respect పుట్టుకొని వచ్చిందో నాకైతే అర్థం కావడం లేదు. నేను ఒకటే అడుగుతున్నాను. నేను అన్ని రకాలుగా అవమాన పడ్డాను. ఇన్ని రకాలుగా అవమానం పడిన తరువాత, ప్రివిలేజ్ కమిటీ ముందర కూడా ఇదే విషయం ప్రస్తావించాను. ఆవిడ చేసిన పర్సనల్ allegation వల్ల, నేను పర్సనల్‌గా,పొలిటికల్‌గా, ఫ్యామిలీ పరంగా నేను పడ్డ బాధగానీ, నా పిల్లలు పడ్డ బాధగానీ ఎవరు తీరుస్తారని నేను మీ ద్వారా అడుగుతున్నాను. మీ ద్వారా ఆరోజు న్యాయం అడిగాను. ఈరోజు ప్రివిలేజ్ కమిటీ వాళ్లు మా ఎదురుగా రిపోర్టు పెట్టారు. ఈ రిపోర్టు సాక్షిగా చూస్తే, అందులో ఉన్న ఐదుగురు ఎమ్మెల్యేలు చేసినవి ఒక్కొక్కటి చదువుకుంటూ ఉంటే సిగ్గుతో తలదించుకునే పరిస్థితి మహిళా ఎమ్మెల్యేలకు గానీ, మంత్రులకు గానీ ఉంది. అటువంటి మాటలను సభాసాక్షిగా అంత గట్టిగా మీరు మాట్లాడుతుంటే ప్రజలు చూడటం లేదా? ప్రజల్ని మీరు మభ్య పెడుతున్నారా? ప్రజల్ని మోసం చేసి సభకు వచ్చారని అర్థమవుతుంది. ఇంకొక విషయం కూడా మీకు mention చేయాలి, ఎవరైనా తప్పుచేసినా పశ్చాతాపం అనేది ఉంటుంది, మండలి బుద్ధ ప్రసాద్ గారి ఆధ్వర్యంలో జరిగిన కమిటీలో విష్ణు కుమార్ రాజు గారు ఒక సభ్యులుగా, శ్రీకాంత్ రెడ్డి గారు ఒక సభ్యులుగా, శ్రావణ కుమార్ గారు ఒక సభ్యులుగా ఉంటే వారు official గా నన్ను అడిగారు, అమ్మా మీరు ఇలాంటి allegations 22వ తేదీన తీసుకువచ్చారు, మీకు ఏం కావాలి, మీకు ఏవిధమైన న్యాయం కావాలని నన్ను అడిగినపుడు, నేను ఒక్కటే చెప్పాను నాకు క్షమాపణ చెప్పించండి సార్ మీకు చేతనైతే అన్నాను.

ఎందుకంటే, సభాపరంగా నేను అందరిముందు అవమానపడ్డాను. నాకు ఆవిడ క్షమాపణ చెప్పినా, మీరు ఎంత పెద్ద శిక్ష వేసినప్పటికీ కూడా నా పరంగా తక్కువే. ఎందుకంటే, ఈ మూడు నెలలు, ఇప్పటికీ కూడా, నిత్యం, అనకూడదు కానీ నేను బ్రతికున్నంత కాలం ఈ బాధ పడుతూనే ఉంటాను అధ్యక్షా. ఎందుకంటే ఈరోజు ఏ సోషల్ మీడియాలో చూసినా, అనిత పేరు కొట్టినా, రోజా పేరు కొట్టినా ఆవిడ అన్న మాటలే బయటికొస్తున్నాయి., దానికి సంబంధించి మీరు ఎటువంటి శిక్ష వేసినా కూడా అది తక్కువే అవుతుంది, కానీ, వాళ్లు అడిగినదాని మేరకు, సభ మీద సభా సంప్రదాయాల మీద గౌరవం ఉంటే, క్షమాపణ చెప్పమని అడిగితే, ఆవిడ చెప్పిన సమాధానం వాళ్లనోటినుంచే విన్నాను. “నాకు క్షమాపణ చెప్పాల్సినవసరం లేదు, అచ్చెన్నాయుడుగారు క్షమాపణ చెబితే నేను చెబుతాననే” మాట ఉపయోగించారంటే, ఈరోజుకీ కూడా పశ్చాత్తాపంగానీ, realization గానీ రెండు కన్పించని సభ్యురాలి మీద ఎందుకు ఈ ఉదాసీనత? అంటే మనం ప్రపంచానికి ఏమి చెప్పబోతున్నాం? మీరు ఇచ్చిన ప్రివిలేజ్ కమిటీ రిపోర్టు ఉంది. ఆ వీడియోలన్నీ చూశారు. సాక్ష్యాధారాలు ఉన్నాయి. ఇన్ని సాక్ష్యాధారాలు ఉండీ, ఇన్ని జరిగిన తరువాత కూడా అటువంటి మహిళ గురించి రెండు రోజులు, మూడు రోజులు సభా సమయాన్ని స్టాల్ చేసి హైకోర్టు మీద ఉన్న అభిమానంతో నేను వెళుతున్నానంటే, నేను ఒక ఎమ్మెల్యేగా

కాదు ఒక దళిత మహిళగా అడుగుతున్నాను. నాకు చేసే న్యాయం ఏమిటి? మీరు నాకు ఇచ్చే న్యాయం ఏమిటి? మీ ప్రతిపక్ష నాయకుడిగా మిమల్నీ అడుగుతున్నాను. మీ సభ్యురాలు నామీద చేసిన వ్యాఖ్యలకు నాకు ఏ మూల్యం చెల్లించుకుంటారు? ఏవిధంగా దీనిమీద respond అవుతారు. ఈరోజు వరకు జరుగుతున్న situations అన్నింటిని కూడా నీవు ఏరోజు చూసిన కూడా ప్రభుత్వాన్ని వైఫల్యం చెందించడానికో, ప్రభుత్వ సంక్షేమ పథకాలను దిగజార్చడానికో ప్రయత్నం చేస్తున్నావంటే మామూలుగా నీ పద్ధతే అది. నీ attitude అదే అని వదిలి వేశాం. కానీ, నీకూ ఒక తల్లి ఉన్నది, ఒక చెల్లి, ఒక భార్య ఉన్నారు. ప్రతీ ఒక్కరినీ అక్కమ్మ , చెల్లెమ్మ అని అంటావు. రోజాను రోజమ్మ అని అంటావు. అటువంటిది అనితమ్మని కాదా నేను. మరి ఈరోజు నాకు చేసే న్యాయం ఏమిటి? అటువంటి న్యాయానికి సంబంధించిన చర్చ ఈరోజు సభలోకి వస్తూ ఉంటే, ఈరోజు సభను స్టాల్ చేసి, సభకు absent అయితే దళితుల మీద మీకున్న విచక్షణ ఇదేనా? దళితుల మీద మీకున్న గౌరవం ఇదేనా? బయటకు వెళ్లి అంబేడ్కర్ విగ్రహానికి పాలసీసాతో అభిషేకం చేస్తావు. ఇక్కడ నీ ఎమ్మెల్యేల చేత రెచ్చగొట్టి దళిత మహిళల్ని కించపరిచేటట్లుగా మాట్లాడతావు. అదేవిధంగా ఇక్కడ ఉన్న మహిళల్ని గానీ, మంత్రులను గానీ, వాళ్లు చేసే వ్యాఖ్యలు సభలోనే కాకుండా సభ బయట, ఇష్టానుసారంగా మీడియా పాయింట్‌లో మాట్లాడటం, కించపరిచేటట్లుగా మాట్లాడటం, మీడియా సమావేశాల్లో చూస్తే, గౌరవ సిఎం గారిని మాట్లాడుతున్నామని కూడా లేకుండా ప్రతి ఒక్కటీ ఏదో దొరికిందే అనువుగా ఇష్టానుసారంగా మాట్లాడటం. ప్రతిఒక్క విషయంలో కూడా మాట్లాడతారు. రావెల కిషోర్ బాబు గారి కూమారుడి విషయంలో, సిఎం గారి విషయంలో, ప్రతీ విషయంలో కూడా వాళ్లకు నచ్చినట్లు విపరీతమైన పదజాలంతో, వాళ్ల విపరీత బుద్ధిని చూపించుకుంటూ వాళ్లు ఈరోజు మాట్లాడుతున్న తీరుతో ఏరకమైన సందేశాన్ని ఇవ్వబోతున్నారని నేను అడుగుతున్నాను. ఈరోజు సభలోకి మహిళలు రావడానికి భయపడే పరిస్థితి కల్పిస్తున్నామా? మహిళా సాధికారత కల్పిస్తున్న ఈ రోజుల్లో మహిళా ఎమ్మెలేగా ఆనాటి ఎన్టీ రామారావు గారు పెట్టిన భిక్ష. ఈరోజు మహిళలుగా శాసనసభలో కూర్చున్నామంటే, ఆరోజు అటువంటిది సభలో కూర్చోవడానికి వీలులేకుండా ఒక మహిళను ఇంకొక మహిళ చేత నీవు మాట్లాడిస్తూ, ఇంకొక మహిళ చేత అసభ్య పదజాలంతో దూషిస్తూ ఈరకంగా మాట్లాడుతున్న నీ వైఖరి ఏరకంగా చూసుకోవాలి. అంటే, మహిళలు ఇందులో రావాలనే ఉద్దేశం లేదా? కానీ, నీ పరంగా చూస్తే మహిళలను గౌరవిస్తున్నట్లు మాట్లాడుతావు. నీ పరంగా చూస్తే దళితులను గౌరవిస్తున్నట్లు మాట్లాడుతావు. అదే దళిత మహిళగా నాకు చేసే న్యాయమేమిటి? మీకందరికీ ఒక విషయం చెప్పాలి. ఇందాక మన గౌరవ సభ్యులు అన్నారు. ఈరోజుకీ రోజాగారు అసెంబ్లీలో మాట్లాడిన సమయం గానీ, ఆవిడ తీసుకున్న సబ్జెక్టులు గానీ చూస్తే ఏరోజూ కూడా నగరి నియోజకవర్గం అభివృద్ధి గురించి ఒక క్వశ్చన్ అడిగిన పాపానపోలేదు. కనీసం రాష్ట్ర సంక్షేమానికి ఉపయోగపడే ఒక క్వశ్చన్ కూడా అడిగిన పాపానపోలేదు. ఎప్పుడు చూడూ ఎవరో ఒక మంత్రిని తిట్టాలి. ఎవరో ఒక ఎమ్మెల్యేని తిట్టాలి. స్పీకర్‌ని తిట్టాలి. సిఎం గారిని తిట్టాలి. ఈ ఒక్క attitude పెట్టుకున్న మహిళని ఇందాక అన్న అన్నట్టు ఎటువంటి జాతికి చెందిన వాళ్లని పరిగణించుకోవాలో మాకు అర్థం కావడం లేదు. నా బాధ ఎంత చెప్పినా ఇంకా తక్కువే అవుతుంది. ఇటువంటి సభ్యులకు మీరు ఇచ్చే శిక్ష గానీ, మీరు ఇచ్చే తీర్పు గానీ, ఈరోజు

భావితరాలకు మనం ఇచ్చే మంచి సందేశంగా వెళ్తుంది. ఎందుకంటే, ఇటువంటి repetitions ఉంటే, చాలా మంది చాలా రకాలుగా మహిళలు లోపలికి రావడానికి కూడా ఇబ్బంది పడే పరిస్థితి వస్తుంది. చివరిగా ఒక మాట చెబుతాను. ఈ విషయంలో నేను ఇచ్చిన ప్రివిలేజ్ నోటీసుమీద విచారణ చేసి తగిన నిర్ణయం తీసుకోవడానికి మీరు వేసిన శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ కమిటీ మీద నేను ఆధారపడటానికి కారణం ప్రజాస్వామ్యం మీద నాకు ఉన్న గౌరవం. అంతే తప్ప మాకు గానీ, మా పార్టీకి గానీ, కోర్టులకు వెళ్లలేక కాదు, పోలీస్ స్టేషన్‌లో atrocity కేసులు పెట్టలేక కాదు. అసెంబ్లీలో జరిగిన వ్యవహారాలకు అసెంబ్లీలోనే న్యాయం జరుగుతుందనే నమ్మకం, విశ్వాసం అన్ని మాకు ఉన్నాయి. కనుక ఈరోజు మీ ముందర పెడుతున్నాను. ఈవిషయంలో మీరు గానీ, సభ్యులు గానీ ఎంతో సహాయం చేసి నాకు అండగా ఉండి, ఈరోజు మేము ఉన్నాం అనితా నీకు ఏ ప్రాబ్లం లేదని నాకు మనోధై ర్యాన్ని కలిగించి, ఈరోజు వరకు నాకు ఉన్న మానసిక క్షోభ నుంచి నన్ను విడుదల చేస్తూ ఈరోజు నాకు ఇచ్చిన సపోర్టుకి నేను ఎంతగానో రుణపడి ఉంటాను. ఆ రిపోర్ట్‌ను బేస్ చేసుకొని మీరు కఠినమైన శిక్ష విధించాలి. ఎందుకంటే, ఒక్కసారి క్షమాపణకు ఆవిడ అర్హత కొల్పోయింది. దయచేసి నేను నొక్కి నొక్కి చెబుతున్నాను. వాళ్లు చాలా రకాలుగా మాట్లాడుతున్నారు.

3.10 PM (33)

అధ్యక్షా, ఇంకొక విషయం మీ దృష్టికి తీసుకురావాలి. ఆవిడ అచ్చెన్నాయుడు గారు ఇలా అన్నారు, బొండా ఉమా గారు ఇలా అన్నారు అని రకరకాలుగా మీడియా పాయింట్‌లో మాట్లాడుతున్నారు. నేను ఒక్కటే అడుగుతున్నాను. నా మీద నువ్వు చేసిన ఎలిగేషన్‌కు నేను బాధపడ్డాను కాబట్టి నాకు న్యాయం చేయమని నేను స్పీకర్ గారిని అడిగాను. నీ మీద కూడా అటువంటి అభాండాలే వేసివున్నట్లయితే మరి మీరెందుకు అడగలేదు? అంటే వాళ్లు చేసింది ఎలిగేషన్ కాదా? లేకుంటే మీకు అంత పెద్ద మనసు ఉందా? మీరు ఎలిగేషన్ చేసింది కాక నా మీద చేసిన ఎలిగేషన్స్‌కి క్షమాపణ చెప్పమంటే వాళ్లని కోట్ చేస్తూ మాట్లాడడం ఎంతవరకు సమంజసమని నేను అడుగుతున్నాను.

అధ్యక్షా, మీకు ఒకటే మనవి. ఇటువంటి సిట్యువేషన్ కాని, మానసిక క్షోభకు గురిచేసే సందర్భాలు కాని ఎట్టి పరిస్థితులోనూ పునరావృతం మాత్రం కాకూడదు. ఇది పవిత్ర దేవాలయం. ఈ దేవాలయంలో మన చర్చలు ప్రజల అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి, ప్రజల సమస్యల పరిష్కార దిశగా వెళ్లేవిధంగా ఉండాలే తప్ప ఎట్టి పరిస్థితుల్లోనూ పర్సనల్ ఎలిగేషన్స్ ఉండకూడదని ప్రతిరూల్ బుక్‌లోనూ కోట్ చేసివున్నారు. ఆ రూల్ బుక్స్ చూసుకుంటే డైరెక్ట్‌గా ఎటువంటి ఎలిగేషన్ చేయకూడదు. ఒకవేళ చేస్తే వాళ్ల మీద చర్యలు తీసుకునే అధికారం కూడా తమరికి ఉంది. అటువంటి అధికారాల్ని బేస్ చేసుకుని నాకు న్యాయం చేసినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ ఫర్దర్‌గా ఇంకొంచెం న్యాయం చేస్తారన్న నమ్మకం, విశ్వాసంతో ఈ విషయాన్ని మీ ముందుంచుతున్నాను. మరొక్కసారి నేను చెప్పిందే మరలా చెబుతున్నాను. మీరెటువంటి శిక్ష విధించినా నా మానసిక క్షోభకు, నా బాధకు సరిపోదు. కాని మనం

ప్రజాస్వామ్యంలో ఉన్నాం ప్రజలకు బద్ధులం కాబట్టి ఈ అసెంబ్లీ మీద ఉన్న గౌరవంతో మీ మీద ఉన్న నమ్మకంతో, మీరు న్యాయం చేస్తారన్న అపారమైన విశ్వాసంతో ప్రివిలేజ్ కమిటీ పరంగా ఎటువంటి శిక్ష విధించినా మేమందరం, ముఖ్యంగా నా పరంగా స్వాగతిస్తామని తెలియజేసుకుంటూ నా బాధకు సరియైన న్యాయం జరగాలని మరొక్కసారి కోరుకుంటూ నాకు ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి ఎమ్. గీత(విజయనగరం)ః ధన్యవాదాలు అధ్యక్షా, మొట్టమొదటిసారిగా ఎమ్మెల్యేగా ఈ శాసనసభలో అడుగుపెట్టినప్పుడు అత్యున్నతమైన ఈ చట్టసభలోకి అడుగుపెట్టడం మేం చేసుకున్న పూర్వజన్మ సుకృతంగా భావించడం జరిగింది. మా నియోజకవర్గ ప్రజల ఆదరాభిమానాలతో, మా ముఖ్యమంత్రి గౌరవ చంద్రబాబు నాయుడుగారి మీద ప్రజలకు ఉన్న నమ్మకంతో ఈ రోజు మన ఆంధ్ర రాష్ట్రం అనైతికంగా విభజించబడిన తరువాత ఏర్పడిన కష్టనష్టాలను, ఒడిదుడుకులను తట్టుకొని వాటిని పరిష్కరించగలిగే నాయకుడు చంద్రబాబు నాయుడు గారు మాత్రమేనని, మంచి రాజధాని నగరాన్ని నిర్మించగలిగే విషయంలో కాని పారిశ్రామికంగా మంచి అభివృద్ధిని సాధించడంలో కాని మంచి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో కాని, ప్రాజెక్టులను పూర్తిస్థాయిలో పూర్తి చేసి రైతుల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయటంలో కాని హుద్ హుద్ లాంటి విపత్కర పరిస్థితులొచ్చినా వారికున్న అపారమైన అనుభవంతో వాటినిధీటుగా ఎదుర్కొని సకాలంలో సరియైన చర్యలు తీసుకొని ఆస్తినష్టం, ప్రాణనష్టం తగ్గించగలిగే శక్తిసామర్థ్యాలున్నాయన్ననమ్మకంతో మమ్మల్ని గెలిపించి పవిత్రమైన దేవాలయం లాంటి ఈ చట్ట సభల్లోకి మమ్మల్ని ఎన్నుకొని పంపించడం జరిగింది. అయితే ఈ సభలోకి వచ్చాక కొంతమంది సభ్యుల ప్రవర్తనని చూస్తుంటే నిజంగా చాలా బాధేస్తుంది. ఎక్కడైనా ఎవరైనా గాడి తప్పినప్పుడు వాళ్ల నాయకుడు వాళ్లను సక్రమ మార్గంలో నడిపించి ముందుకు తీసుకెళ్లాలి. మా నాయకుడు చంద్రబాబు నాయుడు గారు గతంలో తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాని, పది సంవత్సరాలు ప్రతిపక్షనాయకుడుగా ఉన్నప్పుడు కాని, ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాని మమ్మల్నందర్ని ప్రజలకు జవాబుదారీగా ఉండి బాధ్యతాయుతంగా మెలిగే విధంగా, ఐదు కోట్ల ప్రజల తాలూకు అభివృద్ధి సంక్షేమం కోసం నిర్ణయాలు తీసుకునేటప్పుడు కూడా మమ్మల్నందర్ని ప్రజల మన్ననలను పొందే విధంగా సక్రమమైన రీతిలో నడిపిస్తున్న విధానం ప్రజలందరూ చూస్తున్నారు. దానికి మమ్మల్నందర్నీ అప్రీషియేట్ చేస్తున్నారన్న విషయాన్ని తమరికి తెలియజేస్తున్నాను. ఇక్కడ ప్రతిపక్షనాయకుడుగా ఉన్న జగన్మోహన్ రెడ్డి గారి ప్రవర్తన, మాట్లాడే విధానం ఈ ఏడవ సమావేశంలో ఒకసారి గమనించినట్లయితే మొన్న జడ్జ్‌మెంట్ల గురించి వారు చేసిన కామెంట్లు మన ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరితో పాటు మేమూ విన్నాం. మేమే కాదు ప్రపంచదేశాలో ఉన్న వాళ్లు కూడా విని కోర్టుల పట్ల, కోర్టులిచ్చే జడ్జ్‌మెంట్ల పట్ల ఇంతటి తప్పుడు అభిప్రాయాలతో ఉన్నారన్న విషయాన్ని తెలుసుకొని నివ్వెరపోయాం. జడ్జ్‌మెంట్లను మేనేజ్ చేసుకున్నారని మాట్లాడిన జగన్మోహన్ రెడ్డి గారు ఈ జడ్జ్‌మెంట్ వచ్చిన తరువాత దానిని ఎందుకు అమలు చేయడం లేదని ఇక్కడ చేస్తున్న రాద్ధాంతాన్ని కూడా ప్రజలు

గమనిస్తున్నారు. ఈ మధ్య మన క్రికెట్ జట్టు గెలిస్తే భారతదేశమంతటా అన్ని పత్రికల్లోనూ పతాక శీర్షికన ఆ విషయాన్ని రాస్తే జగన్మోహన్ రెడ్డి గారు కేవలం తన ప్రయోజనాల కోసం దేశ ప్రయోజనాలను కూడా పక్కన పెట్టి ఒక పాంఫ్లెట్‌లాగా నడిపిస్తున్న తన పత్రికలో దాని గురించి ఇచ్చిన హెడ్డింగులను కథనాలను చూస్తే ప్రజలందరూ ఆశ్చర్యపోయారు. ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారు. దానికొక ఉదాహరణ చెబుతాను అధ్యక్షా. ప్రిన్సిపల్ బాబూరావు గారిని అరెస్ట్ చేయలేదని జగన్మోహన్ రెడ్డి గారు శాసనసభలో ప్రస్తావించినప్పుడు విద్యాశాఖ మంత్రి శ్రీ గంటా శ్రీనివాసరావు గారు వెంటనే సమాధానం చెబుతూ అంతకు రెండురోజుల ముందే అరెస్ట్ చేశామని, ఆ విషయాన్ని వార్తాపత్రికల్లో కూడా ప్రస్తావించారని గుర్తు చేసిన విషయాన్ని మేం బయటికి వెళ్లిన తరువాత మమ్మల్ని ప్రజలు అడిగిందేమంటే శాసనసభ అంటే అత్యున్నతమైన సభ కాబట్టి అక్కడ సభ్యులు క్రమశిక్షణతో మెలుగుతారని అనుకుంటున్నామని అయితే బాబూరావును అరెస్ట్ చేశారని రెండు రోజుల క్రితమే పేపర్లలో వచ్చినా జగన్మోహన్ రెడ్డి గారు ఎలా అబద్దాలు మాట్లాడేస్తున్నారని ప్రశ్నిస్తూ అరెస్ట్ చేసినా చేయలేదని జగన్మోహన్ రెడ్డి ప్రస్తావిస్తుంటే మీరు ఎలా ఉపేక్షిస్తున్నారని అడిగారు. ఎందుకు నేను ఈ విషయాన్ని ప్రస్తావిస్తున్నానంటే మూడు, నాలుగు లక్షల మంది ప్రజలు మనల్ని ఇక్కడికి పంపించినప్పుడు వాళ్లు మన మీద పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా ఎంత బాధ్యతతో మనం పనిచేస్తున్నామన్నది వాళ్ల సమస్యల పరిష్కారానికి మనం ఏమేరకు పని చేస్తున్నామన్నది కూడా ప్రజలు గమనిస్తుంటారు. కాబట్టి ఇటువంటి పరిస్థితులు తలెత్తినప్పుడు మాత్రం మీరు తప్పనిసరిగా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని మీకు వినయపూర్వకంగా తెలియజేస్తున్నాను.

మహిళల విషయానికొస్తే చిన్నప్పుడు బాల్యంలో తండ్రి తన చేయిపట్టుకొని నడిపించి ఎంత భద్రతతో తీసుకొస్తారన్నది మనకు తెలుసు. వాళ్లు సున్నిత మనస్కులు కాబట్టి వాళ్లని పువ్వులతో పోలుస్తారు. యుక్తవయసులో అయితే అన్న, తమ్ముడు లేదా తండ్రి రక్షణ కల్పిస్తారు. ప్రతి విషయంలోనూ తోడ్పాటు నందిస్తారు. అది మన సంస్కృతి సంప్రదాయం. పెళ్లైన తరువాత భర్త రక్షణ కల్పిస్తాడు. పెద్ద వయసు వచ్చాక కొడుకు రక్షణ కల్పిస్తాడు. ఇలా ప్రతి దశలోనూ మహిళల పట్ల సమాజానికి ఒక బాధ్యత ఉండేలాగా చేయడమనేది మన సంస్కృతి సంప్రదాయాల్లో అంతర్భాగంగా ఉంది. అది మన సంస్కృతి సంప్రదాయాల గొప్పతనం. నేడు మహిళలు చట్టసభల్లోకి ఇంత ధైర్యంగా వస్తున్నారంటే ఆనాడు అన్న నందమూరి తారకరామారావు గారు ఇచ్చిన భరోసా. అదే ఒరవడిని మన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు కొనసాగిస్తూ మేము కూడా సమాజంలో సగమున్నాం కాబట్టి మేం కూడా ప్రజా సమస్యల పరిష్కారంలో మా వంతు కృషి చేస్తున్నాం. ఏదైనా సరదాగా కామెంట్ చెయ్యాలనుకున్నా అక్కడ ఆడవాళ్లున్నారా లేదా అన్నది ఆలోచించి కాని కామెంట్లు చేయని మగవాళ్లున్న నేటి పరిస్థితుల్లో ఈ శాసనసభలో ఏరకంగా ఏం మాట్లాడినా చెల్లుతుందన్న రీతిలో మాట్లాడుతున్న వాళ్ల యొక్క ధోరణి ఎంత మాత్రం మంచిది కాదు. శాసనసభ బయట వాళ్ల వృత్తులు ప్రవృత్తులు ఎలా ఉన్నప్పటికీ పవిత్రమైన చట్టసభల్లో ఉన్నప్పుడు హుందాగా ఉండాలి.

3.20 PM (34)

ఈ చట్టసభలకు వచ్చేసరికి పవిత్ర దేవాలయంలోకి ఎలాగైతే చిన్నవారు, పెద్దవారు, పురుషులు, మహిళలు గానీ ఎంత భక్తిభావంతో వెళతారో అంతే భక్తిభావంతో రావాలి. బయట ఉండే వృత్తి, ప్రవృత్తులు దేవాలయ ప్రాంగణం బయట విడిచివెళతారు. అదే విధంగా ఎంతో భక్తిప్రపత్తులతో ఇక్కడికి వచ్చి ప్రజలందరి తరఫున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేయాలి. అటువంటి పరిస్థితి నుంచి ఈరోజు ఇక్కడ ఈసభలో కూర్చున్న మేమందరం తల దించుకొనే విధంగా గౌరవ ప్రతిపక్ష నాయకుడు వారి సభ్యులతో సభలో మాట్లాడించడం చాలా శోచనీయం. సభలో అలా జరిగినందుకు మేం చాలా బాధపడుతున్నాం. ఇంతకు ముందు నుంచి కూడా మాట్లాడడానికి మీరు మైక్ ఇచ్చినా కూడా మాకు మైక్ ఇవ్వకుండా మా గొంతు నొక్కేస్తున్నారని వారి సభ్యులతో అరిపించడం కూడా జరిగింది. సభానాయకుడు ఈ సభలో 25 గంటలు మాట్లాడితే, ప్రతిపక్షనాయకుడు 20 గంటలు మాట్లాడారు. మీరు ఆ విధంగా పెద్ద మనసుతో ప్రతిపక్ష నాయకుడికి అవకాశం ఇచ్చారు. ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలలో ఉండే లోటుపాట్ల గురించి ప్రస్తావిస్తారేమోనని, వాటికి సంబంధించి ఏమైనా సరిదిద్దుకొనేందుకు అవకాశముంటుందని మీరు ఇచ్చిన సమయాన్ని కూడా వారు దుర్వినియోగం చేసుకొని కేవలం దూషణ పదజాలం వాడడానికి, ఎవరో ఒకరిని కించపరచడానికి, మానసికంగా ఇబ్బంది పెట్టడానికి వారు ఇచ్చిన సమయాన్ని వినియోగించుకుంటున్నారనే విషయాన్ని తమరు ఒకసారి గమనించాలని కోరుతున్నాను. మీకు నేనొక విన్నపం చేస్తున్నాను. ఏది ఏమైనా, ఎవరైనా అబద్ధాలు మాట్లాడితే ఒక నియమంగా పెట్టుకొని ఏదైనా తప్పుగా ప్రవర్తించినప్పటికీ సభ క్రమశిక్షణతో నడవాలి కాబట్టి ఆ బాధ్యత అందరి మీద ఉంది. ఒక విషయంలో తమరు ఏదైనా సూచనలు ఇచ్చినట్లయితే, ఆ విధంగా, ఆ రూల్ ప్రకారం, ప్రొసీజర్ ప్రకారం వెళ్లినప్పటికీ కూడా ప్రతి ఒక్క సభ్యుడు తప్పనిసరిగా వాటిని అమలుపరచాల్సిన బాధ్యత మా అందరి మీద ఉంది. మేం ఆ విధంగా నడుచుకోవడానికి, ఏ సభ్యులు ప్రవర్తించినా వాటికి సంబంధించి ప్రత్యేకంగా శిక్షించగలిగే స్థాయి ఉన్నపుడు మాత్రమే సభలో క్రమశిక్షణగా సభ్యులు మెలుగుతారు. ఆ విధంగా నడవాలనే విధంగా పూర్తిగా ఒక్కటే భావంతో ఉన్నాం. తమరు అటువంటి చర్యలు తీసుకొని సభ్యుల హక్కులు కాపాడడమే కాకుండా సభ గౌరవం కూడా కాపాడాలని హృదయపూర్వకంగా కోరుకుంటూ మరొక్కసారి ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కాల్వ శ్రీనివాసులుః అధ్యక్షా, ధన్యవాదాలు. అత్యంత విలువైన సభా సమయాన్ని ప్రజాసమస్యల పరిష్కారం కోసం లేదా ఈ రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించిన ఆలోచనలకోసం వినియోగించుకోవాలనే నేపథ్యంలో ప్రతిపక్షం చేస్తున్న పొరపాట్ల వలన, అనాలోచిత చర్యల వలన, అహంకారపూరిత నిర్ణయాల వలన మనం ఇలాంటి చర్చలు సభలో చేయాల్సి రావడం చాలా బాధాకరం. అయినప్పటికీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇవన్నీ చట్టసభలకు తప్పనిసరి పరిస్థితులు కల్పిస్తున్న నేపథ్యంలో ఈ అంశాన్ని ఈ సభలో చర్చించుకోవాల్సి వస్తుంది. ఈ సందర్భంగా రెండు, మూడు ఉదంతాలు మీ దృష్టికి తీసుకురావాల్సిన

బాధ్యత మా మీద ఉంది. ఎవరైనా సరే ఒక మాట సభలోనో, బయటో ఆవేశంతోనో లేదా అనాలోచితంగానే తూలినపుడు దానిని ఉపసంహరించుకోవడం, లేకపోతే ఎదుటివారి మనసు నొప్పిస్తే లేదా వారి మనోభావాలు దెబ్బతినే విధంగా వ్యవహరిస్తే వారికి క్షమాపణలు చెప్పడం జరిగేది. చట్టసభల్లో మహానుభావులు, ప్రధానమంత్రులు, ముఖ్యమంత్రులు, ప్రధాన ప్రతిపక్ష నాయకులు, సీనియర్ శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులకు ఎపుడైనా సరే చాలా సహజంగా జరుగుతుంటాయి. మాట పొరపాటుగా దొర్లింది, క్షంతవ్యుడిని అని చెప్పడం పరిపాటి. కానీ సభలో సభ్యులుగా మనం ప్రమాణస్వీకారం చేస్తాం. ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యుడిని/సభ్యురాలినైన..... అనే నేను సభ నియమాలకు కట్టుబడి ఉంటానని, వాటిని అనుసరిస్తానని, సభా మర్యాదలు పాటిస్తానని, సంప్రదాయాలను గౌరవిస్తానని దైవసాక్షిగా లేదా మనస్సాక్షిగా లేదా పవిత్ర హృదయంతో వారికి నచ్చిన పద్ధతిలో వారు ప్రమాణం చేయడం పరిపాటి. ఆ ప్రమాణాన్ని అడుగడుగునా ఉల్లంఘించే విధంగా ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ప్రతిపక్ష సభ్యులు కొంతమంది లేదా ప్రతిపక్ష నాయకులు ఉల్లంఘించడం మనం కళ్లారా చూస్తున్నాం, చెవులారా వింటున్నాం. ఈ నేపథ్యంలో సభ ఒక నిర్ణయం తీసుకున్నది. ఆరోజు జరిగిన సంఘటన మీద సభ ఒక నిర్ణయం తీసుకున్నది. సభ ఫలానా నిబంధన కింద ఒక నిర్ణయం తీసుకొని అమలుచేసినపుడు ఆ నిర్ణయం సభ నిర్ణయం, ఉద్దేశం అవుతుంది. సంబంధిత శాసనసభ్యురాలిని ఏడాదిపాటు సభనుంచి సస్పెండ్ చేయాలని ఆరోజు సభ్యులందరూ ఒక అభిప్రాయానికి వచ్చిన తరవాత సభ ఒక నిర్ణయం తీసుకుంది. అంటే సభ్యుల ఉద్దేశాన్ని సభ నిర్ణయాన్ని ఆ నిర్ణయం ప్రతిఫలిస్తున్నది.

ఆ సందర్భంలో రాజ్యాంగం చాలా స్పష్టంగా కొన్ని అధికారాలు, హక్కులు చట్టసభలకు ఇచ్చాయి. చట్టసభలో తన సభ్యులను నియంత్రించుకోవడానికి, సభ్యులు క్రమశిక్షణా రాహిత్యంగా వ్యవహరించినపుడు ఆ సభ్యుల ప్రవర్తన మీద చర్య తీసుకొనే పూర్తి స్వేచ్ఛ ఆయా చట్టసభలకు రాజ్యాంగంలో కల్పించిన అధికారాలున్నాయి. రాజ్యాంగంలోని 212 ఆర్టికల్ గానీ, 122 ఆర్టికల్ కాని అందుకు ఉద్దేశించినవి. ఆర్టికల్ 212 రాష్ట్రాలకు సంబంధించినదైతే, ఆర్టికల్ 122 పార్లమెంటు అంతర్గత వ్యవహారాలకు సంబంధించినది. కాబట్టి ఏదైనా విధానపరమైన లోపాలు చోటుచేసుకున్నా కూడా శాసనసభలో జరిగిన కార్యకలాపాలను ప్రశ్నించే అధికారం ఎవరికీ లేదని ఆ ఆర్టికల్ చాలా స్పష్టంగా చెబుతున్న సందర్భాన్ని మనం ఇక్కడ ఉటంకించుకోవాలి. ఒక సభ్యురాలిమీద లేదా సభ్యుడి క్రమశిక్షణా రాహిత్యంపైన చర్యలు తీసుకొనే పూర్తి స్వేచ్ఛ, అధికారం ఆయా చట్టసభలకు ఉందని భారత రాజ్యాంగంలో మనం నిర్దేశించుకున్న అంశాలలో ప్రధానమైనదిగా మీ దృష్టికి తెస్తున్నాను. అట్లాగే 194వ నిబంధన కింద కూడా భారతదేశంలో చట్టసభలకు సంబంధించి సభ్యులను సస్పెండ్ చేయడం లేదా బహిష్కరించడం రాజ్యాంగం నుంచి ఆయా చట్టసభలకు సంక్రమించిన అధికారాలు. ప్రత్యేకంగా రాష్ట్ర శాసనసభ ఆర్టికల్ 194(3) ప్రకారం లేదా పార్లమెంటుకు సంబంధించిన ఆర్టికల్ 103(5) ప్రకారం ఆ అధికారాలు, బాధ్యతలు బ్రిటిష్‌లోని హౌస్ ఆఫ్ కామన్స్ తరహాలోనే చట్టసభలకు సంక్రమిస్తాయని 1950లో రాజ్యాంగం రూపొందించినపుడే చాలా స్పష్టంగా పేర్కొన్న అంశాన్ని కూడా మీ దృష్టికి

తీసుకొస్తున్నాను. ఎందుకు చెబుతున్నానంటే ఒక సభ్యురాలు/సభ్యుడు సభలో అనుచితంగా ప్రవర్తించడం గానీ, లేదా సభా మర్యాదలు, సంప్రదాయాలు కాపాడడంలో ఘోరంగా విఫలమైన సందర్భంలో గానీ లేదా ఎదుటివారి మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తించినపుడు గానీ ఆ సభ్యుడు/సభ్యురాలి మీద చట్టసభలు చర్య తీసుకొంటే దానిపై అప్పీలు చేసుకొనే అవకాశం ఉంది. ఈ సభలో సభ్యురాలు శ్రీమతి రోజాగారి విషయంలో గానీ లేదా మిగతా నలుగురి సభ్యుల విషయంలో గాని మనం పరిశీలించి చూస్తే అది కేవలం ఒక్క రోజు జరిగిన దానివల్ల కాదు. శ్రీమతి రోజాగారికైతే గతంలో సభాపతిగా మీరు రెండుసార్లు అవకాశమిచ్చారు. స్వయంగా తాను గౌరవసభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరిగారి మీద చేసిన వ్యాఖ్యల విషయంలో నేనే ఫిర్యాదు చేశాను. అప్పుడు ఆమె లిఖితపూర్వకంగా మీకు క్షమాపణ కోరింది. క్షమాపణ కోరుకున్న సందర్భంలో కూడా మీరు కూడా అంగీకరించడంతో సభ వారికి క్షమాభిక్ష ఇవ్వడం జరిగింది. రెండోసారి గౌరవ సభాపతిగారి మీద కూడా వ్యాఖ్య చేసినపుడు ఏడెనిమిది మంది శాసనసభ్యుల మీద చర్య తీసుకోవాలని ప్రతిపాదించిన సందర్భంలో కూడా ఈ సభలో తమరు చాలా పెద్ద మనసుతో వారందరి గురించి సభ ఉద్దేశాన్ని పరిగణనలోకి తీసుకొంటే అప్పుడు కూడా వారు క్షమాపణ చెప్పిన సందర్భంలో కూడా మీరు వారిని క్షమించి వదలివేశారు.

3.30 pm (35)

సిరీస్ ఆఫ్ ఇన్సిడెంట్స్... ఒకటి తరువాత ఒకటి, ఒక తప్పు చేస్తే రెండో తప్పు జరుగకుండా చూసుకోవలసిన బాధ్యత ఉంటుంది. రెండోసారి తప్పు జరిగితే మూడో తప్పు చేయకుండా చూసుకోవలసిన బాధ్యత ఉంటుంది. కానీ ఇక్కడ గౌరవ సభ్యురాలు తప్పు మీద తప్పు చేసి ప్రమాణాన్ని అడుగడుగునా సమాధి చేస్తూ, ఆ ప్రమాణ విషయాన్ని ఎక్కడా పాటించకుండా, అడుగడుగునా ప్రజాస్వామ్య వ్యవస్థకు భంగం కలిగించే విధంగా, సంప్రదాయాలకు భంగం వాటిల్లే విధంగా ప్రవర్తిస్తుంటే సభ ఇక విధిలేని పరిస్థితుల్లో అంటే సదరు సభ్యురాలి మీద చర్య తీసుకోకపోతే ఇంకెన్ని ప్రమాదకర దృశ్యాలను చూడవలసి వస్తుందో అనే భయంతో, ఆవేదనతో ఆరోజు సభ్యులు వాళ్ల వాళ్ల అభిప్రాయాలను వ్యక్తం చేసిన నేపథ్యంలో సభ అంతా కలిసి ఒక నిర్ణయం తీసుకున్నది. ఆ నిర్ణయం తరువాత కూడా సదరు సభ్యురాలు ఏ మాత్రం పశ్చాత్తాపం వ్యక్తం చేయకుండా, ఆనందంగా సభ నుంచి వెళ్లిపోయిన దృశ్యాలు మనం చూశాం.

తరువాత జరిగిన సందర్భంలో సదరు ప్రతిపక్ష నాయకులు సభా కార్యకలాపాల్లో పాల్గొన్నారు. మరుసటి రోజు వాళ్లకి ఏమి చెప్పారో తెలియదు. మరలా సభకు రాకుండా వాళ్లు బహిష్కరించిన సందర్భం చూశాం. ఈరోజు కోర్టు ఒక మధ్యంతర ఉత్తరువు ఇచ్చిన నేపథ్యంలో మరలా కోర్టుకు ఎందుకెళ్లారని బయట ప్రశ్నిస్తున్నారు. అంటే కోర్టుకి కూడా మనకున్న అధికారాలు, మనకున్న చట్టం, లేదా రాజ్యాంగం కల్పించిన హక్కులు ఇవన్నీ వ్యవస్థల మధ్య వివాదాలు సృష్టించుకోవడం సమంజసం కాదు. కాబట్టి గౌరవంగా మనకున్న విస్తృత అధికారాలు, వాటి యొక్క పరిధి అవన్నీ కోర్టుకు తెలియజెప్పుకోవడం కోసం

మనం ప్రయత్నం చేస్తున్నాం తప్ప ఎక్కడా చట్ట సభ గౌరవాన్ని, చట్ట సభకున్న సార్వభౌమాధికారాన్ని మనం పోగొట్టుకోకూడదనేది సభ్యులందరి అభిప్రాయం, ఈ సభ అభిప్రాయం. దానిని కాపాడుకోవలసిన బాధ్యత మన మీద ఉందనే విషయాన్ని మేమందరం స్పష్టంగా మీ దృష్టికి తీసుకు రాదలచుకున్నాం. ఇదే సందర్భంలో గౌరవ ప్రతిపక్ష నాయకులు కొన్ని వ్యాఖ్యలు చేశారు. స్పీకర్ గారి మీద వ్యాఖ్యలు చేశారు. స్పీకర్ గారు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు, తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులుగా ఆయన వ్యవహరిస్తున్నారని ఆయన వ్యాఖ్యలు చేశారు. ఇది కౌరవ సభ అంటారు, లేదా దుర్మార్గమైన సభ అంటారు. ఈ సభలో మాకు న్యాయం జరగడం లేదంటారు. ఇట్లా ఆయనకిష్టమైనట్లుగా మాట్లాడుతున్నారు. మొన్న ప్రివిలేజ్ కమిటీ సమావేశం జరుగుతుంటే అంతకు ముందు కొన్ని గంటల ముందు అంబేడ్కర్ గారి విగ్రహం ముందు ఒక మాటన్నారు. అది చంద్రబాబు నాయుడు గారి కమిటీ, దాంట్లో మాకు న్యాయం జరుగదు అంటారు. ఆ మాట అని రెండు గంటలు గడవక ముందే వాళ్ల సభ్యులందరూ కమిటీ దగ్గరకు వచ్చారు. ఆ కమిటీలోని వైఎస్ఆర్సీపీ సభ్యులు కమిటీ సమావేశానికి వచ్చి కార్యకలాపాలు నిర్వర్తించడంలో వాళ్లు భాగస్వాములయ్యారు. అంటే బయట చెప్పే దానికి, ప్రతిపక్ష నాయకుడు చెప్పే దానికి, వాళ్లు వ్యవహరించే విధానానికి ఎక్కడా కూడా పొంతన కుదరడం లేదు. ఒకటి చెబుతారు, మరొకటి చేస్తున్నారు. ఏది చేస్తారో అది చెప్పడం లేదు. మొన్నటికి మొన్న దారుణమైన కామెంట్ చేశారు. చంద్రబాబునాయుడు గారు తన పలుకుబడితో జడ్జిమెంట్లను మేనేజ్ చేస్తున్నారని అన్నారు. మరలా ఇప్పుడేమో మేము కోర్టుకి అనుకూలంగా ఉండటానికి, కోర్టులో తీర్పు వస్తుంది కాబట్టి దానికి మద్దతుగా మేము ఈరోజు సభకు రామని అంటారు. నాకు అర్థం కావడం లేదు. అంటే ఒక పవిత్రమైన శాసనసభ, ప్రజా సమస్యల గురించి చర్చించాల్సిన శాసనసభ, ఆ ప్రజల సమస్యలను తన భుజస్కంధాలపైన పెట్టుకుని శాసనసభ మెట్లు ఎక్కి ఇక్కడకు వచ్చి ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన బాధ్యతను మోయాల్సిన ప్రతిపక్ష నాయకుడు ఎంత బాధ్యతారాహిత్యంగా ఈరోజు వ్యవహరిస్తున్నాడు. ఏ రోజైనా ప్రజా సమస్యల గురించి శాసనసభలో ప్రస్తావించారా, ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి ఆలోచన చేశారా, ఏ రోజైనా ఈ రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించిన సలహాలు, సూచనలు ఇచ్చారా, ప్రతిపక్ష పాత్ర పోషించడంలో ఏ ఒక్క ఆలోచనైనా చేశారా, ఈ శాసనసభ ప్రతిపక్ష పార్టీ సభ్యుల వ్యవహారం వలన ఎన్ని గంటల సమయాన్ని వృథా చేసుకున్నది? ఒక గంట ఈ శాసనసభ జరుగకపోతే రూ.4 లక్షల ప్రభుత్వ ధనాన్ని మనం దుబారా చేసినట్లు. వాళ్లు ఎన్ని గంటలు ఈ శాసన సభ కార్యకలాపాలను వృథా చేశారు? రోజా గారి విషయంలో, ఇదే శాసనసభ సమావేశాల సందర్భంలో మనం చూస్తే మొదటి రోజు ఆమెని రానివ్వలేదని వీళ్లంతా రాలేదు, వీళ్లకేమైంది? రెండవ రోజు నల్ల దుస్తులతో వచ్చి సభ కార్యకలాపాలను అడ్డుకున్నారు? ఈరోజు ఎక్కడో కోర్టులో వాదనలు వినిపిస్తుంటే అక్కడకి వెళతామన్నారు, వీళ్లేమీ లాయర్లు కాదు కదా? వాళ్ల వాదనను ఇక్కడకు వచ్చి సభలో చెప్పుకోవచ్చు. తమరు మూడు రోజుల క్రితమే ఈ అంశంపై శాసనసభ చర్చిస్తుందని అనౌన్స్ చేశారు. ఆ చర్చల్లో వాళ్లు బాధ్యతగా భాగస్వాములు కావాలి. సభ అంటే ఒక్కళ్లే కూర్చుంటే కాదు. వాళ్లు కూడా రావాలి. సభా చర్చల్లో పాల్గొనాలి. వాళ్ల అభిప్రాయాలు

చెప్పాలి. అభిప్రాయాలతో ఏకీభవించలేకపోతే వాకౌట్ గానీ లేదా అనేక రకాలుగా వారికి నిరసన వ్యక్తం చేసే అవకాశం కూడా పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఇచ్చింది. అవేవీ ఉపయోగించుకోకుండా వాళ్లు వ్యవహరిస్తున్నారు. ఎట్లా ఉందంటే ఇక్కడకు వస్తే ఏమి ఫేస్ చేయాల్సి వస్తుందో లేదా ప్రభుత్వం చేసే అభివృద్ధి కార్యక్రమాలు వినే ఓపిక వాళ్లకు లేదు. లేదా వాళ్లు ఏమైనా విమర్శ చేస్తే మనం దానిని తిప్పికొడితే సహించలేని మనస్తత్వం. అంటే ప్రజాస్వామ్య వాదికి ఉండాల్సిన లక్షణాలు ఏవీ ప్రతిపక్ష నాయకుడికి లేకపోవడం వలన ఈ శాసనసభ కార్యకలాపాలు చాలా ఇబ్బందికరమైన పరిస్థితుల్లో సాగే దుస్థితి నెలకొని ఉన్నది. ఈ పరిస్థితి నుంచి మనం ఎట్లా బయటపడాలో నాకైతే అర్థం కాని పరిస్థితి. కాబట్టి ఎవరైనా ఒక మొద్దు విద్యార్థి స్కూలుకి వెళ్లడానికి ఎంత మారాం చేస్తాడో, శాసననసభకు రావడానికి జగన్మోహన్ రెడ్డి గారు అంత మారాం చేస్తారని నాకనిపిస్తున్నది. ఇక్కడికొస్తే, ఇక్కడ జరిగే చర్చల్లో పాల్గొంటే ఏమవుతుందో, తన అవినీతి కార్యకలాపాలు మరలా ప్రజలకు చేరతాయి, లేదా రాజశేఖర్ రెడ్డి గారి కాలంలో జరిగిన అవినీతి కార్యకలాపాలు ప్రజలకు చేరతాయి లేదా ఈ రాష్ట్రంలో జరిగే ప్రజా సంక్షేమం గురించి చర్చలు జరుగుతాయి, ఆ చర్చల సారాంశం నాకు జీర్ణం కాదు. ఇట్లాంటి వాతావరణంలో, ఇట్లాంటి ఆలోచనలతో, ఇట్లాంటి అభిప్రాయాలతో ప్రధానమైన ప్రతిపక్ష నాయకుడు, వారి సభ్యులు ఉండటం ఆంధ్రప్రదేశ్ శాసనసభ వ్యవహారాల్లో వారి బాధ్యతను వారు ఏవిధంగా నిర్వర్తించినట్లవుతుందో ఆలోచన చేయమని మీద్వారా నేను ప్రతిపక్షానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, మీద్వారా మేము ఒకటే కోరుకుంటున్నాం. చాలా దారుణమైన ఆరోపణలు, ప్రజాస్వామ్యవాదులే కాదు, సామాన్య మానవులు, చదువు రాని వాళ్లు కూడా ఇట్లాంటి భాషని ఎవరూ ఎక్కడా ప్రయోగం చేయరు. వీధి కుళాయిల దగ్గర కొట్లాటలు చేసుకునే వాళ్లు కూడా ఇట్లాంటి భాషలు ఉపయోగించరు. కాబట్టి పవిత్రమైన శాసనసభలో ఇంత దుర్మార్గమైన పదాలు వాడి, ఇంత దుర్మార్గమైన భాషతో అందర్నీ దూషించి వాళ్లు పబ్బం గడుపుతున్నారంటే ఇది సమంజసం కాదు. దీనికి ఎక్కడో ఒకచోట ఫుల్‌స్టాప్ పెట్టకపోతే అందర్ని ఒకే గాటన ప్రజలు కట్టేసే ప్రమాదం ఉంది. మాట చాలా శక్తివంతమైనది. చెడ్డ మాట చెడ్డ పనికన్నా ప్రమాదకరమైనదని పెద్దలు చెబుతుంటారు. పెదవి దాటని మాటకు మనం యజమాని. మాట పెదవి దాటితే ప్రతీ ఒక్కరూ దానికి బానిస. ఈరోజు పదే పదే మీరు మాట్లాడిన భాష గానీ, మీరు ఉపయోగించిన పదజాలం గానీ, మీ వ్యవహార శైలి గానీ, మీరు అనుకరించిన విధానం గానీ, మీ హావభావాలు గానీ ఇవన్నీ చాలా జుగుప్సాకరంగా, అప్రజాస్వామికంగా, సభా సంప్రదాయాలకు భిన్నంగా ఉన్నాయి. ఇవన్నీ సంప్రదాయాలను అవమానించే విధంగా ఉన్నాయి కాబట్టి వాటిని సరిదిద్దుకోమని, వాటిని సరిదిద్దుకునే క్రమంలో విష్ణుకుమార్ రాజు గారు మంచి ప్రతిపాదన చేశారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటివి సహజంగా జరుగుతుంటాయి అనే ఉద్దేశంతో మీరు క్షమాపణ చెప్పండి, అనిత గారితో కూడా మాట్లాడి దీనికి ఒక ఫుల్‌స్టాప్ పెడదామంటే దిక్కార ధోరణితో వ్యవహరించారు. అంటే సభలంటే గౌరవం లేదు, సంప్రదాయాలంటే గౌరవం లేదు. ఇట్లాంటి వాళ్లను నియంత్రించడంలో మనం ఎక్కడా వెనకడుగు వేయకూడదు. వెనకడుగు వేస్తే ఇది ప్రజాస్వామ్యానికి చాలా ప్రమాదకరం. కాబట్టి చట్ట సభల

సాంప్రదాయాలను మనం కాపాడుకోవాలి. గౌరవాన్ని పరిరక్షించుకోవాలి. మన స్వయం ప్రతిపత్తిని, మన సార్వభౌమాధికారాలను ఎక్కడా విడిచి పెట్టకుండా వాటిని మరింత పరిపుష్టం చేసుకునే దిశగా మన అడుగులు పడాలి. దానికి మండలి బుద్ధ ప్రసాద్ గారి కమిటీ ఏదైతే ప్రివిలేజ్ కమిటీకి రికమెండ్ చేసిందో.... వాళ్లు ఒకటే చెబుతున్నారు. మా రోజా గారికి అవకాశం ఇవ్వలేదని. ఎన్నిసార్లు అవకాశం ఇస్తారు? మండలి బుద్ధ ప్రసాద్ గారి కమిటీ చాలా కాలం విచారణ చేసింది. అప్పుడు విష్ణుకుమార్ రాజు గారు ఆమెకు అవకాశం ఇచ్చారు. నాలుగు సార్లు ప్రివిలేజ్ కమిటీ సమావేశం నిర్వహించింది. ఇట్లాంటి సంఘటన జరిగినప్పుడు రెండో రోజో, మూడో రోజో తీర్పిచ్చిన ఉదంతాలు కూడా మనం అనేకం పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో చూస్తున్నాం.

3.40 PM (36)

కాబట్టి తగినంత సమయమిస్తున్నా, ఎన్ని రోజులు కావాలంటే అన్ని రోజులు ఎన్ని సార్లు కావాలంటే అన్నిసార్లు సమయమిస్తూన్నా, దానిని సద్వినియోగం చేసుకోకుండా ఒక దిక్కార ధోరణితో వ్యవహరిస్తున్న వారి పట్ల మనం కఠినంగా నిర్ణయాలను తీసుకోకపోతే చట్టసభలకు ఉన్న గౌరవం ప్రజల్లో ప్రశ్నార్థకం అవుతుంది. భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి అశ్లీలకరమైన, జుగుప్సాకరమైన, ప్రజాస్వామ్య వాదులు భరించలేని దృశ్యాలను చట్టసభల్లో మనం చూడాల్సిన ప్రమాదం ఉంటుంది. కాబట్టి దయచేసి చట్టసభల గౌరవాన్ని కాపాడే క్రమంలో మనం తీసుకోవాల్సిన చర్యలు కఠినంగా ఉండాలి. ఈరోజు ఏదైతే ప్రివిలేజెస్ కమిటీ రెకమండ్ చేసిందో, ఆ రెకమండేషన్స్‌ని పూర్తిగా ఈ సభ ఆమోదిస్తే సభా సంప్రదాయాలను గౌరవించే క్రమంలో తీసుకునే చర్యలకు ప్రజల ఆమోదం కూడా ఉంటుందని తమరి ద్వారా మనవి చేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పితాని సత్యనారాయణ: అధ్యక్షా ఈరోజు సమస్య ఒక సున్నితమైన సమస్య అయినప్పటికీ సభాసంప్రదాయాలను గౌరవించవలసిన బాధ్యత పార్టీలకు అతీతంగా సభ్యులందరి మీద ఉన్నది. సభాసంప్రదాయాలను, హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క వ్యక్తి మీద, శాసనసభాపతిగా మీరు ఆ కార్యక్రమాన్ని నిర్వర్తించడంలో మంచిచెడ్డలను ఆలోచన చేసి నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అంతేకాకుండా ఈరోజు వచ్చిన పరిస్థితి ఏదైతే ఉందో, సభా హక్కులకు సంబంధించి ప్రివిలేజెజ్ కమిటీకి సభ్యులు ఇచ్చిన నోటీసు కానివ్వండి, కొంత మంది సభ్యులు తెలిసి తెలియక అనుకోని రీతిలో జరిగిన విషయాలకు క్షమాపణలు కోరిన విషయాలను కూడా ఈ సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. అంతేకాకుండా ఇదివరకు అనేక మార్లు అనేక సభల్లో జరిగిన అంశాలను కూడా మనం చూసినట్లయితే, ఎప్పటికప్పుడు సభానాయకుడిగా సభా సంప్రదాయాలను గౌరవించుకుంటూనే, స్పీకర్‌గా, ప్రతిపక్ష నాయకుడిగా ఉండవలసిన హోదాలను కూడా మెయింటెయిన్ చేసుకునే సుసాంప్రదాయమైన ఈ సభలో అనుకోని రీతిలో ఈరోజు జరుగుతున్న సంఘటనలను చూసినట్లయితే

ప్రత్యేకంగా కొన్ని విషయాలను మనం ఆలోచించవలసిన పరిస్థితి ఏర్పడింది. భారత రాజ్యాంగం ప్రకారం ఏవైతే మూడు వ్యవస్థలుగా మనం చెప్పుకుంటామో ఈరోజు ఒకరికొకరు ప్రశ్నించుకొనే పరిస్థితి ఏర్పడిన నేపథ్యంలో ఈరోజు నిర్ణయాలను చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాజ్యాంగం ప్రకారం నడుస్తున్న లెజిస్లేచర్, జుడీషియరీ, ఎగ్జిక్యూటివ్ ఏవైతే బాడీస్ ఉన్నాయో, ఆ బాడీస్‌ని కూడా మనం గౌరవించుకుంటూ వెళ్లివలసిన పరిస్థితి ఉంది. ఒకరి మీద ఒకరు మేమంటే మేమనే సంప్రదాయం కాకుండా, ఒకరిని ఒకరు గౌరవించుకునే సుసాంప్రదాయమైన కార్యక్రమాలను చేసుకున్నప్పటికీ, ఆర్టికల్-212 ప్రకారం మన శాసనసభకు ఏవైతే హక్కులు ఉన్నాయో, వాటిని ఉల్లంఘించనంతవరకు కోర్టులు మన దాంట్లో ఇంటర్ఫియర్ కావడానికి హక్కు లేదని ఆర్టికల్స్ చెబుతున్నప్పటికీ, రాజ్యాంగం ప్రకారం కాన్టిట్యూషనల్ కోర్ట్స్ అనే ఒక వ్యవస్థను ఏర్పాటు చేసుకొని ఆర్టికల్-32, ఆర్టికల్-226 ప్రకారం రెవ్యూ చేసి డెసిషన్ తీసుకోవడం జరుగుతుందని రాజ్యాంగం చెప్పడం జరుగుతోంది. ఎప్పుడైతే రాజ్యాంగానికి విఘాతం ఏర్పడుతుందో అప్పుడు మాత్రమే కోర్టులు ఇంటర్వీన్ కావడానికి అవకాశం ఉందనే విషయాన్ని మనం గమనించినట్లయితే, ఈరోజు ఎవరైతే సభ్యురాలు రోజా గారు సభాహక్కులను ఉల్లంఘించిందని గానీ ఒక సభ్యురాలి మీద మాట్లాడిన తీరు గానీ చూసినట్లయితే, టోటల్‌గా సభాసంప్రదాయాలను ఉల్లంఘించిందనే విషయాన్ని వాస్తవంగా ఒప్పుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఈరోజు ఇటువంటి పరిస్థితులు వచ్చినప్పుడు, కోర్టులు ఇంటర్వీన్ అయి 212 కాదు, మాకు సభ్యురాలి హక్కులను కాలరాశారనే విధంగా మాట్లాడుతున్న పరిస్థితిని చూస్తే, ఎక్కడా కోర్టులు లెజిస్లేచర్ పాస్ చేసిన ఆర్డర్ ఏదైతే ఉంతో, టోటల్‌గా wisdom of majority of public తీసుకొని, చేసిన విధంగా దానిని క్వశ్చన్ చేయడానికి Jurisdiction లేదనేది నా వాదన. ఇక్కడ రూల్-340(2)ను వాళ్లు ఏదైతే ప్రశ్నిస్తున్నారో దానిని కూడా ఆలోచన చేస్తే మనకు గైడ్ చేయాల్సిన కోర్టులు, మన హక్కుల్ని, చట్టసభలో ఉండే హక్కుల విషయంలో జుడీషియరీ ఇంటర్ఫియర్ కావాలంటే ఒక అడ్వజరీ బోర్డుగా ఉండాలి తప్ప మన రాతను, మన డైరెక్షన్‌ని, మన నిర్ణయాన్ని ప్రశ్నించే విధంగా ఉన్న పరిస్థితులను చూస్తే విచారాన్ని వ్యక్తం చేస్తున్నాను. ఈ చట్టసభకు సంబంధించిన హక్కుల విషయంలో, వాళ్లు ఇంటర్ఫియర్ కావడం మంచిది కాదని నా ఆలోచన. అటువంటి పరిస్థితి ఏర్పడినప్పుడు జుడీషియరీ మాత్రం అడ్వైజరీ బోర్డుగా ఉండి, ఇటు రాష్ట్రపతి గారికి అటు ప్రధాన మంత్రి గారికి, అలాగే చట్టసభలకు వచ్చిన సమస్యల మీద, ఆ హక్కుల్ని ఏ రకంగా వినియోగించుకుంటే బాగుంటుంది, ఏవిధంగా సరిచేస్తే బాగుంటుందనేది సలహానిచ్చే విధంగా జుడీషియరీ ఉండాలని కోరుకుంటున్నాను. అంతేకాకుండా ఇటువంటి పరిస్థితిని చక్కదిద్దడం కోసం, మనందరం మన హక్కుల్ని గౌరవించుకునే పరిస్థితి ఇవాళ చట్టసభకు ఉండాలి. హక్కుల్ని రక్షించుకునే కార్యక్రమాలు ఉండాలి. అయితే ఎవరైతే సభ్యులు క్షమాపణలు కోరారో వారికి శిక్ష లేకుండా చూడటంతోబాటు ఎవరైతే శిక్షార్హతపొంది రియలైజ్ కాని సభ్యులు ఉన్నారో వారికి శిక్షను అమలు జరపాలని మరొక్కసారి కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి డి.ఎ.సత్యప్రభ (చిత్తూరు)ః ధన్యవాదాలు అధ్యక్ష. ఏ రాష్ట్రానికి ఉన్న నిబంధనలకు అనుగుణంగా ఆ రాష్ట్రం రాజ్యాంగ వ్యవస్థ నడుస్తుంది. రోజాగారికి ఈ రాజకీయ విధానాలు తెలియక కాదు, తెలిసి చేసిన తప్పులు మన్నింపు అనే అర్హతను కోల్పోతాయని సభా ముఖంగా మీకు తెలుపుతున్నాను. ఇక్కడ రోజా గారు హద్దు మీరి ప్రవర్తించిన తీరు స్త్రీ జాతికే అవమానకరమైన విధానంలో ఆమె ప్రవర్తించింది. ఇక్కడ ఆమెను విమర్శించడం కాదు గాని మన సంప్రదాయం, మన పద్ధతులు, మన భారతీయ సంస్కృతి, రీతినీతుల్ని కొంచెం తెలుసుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది. మన భారతదేశం హిందూ దేశం. హిందూ సంస్కారం ఏమంటే, కట్టు, బొట్టు, జుట్టు ఆ రీతిని బట్టి ఆ భారత స్త్రీ సంస్కారాన్ని తెలుపుతుంది. దాని విషయంలో మన రోజాగారి తీరు ఎలా ఉందంటే, అసెంబ్లీలో మనం చూశాం. ఆమె హావభావాలు, ఆమె వేషభాషలు. అంతేకాకుండా మన రాష్ట్ర కీర్తిని తెలుగు తల్లిగా ఎంచుకున్నాం. తెలుగుతల్లిగా ఎంచుకొని మనం గొప్పగా చెప్పుకుంటాము. రుద్రమ్మ భుజ శక్తి, మల్లమ్మ పతిభక్తి అని చెప్పుకుంటున్నాము. అది వాళ్ల అణకువ ఉన్న వాళ్లు చేసుకున్న కార్యాలు, వాళ్ల ఆత్మస్థైర్యం విషయంలో వారు సంపాదించుకున్న స్థానాన్ని ఈరోజు భారత ప్రజలందరూ చేరి ఒక రాష్ట్ర గీతంగా, దేశంలో పెట్టుకున్నామంటే స్త్రీలు ఎంత గొప్పతనాన్ని పొందారు అనే ఒక నిదర్శనానికి కారణమవుతున్నది. ఇలాంటి దేశంలో మన రాష్ట్రంలో ఉన్న ఒక చిన్న నగరి అనే నియోజకవర్గంలో ప్రజానాయకురాలిగా ఎన్నుకోబడిన రోజాగారు, ప్రజలకు మంచి సందేశాన్ని ఈ శాసనసభ ద్వారా తీసుకువెళ్లి అక్కడి ప్రజలకు మంచి కార్యక్రమాలను అందించడానికి బదులు, చెప్పుకోడానికే సిగ్గుచేటైన కొన్ని సన్నివేశాలను ఈ శాసనసభలో ప్రవర్తనతో చూపించడం చాలా విషాదకరమని నేను బాధపడుతూ చెబుతున్నాను.

3.50 PM (37),

తండ్రిలాంటి వ్యక్తిని కించపర్చే విధంగా ఆయన ముందుకు వచ్చి అసభ్యకరమైన పదజాలాన్ని ఉపయోగించడం సిగ్గుచేటు. ఈ సభ్య సమాజంలో స్త్రీలుగా, గృహిణులుగా మేం ఎంతో మందిమి ఇక్కడ ఉన్నాం. ఈ శాసనసభలోకి మమ్మల్ని తెచ్చి ఎంతో గౌరవమైన పదవుల్లో కూర్చోబెట్టిన కీర్తి మా ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి చెందుతుంది. అలాంటి తండ్రిలాంటి వ్యక్తి ఎదురుగా నిలబడి హేయమైనటువంటి పదజాలాన్ని వాడటం, అసభ్యపదజాలం అంటే అది స్త్రీలుగా మేం చెప్పుకోవడానికే చాలా తక్కువగా అనిపిస్తోంది. అటువంటి పదజాలాన్ని ఆమె సభలో వాడటం జరిగింది. ఇంతకు ముందు కూడా చాలా మంది సభ్యులు చెప్పారు. మరిమరీ వాటిని మనం తలచుకుంటే, చెప్పుకుంటే కూడా మనల్ని మనమే కించపర్చుకునే విధంగా ఆమె సభలో నడుచుకోవడమనేది మాకు కష్టతరంగా ఉంది. వినడానికి కూడా మాకు చాలా బాధాకరమవుతోందని తెలుపుతున్నాను. అదే కాకుండా భారతదేశంలోనే ఎక్కడ ఏ రాష్ట్ర శాసనసభలో కూడా ఇలాంటి పదజాలాన్ని మన స్త్రీ సభ్యులు వాడిన దాఖలాలు లేవని నా వరకు నేను నమ్ముతున్నాను. ఆ విషయాన్ని మీ దృష్టికి కూడా తెస్తున్నాను. అదే కాకుండా ఒక ప్రివిలేజెస్ కమిటీని కూడా ఆమె ధిక్కరించి, ఈ శాసనసభకు కూడా వచ్చే పరిస్థితిలో లేదంటే, ఆమె ఎంత గొప్ప వనితో అని చెప్పి మనమంతా విచారం వ్యక్తం చేయాల్సిన అవసరముంది. ఏది ఏమైనా

మనం ఈ శాసనసభల్లో ఇంతకు ముందు కూడా స్త్రీలను అగౌరవపర్చే విధంగా, ఈ రీతిగా ఏ స్త్రీలు గానీ, ఏ పురుషులు గానీ నడుచుకోకుండా ఉండేవిధంగా శాసనసభలో చట్టబద్ధంగా ఉండేట్టుగా సరియైన విధానాన్ని రూపొందించాలని మిమ్మల్ని ఈ సభలో ఉన్న శాసనసభ్యుల స్త్రీ మూర్తుల తరపున కోరుకుంటున్నాను.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ (పొన్నూరు): స్పీకర్ సార్, ఈ రోజు ఈ సభలో ఒక అసాధారణమైన సందర్భం. ఒక అసాధారణమైన చర్చ ఈనాడు సభ ముందుకు రావడం జరిగింది. భారత రాజ్యాంగం మన వ్యవస్థను నడిపించే విధంగా మూడు వ్యవస్థలను ఏర్పాటు చేయడం జరిగింది. అందులో లెజిస్లేచర్, జుడిషియరీ , ఎగ్జిక్యూటివ్‌లుగా ఈ వ్యవస్థలను భారత రాజ్యాంగం నిర్దేశించబడింది. ఈ వ్యవస్థలు ఎవరి పరిధిలో వారి యొక్క బాధ్యతలు నిర్వర్తించే విధంగా భారత రాజ్యాంగం మనకు స్వేచ్ఛను కల్పించిందనే విషయాన్ని ఒకసారి గుర్తు చేస్తున్నాను.

అధ్యక్షా, ఈనాడు మనం ఒకసారి ఆలోచనచేస్తే, ఈ సభ ముందు ఉన్న అంశం ఏదైతే ఉందో, ఈ సభలో సభాధ్యక్షుడిగా సభా స్థానంలో స్పీకర్‌గా ఉన్న మీరు ఈ సభను నియంత్రించే ప్రక్రియలో, సభను నడిపే ప్రక్రియలో, సభ గౌరవాన్ని కాపాడే ప్రక్రియలో, సభ గౌరవాన్ని, హుందాతనాన్ని పెంచే ప్రక్రియలో ఈ సభ ఒక అసాధారణమైన నిర్ణయాన్ని తీసుకుని ఒక శాసనసభ్యురాలైన రోజా గారిని సభ నుంచి ఒక సంవత్సరం పాటు సస్పెన్షన్ చేయడం జరిగింది. దాని మీద వారు కోర్టుకు వెళ్లడం, కోర్టులో కూడా ఒకసారి మనం చూసినట్లైతే, వారికి సంబంధించిన కేసు విషయంలో కోర్టు వారిచ్చిన జడ్జిమెంట్‌ను చూసినట్లైతే, దానిలో ఈ విధంగా మెన్షన్ చేయబడింది. “It is made clear that this Order is not an endorsement of the conduct of the Petitioner on 18.12.2015 in the House, nor against the authority of the Speaker to take action against the erring Member, but only regarding expression of Legality of the Motion dated 18.12.2015 . This Order will not preclude the House from taking any appropriate action pursuant to the pending privilege Proceedings.”

అధ్యక్షా, ఒకసారి ఈ కోర్టు జడ్జిమెంట్ కాపిని చూసినా కూడా, దీనిలో సభ్యురాలి మీద మనం ఎవరిమీదనైతే యాక్షన్ తీసుకున్నామో, సంవత్సర కాలంపాటు ఈ సభ నుంచి ఎవరినైతే సస్పెండ్ చేశామో, వారి యొక్క ప్రవర్తనను మేం సమర్థించడం లేదని స్పష్టంగా కోర్టు చెప్పడం జరిగింది. అదే విధంగా ఏదైతే సభాపతిగా మీకున్న అధికారాన్ని ప్రశ్నించడం లేదని కూడా కోర్టు స్పష్టంగా చెప్పడం జరిగింది. అదే విధంగా ఏదైతే ఈ సభ ద్వారా కమిటీలను మనం ఏర్పాటుచేసుకున్నామో, ప్రివిలేజెస్, ఎథిక్స్ కమిటీలాంటివి, వాటి యొక్క ప్రొసీడింగ్స్ కూడా ఏ విధమైన అడ్డంకి కాదనేది కూడా కోర్టు స్పష్టం చేసింది. కానీ, ఒకే ఒక అంశం ఏదైతే ఉందో, ఈ యొక్క procedural lacuna అనే దాని మీద ఏదైతే జడ్జ్‌మెంట్ ఇవ్వడం జరిగిందో, భారత రాజ్యాంగం స్పష్టంగా పేర్కొనడం జరిగింది.

అధ్యక్షా, Article 122: "Courts not to inquire into Proceedings of Parliament: (1) The validity of any proceedings in Parliament shall not be called in question on the ground of any alleged irregularity of procedure".

అధ్యక్షా, అలాగే Article 212: "Courts not to inquire into Proceedings of the Legislature:

దీనిలో చాలా స్పష్టంగా ఉంది.The validity of any proceedings in the Legislature of a State shall not be called in question on the ground of any alleged irregularity of procedure".

దీనిలో స్పష్టంగా భారత రాజ్యాంగపరంగా మనం చేసేదాంట్లో procedural lapses ఉన్నాకూడా వాటిని ప్రశ్నించే అధికారం ఏ కోర్టులకు కూడా లేదనేది భారత రాజ్యాంగంలో చాలా స్పష్టంగా తెలియజేయబడింది.

అధ్యక్షా, మనకందరికి కూడా తెలుసు. ఈ సభలో సభ్యులుగా ఉన్న మనం శాసనసభ్యులుగా ఎన్నికైన తరువాత ఎన్నో అంశాలపై ఎన్నో రకాలుగా మనకంటూ కొన్ని రూల్స్‌ను ఏర్పాటు చేసుకుంటాం. మన సభలో సభ్యుల యొక్క ప్రవర్తన ఎలా ఉండాలనే విషయంలో కూడా ఒక పద్ధతి ఉంటుంది. ఒక రూల్ ఉంటుంది. ఇలా నేను సభలో నిలబడి మాట్లాడాలన్నా, సభలో ఏ విధంగా సభ్యుడు మాట్లాడాలి, మాట్లాడాల్సిన విధానమేమిటి, మాట్లాడే ప్రక్రియలో ఏ విధంగా మనం ఉండాలి అనే అంశంలో మనం కూడా మన రూల్స్‌లో స్పష్టంగా పెట్టుకున్నాం. రూల్ నంబర్లు 319, 320, 318 కావచ్చు. వాటిల్లో స్పష్టంగా సభలో ప్రస్తావించే అంశాలే కావచ్చు, ప్రసంగించేటప్పుడు మనం ఏ విధంగా నియమాలు పాటించాలి, అదే విధంగా మనం ఒక వ్యక్తి మీద ఆరోపణలు చేయాలి అనుకున్నప్పుడు మనం అనుసరించాల్సిన విధానాలేమిటి అనే దాని మీద కూడా మన రూల్స్‌లో స్పష్టంగా పొందుపర్చుకోవడం జరిగింది.

అధ్యక్షా, ఈ సభకు సంబంధించిన హక్కులను కూడా వివిధ సందర్భాల్లో మనకు సభ రూల్స్ ద్వారా నడవడం ఒక ఎత్తు అయితే, మనకు సభ సంప్రదాయల పరంగా కూడా ఈ సభ నడుస్తందనేది గుర్తుంచుకోవాలి. ఎందుకంటే, రూల్స్ కొంత వరకే పరిమితమవుతాయి. దాని తరువాత సభ అనేది తరాల తరబడి వస్తున్న సంప్రదాయాలకనుగుణంగా ఈ సభ నిర్వహించబడుతున్న సందర్భాలను కూడా ఒకసారి గుర్తుచేస్తున్నాను. అందులో ఒకసారి కౌల్ అండ్ షక్దర్ పుస్తకం గురించి చెప్పుకోవాలి., ఏ సందర్భంలోనైనా సభ కావచ్చు, సభ నడిచే తీరు కావచ్చు, నడపాల్సిన విధానాలు కావచ్చు, మనకు కావాలనుకున్నప్పుడు ఇవాళ మన భారత దేశంలో ఉన్న పార్లమెంటరీ ప్రొసీజర్లో మన యొక్క భారత రాజ్యాంగం పరంగా శాసనసభలు కావచ్చు లేదా పార్లమెంట్ కావచ్చు ఎక్కువగా మనం అనుసరించేది కౌల్

అండ్ షక్డర్ పుస్తకంలో పొందుపరచిన నియమనిబంధనలు మరియు విధానాలు. దీనిలో స్పష్టంగా వివిధ సందర్భాల్లో మనకున్న అధికారాలు ఏమిటనేది కూడా చెప్పడం జరిగింది. "The right of the House to be the sole judge of lawfulness on its own proceedings. The Parliament is sovereign with in its limits assigned to it, by the Constitution. There is inherent right in the House to conduct its affairs, without any interference from an outside body. The Court is not in any sense whatever a Court of appeal or revision against the Legislature or against the Ruling of the Speaker, who as a holder of an Office of the highest distinction has the sole responsibility cast up on him maintaining the prestige and dignity of the House".

అధ్యక్షా, ఈ సభకు సంబంధించిన ప్రిస్టేజ్ గానీ, డిగ్నిటీ గానీ అది మీ ద్వారానే కాపాడబడుతుందనేది కూడా కౌల్ అండ్ షక్డర్‌లో స్పష్టంగా చెప్పడం జరిగింది. అట్లాగే మనకు సభ పరంగా కొన్ని హక్కులుంటాయి. ప్రివిలేజెస్‌కు సంబంధించి మనకు రాజ్యాంగ పరంగా ఆర్టికల్ 194 లో సభ్యులుగా మనకున్న హక్కులు గానీ, అలాగే రాజ్యాంగం మనకు ప్రసాదించిన దాంట్లో మనం మాట్లాడే దాంట్లో కావచ్చు, లేదా ఈ సభలో మనం అనుసరించే దానిలో కానివ్వండి, ఎన్నోసార్లు మనం శాసనసభ్యులుగా, పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికైన తరువాత కొన్ని ప్రివిలేజెస్ ఏవైతే ఉన్నాయో వాటిని భారత రాజ్యాంగంలో పొందుపర్చినటువంటి విషయం మనకందరికీ తెలిసిందే.

అధ్యక్షా, దాంట్లో భాగంగా Breach of privilege అనే దానికి సంబంధించి ఈ కౌల్ అండ షక్డర్ పుస్తకం నందు స్పష్టంగా అర్థాన్ని పేర్కొన్నారు.

4.00PM (38)

Breach of Privilege means, disregard of any Rights, Privileges and Immunities, either of the Members of the Parliament individually, or of the House in its collective capacity. అలాగే ఇక్కడ Contempt of the House కూడా ఒకటుంది అధ్యక్షా. Breach of Privileges మాత్రమే కాదు, మనం ఏదైతే ఈ హౌస్‌యొక్క ఆదేశాలను ధిక్కరిస్తే, Contempt of the House కింద కూడా తీసుకునే ఆస్కారం Contempt Provision కూడా సభకు అధికారాలు ఇచ్చిందనే విషయాన్ని ఒకసారి గుర్తు చేస్తున్నాను. ఆవిధంగా చూసుకున్నప్పుడు

> "Any act or omission which obstructs or impedes either House of Parliament in performance of its functions or which obstructs or impedes any Member or Officer, of such House in the discharge of its duty".

ఈవిధంగా మనకు Contempt కి సంబంధించిన అధికారాలు కూడా ఇవ్వడం జరిగిందని గుర్తుచేస్తున్నాను. Kaul and Shakdher, page No.119 "Courts not to inquire into the Proceedings of the Parliament." ఇందులో మనకు రాజ్యాంగ పరంగా కావచ్చు సంప్రదాయ పరంగా కావచ్చు ఏ అంశాలనైనా తీసుకుంటే సభ నడిపే ప్రక్రియలో సభా గౌరవాన్ని కాపాడే ప్రక్రియలో

సభతీసుకునే నిర్ణయాన్ని ప్రశ్నించే అధికారం కానీ, సభ తీసుకునే నిర్ణయాలను ఏ కోర్టులో కూడా ప్రశ్నించే సమస్యే ఉత్పన్నం కాదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఈరోజు ఈ అంశం మన ముందుకు ఎందుకు వచ్చిందనేది మనం ఆలోచించాల్సిన అవసరం ఉంది. 14వ శాసనసభ ఏర్పాటైన తరువాత ఎన్నో సందర్భాల్లో ఈ సభలో మనం చూశాం. ఏదైతే సభ్యుల ప్రవర్తన కావచ్చు, సభ్యులు కావచ్చు ఎన్నో సందర్భాల్లో సభాపతిగా సభ్యుల్ని మందలించిన విషయాన్ని కూడా గుర్తు చేస్తున్నాను. గౌరవ ప్రతిపక్ష సభ్యుల్ని నాకు తెలిసినంత వరకు రెండు సందర్భాల్లో మందలించారు, ఆవిషయాన్ని కూడా ఒకసారి గుర్తు చేస్తున్నాను. తేది, 22-12-2014, సభలో గొడవలు జరిగిన సందర్భంలో మహిళా శాసనసభ్యురాలు శ్రీమతి ఆర్.కె.రోజా గారు ఎవరైతే ఉన్నారో వారు ఆరోజు సభలో సభ్యులు శ్రీ జి. బుచ్చయ్యచౌదరి గారు కూర్చున్న సీటు దగ్గరకు వెళ్లడం జరిగింది. బుచ్చయ్య చౌదరి గారిపై ప్రతిపక్ష సభ్యులు దాడిచేసేటంతటి ప్రక్రియ చేశారు, ఆ మధ్యలో మేము ఉన్నాం. ఆ మహిళా శాసనసభ్యురాలు వారి తండ్రి వయసంతటి వయస్సున్న బుచ్చయ్య చౌదరి గారి మీద ఉచ్చరించడానికి వీలు లేని భాషనుపయోగించి బుచ్చయ్య చౌదరి గారితో మాట్లాడిన సందర్భాన్ని కూడా నేను గుర్తుచేస్తున్నాను. అలాగే గౌరవ మంత్రులపై కూడా ఎలాపడితే అలాగు ఇష్టారాజ్యంగా మాట్లాడిన సందర్భం ఉంది. ఆవిషయంపై సభలో చర్చ జరిగిన సందర్భంగా తమ నుండి ఒక సూచన కూడా మా అందరకు చేశారు. ఆనాటి సభా విషయాల ప్రొసీడింగ్స్‌పై అధికారపక్షం నుండి ఇద్దరూ, ప్రతిపక్షం నుండి ఇద్దరూ, బీజేపీ నుండి ఒకరి చొప్పున తీసుకొని ఐదుగురు సభ్యులుండే కమిటీని ఏర్పాటు చేద్దామని ఆనాడు సభలో జరిగిన అంశాలు, ఉపయోగించిన పదజాలంపై సభలో జరిగిన ప్రొసీడింగ్స్ రికార్డులన్నింటిని కమిటీ ద్వారా పరిశీలించి చర్యలు తీసుకుందామని చెప్పిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఎందుకంటే కొన్ని కారణాలు ఆపాదించినప్పుడు, ఉద్దేశాలు ఆపాదించినప్పుడు కూడా సభాపతిగా మీరు ఆరోజు ఐదుగురు సభ్యులతో కమిటీని వేసి ఏదైతే ఆరోజుకు సంబంధించి తేది 22.12.2014నాటి సంఘటనలు ఏవైతే ఉన్నాయో ఆరోజు సభలో ఉన్న మహిళా సభ్యురాలు శ్రీమతి ఆర్‌కే.రోజా గారు గాని, ఇతర ప్రతిపక్ష సభ్యుల మాటల్ని రికార్డుల పరంగా పరిశీలిద్దాం, పరిశీలించిన పిదప మనం చర్యలు తీసుకుందామనే ప్రతిపాదన వచ్చిన తరువాత మళ్లీ వాళ్లు ముందుకు వచ్చి వారియొక్క విధానాన్ని కోరడం జరిగిందని తెలియజేస్తున్నాను.

మళ్లీ ఇదే సభలో గౌరవ శాసనసభ్యురాలు శ్రీమతి ఆర్.కె.రోజా గారు మార్చి 18, 2015నాటి సంఘటన మనందరికీ తెలుసు. వారు పోడియం దగ్గరకు వచ్చిన సందర్భంలో గౌరవ మంత్రి వర్యులు శ్రీమతి పీతల సుజాత గారిని ఉద్దేశించి, ఆమె కాలు చూపించడం గానీ, నడుము చుట్టూ చేతులు చూపించడం గాని, మనందరం టీవిల్లో చూశాం. అలా ఒక సందర్భంగానే కాదు. దళిత వర్గానికి చెందిన పీతల సుజాత గారు రెండవసారి శాసనసభ్యురాలుగా పనిచేస్తున్నది. సుజాత గారిని ఏవిధమైన అవమానకరం చేశారో, వారి వైఖరిని సభ సాక్షిగా చూపెట్టారో మనం చూశాం. అదేవిధంగా డిశంబరు 18వ

తేదీన సభలో మనం చర్చలు చేపడుతుంటాం, ఎవరి వాదనలు వారు చెప్పొచ్చు, వినిపిస్తుంటారు, ఎవరి వాదనలు నిజం, ఎవరి వాదనలు నిజం కాదు అనేది చివరిగా ప్రజలు అంతిమ నిర్ణయం చేస్తారు.

అటువంటి ప్రక్రియలో భాగంగా, ముఖ్యమంత్రి గారి ప్రకటనలో భాగంగా సభలో చర్చ జరుగుతున్న సందర్భంలో ప్రతిపక్ష నాయకులు గారికి తమ ద్వారా గుర్తు చేస్తున్నాను. ప్రతిపక్ష నాయకులు శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి గారు వారియొక్క సభ్యుల్ని మీరు ముందుకు వెళ్లండి అని పంపిస్తూ ముఖ్యమంత్రి గారి వైపుకు పంపించడం జరిగింది. ఆమేరకు అప్పుడు అక్కడ నుండి ఇక్కడకు వచ్చి వారు గౌరవ సభానాయకుని పట్ల గానీ, సభాపతి గారి పట్ల కాని, ఎవరన్నా సభ్యులు మధ్యలో మాట్లాడినా, ఎవరు మాట్లాడితే వారిని ఇష్టారాజ్యంగా ఈ సభలో నేను ఏదైనా మాట్లాడొచ్చు అని సభ్య సమాజం తలదించుకునే విధంగా శ్రీమతి ఆర్.కె.రోజా గారు వాళ్లు మాట్లాడిన విషయాన్ని ఒక్కసారి గుర్తుచేస్తున్నాను. లక్షల మంది ప్రజలు మనల్ని ఈ సభకు ఎన్నుకున్నారు, ఈ సభకు ఒక ప్రతిష్ట ఉంది. ఈ సభకు ఒక గౌరవం ఉంది. ఆ గౌరవాన్ని, ప్రతిష్టను దిగజార్చే విధంగా ప్రతిపక్ష సభ్యులు డిసెంబరు నెల 18వ తేదీన ప్రవర్తించిన తీరును ఒక సారి గుర్తు చేస్తున్నాను.

వాటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని గత మూడు, నాలుగు సందర్భాలలో కూడా ఈ సభలో ఉన్న అధికార పార్టీకి చెందిన శాసనసభ్యులు మైకుల ద్వారా కావచ్చు లేదా మైకులు లేకుండా కావచ్చు ఆ సభ్యుల యొక్క వాఖ్యల వల్ల మానసికంగా బాధపడిన వాళ్లు చాలామంది ఉన్నారు. రోజా గారి బాధితులు చాలామంది ఉన్నారు. వారి నాయకుడు చెబుతున్నారు. ఆమేదో ఒక అబల అని చెబుతున్నారు, ఆమె అబల కాదు అధ్యక్షా, ఇందాక మనవాళ్లు స్టేట్‌మెంట్ కూడా చదివి వినిపించారు. ఇక్కడే కాదు సభ బయట కూడా ఆమె మాట్లాడారు చేయగలిగితే నన్ను రెండే చేయాలి, ఒకటి చంపాలి రెండవది ఎవరన్నా ***చేస్తే చెయ్యాలి, *** చేసే వాళ్లు ఎవరున్నారని ప్రశ్నించిన సందర్భాన్ని నేను ఒకసారి గుర్తుచేస్తున్నాను.

సభలోనే కాదు సభ బయట కూడా ఇలా వ్యవహరిస్తున్నారు. నేను సభలో ఏమైనా మాట్లాడినా చెల్లుతుంది అనే దృక్పథం ఏదైతే ఉందో అది అహంకార ధోరణి అనేది సరైంది కాదని తెలియజేస్తున్నాను. వారెలా సభ్యులో మేమందరం కూడా ఈ సభలో సభ్యులమే. ఇతర సభ్యుల హక్కుల్ని కాలరాసే అధికారం ఇంకొక సభ్యునికి లేదు. మిగతా సభ్యుల హక్కుల్ని హరిస్తూ, అవమానకరమైన రీతిలో జుగుప్సాకరమైన భాషను ఉపయోగిస్తూ, ఈ సభ ప్రతిష్టను ఇతర సభ్యుల హక్కుల్ని కాలరాసిన వైనాన్ని ఒక్కసారి గుర్తు చేస్తున్నాను. ఈసభలో గతంలో కూడా చాలా సంఘటనలు జరిగాయన్న విషయాన్ని మనం గుర్తించుకోవల్సిన అవసరం ఉంది.

*** Expunged as ordered by the Chair

2004-09వ సంవత్సరపు కాలంలో శాసనసభ్యులు శ్రీ కరణం బలరామ కృష్ణమూర్తి ఈ సభలో కాకుండా వారి నియోజకవర్గం అద్దంకిలో మాట్లాడారని చెప్పి సభలో ఒక ప్రివిలేజ్ మోషన్ ఇచ్చి వారిపై చర్యలు తీసుకోవడం జరిగింది. బలరాం గారిపై చర్యలు తీసుకున్న ప్రక్రియను చూసినట్లైతే, నేను ఏవిధంగా స్పీకరు గారిని ఉద్దేశించి వ్యాఖ్యలు చేయలేదు ఫైనాన్స్ మినిస్టర్ గారిని ఉద్దేశించి చేశాను అని కమిటికి చెప్పడం జరిగింది. కమిటీ ముందుకు బలరాం గారు ఒక సీడి తెచ్చి ఇచ్చారు. చీప్‌విఫ్ గారు ఒక సీడీని తెచ్చి ఇచ్చారు. చీప్‌విఫ్ గారిచ్చిన సీడీని మాకు ఇవ్వండి అని కోరినా కూడా సభ్యులుగా ఉన్న బలరాం గారికి ఇచ్చిన పరిస్థితులు లేవు. మాకు కొంత సమయం కావాలి, నా దగ్గర ఉన్న ఎవిడెన్స్‌లు ఇస్తామని చెప్పినా కూడా సభ బయట ఎక్కడో జరిగిన అంశాలను రాజకీయ పరమైన వైరాలను దృష్టిలో ఉంచుకొని మేము ఆనాడు వ్యతిరేకించినా కూడా బలరాం గారిని ఆరు నెలలపాటు సస్పెండ్ చేస్తూ, సభ ఒక తీర్మానం చేసిందన్న విషయాన్ని కూడా గుర్తుంచుకోవాల్సి ఉంది.

ఈరోజు రోజా గారికి సంబంధించిన అంశం మాత్రం ఎక్కడో జరుగలేదు. ఈ సభలోనే జరిగింది. ఈ సభ సాక్షిగా ఇంతమంది సభ్యుల సాక్షిగా ఆమె ఏవిధంగా జుగుప్సాకరంగా మాట్లాడింది, ఇతర సభ్యుల మనో భావాలు దెబ్బతినే విధంగా సభ ప్రతిష్ట దెబ్బ తినే విధంగా ఏవిధంగా మాట్లాడింది అనేది మన కళ్లముందు మెదులుతున్న విషయం తెలిసిందే, దానిని దృష్టిలో ఉంచుకొనే ఈ సభ తీర్మానం చేసిన విషయం ఒక్కసారి గుర్తు చేస్తున్నాను.

ఈనాడు మనముందు రెండు అంశాలున్నాయి. ఈ 14వ శాసనసభ ఏర్పడిన తరువాత గత శాసనసభ సమావేశాలు కావచ్చు, ఈశాసనసభా సమావేశాలు కావచ్చు గతంలో జరిగిన సంఘటనలు ఏవైతే ఉన్నాయో వాటిమీద సభ్యుల ప్రవర్తన కావచ్చు, అనిత గారు సభాపతిగారికి ఇచ్చిన ఫిర్యాదుపై మండలి బుద్ధ ప్రసాద్ గారి అధ్యక్షతన శ్రీకాంత్ రెడ్డి గారు, శ్రావణ్ కుమార్ గారు, విష్ణుకుమార్‌రాజు గారిని కమిటీ సభ్యులుగా నియమిస్తూ విషయాన్ని కమిటీకి అప్పగించారు. అధ్యక్షా దీనిలో ఉన్న భాష ఎవరన్నా చదివితే, సభ్య సమాజం అంతా బయటకు వెళ్లితే వారిని ఎట్లా కొడతారో నాకు తెలియదు. మామూలు సామాన్య మానవుడి కన్నా పాత కాలంలో " చదువుకున్న వాని కంటే చాకలి వాడు మేలు " అని ఒక సామెత చెబుతారు.

4.10 pm (39)

కానీ, మనం శాసనసభ్యులుగా ఉండి, ఉన్నత స్థాయిల్లో ఉండి, మనయొక్క స్థాయిని దిగజార్చేవిధంగా మనలో ఉన్న కొంతమంది సభ్యులు వాడిన పదజాలం చూస్తే, ఇని చాలా బాధాకరం. మరి దీనికి సంబంధించి స్పష్టంగా గౌరవ సభాపతి శ్రీ మండలి బుద్ధ ప్రసాద్‌గారి నేతృత్వంలోని కమిటీ కూడా అన్ని విషయాలూ పరిశీలించడం జరిగింది. వీడియోలు కావొచ్చు, మనదగ్గరున్న రికార్డులు

కావొచ్చు, వాటన్నిటినీ కూడా పరిశీలన చేసి Privilege Committee కి కొన్ని recommendations కూడా చేయడం జరిగిందనే విషయాన్ని ఒకసారి గుర్తు చేస్తున్నాను. ఆ రిపోర్టును Privilege Committee కి కూడా పంపించడం జరిగింది. అధ్యక్షా, మనం ఒకసారి చూస్తే, బయట ప్రతిపక్ష నాయకుడు గాని, వాళ్ల సభ్యులు గాని చాలా విషయాలు చెబుతున్నారు. ఏదో ప్రతిపక్ష సభ్యులకి అవకాశం ఇవ్వనట్టు, ఏకపక్షంగా ఈ సభలో అధికార పార్టీకి మెజార్టీ ఉంది కాబట్టి, మీరు నిర్ణయం తీసుకున్నారనే విధంగా చెబుతున్నారు. నేను ఒకటే అడుగుతున్నాను. వారితో ఉన్న సహచర శాసనసభ్యులు, ఎవరినైతే ప్రివిలేజ్ కమిటీ పిలిచినప్పుడు మిగతా సభ్యులందరూ కూడా కమిటీకి హాజరు కావడం జరిగింది. వాళ్లందరూ కూడా వెళ్లి, వాళ్ల వ్యాఖ్యలు ఏవైతే ఉన్నాయో, ప్రివిలేజ్ కమిటీ ముందు వాళ్ల వ్యాఖ్యలు ఏవిధంగా మాట్లాడారూ, ఏంటీ అని చెప్పినప్పుడు, మిగతా సభ్యులు ఎవరైతే ఉన్నారో వాళ్లందరూ కూడా వెళ్లి, తమ వ్యాఖ్యలను చూసిన తర్వాత వాళ్లు విచారం వ్యక్తం చేయడం జరిగింది. వారు ఇది పొరపాటు అని చెప్పడం జరిగింది. ఎవరైతే పొరపాటు అని చెప్పారో, గౌరవ ఉప సభాపతిగారి నేతృత్వంలో కమిటీ గాని, అలాగే ప్రివిలేజ్ కమిటీ గాని కొన్ని రికమెండేషన్స్ చేసింది. ఎవరైతే ముగ్గురు సభ్యులున్నారో, శ్రీ చెవిరెడ్డి భాస్కరరెడ్డి కావొచ్చు, అలాగే శ్రీ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కావొచ్చు, అలాగే మూడవ వ్యక్తి శ్రీ జ్యోతుల నెహ్రూ కావచ్చు. వారు ముగ్గురివి కూడా ప్రథమ తప్పు కింద తీసుకుని మిగతా ఇద్దరు ఎవరైతే ఉన్నారో, శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు (నాని), శ్రీమతి ఆర్.కె. రోజాగారి మీద యాక్షన్ తీసుకోవాలని కూడా రికమెండ్ చేయడం జరిగింది. అలాగే శ్రీమతి ఆర్.కె.రోజాగారి మీద సస్పెన్షన్‌కు సంబంధించి గాని, శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు (నాని) గారి మీద చర్యలు తీసుకునే విధంగా గౌరవ ఉప సభాపతి నేతృత్వంలో వేసిన కమిటి, ప్రివిలేజ్ కమిటీకి రికమెండ్ చేయడం జరిగింది.

అధ్యక్షా, దీంట్లో మనం ఒకసారి ఆలోచన చేస్తే, ప్రివిలేజ్ కమిటీ మీటింగ్ జరిగినప్పుడు గౌరవ ఇతర సభ్యులందరూ వెళ్లారు. ఎందుకంటే మిగతా సభ్యులందరూ కూడా వెళ్లినప్పుడు వాళ్లయొక్క విచారం వ్యక్తం చేయడం జరిగింది. వాళ్ల విచారం వ్యక్తం చేస్తూ, ఇటువంటి పొరపాట్లు ఉత్పన్నం కావు అని ప్రివిలేజ్ కమిటీ ముందు చెప్పారు. కానీ, ఇక్కడ శ్రీమతి ఆర్.కె. రోజాగారి విషయం ఒకసారి చూడాలి. వారు ఒక ఆరోపణ చేస్తున్నారు. శ్రీమతి ఆర్.కె. రోజాగారికి ఎటువంటి అవకాశం ఇవ్వలేదు అనే విధంగా ఆరోపణ చేయటం జరిగింది. అధ్యక్షా రోజాగారిని కమిటీ ముందు హాజరు కావాలని పంపిస్తే, నాకు కొంత సమయం కావాలి, మీరు కొంత సమయం ఇవ్వండని చెప్పి 1వ తేదీన ఆమె ఒక లేఖను పంపించారు. మళ్లీ కమిటీ మీటింగ్ పోస్ట్‌పోన్ చేశారు. పోస్ట్‌పోన్ చేసి మళ్లీ ఆవిడని రమ్మని చెప్పారు. నాకు ఇట్లా రిపోర్టు 195 పేజీలుంది, ఇది చదవాలంటే నాకింత సమయం సరిపోదు, మళ్లీ సమయం కావాలని మళ్లీ ఆమె ఒక ఉత్తరం రాశారు. మళ్లీ మూడోసారి రోజాగారికి సమయం ఇచ్చారు. 14వ తేదీన మీటింగ్ పెడితే, సుప్రీంకోర్టుకు వెళ్లాలి కాబట్టి నేను రాలేను అని 14వ తేదీన ఆమె ఒక లేఖను ఇవ్వడం జరిగింది. మళ్లీ 19వ తేదీన మీటింగ్ పెడితే, మనందరకూ తెలుసు. ఈ ప్రివిలేజ్ కమిటీలో వారి పార్టీకి సంబంధించిన అందరు సభ్యులూ వచ్చారు.

అధ్యక్షా, శ్రీమతి ఆర్.కె. రోజా గారిని ఒక సంవత్సరం పాటు సస్పెండ్ చేయడమనేది ఈ సభ మొత్తం కలిసి తీసుకున్న నిర్ణయం. ఏదైతే సభ నిర్ణయం తీసుకుందో, దానిని మీరు అమలు చేయడం జరిగింది. ఏదైతే వారు సభ లోపలికి రావాలని అనుకొంటున్నారో, ఇవాళ హైకోర్టు జడ్జిమెంట్ వచ్చిన తర్వాత, ఫలానా రోజు ఈ సభలో చర్చిద్దామని చెప్పిన తర్వాత, ఉద్దేశపూర్వకంగా సభ ముందుకు రావడం, అల్లరి చేయడం, సభ ప్రతిష్టను దిగజార్చేవిధంగా చేసిన విషయం కూడా మంచిది కాదని కూడా ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, సభ తీసుకున్న నిర్ణయాన్ని మీకు ఇష్టం లేనప్పుడు, సభకు కావాలంటే వెళ్లి, ప్రివిలేజ్ కమిటీకి మీరు పిలిచినప్పుడు, జరిగింది పొరపాటు అని చెబితే, అధ్యక్షా, నాకు తెలిసిన సమాచారం ప్రకారం subject to correction, అధ్యక్షా, మన బిజెపి ఫ్లోర్ లీడర్ ఎవరైతే ఉన్నారో, శ్రీ పి. విష్ణు కుమార్ రాజు గారు నాకున్న సమాచారం ప్రకారం శ్రీమతి ఆర్.కె. రోజాగారితో మాట్లాడి, మిగతా సభ్యులు ఏవిధంగా జరిగిన సంఘటన పట్ల తమ విచారాన్ని వ్యక్తం చేశారో, అదేవిధంగా మీరు మాట్లాడండి, మీరు వచ్చి, శ్రీమతి వి. అనితగారితో కూడా మేము మాట్లాడాము. మీరు వచ్చి క్షమాపణ చెబితే ఈ సమస్య ఇంతటితో ముగిసిపోతుందని చెప్పి వారిని అడిగితే నిర్వద్వందంగా తిరస్కరించిందనే విషయం మాకు తెలిసింది. అంటే ఈ సభలో నేనేం మాట్లాడినా ఫర్వాలేదు, నేనేం చేసినా ఫర్వాలేదు, నా ఇష్టారాజ్యంగా నేను ఉంటాను, నేను ఉన్నట్టుగానే ఉంటాను, ఈ సభతో, ఈ సభా గౌరవంతో పని లేదనే విధంగా, చివరికి జరిగిన పొరపాటుకి తనయొక్క విచారాన్ని కూడా వ్యక్తం చేయని అహంకార ధోరణితో గౌరవ సభ్యురాలు ఉండటం చాలా బాధాకరం. ఇటువంటి సభ్యులు ఈ సభలో ఉండటం మంచిది కాదు అని కూడా నేను తెలియజేస్తున్నాను.

అటువంటిది, అధ్యక్షా, బయట జరిగిన పరిణామాలు గమనిస్తే ప్రివిలేజ్ కమిటీ మీటింగ్ ఉంటుందని తెలుసు. దాదాపు రెండు గంటలు pavement మీద పడుకొని హై డ్రామా నడిపారు. Pavement మీద పడుకొని ఆరోగ్యం బాగోలేదని NIMS కు వెళ్లారు. కాబట్టి ఆమె వృత్తి ఏదైనా కావొచ్చు. కాబట్టి, ఆమె వృత్తి గురించి నేను మాట్లాడను గాని, సభ ముందు, సభకు అవమానం కలిగే విధంగా, తను ఈ సభలో సభ్యురాలిగా ఉన్నంత కాలం సభకు గౌరవప్రదంగా ఉండే విధంగా ఉండాలి. సభ యొక్క నిర్ణయాలు గౌరవించే విధంగా ఉండాలి. ఆవిధంగా తనకున్న ఆవేదన ఏదైనా ఉంటే దానిని ప్రివిలేజ్ కమిటీ ముందు చెప్పుకోవచ్చు. పదే పదే అవకాశం ఇచ్చారు. కానీ ఏ ఒక్కసారి కూడా ఆ ప్రివిలేజ్ కమిటీ ముందుకు వెళ్లిన నేపధ్యంలేదని కూడా నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఆమె లేఖల గురించి కూడా ఇక్కడ నేను ఒకసారి చెప్పాల్సిన అవసరముంది. ఎందుకంటే, ప్రివిలేజ్ కమిటీ మాకు ఎటువంటి అవకాశం ఇవ్వలేదు అనే బురద జల్లే ప్రయత్నం ఈ సభ

మీద, కమిటీల మీద బయట చేస్తున్నారు. అధ్యక్షా, ప్రివిలేజ్ కమిటీకి ఆమె 01.03.2016వ తేదీన మార్చి 10వ తారీకు వరకు టైం కావాలని ఒక ఉత్తరం రాశారు. మళ్లీ తేదిః04.03.2016న మళ్లీ మార్చి 15 కి టైం కావాలని లేఖ రాశారు. నేను సుప్రీం కోర్టుకు వెళ్తున్నాను కాబట్టి నాకు మార్చి 20వ తేదీ వరకు టైం కావాలని మళ్లీ మార్చి 7వ తేదీన ఒక లేఖ రాశారు. నాకు మళ్లీ 15 రోజులు టైం కావాలని మళ్లీ 14వ తేదీన ఒక లెటరు రాశారు. ఇట్లా ఒకటి కాదు. చివరికి, ప్రివిలేజ్ కమిటీకి ఎవరన్నా ఉంటే సభ్యులు వాళ్లు రాలేకపోయినట్లయితే మేం రాలేకపోతున్నామని లేఖలు రాస్తారు. కానీ, ప్రివిలేజ్ కమిటీకి , వైఎస్సార్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ తరపున లెటర్ వస్తుంది. ప్రివిలేజ్ కమిటీ ఎన్నో అవకాశాలు ఇచ్చినా, పదే పదే ప్రివిలేజ్ కమిటీ ముందు హాజరు కావాలి, మీకు సంబంధించిన విషయాలు ఏవన్నా ఉంటే మీరు తెలియజేయండీ, మీయొక్క అంశాలు ఏవైతే ఉన్నాయో, సభలో మాట్లాడిన అంశాలు ఈ విధంగా ఆరోపణలు వచ్చాయి, వీటిమీద కమిటీ ముందు హాజరు కావాలని చెప్పినా కూడా పదే పదే హాజరు కాని పరిస్థితిని మీకు తెలియజేస్తున్నాను. ఆమె పలు లేఖల ద్వారా సమయాన్ని కోరుతూ పోయింది తప్పితే ఏనాడు కూడా తన యొక్క విచారం వ్యక్తం చేసిన సందర్భం లేదని నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, మనం దేశంలో పార్లమెంట్లు కావచ్చు, శాసనసభలు కావొచ్చు. పార్లమెంట్‌లో కూడా మనం ఇవాళ కాదు, చాలా కాలం నుండి, ఎవరైతే సభ్యులు తమ ప్రవర్తనకు విరుద్ధంగా ప్రవర్తించారో, వాళ్లందర్నీ కూడా సభ నుంచి బహిష్కరించిన రోజులు, సస్పెండ్ చేసిన రోజులున్నాయి. ఇప్పుడే కాదు అధ్యక్షా, గతంలో సుబ్రహ్మణ్యస్వామి గారిని 1975వ సంవత్సరంలోనే సభ నుండి సస్పెండ్ చేసిన సందర్భం, expel చేసిన సందర్భం ఉంది. అలాగే ఈ దేశానికి ప్రధానిగా పనిచేసిన శ్రీమతి ఇందిరాగాంధీగారిని తనయొక్క సమాచారాన్ని తెలియజేసిన అధికారుల మీద, వాళ్లయొక్క functioning కు అడ్డంపడుతున్నారనే ఉద్దేశంతో 1977, నవంబరు 2వ తేదీ నుంచి డిసెంబరు 19, 1978వ సంవత్సరం వరకు కూడా శ్రీమతి ఇందిరాగాంధీ గారిని expel చేసిన నేపథ్యం కూడా ఉంది. అలాగే మనం చూస్తే, Legislature కి Judiciary కి సంబంధించిన అంశాల్లో చూసినప్పుడు Kesav Singh Vs U.P. Assembly కి సబంధించి ప్రివిలేజ్ ఇస్యూలో వాళ్లకి శిక్షని ఖరారు చేస్తే దానిమీద Lucknow Court ఇస్తే, Lucknow Court మీద మళ్లీ ఇక్కడ శాసనసభాపతి నిర్ణయం తీసుకుని, దానిని అమలుచేయాలని చెప్పినప్పుడు అలహాబాదు హైకోర్టు ఫుల్‌బెంచ్‌కి వెళ్లడం జరిగింది. దాంట్లో ఆరోజు ప్రెసిడెంట్‌గా ఉన్న రాధాకృష్ణన్ గారు సుప్రీంకోర్టుకి లేఖ రాయడం జరిగింది. ఎందుకంటే ఇవాళ ఇవన్నీ రాజ్యాంగ వ్యవస్థలు. రాజ్యాంగ వ్యవస్థలో ఉన్న ఈ వ్యవస్థలు ఎవరి పరిధిలో వాళ్లు పనిచేసే విధంగా ఉండాలి. ఎవరి గౌరవాన్ని వాళ్లు కాపాడుకునే విధంగా వ్యవస్థలు ఉండాలే తప్పితే, ఒకరి ప్రతిష్టను ఒకరు కించపరచడమో, ఒకరికొకరు తగాదా పడే విధంగానో ఉండటం మంచిది కాదు అని ఆ రోజుల్లో ప్రెసిడెంట్‌గా ఉన్న రాధా కృష్ణన్ గారు Supreme Court Chief Justice కి లేఖ రాసిన విషయాన్ని ఒక్కసారి నేను గుర్తు చేస్తున్నాను.

4.20 PM (40)

అధ్యక్షా, ఇక్కడ నేను గౌరవ ప్రతిపక్ష నాయకుడి గురించి ఒకసారి చెప్పాల్సిన అవసరముంది. అధ్యక్షా, మేమెవరమైనా తప్పు చేస్తే... సభ్యులుగా మేము తప్పుచేస్తాం... అది సహజం. తప్పు చేసినప్పుడు, సభాపతిగా మీరు కావచ్చు, మా నాయకుడుగా ఉన్న సభానాయకుడు గారు ... తప్పు జరిగింది, ఇది పొరపాటు అని చెప్పినప్పుడు, సభ్యులుగా మేము సవరించుకొని సభకు క్షమాపణ చెప్పడం లేదా మేము చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవడం అనేది సభ సంప్రదాయం అధ్యక్షా.

కానీ, ఇవాళ ప్రతిపక్ష నాయకుడి వైఖరి ఎలా ఉందంటే, రోజా గారు చేసినటువంటి వ్యాఖ్యలు కావచ్చు, ఆమె ప్రదర్శించినటువంటి అహంకారపూరిత వైఖరిని సమర్థించే విధంగా ఈ సభలో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న జగన్మోహన రెడ్డి గారు ఉండడం చాలా శోచనీయం. అధ్యక్షా, నేను వారి దృష్టికి ఒక్కటే తీసుకువెళ్తున్నాను. వారు నిన్న కూడా ఒక ప్రెస్ మీట్ పెట్టి, మాట్లాడారు. దీనిని కౌరవ సభ అంటారాయన. ఏవిధంగానో...! నాకైతే అర్థం కావడం లేదు. అధ్యక్షా, మనకున్న మెజారిటీని బట్టి, అధికారంలోకి ప్రభుత్వాలు వస్తాయి, ఎవరికైతే సంఖ్య తక్కువ ఉంటుందో వాళ్ళు ప్రతిపక్షంలో కూర్చోవడమనేది జరుగుతుంది. అది ప్రజాస్వామ్య స్ఫూర్తి. ఈ సభలో మెజారిటీతో ప్రజలు మాకు అధికారమిస్తే, మేము అధికారంలో ఉన్నాము, ఈ సభలో ఉన్నాము కాబట్టి, ఇది కౌరవ సభ అని మాట్లాడడం, ఈ సభ ప్రతిష్టను దిగజార్చే విధంగా ప్రతిపక్ష నాయకుడు మాట్లాడడం చాలా బాధాకరం.

ఇంకొక మాట మాట్లాడారు. రోజా గారు మాట్లాడిన తీరును బట్టి, సంవత్సర కాలం పాటు సస్పెండ్ చేయాలని ఈ సభ తీర్మానం చేసింది. ఈ సభ అందరూ కూడా సంపూర్ణంగా సంవత్సర కాలం పాటు వారి(రోజా గారు)పై యాక్షన్ తీసుకోవాలని నిర్ణయించారని మీరు మాట్లాడితే, స్పీకర్ గారు ***మాట్లాడుతున్నారు, సభలో ఉండి మేము దాన్ని వ్యతిరేకించామన్నారు. వ్యతిరేకించడం సహజం అధ్యక్షా. సభలో వ్యతిరేకించడాన్ని ఎవ్వరూ కాదనట్లేదు. కానీ, సభ సంపూర్ణంగా ఉన్నప్పుడు, మెజారిటీ సభ్యులు తీసుకున్న నిర్ణయమే సభ నిర్ణయమని కూడా తెలియని ప్రతిపక్ష నాయకుడు ఇటువంటి వ్యాఖ్యలు చేయడం చాలా బాధాకరం. రోజా గారు సభలో ప్రవర్తించిన వైఖరి ఏదైతే ఉందో... వారు (ప్రతిపక్ష నాయకుడు) మిగతా శాసనసభ్యులతో చెబుతూ ఉన్నారంట 'మీరు రోజాని ఆదర్శంగా తీసుకోండి, రోజాని ఆదర్శంగా తీసుకొని పని చేయండి' అని చెబుతూ ఉన్నారంటే, ఎటుతీసుకుపోతున్నారని నేనడుగుతున్నాను.

సభ గౌరవాన్ని, సభ ప్రతిష్టని, శాసనసభ్యులుగా మనకున్న హక్కుల్ని కాలరాసే విధంగా వారి యొక్క సభ్యులుంటే, వాళ్ళకి చెప్పి ఇది పొరపాటు జరిగింది, మా వైపు ఎటువంటి పొరపాట్లుండవని చెప్పించాల్సిన బాధ్యత ఆయన మీద ఉంటే..., చివరికి చాలా ఆశ్చర్యం. మొన్న ఈ సభలో గౌరవ ముఖ్యమంత్రిగారు

*** Expunged as ordered by the Chair

కొన్ని జడ్జ్‌మెంట్‌లు చదివినప్పుడు, మీరు వ్యవస్థల్ని మేనేజ్ చేసి జడ్జ్‌మెంట్‌లు తెచ్చుకున్నారని చెప్తున్నారు. కానీ, ఇవాళ ఈ సభలో మొన్న వారు ప్రశ్నించడానికి మీరు ఆస్కారమిచ్చినప్పుడు, ఫలానా తేదీ మీద హైకోర్టు పరంగా వచ్చిన జడ్జ్‌మెంట్ ఏదైతే ఉందో, దాన్ని ఈ సభలో మనం చర్చిద్దాం. చర్చించి దాని మీద ఒక నిర్ణయం చేద్దాం అని సభ దృష్టికి తీసుకువచ్చారు. మా కందరికీ కూడా జడ్జ్‌మెంట్ కాపీలు ఇచ్చారు. వాళ్ళు కూడా తీసుకున్నారు. మరి వాళ్ళకేమైనా భిన్నాభిప్రాయాలుంటే సభకు రావచ్చు. సభలో వచ్చి కూర్చొని మాట్లాడొచ్చు. వారి యొక్క అభిప్రాయాలు చెప్పొచ్చు. వాళ్ళని ఎవ్వరూ కూడా నియంత్రించలేదు. కేవలం ఇవాళ హైకోర్టుకు సంబంధించిన, వారికున్న మనోభావాలు ఏమైనా ఉంటే, వాళ్ళ సభ్యుల పట్ల కావచ్చు, సభ్యులకు సంబంధించి ఏవైనా ఇబ్బందులు కలిగినా... స్వేచ్ఛగా వచ్చి అటువంటివి ఇవాళ సభలో కూర్చొని మాట్లాడే అవకాశముంది. సభకు ఎందుకు రాలేదని మేము ప్రశ్నిస్తూ ఉన్నాం. ఈ సభలో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నటువంటి వ్యక్తివి, సభ గౌరవాన్ని పెంచడానికో, సభ హుందాతనాన్ని పెంచడానికో సహరించాల్సింది పోయి, ఈ సభ నుంచి నేను వాకౌట్ చేస్తూ ఉన్నాను. నేను కోర్టుల పట్ల సంఘీభావం తెలియజేస్తూ ఉన్నాననే భావన ఏదైతే ఉందో, అది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిది అని మీకు తెలియజేస్తు ఉన్నాను. ఎందుకంటే, ఈ సభలో ఉన్నంత కాలం, ఈ సభలో మనం శాసనసభ్యులుగా ఉన్నంత కాలం మనందరి యొక్క గురుతరమైన బాధ్యత ఈ సభ గౌరవాన్ని కాపాడడం, సభ హుందాతనాన్ని కాపాడడం మన బాధ్యత. ఆ హుందాతనాన్ని, గౌరవాన్ని కాపాడే ప్రక్రియలో సభాపతిగా మీరు కావచ్చు, సభ తీసుకునే నిర్ణయాలు ఏవైతే ఉన్నాయో, వాటికి కట్టుబడాల్సిన అవసరం ఈ సభలో ఉండే ప్రతి ఒక్క సభ్యుడికీ ఉంది. అటువంటప్పుడు, వాటికి భిన్నంగా ప్రతిపక్ష నాయకుడు ఉండడమనేది సరైనది కాదు. వారు కూడా ఈ సభలో ఉండుంటే బాగుండేది. ఒక అర్థవంతమైన చర్చ జరిగేది. అర్థవంతమైన చర్చ జరిగినందు వలన సమస్యకు సపరిష్కారం దొరికేది. ఇవాళ వాళ్ళు కావాలని, ఈ సభలో ఈ అంశం చర్చకు వస్తుందని సభకు రాకుండా వెళ్ళిపోయిన పరిస్థితి ఏదైతే ఉందో, ప్రజాస్వామ్య స్ఫూర్తి ప్రతిపక్ష నాయకుల్లో గానీ, ప్రతిపక్ష పార్టీలో గానీ లేదనేది స్పష్టమవుతోంది. బయట చేస్తూ ఉన్న వ్యాఖ్యలు ఏవైతే ఉన్నాయో.... ఇవన్నీ కూడా, ఎందుకంటే, కరణం బలరాం గారి అంశంలో ఎక్కడో అద్దంకిలో మాట్లాడితే, స్పీకరు గారిని అగౌరవ పరిచారని ప్రివిలేజ్ మోషన్‌ను మూవ్ చేసి ఈ సభలో యాక్షన్ తీసుకున్న సందర్భం ఉంది. మీరు పదేపదే స్పీకరు స్థానాన్నో, సభ యొక్క గౌరవాన్నో మీరు బయట కించపరిచే విధంగా చేస్తున్నారు. ఇది సరైనది కాదని నేను మీకు తెలియజేస్తున్నాను. దయచేసి మీ ద్వారా గౌరవ సభ్యులను కోరేదొక్కటే, ఈ సభ గౌరవాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి మీదా ఉంది. కాబట్టి, సభ ప్రతిష్ట కావచ్చు, సభ యొక్క హుందాతనం కావచ్చు, మన యొక్క స్వయం ప్రతిపత్తిని కాపాడుకునే ప్రక్రియలో, మన నిర్ణయాలు మనం తీసుకొని, అటువంటి సభ్యులు ఎవరైతే ఉన్నారో, వాళ్ళ మీద కఠిన చర్యలు తీసుకునే విధంగా ఉండాలి. మన ముందు ప్రివిలేజ్ కమిటీ రిపోర్టు కూడా ఉంది. దానిలో స్పష్టంగా కొన్ని సిఫార్సులు చేయడం జరిగింది. ఆ సిఫార్సులని ఆమోదించే విధంగా సభ ఆమోదాన్ని తెలపాలని తెలియజేస్తూ, నాకీ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ ః వేణు గోపాల రెడ్డి గారూ...

శ్రీ మోదుగుల వేణు గోపాల రెడ్డి ః అధ్యక్షా, The power of Parliament is under the scrutiny of the Judiciary. It is very unfortunate, being a Legislator, I will support the Motion being carried by this august House. But, it does not mean that this House is not adverse to the intervention of the Judiciary. ఈ సమాజానికి రెండు కళ్ళు లాంటి లెజిస్లేషన్, జుడీషియరీ ... ఈ రెండింటినీ గౌరవిస్తూ ముందుకు పోవాల్సినటువంటి ప్రజాస్వామ్యంలో, భారత జాతికి విముక్తి కలిగించినటువంటిది జాతిపిత మహాత్మాగాంధీ అయితే, ఈ దేశాన్ని నడపాల్సినటువంటి రాజ్యాంగ నిర్మాణ కర్త అయినటువంటి జాతిహిత డా.బి.ఆర్.అంబేడ్కర్ రచించిన Constitution, even he is an architect of the Constitution, ఈ రాజ్యాంగం గనుక misuse అయితే, I am the first man to burn this Constitution అని చెప్పిన గొప్ప మహానుభావుడు, డా.బి.ఆర్. అంబేడ్కర్ రచించినటువంటి ఈ Constitution ద్వారా నేను ఈరోజున కోరుకుంటుంది ఏమిటంటే నేను మొట్టమొదటగా ఈ శాసనసభలో కాలుపెట్టాను. అంతకు ముందు భారత పార్లమెంటులో మెంబరుగా ఉన్నాను. కానీ, దాదాపు ఈ చట్ట సభలు ఏదైతే, నిర్ణయం తీసుకుంటున్నాయో, ఆ నిర్ణయాల్లో జుడీషియరీ పాత్ర ఉండకూడదు అనేటువంటి భావన తోటి, ఒకవేళ ఉన్నా కూడా ఈ వ్యవస్థని ప్రశ్నించేటువంటి దిశగా వెళ్ళడానికి... ఎందుకంటే, my learned friend ధూళిపాళ్ళ నరేంద్ర గారి దగ్గరి నుండి, పితాని సత్యన్నారాయణ గారి దగ్గర నుండి, కాలవ శ్రీనివాసులు గారు.... అందరూ they have quoted a lot of references pertaining to the Constitution. అయితే, ఈరోజున after historical speech in Chicago by Swamy Vivekananda, ఒక అమెరికన్ లేడీ వివేకానందుడిని అడుగుతుంది, నీ బిడ్డలకి తల్లిగా ఉండాలనుకుంటున్నాను, నన్ను marriage చేసుకో అని అడిగినప్పుడు, భార్యగా స్వీకరించమన్నప్పుడు, వివేకానందుడు ఆమెను 'ఏమి చూసి నన్ను భర్తగా పొందాలనుకుంటున్నారని' అడగ్గా, మీ courage గానీ, మీ తేజస్సు గానీ.. ఇవన్నీ చూసి నీ బిడ్డలకి నేను తల్లిగా ఉండాలనుకుంటున్నాను చెబితే, ఆమెతో వివేకానందుడు చెప్తాడు 'పెళ్ళి చేసుకుంటే పిల్లలు పుడతారో, లేదో తెలియదు, ఒకవేళ పుట్టినటువంటి పిల్లలు కూడా నా అంత మేధస్సుతో పుడతారో, లేదో తెలియదు. కనుక నన్నే నీ బిడ్డగా స్వీకరించు అని అంటారు, స్వామి వివేకానంద. అంటే, మహిళలకి అంత గౌరవం ఇచ్చినటువంటి ఘనుడు వివేకానందుడు.

4.30 PM (41)

అటువంటి మహానుభావుడు పుట్టిన ఈ దేశంలో ఈరోజు అసెంబ్లీ సాక్షిగా ఒక మహిళ కన్నీళ్లు పెట్టుకుంటుంది. భారతదేశంలో, ఈరోజు ఆంధ్రప్రదేశ్ చట్ట సభలో ఒక మహిళా శాసనసభ్యురాలు కంటతడి పెట్టే కార్యక్రమాలు ఇప్పుడు జరుగుతున్నాయంటే నిజంగా రెస్పాండ్ కావల్సిన బాధ్యత ఈ సభపై, ఈ ప్రజాస్వామ్యంపై ఉంది. అయితే ముఖ్యంగా డా.బి.ఆర్.అంబేడ్కర్ రచించిన కాన్స్టిట్యూషన్,

నమ్మిన సిద్ధాంతాల నుంచి పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ. శ్రీమతి రోజా గారిపై గానీ, దాదాపు ఏ సభ్యుడిపై గానీ సస్పెన్షన్ విధించే ముందు, రాజ్యాంగానికి, రాజ్యాంగ విలువలకు లోబడి చర్య తీసుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. ఎందుకంటే వివేకానందుడు courage ని అడిగినపుడు what is your power behind this, on the head of the Shankaracharya, heart of Buddha, hands of Janaka అంటాడు. రాష్ట్ర విభజన జరిగిన తరువాత, ఈ రాష్ట్రానికి దశ, దిశ లేని సమయంలో ప్రజలు ఓటు వేసి గెలిపించి ఈ సభకు పంపించారు. ఎందుకంటే ఎన్నికల ముందు ఏ పార్టీ గెలుస్తుందో తెలియదు. మూడు పార్టీలకు ఓట్లు వేశారు. ఈ మూడు పార్టీలు ఈ సభకు వచ్చాయి. తెలుగుదేశం పార్టీ హెడ్ అయితే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హార్ట్, బీజేపి హ్యాండ్స్. ఈ మూడు పార్టీలు ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళ్ళాల్సిన బాధ్యత ఈ రాజకీయ పార్టీలపై, ఈ సభపై ఉందని నేను ప్రస్తావిస్తున్నాను.

అనేక కేసుల రెఫరెన్సులు చూసినపుడు, Privilege Committee Reports 1 & 2 already tabled in the House వాటిని చూసినపుడు నాకు చాలా బాధాకరమైంది. ఈ సభను ముందుకు తీసుకువెళ్ళాల్సిన బాధ్యత ఉంది.

పార్లమెంట్ సభ్యుడిగా నేను కూడా సస్పెండ్ అయ్యాను. శాసనసభ్యురాలు శ్రీమతి రోజా గారు కూడా సస్పెండ్ అయ్యారు. ఈ రెండింటికి వ్యత్యాసం ఉంది. ఆనాడు నేను రాష్ట్రం కోసం, పదకొండున్నర లక్షల ఎకరాల విస్తీర్ణంలో ఉన్న హైదరాబాదు దూరం అవుతుందని, శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ డ్యాములు సాగునీరు ప్రాజెక్టులు, త్రాగునీరుగా మారే పరిస్థితి ఉంటుందని, నన్ను గెలిపించిన నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గ ప్రజానికానికి ఇబ్బంది కారాదని పోరాడి సస్పెండ్ అయ్యాను. ఒక మహిళా ఎమ్మెల్యేని బాధ పెట్టినందుకు శ్రీమతి రోజా గారు సస్పెండ్ అయ్యారు. వ్యవస్థలో తోటి శాసనసభ్యులతో ప్రవర్తించిన తీరు కూడా బాధాకరం కాబట్టి మంత్రి గారు గానీ, మీరు గానీ, ఎందుకంటే మీమీద, ప్రభుత్వం మీద No Confidence Motion గానీ, Removal of the Speaker గానీ జరిగాయి. ఇటువంటి సంఘటనలో 2014లో ముందుకువచ్చిన వీరు, 2016లో ఏమైందో అర్థం కావడం లేదు. ఏదో ఒకరోజు ప్రభుత్వాన్ని, స్పీకర్ వ్యవస్థను ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంతో, ఏ ప్రజలైతే కొన్ని ఓట్లు వేశారో ఆ ప్రజల కోసం పోరాడాలనే ఆలోచన లేదు. This House belongs to the opposition not position, the position is there, opposition is here and there. ఈ ముగ్గురు కలిసి రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్ళాల్సిన బాధ్యతను ప్రక్కకు పెట్టి Personal Agenda లను, ఒక వ్యక్తి యొక్క విషయాలను సభకు తీసుకొచ్చి చేస్తుంటే చాలా బాధాకరంగా ఉంది.

నేను ముఖ్యంగా I will stand … ఈ సభ ఏదైతే నిర్ణయం తీసుకుందో దానికి కచ్చితంగా కట్టుబడి ఉన్నాను. దానికోసం ముందుకు వెళ్ళాల్సిన బాధ్యత ఉంది. In absence of you, what we speak it has to be bind by you. సభలో నీవు (శ్రీమతి రోజాను ఉద్దేశించి) condemn చేయాల్సిన

బాధ్యత ఉంది. ట్రెజరీ బెంచెస్ నుంచి మాట్లాడుతున్నామో వాటిని oppose చేయాల్సిన బాధ్యత ఉంది. నీవు నిరాకరించాల్సిన బాధ్యత ఉంది. నీవు దూరంగా ఉంటే కచ్చితంగా నీ మౌనం అనేది, సభ్యులు దీనిపై ఏం మాట్లాడారో దానిని అంగీకరించాలనే బాధ్యత నీపై ఉన్నదనే విషయం గుర్తుంచుకోవాలి. ప్రజల బాధ్యతతో నిన్ను ఈ సభకు పంపిస్తే, నీవు దూరంగా ఉంటే ఎంతవరకు సబబు అని అడుగుతున్నాను.

ఆరోజున Congress Party MPs on 13th February, 2014 they become a marshals in Parliament , ఈరోజు మేము 102 సభ్యులం, ఐదు కలిపితే 107 మంది ఉన్నాం. మీరు (ప్రతిపక్షాన్ని ఉద్దేశించి) 67 సభ్యులని ఫిజికల్‌గా మేము ఎప్పుడూ ప్రొత్సహించలేదు. ఆనాడు తెలుగుదేశం పార్టీ నలుగురు సభ్యులం రాష్ట్రం సమైక్యంగా ఉండాలని పోరాటం చేశాం. రాజ్‌బబ్బర్ దగ్గరి నుంచి అనేకమంది కాంగ్రెస్ ఎంపీలు కర్నాటక, గుజరాత్, మహరాష్ట్ర, తమిళనాడు నుంచి గెలిచిన ఎంపీలు మాపై first time the Congress party MPs become a marshals. మార్షల్‌గా ప్రవర్తించి మమ్ములను బిల్లును సబ్మిషన్ చేయడానికి, No Confidence Motion move చేసినప్పటికి కూడా Congress Marshals వచ్చి మమ్ములను బలవంతంగా పిడిగుద్దులు గుద్దించి బిల్లు సబ్మిట్ చేసిన సంఘటనలు మా కళ్ల ముందు ఉన్నాయి. అటువంటి వాటిలో పోరాడి సస్పెన్షన్ అయిన ఒక గౌరవం ఉంటుంది గానీ ఒక తోటి శాసనసభ్యురాలిని, తోటి శాసనసభ్యుల్ని కించపరచి, నగరి నియోజకవర్గంలో ఏమి చెప్పాల్సి వస్తుందో కూడా నీవు (శ్రీమతి రోజాను ఉద్దేశించి) అర్థం చేసుకోవాలి.

మంత్రి గారు ఆల్‌రెడీ గైడ్‌లైన్స్ ఫ్రేం చేశారు. రాబోయే రోజులో ఈ సభలో అర్థవంతమైన చర్చలు జరగడానికి వేదికగా ఉండాలి. మాలాంటి వారు కొన్ని value based families నుంచి రాజకీయాలకు వచ్చినవాళ్లం.

ఈరోజు నారా చంద్రబాబు నాయుడు గారు, నందమూరి తారక రామారావు గారు పెట్టిన పార్టీలో ఒక ఎంపీగా, ఎమ్మెల్యేగా ఉండడం నేను చాలా గర్వపడుతున్నాను. ఇది ఒక మంచి చర్చ ద్వారా ఈ రాష్ట్రానికి I want to shower the flowers, ఈరోజు మనమందరం కలిసి, కేంద్రంతో పోరాడి కావలసిన నిధులు తెచ్చుకోవల్సిన బాధ్యతను మరచిపోయి, ఈ చట్టసభను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు మిస్‌లీడ్ చేయడం బాధాకరమని తెలియజేసుకుంటున్నాను.

సోమనాథ్ చటర్జి గారి కామెంట్స్ సపోర్ట్ చేయనప్పటికి కూడా quasi judicial system లో కచ్చితంగా మనకు ఉండే special entity మనకు ఉంది కనుక దీనిని గౌరవించేవిధంగా, విలువ పెంపొందించే విధంగా ముందుకు వెళ్ళాలని నేను కోరుతున్నాను.

ముఖ్యంగా ఎవరైతే పశ్చాత్తాప పడతారో అలాంటి సభ్యులను కూడా క్షమించాల్సిన బాధ్యత ఈ సభపై ఉంది. Definitely we have to give an opportunity. ఒకసారి మనం అవకాశం ఇచ్చి చూడాలి. అవకాశం ఇవ్వకపోతే it may happen to somebody but it may happen tomorrow also. ఎందుకంటే sudden provocation, spur of the moment లో జరిగే తప్పులు మనుషులుగా కొన్ని జరగవచ్చు. సభ ముందు వచ్చి సభ్యులు క్షమాపణ కోరినప్పుడు definitely we have to think very positively and we have to bring back them to the House మంచి చర్చ జరగాల్సిన బాధ్యత సభకు ఉందని తెలియజేసుకుంటూ, ఈ అవకాశం ఇచ్చిన మీకందరికీ ధన్యవాదాలు తెలియజేసుకుంటూ ముఖ్యంగా ఇటువంటి చర్చలు రాబోయే రోజుల్లో రాకూడదని కోరుకుంటూ, ఇటువంటి చర్చలు విజయవాడ, గుంటూరు మధ్యలో ఉన్న అమరావతిలో జరగబోతున్నాయని, రాష్ట్ర అభివృద్ధి కోసం చర్చలు జరగాలి తప్పితే ఇటువంటి bickering మనస్పర్థలతో, రాష్ట్రాన్ని కొంత ఇబ్బందిలో పెట్టే పరిస్థితులలో చర్చలు జరగకూడదని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ సెలవుతీసుకుంటున్నాను. జైహింద్.

MR.SPEAKER: Vishnu Kumar Raju garu.

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు : అధ్యక్షా, ప్రతిపక్షం లేదు కాబట్టి Ear Phones లేకుండా మాట్లాడుదామని అనుకున్నాను. అయినప్పటికీ అధికారపక్షం మాట్లాడుకోవడం వల్ల Ear Phones పెట్టుకొనే అవసరం వచ్చేటట్లు ఏర్పడుతుంది.

(ఈ దశలో ప్యానల్ స్పీకర్‌గా డా.కొండపల్లి అప్పల నాయుడు గారు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

ప్యానల్ స్పీకర్‌గా ముందుగా మీకు నా అభినందనలు అధ్యక్షా, చాలా సంతోషం. మా ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ప్యానల్ స్పీకర్‌గా అధ్యక్షస్థానంలో మీరున్నందుకు ఉత్తరాంధ్ర ప్రజల తరఫున హృదయపూర్వకమైన ధన్యవాదాలు, శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నాం. అధ్యక్షా, సీమాంధ్ర నుంచి మీరు ప్యానల్ స్పీకర్‌గా ఉన్నందుకు మాకు సంతోషం అధ్యక్షా. నాకు ఎక్కువ సమయం మీరు కేటాయించాలని కోరుతున్నాను.

ముందుగా 19వ తేదీ శనివారం నేను సభకు రెండు నిమిషాలు లేట్‌గా రావడం జరిగింది. సభకు వచ్చేటప్పటికి ప్రతిపక్ష సభ్యులు బ్లాక్ పర్ట్స్‌తో స్పీకర్ పోడియం, వెల్ దగ్గరకు వచ్చి చాలా గందరగోళం సృష్టించే సమయంలో

04.40PM. (42)

నేను ఇండస్ట్రియల్ ఇన్వెస్ట్‌మెంట్ మీట్ మీద క్వశ్చన్ అండ్ ఆన్సర్స్ అవర్‌లో మాట్లాడవలసిన పరిస్థితి ఏర్పడింది. నేను మాట్లాడుతున్నప్పుడు వారు నా మైకు దగ్గరికి వచ్చి కొంచెం ఇబ్బంది పెట్టడం జరిగింది. అట్లాగే నేను వెంటనే స్పీకర్‌గారి పర్మిషన్‌తోటి వేరే ప్లేస్‌కి వెళ్లి నేను మాట్లాడడం జరిగింది. ఆ మాట్లాడడంలో కొంచెం నాకు కోపం వచ్చి, కొంచెం ఉద్రేకం వచ్చి నేను ఒక పొరపాటు మాట మాట్లాడడం జరిగింది. ప్రతిపక్షంలో ఉన్న శాసనసభ్యులకి విచక్షణా, జ్ఞానం లేదు అని చెప్పి నేను మాట తూలిపోవడం జరిగింది. అధ్యక్షా, మీ ద్వారా ప్రతిపక్షంలో ఉన్న శాసనసభ్యులకి, నామాట మూలాన వారి మనసు నేను నొప్పిస్తే, తప్పనిసరిగా నన్ను మన్నించవలసిందిగా ప్రతిపక్షంలో ఉన్న మా సహచర శాసనసభ్యులకి నేను మీ ద్వారా నా క్షమాపణలు తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, కోపం వచ్చినపుడు, ఉద్రేకం వచ్చినపుడు మనకి వివేకం పోయి, అవివేకం వస్తుంది. అట్లాగే జ్ఞానం పోయి అజ్ఞానం వస్తుంది. వచ్చినపుడు మనం ఏమి మాట్లాడుతున్నామో, ఏమి చేస్తున్నామో తెలియని పరిస్థితి ఏర్పడుతుంది. అటువంటి పరిస్థితి ఇక్కడ మనం చూస్తుంటే ప్రతిపక్షంలో ఉన్నవారికి చాలా తరచుగా జరుగుతున్న మాట వాస్తవం. ఇప్పుడు స్పెసిఫిక్‌గా ఈరోజు జరుగుతున్న చర్చకి ప్రతిపక్షంవారు లేకపోవడం అనేది దురదృష్టం. ఎందుచేతంటే వారు మాకు న్యాయం కావాలి, మా మాట వినాలి, మీరు మైకు ఇవ్వాలి, దీని గురించి మేము మాట్లాడతాము అని చెప్పి ప్రతిపక్షనేత జగన్మోహన్‌రెడ్డిగారు కూడా మొన్న మాట్లాడడం జరిగింది. అప్పుడు మైకు ఇవ్వలేదనే ఉద్దేశంతోటో లేకపోతే వేరే కారణంతోటో మొత్తం మీద వారు సభ జరగకుండా చాలా ప్రయత్నం చెయ్యడం జరిగింది. మరి ఆరోజే స్పీకర్‌గారు చాలా క్లియర్‌గా చెప్పారు. సోమవారం డిస్కషన్ తీసుకుందాం అని చెప్పినప్పటికీ కూడా ప్రతిపక్షసభ్యులు లేకుండా ఉండడం అనేది దురదృష్టకరం. ఇది ప్రజాస్వామ్యానికే విరుద్ధం. ఎందుకంటే ఇది చాలా సెన్సిటివ్ ఇష్యూ. చాలా సెన్సిటివ్ ఇష్యూ కాబట్టి వారు ఉండి ఉంటే చాలా బాగుండేదని చెప్పి నా అభిప్రాయం.

(స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

అట్లాగే మీరొక్కసారి చూస్తే భారతీయ జనతా పార్టీ ఎప్పుడూ కూడా నీతి, నిజాయితీ తోటి, ఒక నిబద్ధత తోటి, ఒక క్రమశిక్షణతోటి ప్రవర్తిస్తుంది. ఇప్పుడు చూసినా, ఇదివరకు కాలంలో చూసినా ప్రతిపక్షంలో భారతీయ జనతాపార్టీ ఉన్నప్పటికీ కూడా ఇటువంటి రీతిలో ఎప్పుడూ కూడా వారు చేస్తున్న పనుల విధానంలో ఎప్పుడు చెయ్యలేదు. నేను మిగిలిన శాసనసభ్యులని కూడా అడగడం జరిగింది. తరువాత స్పీకర్‌గారి దగ్గరికి రావడం, స్పీకర్ పోడియం దగ్గరికి రావడం. ఇటువంటి చర్యలు భారతీయ జనతాపార్టీ సభ్యులు ఎప్పుడు కూడా చెయ్యలేదు. మొన్న జరిగిన పరిణామాలు చూస్తే, చాలా బాధాకరం. మొన్న జరిగిన పరిణామాలు, మనకి ఈరోజు కారణమేమిటంటే ప్రతిఒక్కరూ కూడా ఒక్కసారి చాలా డిటైల్డ్‌గా ఆలోచించవలసిన అవసరం ఉంది. ముందుగా మొదలయ్యేది జగన్మోహన్‌రెడ్డిగారు మన గౌరవ

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారిని ఏకవచనంతోటి సంబోధించడం అనేది చాలా బాధాకరం. ఇక్కడే పక్కనే ఉంటున్నాము. ఏమి చెయ్యలేని పరిస్థితి. వారు నోరు పారపాటున జారిపోయారా? లేకపోతే కావాలని intentional గా చేస్తున్నారా అనేది నేను పరిశీలించడం జరిగింది. వారు పొరపాటున నోరుజారడం కాదు. వారు intentional గా, కించపరిచే విధానంతోటి జగన్మోహన్‌రెడ్డిగారు గౌరవ ముఖ్యమంత్రిగారిని ఎప్పుడైతే ఏకవచనంతోటి సంబోధించడం కావాలని మొదలు పెడుతున్నారో, అప్పటి నుంచి రెచ్చగొట్టే ధోరణితోటే సభలో కూర్చోవడం జరుగుతోంది. అక్కడి నుంచి ప్రతిపక్షంలో ఉన్నవారు, అధికార పక్షంలో ఉన్నవారు ఒకరిమీద ఒకరు నిందించుకోవడమో, వ్యక్తిగతంగా దూషణలు చెయ్యడమనేది కూడా జరుగతోంది. దానిమూలంగా మొత్తం సభ సజావుగా సాగకపోవడానికి ఇది ముఖ్యమైన కారణం.

తరువాత మొన్న 18వ తారీఖున జరిగిన ఇన్సిడెంట్ మాత్రం చాలా ఘోరం. దురదృష్టమేమిటంటే ఆరోజు కూడా నేను ఇక్కడ సభలో ఉన్నాను. ముందు బెంచ్‌లోనే ఉన్నాను. ఇదే స్థానంలో ఉన్నాను. వారు మాట్లాడిన మాటలు నిజంగా మనసుని తూట్లు పొడినట్లుగా బాధపడ్డాం. ఏమి చెయ్యలేని పరిస్థితి. సి.ఎం.గారిని గౌరవ ముఖ్యమంత్రి అని చూడకుండా, ప్రతిఒక్కరిని, చాలామందిని విమర్శించడం. సి.ఎం.డౌన్ డౌన్ అని. పోనీ సి.ఎం.డౌన్ డౌన్ అంటే అది కొంత acceptable situation. అది కాకుండా నేను మాటలతోటి చెప్పలేని భావన వాళ్లు ఎక్స్‌ప్రెస్ చెయ్యడం, సి.ఎం.గారి మీద చేస్తున్న కామెంట్స్ ఇవన్నీ కూడా వెంటనే చేసిన సస్పెన్షన్ లేకపోతే మరుసటి రోజు చేసిన సస్పెన్షన్‌ని మేము వెంటనే వన్ ఇయర్ కొంచెం ఎక్కువని కూడా చెప్పడం జరిగింది. మాటలు విన్న తరువాత మళ్లీ నేనే నా మాటలను విత్‌డ్రా చేసుకోవడం జరిగింది. ఏది ఏమైనప్పటికీ ముందుగా ప్రతిపక్షం వాళ్లు తెలుసుకోవలసినటువంటి విషయం ఒకటి ఉంది. సి.ఎం గారిని వ్యక్తిగతంగా కానీ లేకపోతే స్పీకర్ గారిని కానీ ఇలా వ్యక్తిగతమైనటువంటి దూషణలు చెయ్యడమనేది చాలా దారుణం. ప్రజలు కూడా సహించరు. వారు ఏదో మైకు వచ్చినపుడు మాట్లాడేస్తే అయిపోతుంది అని అనుకుంటున్నారేమో కానీ ఎందుకు ఆ విధమైన ఆలోచన సరళితోటి ఉంటున్నారనేది నాకైతే అర్థం కాదు. మీ ద్వారా మరియొక్కసారి ఈ సందర్భంగా ప్రతిపక్షం వారిని జాగ్రత్తగా ఉండాలని నేను కోరుతున్నాను.

ఆరోజు జరిగిన ఇన్సిడెంట్స్‌లో గౌరవ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధ ప్రసాద్‌గారి కమిటీలో నన్ను కూడా వెయ్యడం జరిగింది. ఆ కమిటీ వేసిన తరువాత మేము అనేకసార్లు కూర్చోవడం జరిగింది. అట్లాగే వైఎస్సార్ సీపి నుంచి శ్రీకాంత్‌రెడ్డిగారు కూడా వచ్చారు. అట్లాగే శ్రావణ్‌కుమార్‌గారు, నేను, మండలి బుద్ధ ప్రసాద్‌గారు, అధికారులు కూడా ఉన్నారు. అది చూసినప్పుడల్లా చాలా ఇబ్బందికరమైన situation. సి.ఎం.గారి మీద చేసిన కామెంట్స్, అచ్చెన్నాయుడు గారి మీద చేసిన కామెంట్స్ కొడాలి నాని గారు చేశారు. అట్లాగే రోజాగారు సి.ఎం.గారిమీద చేసిన కామెంట్స్ అయితే చాలా బాధాకరమైన విషయం. అట్లాగే మా గౌరవశాసనసభ్యురాలు అనితగారి మీద చేసిన కామెంట్స్ అయితే చాలా బాధకరమైనవి. అదీ

ఎవరూ కూడా మాట్లాడనటువంటి మాటలు ఆవిడ ఎందుకు మాట్లాడరనేది కూడా నాకు అర్థం కాదు. అసలు మాటలు ఎట్లాగా వచ్చాయని కూడా నాకు చాలా బాధ అనిపించింది. ఏది ఏమైనప్పటికీ కూడా శాసనసభలో ఉండే ఒక నియోజకవర్గం నుండి రిప్రజెంట్ చేస్తున్న ఒక తోటి వ్యక్తిగా నేను చూసి ఈవిడని సస్పెండ్ చేస్తే ఆ నియోజకవర్గంలోని ప్రజల సమస్యలు ఇక్కడ అసెంబ్లీ దృష్టికి రావు, ప్రజలందరూ కూడా ఇబ్బంది పడడానికి అవకాశం ఉంది అనే ఉద్దేశంతోటి నేను కొంత మా ఛైర్మన్ గారు అయిన మండలి బుద్ధప్రసాద్ గారి పర్మిషన్ తీసుకుని నేను రోజా గారితో ఫోన్లో మాట్లాడడం జరిగింది. రోజా గారు మీరు దయచేసి క్షమాపణ చెబితే బాగుంటుంది. ఎందుచేతంటే నేను గౌరవ శాసనసభ్యురాలు అనిత గారితో కూడా మాట్లాడటం జరిగింది. అనిత గారు కూడా ముందే నాకు చెప్పారు. అనిత గారు వారి legal notice, defamation case వేసినప్పుడు దాంట్లో క్లియర్‌గా రాశారు. నాకు క్షమాపణ చెబితే నేను విత్‌డ్రా అవుతాను అనే భావన అనిత గారు కూడా ఎక్స్‌ప్రెస్ చేశారు. కారణమేమిటంటే ఒక ఎంఎల్ఏని సస్పెండ్ చేస్తే ఆ నియోజకవర్గ ప్రజలు వాళ్లు రిప్రజెంటేషన్ చేసేదానికి ఎవరు ఉండరు అనే ఉద్దేశంతోటి, అనితగారు కూడా చాలా సహృదయంతోటి వారిని వ్యక్తిగతంగా ఎంత దూషణ చేసినప్పటికీ కూడా వారు పరువు నష్టం దావా కేసులో in writing గా కూడా ఇవ్వడం జరిగింది. తరువాత అదే విషయం కూడా అనితగారి లాయర్ ఎవరైతే ఉన్నారో అతను కూడా నా క్లాస్‌మేట్. వ్యక్తిగతంగా నేను కూడా అతనితో మాట్లాడటం జరిగింది. ఇవన్నీ కూడా చర్చించిన తరువాత ఆ లీగల్ నోటీసు లేకపోతే పరువు నష్టం దావా కేసు పంపించడం జరిగింది. వెంటనే ఎవరైనా కూడా సంస్కారం ఉండి, తెలివితేటలు ఉండి, కొంత నాలెడ్జ్ కనుక ఉండి ఉంటే వెంటనే క్షమాపణ చెప్పి ఉంటే ఈ రోజు ఈ సమయం వృథా కాకుండా ఉండేది. ఇన్ని రోజులు మన సమయం కూడా బోల్డు వృథా అయ్యింది. ఆవిడ కనుక క్షమాపణ చెబితే అలాకాకుండా ఉండేదానికి అవకాశం ఉండేది. ఆ ఫస్ట్ opportunity మిస్ అయినప్పటికీ కూడా నేను మళ్లీ, మేము మీటింగులో కూర్చున్నప్పుడు బయటికి వచ్చి రోజాగారితోటి మాట్లాడడం జరిగింది.

4.50pm (43)

రోజా గారు ఏమన్నారంటే, నేను రోజాగారిని మీటింగ్‌కు పిలుస్తాను కమిటీ ముందే మీరు క్షమాపణలు చెప్పండీ లేకపోతే బహిరంగంగానే క్షమాపణలు చెప్పాలి. కారణం ఏమిటంటే, నేను చూశాను. నేను క్యాసెటంతా కూడా చూశాను. ఈ క్యాసేట్‌లో చాలా క్లియర్‌గా ఉంది. అన్ని క్లియర్‌గా విన్నామని చెబితే, ఆవిడకు ఎందుకో దురదృష్టం కొద్ది ఆవిడకు నేను చెప్పినవి ఏమి అర్థం కాలేదు. ఆవిడ ఏమన్నారంటే, “ఇంకా మేము ప్రతిపక్షంలో ఉన్నాం. అధికార పక్షంలో వాళ్లు కూడా చాలామంది మాటలు అన్నారు. వాళ్లు క్షమాపణ చెబితే గానీ, నేను క్షమాపణ చెప్పనూ అని చెప్పడం జరిగింది”. ఏదిఏమైనప్పటికీ నేను మళ్లీ చెప్పడం జరిగింది. క్షమాపణ చెబితే ఈ ఇస్యూ ఇక్కడితో close అవ్వడానికి అవకాశం ఉంటుంది. ఏదైన పొరపాటున నోరు జారితే కోపంతోటి, ఉద్రేకంతో జరిగినప్పుడు ఒక విత్‌డ్రా చేసుకోవడానికి అవకాశం ఉంది. ఇది నేను వ్యక్తిగతంగా చెబుతున్నాను. అట్లాగే మెంబర్‌గా ఒక అధికారికంగా చెప్పినా ఆ క్షమాపణ

చెప్పకపోవడం అనేది దానిని ఏవిధంగా అర్థం చేసుకోవాలో అని మీరు, సభ కూడా ఒకసారి ఆలోచించాల్సిన విషయం.

మిగిలిన వారి విషయానికి వస్తే, అందరూ కూడా క్షమాపణలు చెప్పడం జరిగింది. కానీ, దురదృష్టం కొద్ది కొడాలి నానిగారికి ఆరోజు ఫోన్ చేయలేదు. తరువాత మొన్న, నిన్న ఏమి నానీ మీరు మాట్లాడిన మాటలు చాలా ఇబ్బందికరంగా ఉన్నాయి. మీరు క్షమాపణ చెప్పాలని మీకు అనిపించలేదా అని చెప్పి ఆయనతో మాట్లాడటం జరిగింది. ఆయన ఇదేమిటి నేను చెప్పకపోవడం ఏమిటి? ఇప్పటికే నాలుగుసార్లు క్షమాపణ చెప్పాను. ఎప్పుడు చెప్పమంటే అప్పుడు చెబుతాను. ఇప్పుడు చెప్పమంటే, ఇప్పుడు చెబుతానని చెప్పి నా ఎదురుకుండా ఇక్కడ స్టోర్‌లో అచ్చెన్నాయుడు గారికి క్షమాపణలు చెప్పడం జరిగింది. తరువాత బయట కూడా చెబుతానని చెప్పారు. ఎప్పుడైతే నన్ను క్షమించండీ తప్పు అయిపోయింది, పొరపాటు అయిపోయిందని చెప్పి ఎంతటి పెద్ద తప్పు చేసినప్పటికీ కూడా క్షమించమన్నప్పుడు మనం కొంత కన్సిడర్ చేయవలసిన అవసరం ఉందని చెప్పి మీ ద్వారా అందరికి తెలియజేసుకుంటున్నాను. ఎందుకంటే, ఒక పొరపాటు అనేది మానవుడు చేస్తాడు. దానిని అంగీకరించడం pardon చేయడం అనేది ఒక dignity. అలాగే, వాళ్లు క్షమించండని హృదయపూర్వకంగా ప్రాదేయపడినప్పుడు మనం క్షమించవలసిన అవసరం ఎంతోకొంత కన్సిడర్ చేయవలసిన విషయం కొడాలి నాని గారి విషయంలో ఉందని చెప్పి మీ ద్వారా అందరికి తెలియజేసుకుంటున్నాను. ఇందాక గౌరవ శాసనసభ్యులు చాలామంది మాట్లాడటం జరిగింది ఆ మాటలతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. ముఖ్యంగా హైకోర్టు ఆర్డరును వక్రీకరించి ప్రజల్లోకి తీసుకువెళ్లే ఉద్దేశంగా కొంత జరుగుతున్నట్లు కొంత వాస్తవం. అందుకు హైకోర్టు ఆర్డర్ ఒకసారి క్లియర్‌గా అందరికీ తెలిసేటట్టు ఆర్డర్‌ను ఒకసారి చదివి వినిపిస్తాను. ఈ తీర్పు ఏమంటే,

“18.12.2015న పిటీషనర్ ప్రవర్తనను ఈతీర్పు సమర్థించడం లేదు. తప్పుగా ప్రవర్తించే సభ్యులపై చర్య తీసుకునే స్పీకర్ అధికారానికి ఈ తీర్పు వ్యతిరేకం కాదు. ఈతీర్పు కేవలం తీర్మానం చట్ట బద్ధతలపై చేస్తున్న వ్యక్తికరణ మాత్రమే. పిటీషనర్‌పై పెండింగ్‌లో ఉన్న ప్రివిలేజ్ ప్రొసీడింగ్స్‌లో సభ తీసుకుబోయే చర్యలకు కూడా ఈ తీర్పు అడ్డం కాదు. ”

ఇంత క్లియర్‌గా ఇవ్వడం జరిగింది. ఇంత క్లియర్‌గా ఇచ్చినప్పటికీ కూడా ఏదో హైకోర్టు వారు ఇచ్చిన ఆర్డరును మనం ఇక్కడ obey చేయలేదు. ఇది ఎంతఘోరమో, ఎంతమోసమో అన్నట్లు ప్రతిపక్షం వారు ఈరోజు హైకోర్టుకు మద్దతుగా అన్నట్లు ఇక్కడకు రావడం జరగలేదు. అంటే, వారు ఏవిధమైన సంకేతాన్ని పంపిస్తున్నారనేది నాకు చాలా ఆశ్చర్యంగా ఉంది. ఎవరూ కూడా హర్షించరు. ఇంత అత్యున్నతమైన అవకాశం ఉండి, ఇక్కడకు వారు వచ్చి, చెప్పుకొని అలాగే కొడాలి నాని కూడా ఇక్కడకు వచ్చి ఉండి ఉంటే, అది కూడా అందరి మనస్సుల్లో కూడా అర్థమయ్యి ఉండేది. ఇప్పుడు ఆయన లేని మూలంగా నా దగ్గర ఉన్నప్పుడు క్షమాపణ చెప్పినది ఇప్పుడు నేను చెప్పవలసి వస్తుంది. ఏదియేమైనా ఇది చాలా దారుణం.

ఇంకొక్కసారి మీ ద్వారా ప్రతిపక్షం వాళ్లకు చెబుతున్నాను. గౌరవముఖ్యమంత్రిగారిని, గౌరవ స్పీకర్‌గారిని అట్లాగే మంత్రివర్యులను గానీ అలాగే సహచర శాసనసభ్యులను కూడా ఇటువంటి వ్యక్తిగతమైన దూషణలతోగానీ, ఇంకా ఏదైనా అనరాని మాటలు అంటే మాత్రం ఇది సహించడానికి ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ సిద్ధంగా లేదని మీ ద్వారా మంచి సంకేతం పంపించవలసిందిగా నేను కోరుతున్నాను.

అట్లాగే అంతకుముందు జరిగిన incidents గానీ, మిగిలిన స్పీకర్స్ మిగిలిన సభ్యులు కూడా చెప్పడం జరిగింది. దీంట్లో ముఖ్యంగా Article 212 ను ప్రస్తావించవలసిన అవసరం ఉంది. Article 212, Courts not to inquire into proceedings of the Legislature. The Validity of any proceedings in the Legislature of a State shall not be called in question on the ground of any alleged irregularity of procedure. ఇప్పుడు చిన్న procedure mistake ఉందనే ఉద్దేశంతోటి నానా హడావుడి చేసి ఇదంతా మూడు, నాలుగు రోజుల నుంచి సభకు రాకుండా ఇదేదో బ్లాక్ డే అని అనేక రకాల పేర్లు పెట్టి ఇవన్నీ చేయడం జరిగింది. ఇది ఒక్కసారి కాదు. అట్లాగే, ఎవరైనా సభ్యులను సస్పెండ్ చేసిన తరువాత కోర్టుకు వెళితే, కోర్టు నుంచి వారికి ఉరట అనేది ఎక్కడా కన్పించలేదు. అట్లాగే మీరు ఒకసారి చూస్తే రాజాపురం డిఎండికె ఎమ్మెల్యే విషయంలో కూడా అలాగే జరిగింది. ఆరుగురు డిఎండికే ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయడం జరిగింది. ఒక సంవత్సరం సస్పెండ్ చేస్తే, తరువాత అభ్యర్థించి మిగిలిన పార్టీ వాళ్లు అంత కాలం వద్దు అని request చేయడంతో స్పీకర్‌గారు తరువాత మిగిలిన శాసనసభ్యులందరూ కలిసి దానిని ఆరు నెలలకు తగ్గించడం జరిగింది. ఇక్కడ విచిత్రం ఏమిటంటే, ఇక్కడ నాకు పడిన శిక్షను తగ్గించండీ అని చెప్పి ఎక్కడా representation లేదు.

రోజా గారి విషయానికి వస్తే ఇప్పటికీ ఐదుసార్లు ప్రివిలేజ్ కమిటీ లేఖ ఇవ్వడం జరిగింది. ఎప్పుడూ చూసిన postponement 5th letter మాత్రం వైఎస్సార్‌సీపీ నుంచి వచ్చింది. ఆవిడ వ్యక్తిగతంగా నాలుగు సార్లు ఇవ్వడం జరిగింది. అట్లాగే, ఈ సుప్రీంకోర్టులో కూడా Raja rampal కేసును, హైకోర్టులో A.K. Bose మరియు డిఎండికే ప్రెసిడెంట్ విజయ్‌కాంత్ కేసును కూడా ప్రస్తావించి అంతకు ముందు సభ్యులను సస్పెండ్ చేసినప్పుడు ఈకేసులు కూడా ప్రస్తావించి ఏదైతే అసెంబ్లీ నిర్ణయించి వాళ్లు decision తీసుకున్నారో అదే decision ఫైనల్ అని చెప్పి మనం చూస్తే తెలుస్తుంది. అదే మీ ద్వారా అందరికీ చెప్పేది ఏమిటంటే, నా వ్యక్తిగతమైన opinion కాకుండా భారత జనతా పార్టీ నిర్ణయం తప్పనిసరిగా చట్ట సభలను మనందరం కూడా గౌరవించవలసిన అవసరం ఉంది. అట్లాగే, ఏదన్నా కోర్టు గానీ, ఎవరన్నా సూచిస్తే ఆ సూచనలు మనం రివ్యూ చేసుకోవాల్సిన అవసరం ఉంది తప్ప మనం తీసుకున్న decision ఏదైనా ఇదే ఫైనల్ అనే అభిప్రాయం అంతకు ముందు జరిగిన అన్ని విషయాలు కూడా పరిక్షీస్తే మాత్రం చాలా క్లిస్టర్ క్లియర్‌గా మనకు అర్థమవుతోంది.

ఇంకొకసారి మీ ద్వారా ప్రతిపక్షం వారిని కోరేది ఏమంటే, వాళ్లు ఇట్లా సభకురావడం మానేసి, సభకు రాకుండా లేకపోతే బయట ఎక్కడో మీడియా పాయింట్‌లో కూర్చొని మాట్లాడటం ఇది అంత సమంజసం కాదు. దయచేసి రేపు జరగబోయే ప్రొసీడింగ్స్‌కు వారు వచ్చి వారు ఇక్కడ వచ్చి participate చేసి, చేసిన తప్పిదాన్ని క్షమించమని చెబితే ఇంకా గౌరవం, అందం ఉంటుంది, ఇంకా బాగుంటుంది. అదిగాకుండా వారు మానేసి ఎవరిమీదో కోపం ఎవరిమీదో చూపిస్తున్నట్లు గౌరవ సభ్యులను పబ్లిక్ అందరూ వారి నియోజకవర్గం ప్రజలు వారిని ఎన్నుకొన్నది ఎందుకు? వారి నియోజకవర్గంలో ఉన్న సమస్యలను ఇక్కడకు తీసుకువచ్చి ప్రశ్నల వేసే సమయంలోనే గానీ , జీరో అవర్‌లోగానీ, వేరే ఫార్మేట్‌లోగానీ అటువంటివి వారి నియోజకవర్గ అభివృద్ధి గురించి మాట్లాడాలి గానీ కేవలం ఒక రోజాగారి విషయం గురించి మొత్తం ప్రతిపక్షమంతా రాకపోవడం అది వాళ్ల నియోజకవర్గ ప్రజలను కూడా అన్యాయం చేస్తున్నారని చెప్పి నేను మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను. ఈ సభ ఏవిధమైన నిర్ణయం చేసినప్పటికీ కూడా ఆ నిర్ణయానికి మేము కట్టుబడి ఉంటాం. పూర్తిగా సమర్థిస్తామని తెలుపుతూ, మరియొక్కసారి మీ ద్వారా కోరేది ఏమిటంటే, ఎవరైతే క్షమాపణలు చెప్పారో, చెబుతామని చెబుతున్నారో వారిని కొంత కన్సిడర్ చేయవలసిందిగా ఈ సభలో ఉన్న ప్రతి ఒక్క సభ్యులను కూడా గౌరవంగా వినయ పూర్వకంగా నేను కోరుకుంటున్నాను.

5.00 pm (44)

తమరు ఇందాక బయటికి వెళ్లారు అధ్యక్షా. మొన్న శనివారం నాడు జరిగిన ఇన్సిడెంట్ విషయానికొస్తే ఆ రోజున నేను వచ్చేటప్పటికే తీవ్ర గందరగోళం జరుగుతోంది. నాకు వింతగా అనిపించిందేమిటంటే బిఏసిలో మన మూడు పార్టీల వారు అనుకున్నదేమంటే ముందు ప్రశ్నోత్తరాలు, ఆ తరువాత జీరో అవర్ అయిన తరువాత ఏ అంశమైనా చర్చించాలని మనందరం ఏకగ్రీవంగా అనుకున్న మాట వాస్తవం. మొన్న శనివారం నేను వచ్చేటప్పటికి రెండు నిమిషాలు లేట్ అయింది. ఫస్ట్ క్వశ్చన్ ఇన్వెస్టర్స్ కాన్ఫరెన్స్ మీద డిస్కషన్ జరుగుతున్నపుడు ప్రతిపక్షంలో ఉన్నవారందరూ ముందుకు వచ్చి వున్నప్పటికీ నేను మాట్లాడేటప్పుడు మళ్లీ వెనక్కు రావడం జరిగింది. నా మాటలకు వాళ్లు అడ్డుతగలటం జరిగింది. అప్పుడు నేను తమర్ని పర్మిషన్ అడిగి వేరే ప్లేస్‌కు వెళ్లి మాట్లాడడం జరిగింది. నేను మాట్లాడే సమయంలో బిఏసిలో మనమనుకున్నదానికి డీవియేట్ అయిన వాళ్ల బివేవియర్‌ను చూసి నాకు కొంత కోపమొచ్చి ఉద్రేకంగా ప్రతిపక్షసభ్యులకు విచక్షణా జ్ఞానం లేదని నేను పొరపాటుగా అన్న మాట వాస్తవం. నేను ఇంతకుముందు కూడా చెప్పాను. ఎంతోమంది ఎడ్యుకేటెడ్ మరియు ఉన్నతమైన బ్యాక్‌గ్రౌండ్ నుంచి వచ్చిన సంస్కారవంతమైన వాళ్లున్న ఈ సభలో, ఎన్నోసార్లు ఎమ్మెల్యేలుగా గెలిచి వచ్చిన వారిని నేను కించపరిచే విధంగా వారిపట్ల నేను మాట్లాడిన మాటలు విత్‌డ్రా చేసుకుంటున్నాను. అందుకు వారిని మన్నించవలసిందిగా కోరుతున్నాను. మీరు తప్పుగా మాట్లాడారు కాబట్టి విత్‌డ్రా చేసుకోమని, క్షమాపణ చెప్పమని నాకు వారెవ్వరూ అడగలేదు. నా ఆత్మసాక్షికి, నా మనస్సాక్షికి ఐ యామ్ ఫీలింగ్ గిల్టీ. సో, ఐ హేవ్ టు ఎక్స్‌ప్రెస్ మై సిన్సియర్ రిగ్రెట్స్ ఫర్ దట్ అధ్యక్షా.

అందుకు మీ ద్వారా నేను వారికి క్షమాపణలు చెబుతున్నాను. అందుకే మరియొకసారి మిమ్మల్ని కోరేదేమంటే క్షమాపణలు చెప్పిన వారిని పెద్దమనసుతో కన్సిడర్ చేయవలసిన అవసరముందని మీ ద్వారా మరొక్కసారి తెలియజేస్తూ నాకు ఈ అవకాశమిచ్చినందుకు తమరికి ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ఃబుచ్చయ్య చౌదరి గారూ.....

శ్రీ గోరంట్ల బుచ్యయ్య చౌదరిఃఅధ్యక్షా, బహుశా నాకు అవకాశం రాదేమోనని కూర్చున్నాను.

మిస్టర్ స్పీకర్ఃఅడిగారు కదా మీరు? మాట్లాడండి...

శ్రీ గోరంట్ల బుచ్యయ్య చౌదరిఃమా విప్ గారు నా పేరిచ్చారో లేదోనని కూర్చునివున్నాను. అధ్యక్షా, భారతదేశ సార్వభౌమాధికారాన్ని రక్షించేది రాజ్యాంగం. ఆ రాజ్యాంగానికి ఏవైనా సవరణలు, మార్పులూ చేర్పులూ చేయాలన్నా మళ్లీ చట్ట సభలకే అధికారముంటుంది. అంటే పార్లమెంటుకే ఉంటుంది. అలాగే రాజ్యాంగంలో చట్టసభల హక్కులు, విధుల గురించి స్పష్టంగా వివరించబడింది. చట్టసభలు, చట్ట సభల హక్కులు, న్యాయాధికారులు, న్యాయవ్యవస్థ గురించి, ఎక్జిక్యూటివ్స్ గురించి వారి యొక్క బాధ్యతల గురించి స్పష్టంగా వివరించడం జరిగింది. ఈ రోజు మనమిక్కడ చర్చించే ముందు తమ ద్వారా ఒక విషయం మనవి చేస్తున్నదేమంటే ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా ఈ చట్టసభలుండాలని, మన నియోజకవర్గ ప్రజల సమస్యలను చర్చించి వాటిని పరిష్కరించటానికి మనం ఇక్కడకు వస్తున్నాం. దాదాపు 20,25 సంవత్సరాలుగా ఈసభలో ఉన్నామని తమకు తెలుసు. ఈ సభలో జరుగుతున్న అనేక సమావేశాలు, కార్యక్రమాలు చూస్తూ వస్తున్నాం. ఈ చట్ట సభ ఏర్పడిన తరువాత ఆరు సమావేశాలు పూర్తికాగా ఇది ఏడవ సమావేశం. అయితే గత ఆరు సమావేశాలలో మనం ఏం సాధించాం, కనీసం ఏవైనా ప్రజా సమస్యల మీద మాట్లాడే అవకాశాలొచ్చాయా, ఏదైనా డిబేట్ జరిగిందా అని మనమొక్కసారి చూస్తే కొంత బాధాకరంగా ఉంది. నాకు సంబంధించి నేను అనేక ప్రశ్నలు వేయటం, దానికి కనీసం ఆన్సర్లు చెప్పించటానికి తమరు ఎంత ప్రయత్నం చేసినా అవకాశం లేకుండా పోయింది. బాధ్యత కలిగిన ప్రతిపక్షముండాలి. ఇప్పుడు ప్రతిపక్షం లేనందుకు మేం సంతోషపడడం లేదు. బాధపడుతున్నాం. ప్రతిపక్షం కూడా ఇక్కడుండి చర్చించాల్సిన అవసరముంది. కాని దురదృష్టమేమిటంటే నేను ఈ శాసనసభకొచ్చిన తరువాత బహుశా మొట్టమొదటిసారిగా చూస్తున్నాను. వీరి వ్యవహారశైలి ఈ విధంగా ఉండడం. దీని ద్వారా వీళ్లు ఏం సాధించాలనుకుంటున్నది నాకు అర్థం కావటం లేదు. రోజూ కాంట్రవర్సి. మొదటి ఆరు సమావేశాల్లో కూడా రోజూ పోడియం దగ్గరకొచ్చి అడ్జర్న్మెంట్ మోషన్ పేరుతో కనీసం క్వశ్చన్ అవర్ను నడవనీయకుండా నిత్యం సభను వాయిదా వేయించేలా చేస్తూవచ్చారు. కనీసం బడ్జెట్ మీద, డిమాండ్స్ మీద అయినా చర్చిస్తారనుకుంటే అది కూడా జరగలేదు.

ఈ రోజొచ్చిన పరిస్థితికి కారణం గమనించినట్లయితే బాధ్యత కలిగిన ప్రతిపక్షనాయకుడు వాళ్లను సక్రమంగా నడపగలిగితే ఈ పరిస్థితి వచ్చేది కాదు. ప్రజలేమనుకుంటున్నారు? ప్రతిపక్షాన్ని నిలువరించడంలో అధికారపక్షం ఫెయిల్యూరయిపోతుంది. ప్రభుత్వ కార్యక్రమాలను కూడా నడపలేకపోతున్నారన్న భావన ప్రజల్లోకి వెళితే అది మన ఆంధ్రప్రదేశ్‌కు చులకన కాదా అని నేనడుగుతున్నాను. మొన్న ఏంజరిగిందో మీరు చూశారు. సరే, వాళ్ల నిరసన తెలపడం కోసం నల్ల డ్రస్సులేసుకొచ్చారు. ప్రివిలేజ్ మోషన్ గురించి, సభ్యుల ప్రవర్తన గురించి చర్చ జరుగుతున్నప్పుడు మరల మిమ్మల్ని చుట్టుముట్టారు. మీ వేదికపైకొచ్చి మిమ్మల్ని దాదాపుగా దిగ్బంధనం చేసినంత పరిస్థితికి తెచ్చారు. విష్ణుకుమార్ రాజు గారికి మీరు మాట్లాడడానికి అవకాశమిచ్చినపుడు ఆయన అక్కడ మాట్లాడలేక ఇక్కడకొచ్చారు. మరల అదే నాయకుడు మీరు గమనించారో లేదో వాళ్లందర్నీ ఆయన మీదకు ఉసిగొల్పారు.

బహుశా దాడిచేసేవారేమో ! విష్ణుకుమార్ రాజు గారు అదృష్టవంతులు కాబట్టి మొన్నటి రోజున దెబ్బలు తినకుండా తప్పించుకున్నారు. చట్టపరంగా మనం చూసినట్లయితే చట్టసభల హక్కులేమిటన్న విషయంలో స్పష్టంగా రాజ్యాంగంలో మనకు కొన్ని బాధ్యతలు అప్పజెప్పారు. కొన్ని ప్రివిలేజెస్ ఇచ్చారు. ఏవైనా ఈ చట్టసభల్లో జరిచే చర్చల విషయంలో కాని నిర్ణయాల విషయంలో కాని ఏవైనా మార్పులూ చేర్పులూ చేయాలంటే ఈ చట్టసభకే అధికారముంటుంది. నియమావళిలో ఎక్కడైనా లోపం జరిగినా రాజ్యాంగం ప్రకారం దానిపై కోర్టులకెళ్లి ఛాలెంజ్ చేయటానికి లేదు. సభ్యుల నైతిక ప్రవర్తన ఎలా ఉంది, ఏవిధంగా మాట్లాడుతున్నారన్నదానిపై ఇవ్వాళ ప్రివిలేజ్ కమిటీ రిపోర్టు ఇచ్చింది. దానిని చదివితే సభ్య సమాజం ఏవిధంగా రియాక్ట్ అవుతారన్న దానిపై ఒక్కసారి ఆలోచిస్తే మనం మాట్లాడలేము. పచ్చిబూతులు. బాధ్యత కలిగిన శాసన సభ్యులు ఏవిధంగా మాట్లాడారు, ఏవిధంగా బూతులు తిట్టారన్నది ఒకసారి చూస్తే వారు సస్పెన్షన్‌కు అర్హులా కాదా అన్నది ప్రజలే నిర్ణయిస్తారు. అంతకుముందు రెండుమూడు సార్లు జరిగినా తమరు దయార్ద్ర హృదయంతో సస్పెన్షన్ రివోక్ చేసి మరల సభలోకి వచ్చేందుకు అవకాశం కల్పించారు. కాని కుక్కతోక వంకరను ఎలా సరిచేయలేమో వారి యొక్క ప్రవర్తన అలా ఉంది. మహిళలను మనం గౌరవిస్తాం. సభ్యసమాజంలో తల్లిగా, అక్కగా, చెల్లిగా మనందరం గౌరవిస్తాం. కాని శ్రీమతి రోజా ప్రవర్తన కాని, వ్యవహార శైలి గాని ఈ హౌస్‌లో ఎలా ఉంది? మీ దగ్గరకొచ్చి మిమ్మల్ని నిందించారు. ముఖ్యమంత్రి గారిదగ్గరకొచ్చి పేపర్లు లాక్కునే ప్రయత్నం చేశారు. నా మీద చెప్పరాని విధంగా బూతులు తిట్టారు. అచ్చెన్నాయుడు గారిని తిట్టారు. పీతల సుజాత గారిని తిట్టారు. ఆ అమ్మాయినైతే మరీ అన్యాయం Charater ను assassination చేసినట్లుగా మాట్లాడారు. బరితెగించి ఈ విధంగా వ్యవహారం నడుపుతూంటే క్షమించాలా? ఒక్కసారి ఆలోచించండి. మహిళలను తప్పకుండా గౌరవిస్తాం. ఇంకా పైకి రావాలని కోరుకుంటాం. కాని అన్నింటికీ తెగించిన మహిళగా ఆమె ఉంటే ఆమెను ఏవిధంగా గుర్తించాలి, గౌరవించాలో మీరే ఆలోచించాలని నేను కోరుతున్నాను.

అధ్యక్షా, చట్టసభలు ఇవాళ దేవాలయాల్లాగా ఉన్నాయి. ఇందాకే చెప్పాను. రాజ్యాంగాన్ని సవరించాలన్నా ఒకవేళ మార్పులూ, చేర్పులూ చేయాలన్నా ఒక్క చట్టసభలకే అధికారముంది. ఇవి దేవాలయాలుగా ఉన్నాయి కాబట్టి మనం చట్టాలు చేస్తాం. కాబట్టి అవసరమైతే కోర్టులు రెవ్యూ చేయవచ్చు. కాని ప్రొసీజరల్ ఫాల్ట్స్ వల్ల వాళ్లు మనల్ని నిరోధించే అవకాశం ఎక్కడా లేదు. కాని నిన్నట్నుంచి మీరు కోర్టులకు వ్యతిరేకంగా ఉన్నారన్నట్లుగా చెబుతున్నారు. ఇదే సభలో మీరు జడ్జ్‌మెంట్లను మ్యానేజ్ చేశారన్నట్లుగా జడ్జీలను కొన్నట్లుగా మాట్లాడారు. దానికి కనీసం క్షమాపణ చెప్పమంటే ఆ రోజున చెప్పలేదు. ఇవాళ దానికి మద్దతుగా వెళుతున్నట్లుగా చెబుతున్నారు.

5.10 PM (45)

చట్టసభలకు గౌరవం కాపాడాల్సిన అవసరం మనకు లేదా? ఒకవేళ ప్రొసీజర్ ఫాల్ట్ ఉన్నా కూడా దానిని సవరించుకొనే అధికారం మనకు మాత్రమే ఉంది. రాజ్యాంగం మనకు కల్పించిన మన హక్కులను మనం కాపాడుకోలేమా? దానిని కూడా మనం గమనించుకోవాలి. నేనొకటే చెబుతున్నాను. మనకు, ఈ శాసనసభకున్న అధికారాలు ఆర్టికల్ 212లో చాలా స్పష్టంగా ఉన్నాయి. "validity of any proceedings in the Legislature.....

MR.SPEAKER: Buchaiah Chowdary garu, it is already repeated.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరిః అధ్యక్షా, నేనొకటే చెబుతున్నాను. మన హక్కులను మనం కాపాడుకోవాలి. ఈ సభలో జరిగిన విషయాల మీద మీరు గౌరవ ఉపసభాపతి శ్రీ మండలి బుద్ధప్రసాద్ అధ్యక్షతన ఉన్న కమిటీకి రెఫర్ చేశారు. వారు అందరినీ విచారించారు. ఆ విషయాలపై ఇందాక నరేంద్రకుమార్‌గారితో సహా చాలా మంది మాట్లాడారు. నేను వాటిని తిరిగి చెప్పాలని అనుకోవడంలేదు. జరిగినదానికి వారు బాధ్యతాయుతంగా భావించి మీ ముందుకు కానీ, కమిటీ ముందుకు గానీ వచ్చి తప్పు జరిగి ఉంటే జరిగిందని, లేదంటే తప్పు జరగలేదని వాదించే ప్రయత్నం కూడా వారు చేయలేదు. మధ్యాహ్నం 1.00 గంటవరకు శాసనసభ ముందు ధర్నా చేశారు. మూడు గంటలకు కమిటీ సమావేశం ఉందని, రావాలంటే మూడు గంటలకు హాస్పిటల్‌కు పోయానని చెబుతున్నారు. ఒక్కసారి కాదు ఇప్పటికి అయిదు సార్లు కమిటీ ముందుకు రాకుండా ఈ విధంగా చేశారంటే చట్టసభలకు గానీ, కమిటీలకు గానీ కనీసం గౌరవం కూడా ఇవ్వకపోవడాన్ని అందరూ గమనించాలి.

న్యాయవ్యవస్థ మీద మాకు అపారమైన గౌరవముంది. గతంలో జరిగిన అనేక సంఘటనలు, ఇందాక మా మిత్రులు చెప్పినట్లుగా ఇందిరా గాంధీ గారి కేసు విషయంలో ఏమి జరిగిందో మీకు తెలుసు. చట్టసభే మరలా రివోక్ చేసింది కానీ కోర్టులు కాదు. సుబ్రహ్మణ్య స్వామి కేసు విషయంలో తమిళనాడులో, హరియాణాలోగానీ, మహారాష్ట్రలో గానీ దేశంలో ఏ చట్టసభ అయినా నాలుగు సంవత్సరాలు పాటు

సభ్యులను సభ నుంచి సస్పెండ్ చేయడం జరిగింది. కొన్ని చోట్ల ఆరు నెలలపాటు, సంవత్సరంపాటు సస్పెండ్ చేశారు. తమిళనాడు చట్టసభలో స్పీకర్‌గారు తీసుకున్న నిర్ణయాలు కూడా ఉన్నాయి. కానీ అవి కోర్టులలో ఛాలెంజ్‌కు నిలవలేదు. ఒకసారి ఒక విషయంలో సుప్రీంకోర్టుకు, పార్లమెంటుకు కాంట్రవర్సీ వచ్చినా కూడా వెంటనే రిజాల్వ్ అయింది. చట్టసభే సుప్రీం, దాని విషయంలో మేం జోక్యం చేసుకోకూడదని మరలా కోర్టులు చెప్పడాన్ని మనం గమనించాలి.

ఇవాళ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తెలుగుదేశం ప్రభుత్వం, చట్టసభ కోర్టు తీర్పును గౌరవించడం లేదని, కోర్టు ధిక్కారణ కిందకు వస్తుందని చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నారు. కానీ చట్టసభలకు కొన్ని రూల్స్, ప్రొసీజర్స్ ఉన్నాయి కాబట్టి వాటి ప్రకారం రెక్టిపై చేసుకొనే అధికారం వాటికి ఉందని రాజ్యాంగబద్ధంగా చెబితే, అందుకోసమే మేం సభకు రావడంలేదని ఆ పార్టీ సభ్యులు చెబుతున్నారు. కానీ వారు సభకు హాజరుకానిది అందుకోసం కాదు, కేవలం సమాధానం చెప్పుకోలేక, వారు చేసిన తప్పులు ఒప్పుకోలేక. దీనికి ఒక మాట చెబుతాను. చట్టసభలకు వచ్చి మీరు సక్రమంగా చర్చలో పాల్గొని ప్రజాసమస్యల మీద మాట్లాడండి. దొందూ దొందే అనే విధానంగా తయారుచేసి ప్రభుత్వం విఫలమైందని చెప్పడం కోసం వారు అరాచకాలు చేస్తున్నారు.

అధ్యక్షా, మీకు సభాపతిగా చాలా హక్కులున్నాయి. మీకు మీ హక్కులు, అధికారాల గురించి బాగా తెలుసు. సభాపతిగా మీ గౌరవాన్ని కాపాడవలసిన బాధ్యత మా అందరి మీద కూడా ఉంది. కానీ మిమ్మల్ని రోజూ కించపరచే విధంగా వారు ప్రవర్తిస్తున్నారు, రెచ్చగొడుతున్నారు. ప్రభుత్వం మీద అవిశ్వాసం పెట్టారు, వారి బలమెంతో తేలిపోయింది. మరలా మరుసటి రోజే మీ మీద అవిశ్వాస తీర్మానం పెట్టారంటే వారి పద్ధతేమిటో తెలుస్తున్నది. వారు లేకపోయినా రోజూ ప్రొసీడింగ్స్ జరగకుండా చేయడం, ఆ తరవాత శ్రీమతి రోజా గారి విషయం. ఆయనకేనా రోజమ్మ చెల్లి? రోజూ చెల్లి, చెల్లి అని చెబుతున్నారు. (మహిళా సభ్యులను చూపిస్తూ) వీరు అందరూ చెల్లెమ్మలు కాదా? వీరిని గౌరవంచాల్సిన అవసరం లేదా? వీరి చెల్లికోసం వారం రోజులు సభను జరగకుండా నిలువరిస్తారా అని అడుగుతున్నాను. ఆమెను అదుపులో పెట్టుకోవచ్చు కదా? రోజా గారిని ఆయనే రెచ్చగొట్టి పోడియం వద్దకు పంపించడంతో ప్రతిపక్ష నాయకుడిగా ఆయనే విఫలమయ్యాడు. ఆయన విఫలమవడమే కాకుండా ప్రభుత్వం పనిచేయకుండా చేయడంకోసం అరాచకం సృష్టిస్తున్నాడు. అరాచకవాదులను అరికట్టాల్సిన బాధ్యత మనందరి మీద ఉంది. కానీ మీరు సభా నిర్వహణలో కఠినంగా వ్యవహరించాలి. అవసరమైతే మీరు ఒకటి, రెండు అవకాశాలు ఇస్తారు. వారు మరలా రెపెంట్ కావడానికి అవకాశం ఇస్తున్నారు. దానిని ఉపయోగించుకోకపోవడం వారి కర్మ. దీనిని ఒకసారి ఆలోచించాలని, చట్టసభలు సజావుగా నడిపి ప్రజాసమస్యల పరిష్కారం వెదికేలాగా ప్రజల కోసం పని చేసేలా ఉందనే భావం కల్పించడం కోసం మీ వంతు కృషి మీరు చేయవలసిందిగా కోరుతున్నాను. మా అందరి సహకారం మీకు ఉంటుదని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా.ఎ.ఆనందరావుః అధ్యక్షా, ధన్యవాదాలు. చట్టసభలో దళితుల ప్రతినిధిగా ఈ సభకు రావాలని ఎంతో కోరికతో వచ్చాను. ఇక్కడ ప్రజాసమస్యల పరిష్కారానికి కృషిచేస్తూ, ప్రజాస్వామ్య విలువను నేర్చుకోవడానికి అనేకమంది పెద్దలు, మేధావులు, గొప్పవారి ప్రసంగాలను పరిశీలించడానికి మేం శాసనసభ్యులుగా ఎంతో కోరుకుని, కష్టపడి ఈరోజు ఈ సభకు వచ్చాం. ఇలాంటి సందర్భంలో చూసినపుడు ఈ సభలో గత రెండు సంవత్సరాలుగా జరుగుతున్న తీరు చూస్తే నిర్మాణాత్మకమైన పాత్ర పోషించాల్సిన ప్రతిపక్షం చేస్తున్న ఈ దిగజారుడు రాజకీయాలు గానీ, అసత్య ప్రచారాలతో కూడిన వాదనలు గానీ, అలాగే ఈ సభను వేదికగా వాడుకుంటూ రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించడానికి జగన్మోహన్‌రెడ్డి గారు తీసుకొన్న అనేక సంఘటనలు చాలా బాధించాయి. అదే సందర్భంలో ఈ రోజు ఒక హైస్కూలు విద్యార్థిని ఏది తప్పు, ఏది ఒప్పో తెలియనివారు కూడా, ఏది న్యాయమో, ఏది అన్యాయమో, ఏది మాట్లాడవచ్చో, ఏది మాట్లాడకూడదో తెలియనివారు కూడా చేయని విధంగా సభలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు, ముఖ్యంగా శ్రీమతి రోజాగారు అధికారపక్ష సభ్యులను ఉద్దేశించి చేసిన కామెంట్స్ చాలా బాధాకరం. ఏది అన్నా ఏది అనకపోయినా వాస్తవాలు వాస్తవాలే. ఈ రోజు దళిత సమాజంలో డా.బి.ఆర్.అంబేడ్కర్‌గారు ఆరోజు రాజ్యాంగం రాయడం కానీ, పుణే ఒడంబడిక ద్వారా దళితవర్గాల విషయంలో మహాత్మా గాంధీగారితో ఆరోజు జరిగిన సంఘటనలు అవన్నీ కూడా ఈరోజు దళితులకు శాసనసభలో ప్రవేశం గానీ, అలాగే దళితులకు రక్షణగా రాజ్యాంగబద్ధంగా కొన్ని హక్కులు, కొన్ని చట్టాలు గానీ ఎన్నో పొందుపరిచారు. అలాంటి చట్టాలను ఇంతవరకు మనకు ఎన్నో ఉన్నప్పటికీ, ఈ చట్టాలు ఏ విధంగా దళితుల హక్కుల రక్షణకు ఏవిధంగా ఉన్నాయో, ఆ హక్కుల ఉల్లంఘన సభ వెలుపల జరిగినపుడు వాటినుంచి రక్షించుకోవడానికి అత్యున్నత న్యాయస్థానాలకు కూడా దళితుల హక్కుల రక్షణకు కల్పించే బాధ్యత కూడా ఉంది. వాటిద్వారా మేం అనేక పర్యాయాలు చూశాం, మాకు ఆ అనుభవం ఉంది.

కానీ ఈ సభలోకి సభ్యులుగా వచ్చిన తరవాత చూస్తే సభాపతిగా మీరున్నా, ఈ సభ అన్నా, ఈ సభకున్న విశిష్టత గానీ గొప్పతనం గానీ, మీకు సభాపతిగా ఉన్న సర్వాధికారాలు చూసిన తరవాత ఈ సభలో దళితులుగా ఈ ప్రజాస్వామ్యంలో భాగస్వామ్యంగా, అధికారంలో భాగస్వామ్యంగా ఇక్కడ మేం పునాది వేసుకొని ఈ దేశాభివృద్ధిలో, రాష్ట్రాభివృద్ధిలో మేం కూడా పాలుపంచుకొని గౌరవ ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో ముందుకెళ్లి దళిత సమాజాన్ని అభివృద్ధి చేయగోరి మేం సభకు వస్తే, మా మీద ఘోరమైన మాటలు ప్రయోగించి మాకు సమాధి కట్టేలాగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభలో చేసిన కామెంట్లు, వారి ప్రవర్తన చాలా బాధాకరం, చాలా జుగుప్సాకరం. ముఖ్యంగా దళిత సమాజం నుంచి ఒక సోదరి సుజాతగారు మంత్రిగా ఉన్నారు. వారి పట్ల, మరో సోదరి అనితగారి పట్ల శ్రీమతి రోజాగారు చేసిన కామెంట్స్ చాలా భయంకరమైనవి, అన్యాయమైనవి. మహిళా సమాజం ***తో తలదించుకొనే విధంగా ఆ రోజు రోజాగారు చేసిన వ్యాఖ్యలు చూసిన తరవాత మా గుండెలు బద్దలయ్యాయి. ఈ సభలోని ఒక్కో

*** Expunged as ordered by the Chair

సభ్యుడు రాష్ట్రంలోని రెండు లక్షల మందికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మేం దళిత సమాజం నుంచి ఎన్నికై వచ్చి ఈ సభలో కూర్చొని మా సమాజం కోసం, మా హక్కుల కోసం మాట్లాడే సందర్భంలో మమ్మల్ని టార్గెట్ చేస్తూ రాజకీయ ఆరోపణలు ఎన్ని చేసుకున్నా రాజకీయంగా మమ్మల్ని ఏమి అన్నా, పది మాటలు ఎక్కువగా అన్నా మేం పట్టించుకోం. రాజకీయాలలో ఆరోపణలు చేయకుండా కేవలం ఉద్దేశపూర్వకంగా అది అమాయకత్వంగానో, తెలిసో, తెలియకో రోజా గారు కామెంట్స్ చేయలేదు. జగన్మోహన్‌రెడ్డిగారు రెచ్చగొట్టి ప్రేరేపిస్తూ, మీరెందుకు భయపడుతున్నారు, నేనున్నాను వెళ్లండి అని వారి పార్టీ సభ్యులను ముందుకు పంపిస్తుంటే, వారు అండగా ఉంటారని రోజా గారు భావించి ఈ సభలో నేను ఏమి చేసినా చెల్లుతుందనే దురహంకారంతో మా సోదరి అనిత గారి మీద చేసిన వ్యాఖ్యల గురించి మా సహచర సభ్యులు ఉమామహేశ్వరరావుగారు చదివి చెప్పారు. నేను కానీ, ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతి దళిత స్త్రీ, పురుషుల గుండెలను ద్రవించేలా ఆ పదాలున్నాయంటే చాలా భయంకరం. ఆ పదాల కోసమా ఈరోజు చర్చ జరగాల్సి ఉంది. అసలు ఏమి చర్చ జరగాలి? సభను బాయ్‌కాట్ చేస్తే కేవలం ఆ పదాలకోసం చేయాలి. అది మానివేసి జగన్మోహన్‌రెడ్డిగారు ఈ సభలో ఎవరినైనా తిట్టేలాగా రోజాగారికి, మరీ ముఖ్యంగా దళిత మంత్రులను, మహిళా శాసనసభ్యురాళ్లను తిట్టేందుకు ఒక లైసెన్స్ ఇప్పించినట్లుగా ఆయన ఈ సభను బహిష్కరించి బయట మీడియా ముందుకెళ్లి చాలా దారుణంగా మాట్లాడుతున్నారు. నేను రెండు సంవత్సరాల కాలంలో దళిత శాసనసభ్యునిగా జగన్మోహన్‌రెడ్డిగారిని రెండు కోణాల్లో అబ్జర్వ్ చేస్తున్నాను. ఆయనకు ఎపుడు కూడా దళితులంటే చిన్న చూపు. భారతరత్న, రాజ్యాంగ నిర్మాత అయిన డా.బి.ఆర్. అంబేడ్కర్‌గారిపైన చర్చ వస్తే ఆ చర్చను అడ్డుకొన్న వ్యక్తి ఆయన. ఆరోజు లేనటువంటి అభిమానం, దళిత మహిళా శాసనసభ్యులను, దళిత మంత్రిని శ్రీమతి రోజాగారు అతి దారుణంగా ఈ సభలో నిందిస్తే దానిని కూడా ఏమీ పట్టించుకోలేదు. నిన్న ట్యాంకుబండ్ మీదకు వెళ్లి అంబేడ్కర్‌గారి విగ్రహానికి పాలాభిషేకం చేశారంటే ఎంత నీచ, నికృష్టమైన మనస్తత్వంతో ఆయన ఉన్నారని అర్థమవుతుంది.

5.20 pm (46)

మేము మీమీద, ఈ సభమీద సంపూర్ణమైన విశ్వాసం ఉన్న వ్యక్తులుగా ఒకటే కోరుతున్నాం. ఈ సభలో మాకు ధైర్యం కావాలి. ఈ సభలో మాకు గౌరవం కావాలి. ఎందుకంటే మా మహిళా సోదరీమణి మీద చేసిన వ్యాఖ్యల కారణంగా విశ్వాసం, గౌరవం విషయం ఏమిటా అని మేము మధ్యస్తంగా ఉన్నాం. అది మీరే కాపాడతారని మేము సంపూర్ణంగా నమ్ముతున్నాం. వైఎస్ఆర్ పార్టీలో ఉన్న దళిత ఎంఎల్ఏలందరూ ఈ విషయాన్ని ఆలోచించాలి. మాకు రక్షణ లేదనే ఫీలింగ్ వస్తే మేము చాలా ఇబ్బంది పడతాం. మాకు ఇంకా ఆ పరిస్థితి రాలేదు. ఎందుకంటే సభాధ్యక్షులుగా మీరున్నారు. ఎంతో అనుభవం కలిగిన వాళ్లున్నారు. మాకు సభ అంటే, మీరంటే విశ్వాసం ఉంది. కోర్టులంటే కూడా మాకు విశ్వాసం ఉంది. ఎందుకంటే కోర్టులే మా రక్షణను కాపాడతాయి, మీరే మా రక్షణను కాపాడతారని భావిస్తున్నాం కాబట్టి ఈరోజు తప్పనిసరిగా ఒకటే కోరుతున్నాను. ఈరోజు మా దళిత శాసనసభ్యురాలి మీద చేసిన భయంకరమైన, నీచమైన వ్యాఖ్యల విషయంలో రోజా గారి మీద సరియై చర్య తీసుకోకపోతే భవిష్యత్తులో ఈ భారతదేశంలో, ప్రతీ

శాసనసభలో కూడా ఈ విధంగా శాసనసభ్యులను అవమానపరచే సందర్భాలు వస్తాయని సభాముఖంగా తెలియచేసుకుంటున్నాను. అందుకని కచ్చితంగా సరియైన సమయంలో, సరియైన విధంగా రోజా గారి మీద యాక్షన్ తీసుకుని, మా దళితుల మనోభావాలను కాపాడాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

MR.SPEAKER: Varma garu, last two minutes please..

శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ (పిఠాపురం) ఃధన్యవాదాలు అధ్యక్ష. మేము కొత్తగా శాసనసభ్యులుగా ఎన్నికైన వెంటనే ఈ సభ ఒక దేవాలయం దీనిద్వారా ప్రజా సమస్యలు అనేకం పరిష్కరించే వేదికగా దీనిని ఉపయోగించుకుని ప్రజా సమస్యలు పరిష్కరించుకునే మంచి ఉద్దేశంతో ఈ సభలో మేమందరం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికై ఇక్కడకు రావడం జరిగింది. కానీ ఒకే ఒక సభ్యురాలు రోజారెడ్డి గారి ప్రవర్తన వలన సభా కార్యకలాపాలు జరుగకుండా, ప్రజా సమస్యలు పక్కకు పోయే విధంగా ఆమె యొక్క ఎజెండానే ముందుకు తీసుకు వెళ్లే విధంగా చర్చను అడ్డుకోవడం, అందర్నీ దూషించడం మా అందరికీ బాధాకరం. ఈ సభను ధిక్కరించే విధంగా, మహిళా సమాజం***తో తలదించుకునే విధంగా రోజారెడ్డి గారి ప్రవర్తన చాలా బాధాకరం. అన్నింటి కంటే మన సంస్కృతి, తెలుగుదేశం పార్టీ సంస్కృతి, మా నాయకులు చంద్రబాబు నాయుడు గారి సంస్కృతి, ఒక మహిళను తల్లి, చెల్లిగా గౌరవించే సంస్కృతి తెలుగుదేశం పార్టీది. అటువంటి సభ్యులందరం ఈ సభలో ఉన్నాం. ఈ సభలో ఆవిడ ప్రవర్తన ఒక దళిత మహిళ మా సోదరీమణి అనిత గారి కుటుంబం క్షోభ పడే విధంగా మాట్లాడిన విధానం, గౌరవ ముఖ్యమంత్రి ఈ రాష్ట్రాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేస్తూ ముందుకు తీసుకువెళుతున్న ముఖ్యమంత్రి గారి మీద చేసిన వ్యాఖ్యలు (బెల్) అంతేకాకుండా మా సోదరి సుజాత గారి మీద చేసిన వ్యాఖ్యలు చాలా బాధాకరం. మా సభ్యులు బొండా ఉమా గారినైతే.... ఆయన చెప్పుకోలేకపోయారు *** అని కామెంట్ చేశారు. బొప్పా అంటే అర్థమేమిటో ఆవిడ ఈ సభకు చెప్పాల్సిన అవసరముంది.

నేను జగన్మోహన్ రెడ్డి గారిని సూటిగా అడుగుతున్నాను. 5 కోట్ల మంది ప్రజల గుండె చప్పుళ్లు, వారి బాధలు చర్చించే సభా వేదికలో సమస్యలు ముఖ్యమా, ఒక్క రోజా సమస్య మీకు ముఖ్యమా అని ప్రజలకు తెలియచేయవలసిన అవసరముంది. ఇదంతా జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వంలో ఈ సభను ముందుకు తీసుకువెళ్లకూడదు, ఈ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టకూడదు, ఈ బడ్జెట్‌లో చంద్రబాబు నాయుడు గారి నీటి పారుదల రంగానికి గానీ, సంక్షేమ రంగానికి కానీ, వ్యవసాయానికి గానీ పెద్దపీట వేశారు. ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేకపోయినా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతున్నారు, ఈ బడ్జెట్ మీద చర్చ జరుగకూడదని ప్రభుత్వం మీద

*** Expunged as ordered by the Chair

అవిశ్వాసం పెట్టారు. ఎవరైనా ఇంకో పదిరోజులకో, ఇంకో సెషన్‌లోనో, రెండు నెలలకో, మూడు నెలలకో ఇంకో అవిశ్వాసం పెడతారు. కానీ ప్రభుత్వం మీద అవిశ్వాస తీర్మానం వీగిపోవడంతోనే తమరి మీద అవిశ్వాసం పెట్టారు. ఇన్ని కార్యక్రమాలు జగన్మోహన్ రెడ్డి గారి దర్శకత్వంలో, ఆయన నాయకత్వంలో రోజా రెడ్డి గారి బృందమంతా సభను జరుగనీయకుండా ముందుకు తీసుకు వెళుతున్నారు.

శాసనసభ ఆవరణలో, శాసనసభ ముందు ఎన్నో గంటలు ఎండలో కూర్చుని....(బెల్) అధ్యక్షా, మ.12.00 గంటలకో, 1.00 గం.కో వడగాల్పులు వస్తాయి. రోజారెడ్డి గారు మా నియోజక వర్గం వచ్చినప్పుడు కలిసి పనిచేశాను. ఆమె ఇది వరకు తెలుగుదేశం పార్టీలో ఉన్నప్పుడు, మా నియోజక వర్గానికి వచ్చినప్పుడు ప్రతీ అరగంటకు ఏదో ఒకటి తినడం అలవాటు. అటువంటి రోజారెడ్డి గారు పొద్దునే ఏమీ తినకుండా సభకు రారు. పది గంటలకే ఆమెకు కళ్లు తిరిగిపోవడమంటే ఆమెది నటన. చీప్‌ట్రిక్స్‌గా ప్రజల అభిమానం పొందేందుకు ఆమె చేసిన నటన హాస్యాస్పదం. నిజంగా ఆమె ఏ తప్పూ చేయకపోతే ప్రివిలేజ్ కమిటీ ముందుకు ఎందుకు రాలేదని ప్రశ్నించడం జరుగుతుంది. తాను తప్పు చేశానన్న భావన ఉంది కాబట్టే ఆమె కమిటీ ముందుకు రావడానికి మొహం చాటేస్తున్నారు. కమిటీ ముందు తమ వాదనలు వినిపించడానికి అనేక అవకాశాలు కల్పించారు. స్పీకర్‌గా మీరు ఎన్నో అవకాశాలు కల్పించారు. ప్రివిలేజ్ కమిటీ ఛైర్మన్ గారు ఎన్నో అవకాశాలు కల్పించారు. అవి వినియోగించుకోకుండా మన సభనే ధిక్కరించి హైకోర్టు, సుప్రీం కోర్టుల చుట్టూ తిరగడాన్ని ఏమనాలో ఒకసారి ఆలోచించాలి. (బెల్) గౌరవ శాసనసభ్యురాలు రోజా గారికి ఏమాత్రం శాసనసభ అంటే గౌరవం ఉందో దీనిని బట్టి తెలుస్తుంది. ప్రివిలేజ్ కమిటీ మీద ఎంత గౌరవం ఉందో దీనిని బట్టి తెలుస్తుంది. మూడు సార్లు పిలిచినా కూడా ప్రివిలేజ్ కమిటీకి రాలేదు. ఆ కమిటీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి సముచిత ప్రాధాన్యం ఉన్నది. మూడు సార్లు పిలిచినా కూడా ప్రివిలేజ్ కమిటీకి రాలేదు. ఆ పార్టీలోని మిగిలిన ఎంఎల్ఏలు తమ వాదనలు ఎందుకు వినిపించారు? ఒక్క రోజా గారే కమిటీకి ఎందుకు హాజరు కాలేదంటే మన చట్టాల మీద గానీ, మన సభ మీద గానీ రోజా గారికి ఎంత గౌరవం ఉందో మనం ఆలోచించవలసిన ఆవశ్యకత ఉన్నది. (మైకు కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్ఃఓకె.. యామినీ బాల గారూ.... two minutes please.

శ్రీమతి బి.యామినీ బాల (శింగనమల) ఃధన్యవాదాలు అధ్యక్ష. ఈరోజు నిండు సభలో ఒక దళిత ఎంఎల్ఏ గురించి సభ్యులందరూ తమ భావాలు చెబుతూ మా సభ్యురాలికి సపోర్ట్‌గా మాట్లాడినందుకు ఒక దళిత ఎంఎల్ఏగా నేను కూడా ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ముఖ్యంగా మహిళలందరూ తలదించుకునే విధంగా చట్ట సభలో ప్రవర్తించిన వ్యక్తి తిరిగి ప్రెస్‌లో కూడా అంతే స్థాయిలో మాట్లాడటం చాలా బాధాకరం. డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ గారు తెలియచేసిన సామాజిక న్యాయం జరగాలంటే రిజర్వేషన్లతో సాధ్యమని, ఆనాడు దూరదృష్టితో కల్పించిన రిజర్వేషన్ల ద్వారా ఉన్నత

విద్యలు అభ్యసించి, గౌరవ ముఖ్యమంత్రి పెద్దలు నారా చంద్రబాబు నాయుడు గారిచ్చిన అవకాశంతో మేమందరం ఇక్కడ ఎంఎల్ఏలుగా, మంత్రులుగా, ప్రభుత్వ విప్‌లుగా ఉన్నాం. అందుకు ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం.

MR.SPEAKER: Please come to the subject.

శ్రీమతి బి.యామినీ బాలఃఅధ్యక్షా, చిన్న కొటేషన్ చెప్పి ముగిస్తాను. "You may define Democracy in hundred ways. But, surely one of its definitions is self-discipline. There is no Democracy, if there is no discipline" quoted by Jawaharlal Nehru, our first Prime Minister. ఎక్కడైతే వ్యక్తిగత క్రమశిక్షణ ఉండదో, ఎక్కడైతే ఆలోచన అన్నది సరిగా ఉండదో చర్య కూడా అదేవిధంగా ఆలోచన పరంగానే ఉంటుంది. కాబట్టి మొట్ట మొదటిగా తల్లి అయినా బిడ్డను దండిస్తుంది. అది అతని గొప్ప భవిష్యత్తు కొరకు ఉన్నత స్థానాలను చేరుకోవాలనే ఉద్దేశమే తప్ప అందులో వేరే అర్థం ఉండదు. గౌరవనీయులు, పెద్దలైన మిమ్మల్ని కూడా పలుమార్లు దూషించడం... గౌరవ ముఖ్యమంత్రి పైకి.... వారి స్థానం ఎక్కడ? మూడో లైనులో ఉంటే ముఖ్యమంత్రి గారి స్థానం వైపు రావడం, ఇక్కడకి వచ్చి ప్రతీ ఒక్కరిని దూషించడం చాలా బాధాకరం. అధ్యక్షా, సభాముఖంగా మేము కోరుకునేది మూడే మూడు అంశాలు. ఒకటి న్యాయం. న్యాయపరంగా ఈ సభలో ఆమె ప్రవర్తించిన తీరుకి శిక్ష అనుభవించాలి. రెండవది భద్రత. ఎందుకంటే ప్రతిపక్ష సభ్యులు వారి ప్రవర్తన, వారి మాటలు, వారు తోసుకుని వచ్చే విధానం సభ్య సమాజం అసహ్యించుకునేలా ఉంది కాబట్టి భద్రత చాలా ముఖ్యం.

5.30 pm (47)

మూడవది గౌరవం. ఒక మానవ సమాజంలో 21వ శతాబ్ధంలో ఉన్న మనం, మేము కూడా మనుషులమే గౌరవించండి, మాకు మనసు, బాధ, దుఖం అంతా ఉంటుంది. మనుషుల్లాగా మమ్మల్ని కూడా గౌరవించండని అడిగే స్థాయికి మమ్మల్ని దించినందుకు సభ్యసమాజం మరొక్కసారి ***పడాలి. ఇంత ఉన్నత స్థానమైన చట్టసభల్లో కూడా ఈ అవమానం, టీజింగ్, మానసిక క్షోభ, మాటలతోటి పొడవడం, ఇవన్నీ కూడా క్షమార్హం కాదు. కాబట్టి దయచేసి మీరు గట్టిగా చర్యలు తీసుకోవాలని, ఏ మాత్రం రిపీట్ కాకుండా ఇక్కడికే పుల్‌స్టాప్ పెట్టాలని, దయచేసి రికార్డ్ అయిన మాటలను విత్‌డ్రా చేయాలని సభాముఖంగా కోరుకుంటూ ఆఖరికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

శ్రీ యనమల రామకృష్ణుడు ఃఅధ్యక్షా, ప్రివిలేజెస్ కమిటీ, డెప్యూటీ స్పీకర్ గారి కమిటీ, మరొక ప్రివిలేజెస్ కమిటీ రిపోర్టును ఏవైతే శాసనసభలో పెట్టారో, వీటి మీద నాలుగు గంటల పాటు చాలా సుధీర్ఘమైన చర్చ జరిగింది. అందుచేత మళ్లీ నేను చర్చించాల్సిన అవసరం లేదు. ఈ హౌసు డిస్కస్ చేసిన

*** Expunged as ordered by the Chair

అవుట్‌కం ఏదైతే ఉందో ఆ అవుట్‌కం మీద నేను ప్రపోజ్ చేస్తాను. దానికి హౌసు అడాప్ట్ చేయమని రిక్వెస్ చేస్తున్నాను. చేసే ముందు ఒకే ఒక్క ఉదాహరణను కోట్ చేస్తారు. ఎందుకంటే మన సభ్యులందరూ అన్ని అంశాల గురించి సుధీర్ఘంగా చర్చించారు. మనకు ఉండే అధికారాలు, హౌస్ యొక్క ప్రాధాన్యత, హౌసుకు ఉండే సుపీరియారిటీ, హౌసు రూల్స్ గురించి, హౌసులో ఉండే ప్రొసీడింగ్స్ గురించి, స్పీకర్ పవర్స్ గురించి, హౌస్ పవర్సు గురించి. ఇవన్నీ కూడా చర్చించడం జరిగింది. రాజ్యాంగాన్ని, రూల్స్‌ని కూడా కోడ్ చేయడం జరిగింది. అందుచేత మళ్లీ అవన్నీ రిపీట్ చేయాలని నేను అనుకోవడం లేదు. కాకపోతే ఎవరూ కోట్ చేయని ఒక అంశాన్ని నేను కోట్ చేస్తాను. Kaul and Shakdherలో పేజీ నెం.112లో క్రింద ఫుట్ నోట్స్‌లో ఒక జడ్జ్‌మెంటు గురించి చెప్పారు. AIR 1954 Allahabad, Page No.319. దీంట్లో స్పష్టంగా It has been held in Rajnarayan Singh vs. Govindkar that although the right of a Member to continue to represent his constituency in Parliament gets affected by his suspension from the House for whatever period… For 'whatever period' Sir. ఏదైతే 340 అని వాళ్లు కోట్ చేస్తున్నారో, If the House feels, we can extend upto whatever period we like. Still there is no legal remedy open to the Members as his rights have got affected by something done within the walls of the Legislature. This is quoted from Page No.319 of AIR 1954 Allahabad.

దీని అర్థమేమంటే, మన హౌసు ఎంత వరకు సస్పెండ్ చేయొచ్చనేది మన హౌసు ఇష్టం, ఆ ప్రకారమే మనం చేశాము. రెండోది, ఈ సస్పెన్షన్ వల్ల నియోజకవర్గానికి సంబంధించిన ఇష్యూస్‌ని రిప్రజెంట్ చేయడానికి అవకాశం ఉండదెమో అనే అభిప్రాయాన్ని బయట కొంత మంది వ్యక్తం చేస్తున్నారు. ఆ అవకాశం కూడా ఉండదు. ఎందుకంటే సస్పెండ్ చేసిన తర్వాత దానిని పరిధిలోకి తీసుకోనక్కరలేదని 1954వ సంవత్సరంలో రాజనారాయణ కేసులో ఫుల్ బెంచ్‌తో కూడిన ధర్మాసనం సుప్రీం కోర్టులో చాలా స్పష్టంగా తీర్పునివ్వడం జరిగింది.

రెండో ఇంపార్టెంట్ ఇష్యూ ఏమంటే, May's Parliamentary Practice. ఇది House of Commonsకి సంబంధించినది. మన పార్లమెంటరీ సిస్టమంతా కూడా House of Commonsనే ఫాలో అవుతుంటాము. We are following Westminster's style of Parliamentary system. దాంట్లో చాలా స్పెసిఫిక్‌గా ఉంది. Expulsion గురించి suspension గురించి, దేని గురించైనా స్పెసిఫిక్‌గా ఉంది. దీంట్లో మనం చూస్తే, సస్పెండ్ అయిన మెంబర్స్‌కి శాలరీస్ కూడా చెల్లించరు, ఆటోమేటిక్‌గా ఆగిపోతుంది. ఇది మన సిస్టం కాదు, House of Commons యొక్క సిస్టం. ఈ సిస్టంలో " A Member suspended from the service of the House forfeits his salary during the period of his suspension (page 164)." అందుచేత ఒక్కసారి సస్పెండ్ అయితే, ట్యాక్స్ కూడా పే చేయాల్సిన అవసరం లేదు. అది ఆటోమేటిక్‌గా అప్లై అవుతుంది. ఇది ఇక్కడ మనం originate చేసిన సిస్టం కాదు. మనకు Westminster style లో House of Commonsలో ఉండే దానిని మనం అడాప్ట్ చేసుకున్నాం. అందుచేత ఇక్కడ ఏదైతే May's Parliamentary Practice ఉందో ఇంచుమించు Kaul and Shakder

లో కూడా అదే రిప్లెక్ట్ అవుతుంది. Kaul and Shakder లో ఏది reflect అయ్యిందో, మన రూల్స్‌ని మనం అడాప్ట్ చేసుకున్న రూల్స్. అందుచేత బేసిస్ మనం House of Commons యొక్క సిస్టాన్ని, Westminister సిస్టంని తీసుకొని దానిని మనం ఫాలో అయ్యాం. ఈ రూల్స్ ఎవరో చేసినవి కావు. హౌస్ చేసి మీకు (గౌరవ సభాపతికి) అధికారాన్ని ఇచ్చింది. ఏమి చేయాలనేది. అందుచేత హౌసు సుప్రీం తప్ప రూల్స్ సుప్రీం కాదనేది చాలా స్పష్టంగా ఉంది. రూల్స్‌ని ఎప్పుడైనా మార్చుకోవడానికి అవకాశం ఉంది. ఉదాహరణకు పర్టిక్యులర్‌గా ఏ రూల్ ప్రకారం చేశారని వాళ్లు అడుగుతున్నారు. స్పీకర్‌కి ample powers ఉన్నాయి. స్పీకర్ కావాలనుకుంటే residuary powers కూడా ఉన్నాయి. సస్పెండ్ చేసే పవర్ ఉంది, waive చేసే పవర్ కూడా ఉంది. అందుచేత స్పీకర్‌కి పవర్ లేదు హౌసుకు పవర్ లేదని బయట చెప్పడం కరెక్టు కాదు. స్పీకర్‌కి పవర్స్ ఎక్కడి నుంచి వస్తాయి? Speaker has derived powers from the House. So, the House has got supreme powers and absolute powers. హౌసు రూల్స్‌ని పాస్ చేసింది, హౌసు ద్వారానే రూల్స్ వచ్చాయి కాబట్టి ఆ రూల్స్‌ను ఓవర్‌కం కావడానికి, ఆ రూల్స్‌ని ఇంప్లిమెంటు చేసేటప్పుడు ఉన్న hurdlesని over come కావడానికి స్పీకర్‌కి absolute powers ఉన్నాయి. ఏ మెంబర్ కూడా క్వశ్చన్ చేయడానికి అవకాశం లేదు. బయట కూడా క్వశ్చన్ చేయడానికి లేదు. So this is our position. అందుచేత మనం కోర్టులను గౌరవించాలి కోర్టులు కూడా మనల్ని గౌరవించాలి. ఇది ప్రధానమై సూత్రం. స్పీకర్స్ మీట్ అయిన సందర్భాల్లో స్పీకర్స్ కాన్ఫరెన్స్‌లలో ఇలా అనేక సందర్భాలో ఇదంతా చర్చకు వచ్చినప్పుడు మనం ఎవరిని కూడా veto చేయం. మనకుండే పరిధిలో, మనకుండే హౌసులో మనకున్న రూల్స్‌లో అవసరమైతే రూల్స్‌ని కూడా అక్కడక్కడ వెయ్‌వ్ చేసుకొని గానీ, సస్పెండ్ చేసి గానీ, ఇవన్నీ చేయడానికి మన బుక్‌లో పవర్స్ ఉన్నాయి. ఆ పవర్స్ ప్రకారమే మనం చేసుకుంటాం. అందుచేత ఈ హౌస్ ఫంక్షన్‌కి సంబంధించినంతవరకు, internal affairsకి సంబంధించినంతవరకు we have got absolute right. దాంట్లో ఎవరికీ ఎటువంటి అభ్యంతరం ఉండాల్సిన అవసరం లేదు. దాని ప్రకారమే మొన్న జరిగిన సస్పెన్షన్స్‌గానీ ఇవన్నీ చేయడం జరిగింది. ఏదేమైనప్పటికీ సస్పెండ్ చేసిన తర్వాత మళ్లీ మీరొక నిర్ణయం తీసుకొని డెప్యూటీ స్పీకర్ శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ గారి నేతృత్వంలోని కమిటీకి రెఫర్ చేశారు. ఆ కమిటీ డీటెయిల్డ్‌గా ఎగ్జామిన్ చేసిన తర్వాత కొన్ని రెకమండేషన్స్‌తో మళ్లీ ప్రివిలేజేస్ కమిటీకి రెఫర్ చేశారు. ప్రివిలేజెస్ కమిటీ కూడా డీటెయిల్డ్‌గా డిస్కస్ చేసింది. నిన్నటితో కలిపి నాలుగు సిటింగ్స్ వేసింది. వాళ్లు డిస్కస్ చేసిన అనంతరం మనకు రెకమండేషన్స్‌ని పంపించారు. ఆ రెకమండేషన్స్ మీద మనం ఇంచుమించు నాలుగు గంటల పాటు చర్చించాం. చర్చించిన తర్వాత కొన్ని నిర్ణయాలను మనం తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఆ నిర్ణయాలను కూడా అడాప్ట్ చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఆ నిర్ణయాలను నేను ప్రపోజ్ చేసినవి ఇప్పుడు చదువుతున్నాను. వీటిని అడాప్ట్ చేయవలసిందిగా హౌసును కోరుతున్నాను.

After discussions on the two Reports of the Committee of Privileges presented to the House today, the following modifications are proposed.

SRI YANAMALA RAMAKRISHNUDU: I beg to move:

"That the First Report of the Committee of Privileges be adopted".

MR.SPEAKER: Motion moved.

మిగతావి మూడు కూడా ఇప్పుడు డీటెయిల్డ్‌గా డిస్కస్ చేసిన దానికి సంబంధించినవి.

1) SRI YANAMALA RAMAKRISHNUDU: I beg to move:

"That the recommendations in the Second Report pertaining to Sri Ch.Bhaskar Reddy, Sri K.Sridhar Reddy and Sri J. Nehru be accepted".

MR.SPEAKER: Motion moved.

అంటే వీళ్ల విషయంలో ప్రివిలేజెస్ కమిటీ రెకమండ్ చేసింది. వీళ్లు కమిటీ ముందు హాజరై Apology చెప్పారు కాబట్టి exonerate చేస్తున్నారు. దీనిని అడాప్ట్ చేసుకోవాల్సిందిగా తమరి ద్వారా సభను కోరుతున్నాను. రెండోది వచ్చేటప్పటికి, దీనికి సంబంధించి కూడా ప్రివిలేజెస్ కమిటీ మనకు రిపోర్టులో పంపించింది. ఎందుచేతంటే ఈయన చేసినవి చాలా severe allegations కాబట్టి దీనిని హౌసుకే ఒదిలేస్తున్నామనేది రెకమండ్ చేశారు. అందుచేత హౌసు ఈ ఇష్యూని టెంపరరీగా defer చేస్తున్నట్లు నేను మీ ముందుంచుతున్నాను.

5.40 PM (48)

I beg to move:

"That the recommendation relating to Sri Kodali Venkateswara Rao may be deferred."

MR.SPEAKER: Motion moved.

(4) SRI YANAMALA RAMAKRISHNUDU: I beg to move:

"That the recommendations of the Committee relating to Smt. R.K.Roja, it is proposed to give another opportunity to her to appear before the Committee of Privileges and till the Committee presents its Report again to the House, she will continue to be under suspension.

MR.SPEAKER: Motion moved.

(ఆ సందర్భంగా సభలో చప్పట్లు వినిపించాయి)

శ్రీ యనమల రామకృష్ణుడు: ఎందుకంటే, నిన్న ప్రివిలేజెస్ కమిటీ ముందుకు హాజరుకమ్మని పిలిచినప్పుడు, ఆవిడ నిన్న కూడా హాజరు కాలేదు. అంతకు ముందు కూడా మూడు సార్లు పిలిచినప్పుడు ఆవిడ కమిటీ ముందుకు హాజరుకాలేదన్నది ప్రివిలేజెస్ కమిటీ యొక్క రిపోర్ట్. నిన్న కూడా ప్రివిలేజెస్ కమిటీ ముందుకు హాజరుకమ్మని పిలిచినప్పుడు కూడా ఆవిడ లెటర్ కమిటీకి వ్రాయలేదు కానీ, వారి పార్టీ నుంచి లెటర్ వ్రాశారు. కానీ, ఏది ఏమైనప్పటికి కూడా usual గా వారి పార్టీ తరఫున లెటర్ వ్రాయడమనేది పరిగణనలోకి రాదు. నా తరఫున ఇంకొకరు లెటర్ వ్రాస్తే దాన్ని accept చేయరు. అయినప్పటికి కూడా చాలా జనరస్‌గా ప్రివిలేజెస్ కమిటీ దాన్ని కూడా acceptance లోకి తీసుకోవడం జరిగింది. అయినప్పటికి కూడా నిన్న కూడా ఆవిడ కమిటీ ముందు హాజరు కాలేదు కాబట్టి మరొక్కసారి ఆవిడకు అవకాశం ఇచ్చి, మళ్లీ కమిటీ ముందు appear అయి, కమిటీ ముందు ఆవిడ ఏం చెబుతుందో విన్న తరువాత మళ్లీ కమిటీ రిపోర్ట్‌ను ఈ హౌస్‌కు పంపించినట్లైతే, the House will take action against that. అందుచేత ఈ అంశాన్ని అప్పటి వరకు కూడా, అంటే ఆ ప్రివిలేజెస్ కమిటీ రిపోర్ట్ హౌస్‌కు వచ్చే వరకు కూడా ఆవిడను సస్పెన్షన్‌లో పెట్టాలని చెప్పి కూడా ఈ యొక్క రెకమెండేషన్ తదితరవాటిని ఆడాప్ట్ చేయవల్సిందిగా ఈ హౌస్‌ను కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: సుమారుగా నాలుగు గంటల సేపు విస్తృతమైన చర్చ ఏదైతే short discussion క్రింద, అదేవిధంగా ప్రివిలేజెస్ కమిటీ ఇచ్చిన నోటీస్ పైన సభలో చర్చిద్దామని అనుకున్నాం. దాదాపు పదిహేను మంది సభ్యులు నాలుగు గంటల పాటు చర్చ చేశారు. ఇదేమి అంత సంతోషకరమైన చర్చ కాదు. ఏ విధంగా హౌస్‌లో డిశంబర్ మాసం 18వ తేదీన కొంత మంది సభ్యుల యొక్క అసభ్య వ్యాఖ్యలు లేదా వారి హావాభావాలు లేకపోతే ప్రవర్తన వీటి గురించి సభలో ఆరోజున చర్చ జరిగింది. తర్వాత నిర్ణయం తీసుకుని సస్పెండ్ చేయడం జరిగింది. అదేవిధంగా కొంత మంది సభ్యుల పైన మరల ప్రివిలేజ్ మోషన్ మూవ్ చేయడం జరిగింది. దాని పైన డిశంబర్ మాసం 22వ తేదీన ఒక స్పెషల్ కమిటీని డిప్యూటీ స్పీకర్ నాయకత్వంలో వేయడం జరిగింది. అదేవిధంగా సభ్యురాలు శ్రీమతి వి.అనిత గారు ప్రివిలేజెస్‌మోషన్ ఇవ్వడం జరిగింది. ఈ విధంగా అనేక సంఘటనలు తరువాత జరిగాయి. ఒకటి స్పెషల్ కమిటీ, రెండు ప్రివిలేజెస్ కమిటీకి అంశాన్ని రెఫర్ చేయడం జరిగింది. తరువాత ఆయా కమిటీలు అందు నిమిత్తం నాలుగైదు సార్లు సమావేశం కావడం జరిగిన పిమ్మట ఆయా కమిటీలిచ్చిన నివేదికల నేపథ్యంలో ఈరోజున సభలో జరిగిన చర్చకు ఒక రాజకీయ పార్టీ, ప్రతిపక్షపార్టీ రాకపోవడం దురదృష్టకరం. ఎందుకంటే, వారు కూడా వచ్చి ఉంటే, ఈ చర్చ సమగ్రంగా ఉండేది. నిర్ణయాలు కూడా సమర్ధవంతంగా ఉండేవి. ఆ విధంగా ప్రతిపక్షం సభకు వచ్చి ఉంటే బాగుండేది.

అయితే, ఎప్పుడు కూడా ఒక ఇష్యూపైన వ్యక్తుల మధ్య గానీ, సంస్థల మధ్య గానీ, పార్టీల మధ్య గానీ అభిప్రాయ భేదాలు రావడం సహజం, వివాదాలు రావడం సహజం, అదేవిధంగా సంక్షోభాలు రావడం కూడా సహజం. వచ్చినప్పుడు పరిష్కార మార్గాలేమిటయ్యా అంటే, కొన్ని పద్ధతులుంటాయి. ఒకటి ప్రశ్చాత్తాప మార్గం. అంటే, గతంలో జరిగిన అనేక పొరపాట్లకు ప్రతిపక్ష సభ్యుల నుంచి apologies లెటర్స్ ఇచ్చారు. లేకపోతే బహిరంగంగా శాసనసభలో పశ్చాత్తాపాన్ని వ్యక్తం చేశారు. అది తప్పు కాదు. ఎందుకంటే, తప్పులు ప్రతివాళ్లు చేస్తుంటారు. ఇలాంటి చట్ట సభల్లో ముఖ్యమంత్రుల దగ్గర నుండి మంత్రుల దగ్గర నుండి సభ్యులు కూడా అనేకసార్లు విచారం వ్యక్తం చేయడం జరిగింది. కాబట్టి సరిదిద్దుకుని ఉంటే పోయేది. అందులో తప్పు లేదు. అదొక మార్గం.

అదేవిధంగా రెండవ మార్గమేమిటంటే, రాజీ మార్గం. అనిత గారు చెప్పారు. ఏదో apology చెబితే నేను కూడా విత్ డ్రా చేసుకుంటానని వారు చెప్పారు. అదే విధంగా విష్ణుకుమార్ రాజు గారు కూడా ప్రయత్నం చేశారు. దానికి కూడా రాకుండా మూడవ మార్గం యుద్ధమార్గం. War pathను తీసుకున్నారు. ఇది కొంచెం బాధాకరమైనప్పటికి కూడా, దాన్ని కూడా the House as a whole, దాన్ని కూడా మనం తీవ్రంగా పరిగణించి, దానికి మనం పరిష్కారమార్గం వెతుక్కోవాల్సి వస్తోంది కాబట్టి ఈరోజున వారు తీసుకున్నటువంటి నిర్ణయానికి సంబంధించి నేను ఒకటి కోట్ చేయాల్సి ఉంది. అసెంబ్లీకి సంబంధించిన ఒక పొరపాటు వార్త ప్రచురించినందుకు సాక్షి దినపత్రికకు మేం నోటీస్ ఇచ్చాం. నోటీస్ ఇచ్చిన వెంటనే వాళ్లు "ఈ పొరపాటుకు చింతిస్తున్నాం, క్షమించగలరు" అని ఆన్సర్ చెప్పారు. its Good, I appreciate it. ఎందుకంటే, పొరపాటు చేయడం తప్పు కాదు. పొరపాటును సరిదిద్దుకోకపోవడం తప్పు. ఆ విధంగా చేసినందుకు గాను అలాంటి అన్ని మార్గాలన్ని మూసుకుపోయిన నేపథ్యంలో ఈ రోజున ఈ చర్చ జరిగింది. కానీ, అదే విధంగా వారు, రోజా గారు మాట్లాడుతూ "మేం కోర్టుకు వెళ్తాం" అనడం జరిగింది. అవి వేరే విషయాలు కానీ, ఈ సందర్భంలో మనం as a Legislature, మనం ఈరోజున ఈ చర్చ జరగడం సభ్యులు తప్పు చేసిన దాని మీద ఏమి శిక్ష కావాలి, condone చేయాలి, మిగతా సభ్యుల విషయమేమిటనేది ఒకటైతే, హౌస్ యొక్క supremacy, Legislature యొక్క supremacy, హక్కుల గురించి, బాధ్యతల గురించి చర్చించుకోవాల్సి వచ్చింది. రాజ్యాంగం ప్రసాదించినటువంటి, మనం సృష్టించినటువంటి వ్యవస్థల్లో ముఖ్యమైనటువంటి అంగం ఈ లెజిస్లేచర్. అదేవిధంగా అనేక సంస్థలను రాజ్యాంగబద్ధంగా సృష్టించారు. నేను కోరేదేమిటంటే, మన యొక్క supremacy ని, సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవడం, అదేవిధంగా మన బాధ్యతలను ఎప్పటికప్పుడు గుర్తుపెట్టుకోవడం ఒకటైతే, మనం వేరే వ్యవస్థలను కూడా అదేవిధంగా గౌరవించుకోవడం ఒకటి. అదేవిధంగా వారందరు కూడా మనల్ని గౌరవించుకునేటట్టు కూడా చూసుకోవాల్సిన అవసరం ఉంది కాబట్టి మనం తీసుకున్న నిర్ణయాలు, చర్చించిన చర్చలు, తీసుకున్న చర్చలను పూర్తిగా ఆమోదించాలని కోరుతున్నాను.

1) MR.SPEAKER: The First Report of the Committee of Privileges is before the House. Now, the question is:

"That the First Report of the Committee of Privileges may be adopted."

(PAUSE)

The motion was carried and the Report was adopted.

2) MR.SPEAKER: The Second Report of the Committee of Privileges is before the House. Now, the question is:

"That the recommendations in the Second Report pertaining to Sri Ch.Bhaskar Reddy, Sri K.Sridhar Reddy and J. Nehru, be accepted.

(PAUSE)

The motion was carried and the recommendations in the Second Report pertaining to Sri Ch.Bhaskar Reddy, Sri K.Sridhar Reddy and Sri J. Nehru was accepted ."

3) MR.SPEAKER: Motion moved. Now the question is:

"That the recommendation relating to Sri Kodali Venkateswara Rao be temporarily deferred."

(PAUSE)

The motion was carried and the recommendation relating to Sri Kodali Venkateswara Rao was temporarily deferred."

4) MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That the recommendations of the Committee relating to Smt. R.K.Roja, it is proposed to give another opportunity to her to appear before the Committee of Privileges and till the Committee presents its Report again to the House, she will continue to be under suspension".

(PAUSE)

The motion was carried and with the above modifications, the Report of the Committee was adopted.

MR SPEAKER: Now, the House is adjourned to meet again at 9.00 A.M. tomorrow.

(The House then adjourned at 5.46 P.M. to meet again at 9.00 A.M. tomorrow i.e. on Tuesday the 22nd March, 2016)